# శ్రీ లలితా సహస్రనామము



## సౌభాగ్య భాస్కర దీపిక
## సంగ్రహ వ్యాఖ్య


భాషాప్రవీణ, కళాగౌతమి

డా. బులుసు వేంకటసత్యనారాయణమూర్తి

యం.ఏ., యం.ఫిల్., పిహెచ్.డి.

లలిత సహస్ర నామము
(సౌభాగ్య భాస్కర దీపిక వ్యాఖ్యతో)

భాషాప్రవీణ, కళాగౌతమి
డా. బులుసు వేంకటసత్యనారాయణమూర్తి
యం.ఏ, యం.ఫిల్, పిహెచ్.డి.,

ప్రతులు : 1000
ముద్రణ : వికారి శరత్తు
మూల్యం : రూ. 200/-

ప్రాప్తి స్థానము :
కళాగౌతమి,
102, మూన్ లైట్స్, మోడల్ కోలనీ,
రాజమహేంద్రవరం - 533103

ముద్రణ : సుధా ఆఫ్‌సెట్ ప్రింటర్స్,
రాజమండ్రి-1

# ఎందుకు ? ఇందుకు !

లలితాంబ గుణాలనుబట్టి, క్రియా విధానాన్నిబట్టి బ్రహ్మాది దేవతలు కల్పించిన నామములు లెక్కలేనన్ని ఉన్నాయి. సౌరసంహితలో సూర్యభగవానుడు యాజ్ఞవల్క్యునితో మాయాదేవిని గూర్చి వివరిస్తూ 'ఈ దేవికి అనంత నామములు ఉన్నాయి. వాని నన్నింటిని చెప్పడానికి కొన్ని వందల కోట్ల కల్పములయినా నాకు సాధ్యం కాదు' అని చెప్పేడు.

లోకంలోని శబ్దాలన్నీ బ్రహ్మమునే బోధిస్తాయి. అందుకనే దేవీ నామములలో 'విశ్వరూపా, తైజసాత్మికా' వంటివి జీవావస్థా భేదాలను బోధిస్తున్నాయి. అంటే జీవుడు బ్రహ్మాత్మభావాన్ని పొందిన అవస్థలలో సకల విశ్వరూపత్వం, తేజోమయత్వం కలది ఔతుంది. ఈ విధంగా నామములకుగల అర్థాన్ని, భావాన్ని తెలుసుకుని పారాయణ చేస్తే మంచి ఫలితము ఉంటుంది. అలాగే 'మాలిని' మొదలైన నామములు జీవుల భేదాన్ని బోధించేవి అవుతున్నాయి. 'ముకున్ద' వంటివి సగుణ బ్రహ్మ భేదాన్ని చెబుతున్నాయి. 'రమ' వంటివి సగుణ బ్రహ్మ శక్తులను ప్రకటిస్తున్నాయి. 'భండాసురేంద్ర శస్త్ర ప్రత్యస్త్ర వర్షిణీ' వంటివి దేవీ అవతార విశేషాల్లోని గుణాన్ని, క్రియలని బ్రోధిస్తున్నాయి. 'పరంజ్యోతిః' ఇత్యాదులు నిర్గుణ బ్రహ్మాన్ని ప్రకటిస్తున్నాయి. ఈ విధంగా నామములలోని భేదాన్ని ఆయా గుణాల్ని బట్టి తెలుసుకుని పఠించాలి.

ప్రపంచంలోని శబ్దజాలమంతా దేవీ నామములే. ఇక ప్రత్యేకంగా దేవీ సహస్ర నామములు ఎందుకు? వ్యర్థ ఆయాస, ప్రయాసలు కాదా? అని సందేహం. నిజమే! శబ్దాలన్నీ దేవీ నామములే. అయితే పూర్వం దేవీ భక్తులు ఏ నామముతో స్తుతిస్తే దేవి అనుగ్రహానికి పాత్రులయ్యారో, ఈ నామములకి ఈ మహిమ ఉందని దేవి స్వయంగా వేనిని పేర్కొందో, ఏ నామము ద్వారా ఏయే భక్తులు ఏయే వరాలు ఇప్పించేరో, తాము స్వయంగా అనేక వరాల నిచ్చే శక్తి కలవారయ్యారో – అలాంటి నామములనే ఇందులో లెక్కించారు.

అనేక సహస్ర నామములు ఉన్నాయి కదా! అవును, ఉన్నాయి. అయితే లలితా సహస్ర నామముల ప్రత్యేకత ఏమిటంటే వీనికి ఇతరములకంటె ఎక్కువ మహిమ ఉండడం. అంతేకాదు, ఇవి శీఘ్ర ఫలప్రదాలు. ఇతర నామములతో సాధించలేని ఫలితాలు ఈ సహస్ర నామముల ద్వారా పొందవచ్చును. అందుకే ఎంతోమంది దీన్ని అనుసరిస్తున్నారు. ఈ విషయాలన్నీ 'విష్ణు ధర్మోత్తర పురాణం' ఇలా చెబుతోంది – 'ఓ బ్రాహ్మణ శ్రేష్ఠా! ఏ నామము ఏ కారణంచేత కలిగిందో ఆ నామమునకు ఆ శక్తి ఉంటుంది. అందుకని భక్తుడు ఏ ఫలం కోరుకుంటాడో దానినిబట్టి ఆ నామము పారాయణ చేయాలి. ఉదాహరణకు అన్నం కోరుకునేవాడు 'అన్నదాయై నమః', వసువు (బంగారం)ను కోరుకునేవాడు 'వసుదాయై నమః', భయం పోవాలని కోరుకునేవాడు 'భయాపహాయై నమః', బంధ విముక్తిని కోరుకునేవాడు 'బంధ మోచిన్యై నమః' ఇలా వివిధ

నామములని జపించాలి. దేవి నామములలో దేన్ని జపించినా బంధ నివృత్తి కలుగుతుందని వాయుపురాణం చెబుతోంది.

ఇతర సహస్ర నామముల వలన ఏమీ ప్రయోజనం లేదా? ఎందుకు లేదు! తప్పకుండా ఉంది. కాని లలితా సహస్ర నామము సర్వఫలప్రదం. ఈ నామములలో ప్రత్యేకత పునరుక్తి లేకపోవడం. ఇతర సహస్ర నామములలో చెప్పబడిన నామము మళ్ళీ చెప్పబడుతుంది. లలితా సహస్ర నామములలో ఆ పునరుక్తి లేదు. అయితే చాలా పుస్తకములలో ఈ పునరుక్తి నామములు, తప్పుడు విరుపులతో ముద్రింపబడి కనబడుతున్నాయి. అందువల్ల పారాయణ చేసుకునేవారు పరిపూర్ణ ఫలితం పొందలేకపోతున్నారు.

సంస్కృతంలో భాస్కరరాయలు లలితా సహస్ర నామానికి 'సౌభాగ్య భాస్కరం' అనే చక్కని వ్యాఖ్య వ్రాశారు. ఇది నేటికీ అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి, సకల సౌభాగ్యముల నిచ్చి, లలితా దేవి కృపకు పాత్రులను చేసే భాస్కర సౌభాగ్యమే. ఆ పవిత్ర గ్రంథం ఆధారంగా వెయ్యి నామములను స్పష్టపరుస్తూ, వాటికిగల అనేక విశిష్ట అర్థాలను భాస్కరరాయలవారు తెలిపిన రీతిగా వివరిస్తూ 'సౌభాగ్య భాస్కర దీపిక'గ భక్తులకు అందీయడం జరుగుతోంది. దీనిని పారాయణ చేసుకుని భక్తులు వారి వారి వాంఛితములను తీర్చుకొని దేవీ కృపకు పాత్రులై ధన్యులు కావడమే నాకు తృప్తి.

దీనికి ప్రేరకులు మహామహోపాధ్యాయ, శాస్త్ర నిధి, సహృదయశ్రీ శ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ గారు. వారు అడుగడుగున సరిచూస్తూ, సందేహాలు పరిష్కరిస్తూ, సంపాదకత్వం వహించి నడిపించేరు. వారి ఆశీస్సులతో ఈ గ్రంథం వెలువడుతున్నందుకు సంతోషిస్తూ వారికి హృత్పూర్వక కృతజ్ఞతాభివందనములు అర్పిస్తున్నాను. దేవీ ఉపాసకుడు కీ.శే. బులుసు సుబ్రహ్మణ్యం (నాని) చాలా ఓపిగ్గా నాకు సహకరించేడు. దేవి ఆశీస్సులతో అతనికి సద్గతులు కలగాలని ఆశిస్తున్నాను.

**అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే**
**అందుకొని చదవండి.**

శ్రీరస్తు

శ్రీ బాలా త్రిపురసుందర్యై నమః

# శ్రీ లలితా సహస్రనామ స్తోత్రము

## పూర్వ పీఠికా

**అగస్త్య ఉవాచ :**

అశ్వానన మహాబుద్ధే సర్వశాస్త్ర విశారద
కథితం లలితాదేవ్యా శ్చరితం పరమాద్భుతమ్ 1

పూర్వం ప్రాదుర్భవో మాతు స్తతః పట్టాభిషేచనమ్
భండాసుర వధశ్చైవ విస్తరేణ త్వయోదితః 2

వర్ణితం శ్రీపురం చాపి మహా విభవ విస్తరమ్
శ్రీమత్పంచదశాక్షర్యాః మహిమా వర్ణిత స్తథా 3

షోఢాన్యాసాదయో దేవ్యాః న్యాసఖండే ప్రకీర్తితాః
అంతర్యాగ క్రమశ్చైవ బహిర్యాగ క్రమస్తథా 4

మహాయాగ క్రమశ్చాపి పూజాఖండే సమీరితః
పురశ్చరణ ఖండే తు జపలక్షణ మీరితమ్ 5

హోమఖండే త్వయా ప్రోక్తో హోమద్రవ్య విధిక్రమః
చక్రరాజస్య విద్యాయాః శ్రీదేవ్యాః దేశికాత్మనోః 6

రహస్య ఖండే తాదాత్మ్యం పరస్పర ముదీరితం
స్తోత్ర ఖండే బహువిధాః స్తుతయః పరికీర్తితాః 7

మంత్రిణీ దండినీ దేవ్యోః ప్రోక్తే నామ సహస్రకే
న తు శ్రీ లలితాదేవ్యాః ప్రోక్తం నామ సహస్రకం 8

తత్ర మే సంశయో జాతో హయగ్రీవ! దయానిధే!
కింవా త్వయా విస్మృతః తత్? జ్ఞాత్వా వా సముపేక్షితం? 9

మమ వా యోగ్యతా నాస్తి శ్రోతుం నామసహస్రకం?
కిమర్థం భవతా నోక్తం తత్ర మే కారణం వద 10

**సూత ఉవాచ :**

ఇతి పృష్టో హయగ్రీవో మునినా కుంభజన్మనా
ప్రహృష్టో వచనం ప్రాహ తాపసం కుంభసంభవం 11

**శ్రీ హయగ్రీవ ఉవాచ :**

లోపాముద్రాపతే! అగస్త్య! సావధాన మనా శృణు
నామ్నాంసహస్రం యన్నోక్తం కారణం తద్వదామి తే 12

రహస్యమితి మత్వాఽహం నోక్తవాన్ తే న చాన్యథా
పునశ్చ పృచ్ఛసే భక్త్యా తస్మా త్తత్తే వదామ్యహం 13

బ్రూయా చ్ఛిష్యాయ భక్తాయ రహస్యమపి దేశికః
భవతా న ప్రదేయం స్యా దభక్తాయ కదాచన 14

న శఠాయ న దుష్టాయ నా విశ్వాసాయ కర్హిచిత్
శ్రీమాతృభక్తి యుక్తాయ శ్రీవిద్యారాజ వేదినే 15

ఉపాసకాయ శుద్ధాయ దేయం నామ సహస్రకం
యాని నామ సహస్రాణి సద్య స్సిద్ధి ప్రదాని వై 16

తంత్రేషు లలితాదేవ్యా స్తేషు ముఖ్య మిదం మునే
శ్రీవిద్యైవ తు మంత్రాణాం తత్ర కాది ర్యథాపరా 17

పురానాం శ్రీపురమివ శక్తీనాం లలితా యథా
శ్రీవిద్యోపాసకానాంచ యథా దేవః పర శ్శివః 18

తథా నామ సహస్రేషు వర మేతత్ ప్రకీర్తితమ్
యథాస్య పఠనా ద్దేవీ ప్రీయతే లలితాంబికా 19

అన్య నామ సహస్రస్య పాఠా న్న ప్రీయతే తథా
శ్రీమాతుః ప్రీతయే తస్మా దనిశం కీర్తయే దిదమ్ 20

బిల్వపత్రై శ్చక్రరాజే యో అర్చయే ల్లలితాంబికామ్
పద్మై ర్వా తులసీ పత్రై రేభి ర్నామ సహస్రకైః 21

సద్యః ప్రసాదం కురుతే తస్య సింహాసనేశ్వరీ
చక్రాధిరాజ మభ్యర్చ్య జప్త్వా పంచదశాక్షరీం 22

జపాంతే కీర్తయే న్నిత్య మిదం నామ సహస్రకం
జప పూజా ద్యశక్తశ్చే త్పఠే న్నామ సహస్రకం 23

సాంగార్చనే సాంగజపే యత్ఫలం త దవాప్నుయాత్
ఉపాసనే స్తుతీ రన్యాః పఠే దభ్యుదయో హి సః 24

ఇదం నామ సహస్రంతు కీర్తయే న్నిత్య కర్మవత్
చక్రరాజార్చనం దేవ్యాః జపో నామ్నాంచ కీర్తనమ్ 25

భక్తస్య కృత్య మేతావదన్య దభ్యుదయం విదుః
భక్త స్యావశ్యక మిదం నామ సాహస్ర కీర్తనం 26

తత్ర హేతుం ప్రవక్ష్యామి శృణు త్వం కుంభసంభవ!
పురా శ్రీ లలితాదేవీ భక్తానాం హిత కామ్యయా 27

వాగ్దేవీ ర్వశినీ ముఖ్యా స్సమాహూయేద మబ్రవీత్
'వాగ్దేవతాః వశిన్యాద్యాః శృణుధ్వం వచనం మమ 28

భవత్యో మత్ప్రసాదేన ప్రోల్లస ద్వాగ్విభూతయః
మద్భక్తానాం వాగ్విభూతి ప్రదానే వినియోజితాః 29

మచ్చక్రస్య రహస్యజ్ఞా మమ నామ పరాయణాః
మమ స్తోత్ర విధానాయ తస్మా దాజ్ఞాపయామి వః 30

కురుధ్వ మంకితం స్తోత్రం మమ నామ సహస్రకైః
యేన భక్త్యై స్తుతాయా మే సద్యః ప్రీతిపరా భవేత్' 31

ఇత్యాజ్ఞప్తా స్తతో దేవ్య శ్రీదేవ్యా లలితాంబయా
రహస్యై ర్నామభి ర్దివ్యై శ్చక్రుః స్తోత్ర మనుత్తమం 32

రహస్యనామ సాహస్ర మితి తద్విశ్రుతం పరం
తతః కదాచిత్సదసి స్థిత్వా సింహాసనేఽంబికా 33

స్వసేవావసరం ప్రాదా త్సర్వేషాం కుంభసంభవ
సేవార్థ మాగతా స్తత్ర బ్రహ్మాణీ బ్రహ్మకోటయః 34

లక్ష్మీనారాయణానాంచ కోటయ స్సముపాగతాః
గౌరీకోటి సమేతానాం రుద్రాణామపి కోటయః 35

మంత్రిణీ దండినీముఖ్యా స్సేవార్థం యాః సమాగతాః
శక్తయో వివిధాకారా స్తాసా సంఖ్యా న విద్యతే 36

దివ్యౌఘా మానవౌఘాశ్చ సద్ధౌఘాశ్చ సమాగతాః
తత్ర శ్రీ లలితాదేవీ సర్వేషాం దర్శనం దదౌ 37

తేషు దృష్ట్వోపవిష్టేషు స్వేస్వే స్థానే యథాక్రమం
తత్ర శ్రీ లలితాదేవీ కటాక్షాక్షేప చోదితాః 38

ఉత్థాయ వశినీ ముఖ్యాః బద్ధాంజలి పుటా స్తదా
అస్తువన్నామ సాహస్రై స్స్వకృతై ర్లలితాంబికాం 39

శ్రుత్వా స్తవం ప్రసన్నాఽభూ ల్లలితా పరమేశ్వరీ
సర్వే తే విస్మయం జగ్ము ర్యే తత్ర సదసి స్థితాః 40

తతః ప్రోవాచ లలితా సదస్యాన్ దేవతా గణాన్
మమాజ్ఞాయైవ వాగ్దేవ్య శ్చక్రుస్స్తోత్ర మనుత్తమమ్ 41

అంకితం నామభిర్దివ్యై ర్మమ ప్రీతి విధాయకైః
తత్పఠధ్వం సదా యూయం స్తోత్రం మత్ప్రీతివృద్ధయే 42

ప్రవర్తయధ్వం భక్తేషు మమ నామ సహస్రకం
ఇదం నామసహస్రం మే యో భక్తః పఠతే సకృత్ 43

స మే ప్రియతమా జ్ఞేయ స్తస్మై కామాన్ దదామ్యహం
శ్రీచక్రే మాం సమభ్యర్చ్య జప్త్వా పంచదశాక్షరీమ్ 44

పశ్చాన్నామసాహస్రం యే కీర్తయే న్మమ తుష్టయే
మామర్చయతువా మావా విద్యాం జపతువా నవా 45

కీర్తయే న్నామసాహస్ర మిదం మత్ప్రీతయే సదా
మత్ప్రీత్యా సకలాన్కామాన్ లభతే నాత్రసంశయః 46

తస్మా న్నామసహస్రం మే కీర్తయధ్వం సదాదరాత్

**శ్రీ హయగ్రీవ ఉవాచ :**

ఇది శ్రీ లలితేశానీ శాస్తి దేవాన్ సహానుగాన్ 47

తదాజ్ఞయా తదారభ్య బ్రహ్మ విష్ణు మహేశ్వరాః
శక్తయో మంత్రిణీ ముఖ్యా ఇదం నామసహస్రకమ్ 48

పఠంతి భక్త్యా సతతం లలితా పరితుష్టయే
తస్మాదవశ్యం భక్తేన కీర్తనీయ మిదం మునే 49

ఆవశ్యకత్వే హేతు స్తే మయా ప్రోక్తో మునీశ్వర
ఇదానీం నామసాహస్రం వక్ష్యామి శ్రద్ధయాశృణు 50

**ఇతి శ్రీ బ్రహ్మాండ పురాణే ఉత్తరఖండే శ్రీ హయగ్రీవాగస్త్య సంవాదే**
**శ్రీ లలితా రహస్యనామ సాహస్ర పూర్వభాగోనామ ప్రథమోఽధ్యాయః**

శ్రీరస్తు

శ్రీ బాలా త్రిపురసుందర్యై నమః

# శ్రీ లలితా సహస్రనామ స్తోత్రము

శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ
చిదగ్నికుండసంభూతా దేవకార్యసముద్యతా 1

ఉద్యద్భానుసహస్రాభా చతుర్బాహుసమన్వితా
రాగస్వరూపపాశాఢ్యా క్రోధాకారాంకుశోజ్జ్వలా 2

మనోరూపేక్షుకోదండా పంచతన్మాత్రసాయకా
నిజారుణప్రభాపూరమజ్జద్బ్రహ్మాండమండలా 3

చంపకాశోకపున్నాగసౌగంధికలసత్కచా
కురువిందమణిశ్రేణీకనత్కోటీరమండితా 4

అష్టమీచంద్రవిభ్రాజదళికస్థలశోభితా
ముఖచంద్రకలంకాభమృగనాభివిశేషకా 5

వదనస్మరమాంగల్యగృహతోరణచిల్లికా
వక్త్రలక్ష్మీపరీవాహచలన్మీనాభలోచనా 6

నవచంపకపుష్పాభనాసాదండవిరాజితా
తారాకాంతితిరస్కారినాసాభరణభాసురా 7

కదంబమంజరీక్లృప్తకర్ణపూరమనోహరా
తాటంకయుగళీభూతతపనోడుపమండలా 8

పద్మరాగశిలాదర్శపరిభావికపోలభూః
నవవిద్రుమబింబశ్రీన్యక్కారిరదనచ్ఛదా 9

శుద్ధవిద్యాంకురాకారద్విజపంక్తిద్వయోజ్జ్వలా
కర్పూరవీటికామోదసమాకర్షిదిగంతరా 10

నిజసల్లాపమాధుర్యవినిర్భర్త్సితకచ్ఛపీ
మందస్మితప్రభాపూరమజ్జత్కామేశమానసా 11

అనాకలితసాదృశ్యచిబుకశ్రీవిరాజితా
కామేశబద్ధమాంగల్యసూత్రశోభితకంథరా 12

కనకాంగదకేయూరకమనీయభుజాన్వితా
రత్నగ్రైవేయచింతాకలోలముక్తాఫలాన్వితా 13

కామేశ్వరప్రేమరత్నమణిప్రతిపణస్తనీ
నాభ్యాలవాలరోమాళిలతాఫలకుచద్వయీ 14

లక్ష్యరోమలతాధారతాసమున్నేయమధ్యమా
స్తనభారదళన్మధ్యపట్టబంధవళిత్రయా 15

అరుణారుణకౌసుంభవస్త్రభాస్వత్కటీతటీ
రత్నకింకిణికారమ్యరశనాదామభూషితా 16

కామేశజ్ఞాతసౌభాగ్యమార్దవోరుద్వయాన్వితా
మాణిక్యముకుటాకారజానుద్వయవిరాజితా 17

ఇంద్రగోపపరిక్షిప్తస్మరతూణాభజంఘికా
గూఢగుల్ఫా కూర్మపృష్ఠజయిష్ణుప్రపదాన్వితా 18

నఖదీధితిసంఛన్న నమజ్జనతమోగుణా
పదద్వయప్రభాజాలపరాకృతసరోరుహా 19

శింజానమణిమంజీరమండితశ్రీపదాంబుజా
మరాళీమందగమనా మహాలావణ్యశేవధిః 20

సర్వారుణ అనవద్యాంగీ సర్వాభరణభూషితా
శివకామేశ్వరాంకస్థా శివా స్వాధీనవల్లభా 21

సుమేరుమధ్యశృంగస్థా శ్రీమన్నగరనాయికా
చింతామణిగృహాంతస్థా పంచబ్రహ్మాసనస్థితా 22

మహాపద్మాటవీసంస్థా కదంబవనవాసినీ
సుధాసాగరమధ్యస్థా కామాక్షీ కామదాయినీ 23

దేవర్షిగణసంఘాతస్తూయమానాత్మవైభవా
భండాసురవధోద్యుక్తశక్తిసేనాసమన్వితా 24

సంపత్కరీసమారూఢసింధురవ్రజసేవితా
అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటికోటిభిరావృతా 25

చక్రరాజరథారూఢసర్వాయుధపరిష్కృతా
గేయచక్రరథారూఢమంత్రిణీపరిసేవితా 26

కిరిచక్రరథారూఢదండనాథాపురస్కృతా
జ్వాలామాలినికాక్షిప్తవహ్నిప్రాకారమధ్యగా 27

భండసైన్యవధోద్యుక్తశక్తివిక్రమహర్షితా
నిత్యాపరాక్రమాటోపనిరీక్షణసముత్సుకా 28

భండపుత్రవధోద్యుక్తబాలావిక్రమనందితా
మంత్రిణ్యంబావిరచితవిషంగవధతోషితా 29

విశుక్రప్రాణహరణవారాహీవీర్యనందితా
కామేశ్వరముఖాలోకకల్పితశ్రీగణేశ్వరా 30

మహాగణేశనిర్భిన్నవిఘ్నయంత్రప్రహర్షితా
భండాసురేంద్రనిర్ముక్తశస్త్రప్రత్యస్త్రవర్షిణీ 31

కరాంగులినఖోత్పన్ననారాయణదశాకృతిః
మహాపాశుపతాస్త్రాగ్నినిర్దగ్ధాసురసైనికా 32

కామేశ్వరాస్త్రనిర్దగ్ధసభండాసురశూన్యకా
బ్రహ్మోపేంద్రమహేంద్రాదిదేవసంస్తుతవైభవా 33

హరనేత్రాగ్నిసందగ్ధకామసంజీవనౌషధిః
శ్రీమద్వాగ్భవకూటైకస్వరూపముఖపంకజా 34

కంఠాధఃకటిపర్యంతమధ్యకూటస్వరూపిణీ
శక్తికూటైకతాపన్నకట్యధోభాగధారిణీ 35

మూలమంత్రాత్మికా మూలకూటత్రయకలేబరా
కులామృతైకరసికా కులసంకేతపాలినీ 36

కులాంగనా కులాంతస్థా కౌలినీ కులయోగినీ
అకులా సమయాంతస్థా సమయాచారతత్పరా 37

మూలాధారైకనిలయా బ్రహ్మగ్రంధివిభేదినీ
మణిపూరాంతరుదితా విష్ణుగ్రంధివిభేదినీ 38

ఆజ్ఞాచక్రాంతరాళస్థా రుద్రగ్రంధివిభేదినీ
సహస్రారాంబుజారూఢా సుధాసారాభివర్షిణీ 39

తటిల్లతాసమరుచి ష్షట్చక్రోపరిసంస్థితా
మహాసక్తిః కుండలినీ బిసతంతుతనీయసీ 40

భవానీ భావనాగమ్యా భవారణ్యకుఠారికా
భద్రప్రియా భద్రమూర్తి ర్భక్తసౌభాగ్యదాయినీ 41

భక్తిప్రియా భక్తిగమ్యా భక్తివశ్యా భయాపహా
శాంభవీ శారదారాధ్యా శర్వాణీ శర్మదాయినీ 42

శాంకరీ శ్రీకరీ సాధ్వీ శరచ్చంద్రనిభాననా
శాతోదరీ శాంతిమతీ నిరాధారా నిరంజనా 43

నిర్లేపా నిర్మలా నిత్యా నిరాకారా నిరాకులా
నిర్గుణా నిష్కలా శాంతా నిష్కామా నిరుపప్లవా 44

నిత్యముక్తా నిర్వికారా నిష్ప్రపంచా నిరాశ్రయా
నిత్యశుద్ధా నిత్యబుద్ధా నిరవద్యా నిరంతరా 45

నిష్కారణా నిష్కళంకా నిరుపాధి ర్నిరీశ్వరా
నీరాగా రాగమథనీ నిర్మదా మదనాశినీ 46

నిశ్చింతా నిరహంకారా నిర్మోహా మోహనాశినీ
నిర్మమా మమతాహంత్రీ నిష్పాపా పాపనాశినీ 47

నిష్క్రోధా క్రోధశమనీ నిర్లోభా లోభనాశినీ
నిస్సంశయా సంశయఘ్నీ నిర్భవా భవనాశినీ 48

నిర్వికల్పా నిరాబాధా నిర్భేదా భేదనాశినీ
నిర్నాశా మృత్యుమథనీ నిష్క్రియా నిష్పరిగ్రహా 49

నిస్తులా నీలచికురా నిరపాయా నిరత్యయా
దుర్లభా దుర్గమా దుర్గా దుఃఖహంత్రీ సుఖప్రదా 50

దుష్టదూరా దురాచారశమనీ దోషవర్జితా
సర్వజ్ఞా సాంద్రకరుణా సమానాధికవర్జితా 51

సర్వశక్తిమయీ సర్వమంగళా సద్గతిప్రదా
సర్వేశ్వరీ సర్వమయీ సర్వమంత్రస్వరూపిణీ 52

సర్వయంత్రాత్మికా సర్వతంత్రాత్మికా మనోన్మనీ
మాహేశ్వరీ మహాదేవీ మహాలక్ష్మీ ర్మృడప్రియా 53

మహారూపా మహాపూజ్యా మహాపాతకనాశినీ
మహామాయా మహాసత్త్వా మహాశక్తి ర్మహారతిః 54

మహాభోగా మహైశ్వర్యా మహావీర్యా మహాబలా
మహాబుద్ధి ర్మహాసిద్ధి ర్మహాయోగీశ్వరేశ్వరీ 55

మహాతంత్రా మహామంత్రా మహాయంత్రా మహాసనా
మహాయాగక్రమారాధ్యా మహాభైరవపూజితా 56

మహేశ్వరమహాకల్పమహాతాండవసాక్షిణీ
మహాకామేశమహిషీ మహాత్రిపురసుందరీ 57

చతుష్షష్ట్యుపచారాఢ్యా చతుష్షష్టికళామయీ
మహాచతుష్షష్టికోటియోగినీగణసేవితా 58

మనువిద్యా చంద్రవిద్యా చంద్రమండలమధ్యగా
చారురూపా చారుహాసా చారుచంద్రకళాధరా 59

చరాచరజగన్నాథా చక్రరాజనికేతనా
పార్వతీ పద్మనయనా పద్మరాగసమప్రభా 60

పంచప్రేతాసనాసీనా పంచబ్రహ్మస్వరూపిణీ
చిన్మయీ పరమానందా విజ్ఞానఘనరూపిణీ 61

ధ్యానధ్యాతృధ్యేయరూపా ధర్మాధర్మవివర్జితా
విశ్వరూపా జాగరిణీ స్వపన్తీ తైజసాత్మికా 62

సుప్తా ప్రాజ్ఞాత్మికా తుర్యా సర్వావస్థావివర్జితా
సృష్టికర్త్రీ బ్రహ్మరూపా గోప్త్రీ గోవిందరూపిణీ 63

సంహారిణీ రుద్రరూపా తిరోధానకరీ శ్వరీ
సదాశివాఽనుగ్రహదా పంచకృత్యపరాయణా 64

భానుమండలమధ్యస్థా భైరవీ భగమాలినీ
పద్మాసనా భగవతీ పద్మనాభసహోదరీ 65

ఉన్మేషనిమిషోత్పన్నవిపన్నభువనావళీ
సహస్రశీర్షవదనా సహస్రాక్షీ సహస్రపాత్ 66

ఆబ్రహ్మకీటజననీ వర్ణాశ్రమవిధాయినీ
నిజాజ్ఞారూపనిగమా పుణ్యాపుణ్యఫలప్రదా 67

శ్రుతిసీమంతసిందూరీకృతపాదాబ్జధూళికా
సకలాగమసందోహశుక్తిసంపుటమౌక్తికా 68

పురుషార్థప్రదా పూర్ణా భోగినీ భువనేశ్వరీ
అంబికా అనాదినిధనా హరిబ్రహ్మేంద్రసేవితా 69

నారాయణీ నాదరూపా నామరూపవివర్జితా
హ్రీంకారీ హ్రీమతీ హృద్యా హేయోపాదేయవర్జితా 70

రాజరాజార్చితా రాజ్ఞీ రమ్యా రాజీవలోచనా
రంజనీ రమణీ రస్యా రణత్కింకిణిమేఖలా 71

రమా రాకేందువదనా రతిరూపా రతిప్రియా
రక్షాకరీ రాక్షసఘ్నీ రామా రమణలంపటా 72

కామ్యా కామకలారూపా కదంబకుసుమప్రియా
కల్యాణీ జగతీకందా కరుణారససాగరా 73

కలావతీ కలాలాపా కాంతా కాదంబరీప్రియా
వరదా వామనయనా వారుణీమదవిహ్వలా 74

విశ్వాధికా వేదవేద్యా వింధ్యాచలనివాసినీ
విధాత్రీ వేదజననీ విష్ణుమాయా విలాసినీ 75

క్షేత్రస్వరూపా క్షేత్రేశీ క్షేత్రక్షేత్రజ్ఞపాలినీ
క్షయవృద్ధివినిర్ముక్తా క్షేత్రపాలసమర్చితా 76

విజయా విమలా వంద్యా వందారుజనవత్సలా
వాగ్వాదినీ వామకేశీ వహ్నిమండలవాసినీ 77

భక్తిమత్కల్పలతికా పశుపాశవిమోచనీ
సంహీతాశేషపాషండా సదాచారప్రవర్తికా 78

తాపత్రయాగ్నిసంతప్తసమాహ్లాదనచంద్రికా
తరుణీ తాపసారాధ్యా తనుమధ్యా తమోపహా 79

చితి స్తత్పదలక్ష్యార్థా చిదేకరసరూపిణీ
స్వాత్మానందలవీభూతబ్రహ్మాద్యానందసంతతిః 80

పరా ప్రత్యక్చితీరూపా పశ్యంతీ పరదేవతా
మధ్యమా వైఖరీరూపా భక్తమానసహంసికా 81

కామేశ్వరప్రాణనాడీ కృతజ్ఞా కామపూజితా
శృంగారరససంపూర్ణా జయా జాలంధరస్థితా 82

ఓడ్యాణపీఠనిలయా బిందుమండలవాసినీ
రహోయాగక్రమారాధ్యా రహస్తర్పణతర్పితా 83

సద్యఃప్రసాదినీ విశ్వసాక్షిణీ సాక్షివర్జితా
షడంగదేవతాయుక్తా షాడ్గుణ్యపరిపూరితా 84

నిత్యక్లిన్నా నిరుపమా నిర్వాణసుఖదాయినీ
నిత్యాషోడశికారూపా శ్రీకంఠార్ధశరీరిణీ 85

ప్రభావతీ ప్రభారూపా ప్రసిద్ధా పరమేశ్వరీ
మూలప్రకృతి రవ్యక్తా వ్యక్తావ్యక్తస్వరూపిణీ 86

వ్యాపినీ వివిధాకారా విద్యాఽవిద్యాస్వరూపిణీ
మహాకామేశనయనకుముదాహ్లాదకౌముదీ 87

భక్తహార్దతమోభేదభానుమద్భానుసంతతిః
శివదూతీ శివారాధ్యా శివమూర్తి శ్శివంకరీ 88

శివప్రియా శివపరా శిష్టేష్టా శిష్టపూజితా
అప్రమేయా స్వప్రకాశా మనోవాచామగోచరా 89

చిచ్ఛక్తి శ్చేతనారూపా జడశక్తి ర్జడాత్మికా
గాయత్రీ వ్యాహృతి స్సంధ్యా ద్విజబృందనిషేవితా 90

తత్త్వాసనా తత్త్వమయీ పంచకోశాంతరస్థితా
నిస్సీమమహిమా నిత్యయౌవనా మదశాలినీ 91

మదఘూర్ణితరక్తాక్షీ మదపాటలగండభూః
చందనద్రవదిగ్ధాంగీ చాంపేయకుసుమప్రియా 92

కుశలా కోమలాకారా కురుకుళ్ళా కులేశ్వరీ
కులకుండాలయా కౌలమార్గతత్పరసేవితా 93

కుమారగణనాథాంబా తుష్టిః పుష్టి ర్మతి ర్ధృతిః
శాంతి స్స్వస్తిమతీ కాంతి ర్నందినీ విఘ్ననాశినీ 94

తేజోవతీ త్రినయనా లోలాక్షీకామరూపిణీ
మాలినీ హంసినీ మాతా మలయాచలవాసినీ 95

సుముఖీ నలినీ సుభ్రూః శోభనా సురనాయికా
కాలకంఠీ కాంతిమతీ క్షోభిణీ సూక్ష్మరూపిణీ 96

వజ్రేశ్వరీ వామదేవీ వయోవస్థావివర్జితా
సిద్ధేశ్వరీ సిద్ధవిద్యా సిద్ధమాతా యశస్వినీ 97

విశుద్ధిచక్రనిలయా ఆరక్తవర్ణా త్రిలోచనా
ఖట్వాంగాదిప్రహరణా వదనైకసమన్వితా 98

పాయసాన్నప్రియా త్వక్స్థా పశులోకభయంకరీ
అమృతాదిమహాశక్తిసంవృతా డాకినీశ్వరీ 99

అనాహతాబ్జనిలయా శ్యామాభా వదనద్వయా
దంష్ట్రోజ్జ్వలా అక్షమాలాదిధరా రుధిరసంస్థితా 100

కాళరాత్ర్యాదిశక్త్యౌఘవృతా స్నిగ్ధౌదనప్రియా
మహావీరేంద్రవరదా రాకిణ్యంబాస్వరూపిణీ 101

మణిపూరాబ్జనిలయా వదనత్రయసంయుతా
వజ్రాదికాయుధోపేతా డామర్యాదిభిరావృతా 102

రక్తవర్ణా మాంసనిష్ఠా గుడాన్నప్రీతమానసా
సమస్తభక్తసుఖదా లాకిన్యంబాస్వరూపిణీ 103

స్వాధిష్ఠానాంబుజగతా చతుర్వక్త్రమనోహరా
శూలాద్యాయుధసంపన్నా పీతవర్ణా అతిగర్వితా 104

మేదోనిష్ఠా మధుప్రీతా బంధిన్యాదిసమన్వితా
దధ్యన్నాసక్తహృదయా కాకినీరూపధారిణీ 105

మూలాధారాంబుజారూఢా పంచవక్త్రా అస్థిసంస్థితా
అంకుశాదిప్రహరణా వరదాదినిషేవితా 106

ముద్గౌదనాసక్తచిత్తా సాకిన్యంబాస్వరూపిణీ
ఆజ్ఞాచక్రాబ్జనిలయా శుక్లవర్ణా షడాననా 107

మజ్జాసంస్థా హంసవతీముఖ్యశక్తిసమన్వితా
హరిద్రాన్నైకరసికా హాకినీరూపధారిణీ 108

సహస్రదళపద్మస్థా సర్వవర్ణోపశోభితా
సర్వాయుధధరా శుక్లసంస్థితా సర్వతోముఖీ 109

సర్వౌదనప్రీతచిత్తా యాకిన్యంబాస్వరూపిణీ
స్వాహా స్వధా అమతి ర్మేధా శ్రుతిః స్మృతి రనుత్తమా 110

పుణ్యకీర్తిః పుణ్యలభ్యా పుణ్యశ్రవణకీర్తనా
పులోమజార్చితా బంధమోచనీ బంధురాలకా 111

విమర్శరూపిణీ విద్యా వియదాదిజగత్ప్రసూః
సర్వవ్యాధిప్రశమనీ సర్వమృత్యునివారిణీ 112

అగ్రగణ్యా అచింత్యరూపా కలికల్మషనాశినీ
కాత్యాయనీ కాలహంత్రీ కమలాక్షనిషేవితా 113

తాంబూలపూరితముఖీ దాడిమీకుసుమప్రభా
మృగాక్షీ మోహినీ ముఖ్యా మృడానీ మిత్రరూపిణీ 114

నిత్యతృప్తా భక్తనిధి ర్నియంత్రీ నిఖిలేశ్వరీ
మైత్ర్యాదివాసనాలభ్యా మహాప్రళయసాక్షిణీ 115

పరాశక్తిః పరానిష్ఠా ప్రజ్ఞానఘనరూపిణీ
మాధ్వీపానాలసా మత్తా మాతృకావర్ణరూపిణీ 116

మహాకైలాసనిలయా మృణాళమృదుదోర్లతా
మహనీయా దయామూర్తి ర్మహాసామ్రాజ్యశాలినీ 117

ఆత్మవిద్యా మహావిద్యా శ్రీవిద్యా కామసేవితా
శ్రీషోడశాక్షరీవిద్యా త్రికూటా కామకోటికా 118

కటాక్షకింకరీభూతకమలాకోటిసేవితా
శిరస్థితా చంద్రనిభా ఫాల స్థేంద్రధనుఃప్రభా 119

హృదయస్థా రవిప్రఖ్యా త్రికోణాంతరదీపికా
దాక్షాయణీ దైత్యహంత్రీ దక్షయజ్ఞవినాశినీ 120

దరాందోళితదీర్ఘాక్షీ దరహాసోజ్జ్వలన్ముఖీ
గురుమూర్తి ర్గుణనిధి ర్గోమాతా గుహజన్మభూః 121

దేవేశీ దండనీతిస్థా దహరాకాశరూపిణీ
ప్రతిపన్ముఖ్యరాకాంతతిథిమండలపూజితా 122

కలాత్మికా కలానాథా కావ్యాలాపవిమోదినీ
సచామరరమావాణీసవ్యదక్షిణసేవితా 123

ఆదిశక్తి రమే యాత్మా పరమా పావనాకృతిః
అనేకకోటిబ్రహ్మాండజననీ దివ్యవిగ్రహా 124

క్లీంకారీ కేవలా గుహ్యా కైవల్యపదదాయినీ
త్రిపురా త్రిజగద్వంద్యా త్రిమూర్తి స్త్రిదశేశ్వరీ 125

త్ర్యక్షరీ దివ్యగంధాఢ్యా సిందూరతిలకాంచితా
ఉమా శైలేంద్రతనయా గౌరీ గంధర్వసేవితా 126

విశ్వగర్భా స్వర్ణగర్భా అవరదా వాగధీశ్వరీ
ధ్యానగమ్యా అపరిచ్ఛేద్యా జ్ఞానదా జ్ఞానవిగ్రహా 127

సర్వవేదాంతసంవేద్యా సత్యానందస్వరూపిణీ
లోపాముద్రార్చితా లీలాక్లుప్తబ్రహ్మాండమండలా 128

అదృశ్యా దృశ్యరహితా విజ్ఞాత్రీ వేద్యవర్జితా
యోగినీ యోగదా యోగ్యా యోగానందా యుగంధరా 129

ఇచ్ఛాశక్తిర్జ్ఞానశక్తిక్రియాశక్తిస్స్వరూపిణీ
సర్వాధారా సుప్రతిష్ఠా సదసద్రూపధారిణీ 130

అష్టమూర్తి రజాజేత్రీ లోకయాత్రావిధాయినీ
ఏకాకినీ భూమరూపా నిర్ద్వైతా ద్వైతవర్జితా 131

అన్నదా వసుదా వృద్ధా బ్రహ్మాత్మైక్యస్వరూపిణీ
బృహతీ బ్రాహ్మణీ బ్రాహ్మీ బ్రహ్మానందా బలిప్రియా 132

భాషారూపా బృహత్సేనా భావాభావవివర్జితా
సుఖారాధ్యా శుభకరీ శోభనాసులభాగతిః 133

రాజరాజేశ్వరీ రాజ్యదాయినీ రాజ్యవల్లభా
రాజత్కృపా రాజపీఠనివేశితనిజాశ్రితా 134

రాజ్యలక్ష్మీః కోశనాథా చతురంగబలేశ్వరీ
సామ్రాజ్యదాయినీ సత్యసంధా సాగరమేఖలా 135

దీక్షితా దైత్యశమనీ సర్వలోకవశంకరీ
సర్వార్థదాత్రీ సావిత్రీ సచ్చిదానందరూపిణీ 136

దేశకాలాపరిచ్ఛిన్నా సర్వగా సర్వమోహినీ
సరస్వతీ శాస్త్రమయీ గుహాంబా గుహ్యరూపిణీ 137

సర్వోపాధివినిర్ముక్తా సదాశివపతివ్రతా
సంప్రదాయేశ్వరీ సాధ్వీ గురుమండలరూపిణీ 138

కులోత్తీర్ణా భగారాధ్యా మాయా మధుమతీ మహీ
గణాంబా గుహ్యకారాధ్యా కోమలాంగీ గురుప్రియా 139

స్వతంత్రా సర్వతంత్రేశీ దక్షిణామూర్తిరూపిణీ
సనకాదిసమారాధ్యా శివజ్ఞానప్రదాయినీ 140

చిత్కళా ఆనందకలికా ప్రేమరూపా ప్రియంకరీ
నామపారాయణప్రీతా నందివిద్యా నటేశ్వరీ 141

మిధ్యాజగదధిష్ఠానా ముక్తిదా ముక్తిరూపిణీ
లాస్యప్రియా లయకరీ లజ్జా రంభాదివందితా 142

భవదావసుధావృష్టిః పాపారణ్యదవానలా
దౌర్భాగ్యతూలవాతూలా జరాధ్వాంతరవిప్రభా 143

భాగ్యాబ్ధిచంద్రికా భక్తచిత్తకేకిఘనాఘనా
రోగపర్వతదంభోళి ర్మృత్యుదారుకుఠారికా 144

మహేశ్వరీ మహాకాళీ మహాగ్రాసా మహాశనా
అపర్ణా చండికా చండముండాసురనిషూదనీ 145

క్షరాక్షరాత్మికా సర్వలోకేశీ విశ్వధారిణీ
త్రివర్గదాత్రీ సుభగా త్ర్యంబకా త్రిగుణాత్మికా 146

స్వర్గాపవర్గదా శుద్ధా జపాపుష్పనిభాకృతిః
ఓజోవతీ ద్యుతిధరా యజ్ఞరూపా ప్రియవ్రతా 147

దురారాధ్యా దురాధర్షా పాటలీకుసుమప్రియా
మహతీ మేరునిలయా మందారకుసుమప్రియా 148

వీరారాధ్యా విరాడ్రూపా విరజా విశ్వతోముఖీ
ప్రత్యగ్రూపా పరాకాశా ప్రాణదా ప్రాణరూపిణీ 149

మార్తండభైరవారాధ్యా మంత్రిణీన్యస్తరాజ్యధూః
త్రిపురేశీ జయత్సేనా నిస్త్రైగుణ్యా పరాపరా 150

సత్యజ్ఞానానందరూపా సామరస్యపరాయణా
కపర్దినీ కళామాలా కామధు క్కామరూపిణీ 151

కళానిధిః కావ్యకళా రసజ్ఞా రసశేవధిః
పుష్టా పురాతనా పూజ్యా పుష్కరా పుష్కరేక్షణా 152

పరంజ్యోతిః పరంధామ పరమాణుః పరాత్పరా
పాశహస్తా పాశహంత్రీ పరమంత్రవిభేదినీ 153

మూర్తా అమూర్తా అనిత్యతృప్తా మునిమానసహంసికా
సత్యవ్రతా సత్యరూపా సర్వాంతర్యామినీ సతీ 154

బ్రహ్మాణీ బ్రహ్మ జననీ బహురూపా బుధార్చితా
ప్రసవిత్రీ ప్రచం డాజ్ఞా ప్రతిష్ఠా ప్రకటాకృతిః 155

ప్రాణేశ్వరీ ప్రాణదాత్రీ పంచాశత్పీఠరూపిణీ
విశృంఖలా వివిక్తస్థా వీరమాతా వియత్ప్రసూః 156

ముకుందా ముక్తినిలయా మూలవిగ్రహరూపిణీ
భావజ్ఞా భవరోగఘ్నీ భవచక్రప్రవర్తినీ 157

ఛందస్సారా శాస్త్రసారా మంత్రసారా తలోదరీ
ఉదారకీర్తి రుద్దామవైభవా వర్ణరూపిణీ 158

జన్మమృత్యుజరాతప్తజనవిశ్రాంతిదాయినీ
సర్వోపనిషదుద్ఘుష్టా శాంత్యతీతకలాత్మికా 159

గంభీరా గగనాంతస్థా గర్వితా గానలోలుపా
కల్పనారహితా కాష్ఠా అకాంతా కాన్తార్ధవిగ్రహా 160

కార్యకారణనిర్ముక్తా కామకేళితరంగితా
కనత్కనకతాటంకా లీలావిగ్రహధారిణీ 161

అజా క్షయవినిర్ముక్తా ముగ్ధా క్షిప్రప్రసాదినీ
అంతర్ముఖసమారాధ్యా బహిర్ముఖసుదుర్లభా 162

త్రయీ త్రివర్గనిలయా త్రిస్థా త్రిపురమాలినీ
నిరామయా నిరాలంబా స్వాత్మారామా సుధాస్రుతిః 163

సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితా
యజ్ఞప్రియా యజ్ఞకర్త్రీ యజమానస్వరూపిణీ 164

ధర్మాధారా ధనాధ్యక్షా ధనధాన్యవివర్ధినీ
విప్రప్రియా విప్రరూపా విశ్వభ్రమణకారిణీ 165

విశ్వగ్రాసా విద్రుమాభా వైష్ణవీ విష్ణురూపిణీ
అయోని ర్యోనినిలయా కూటస్థా కులరూపిణీ 166

వీరగోష్ఠీప్రియా వీరా నైష్కర్మ్యా నాదరూపిణీ
విజ్ఞానకలనా కల్యా విదగ్ధా బైందవాసనా 167

తత్త్వాధికా తత్త్వమయీ తత్త్వమర్థస్వరూపిణీ
సామగానప్రియా సోమ్యా సదాశివకుటుంబినీ 168

సవ్యాపసవ్యమార్గస్థా సర్వాపద్వినివారిణీ
స్వస్థా స్వభావమధురా ధీరా ధీరసమర్చితా 169

చైతన్యార్ఘ్యసమారాధ్యా చైతన్యకుసుమప్రియా
సదోదితా సదాతుష్టా తరుణాదిత్యపాటలా 170

దక్షిణాదక్షిణారాధ్యా దరస్మేరముఖాంబుజా
కౌలినీకేవలా అనర్ఘ్యకైవల్యపదదాయినీ 171

స్తోత్రప్రియా స్తుతిమతీ శ్రుతిసంస్తుతవైభవా
మనస్వినీ మానవతీ మహేశీ మంగళాకృతిః 172

విశ్వమాతా జగద్ధాత్రీ విశాలాక్షీ విరాగినీ
ప్రగల్భా పరమోదారా పరామోదా మనోమయీ 173

వ్యోమకేశీ విమానస్థా వజ్రిణీ వామకేశ్వరీ
పంచయజ్ఞప్రియా పంచప్రేతమంచాధిశాయినీ 174

పంచమీ పంచభూతేశీ పంచసంఖ్యోపచారిణీ
శాశ్వతీ శాశ్వతైశ్వర్యా శర్మదా శంభుమోహినీ 175

ధరా ధరసుతా ధన్యా ధర్మిణీ ధర్మవర్ధినీ
లోకాతీతా గుణాతీతా సర్వాతీతా శమాత్మికా 176

బంధూకకుసుమప్రఖ్యా బాలా లీలావినోదినీ
సుమంగలీ సుఖకరీ సువేషాఢ్యా సువాసినీ 177

సువాసిన్యర్చనప్రీతా ఆశోభనా శుద్ధమానసా
బిందుతర్పణసంతుష్టా పూర్వజా త్రిపురాంబికా 178

దశముద్రాసమారాధ్యా త్రిపురాశ్రీవశంకరీ
జ్ఞానముద్రా జ్ఞానగమ్యా జ్ఞానజ్ఞేయస్వరూపిణీ 179

యోనిముద్రా త్రిఖండేశీ త్రిగు ణాంబా త్రికోణగా
అనఘా అద్భుతచారిత్రా వాంఛితార్థప్రదాయినీ 180

అభ్యాసాతిశయజ్ఞాతా షడధ్వాతీతరూపిణీ
అవ్యాజకరుణామూర్తి రజ్ఞానధ్వాంతదీపికా 181

ఆబాలగోపవిదితా సర్వానుల్లంఘ్యశాసనా
శ్రీచక్రరాజనిలయా శ్రీమత్త్రిపురసుందరీ 182

**శ్రీశివా శివశక్త్యైక్యరూపిణీ లలితాంబికా**

**ఏవం శ్రీలలితాదేవ్యాః నామ్నాం సాహస్రకం జగుః**

**ఇతి శ్రీ బ్రహ్మాండ పురాణే ఉత్తరఖండే శ్రీ హయగ్రీవాగస్త్య సంవాదే**

**శ్రీ లలితా రహస్యనామ సాహస్ర స్తోత్ర కథనం నామ ద్వితీయోధ్యాయః**

# శ్రీ లలితా సహస్రనామ స్తోత్రము

## ఉత్తర పీఠికా

**ఫలశ్రుతిః**

ఇత్యేతన్నామ సాహస్రం కథితం తే ఘటోద్భవ
రహస్యానాం రహస్యంచ లలితా ప్రీతిదాయకమ్ 1

సర్వాపమృత్యు శమనం కాలమృత్యు నివారణం
సర్వ జ్వరార్తి శమనం దీర్ఘాయుష్య ప్రదాయకమ్ 2

అనేన సదృశం స్తోత్రం న భూతం న భవిష్యతి
సర్వరోగ ప్రశమనం సర్వ సంపత్ప్రవర్ధకమ్ 3

పుత్రప్రద మపుత్రాణాం పురుషార్థ ప్రదాయకం
ఇదం విశేషా చ్ఛ్రీదేవ్యాస్స్తోత్రం ప్రీతివిధాయకమ్ 4

జపేన్నిత్యం ప్రయత్నేన లలితోపాస్తి తత్పరః
ప్రాతస్స్నాత్వా విధానేన సంధ్యాకర్మ సమాప్యచ 5

పూజాగృహం తతో గత్వా చక్రరాజం సమర్చయేత్
విద్యాం జపే త్సహస్రంవా త్రిశతం శతమేవవా 6

రహస్యనామ సాహస్ర మిదం పశ్చా త్పఠే న్నరః
జన్మమధ్యే సకృచ్చాపి య ఏత త్పఠతే సుధీః 7

తస్య పుణ్యఫలం వక్ష్యే శ్రుణు త్వం కుంభసంభవ!
గంగాది సర్వతీర్థేషు యస్స్నాయా త్కోటి జన్మసు 8

కోటిలింగ ప్రతిష్ఠాంచ యః కుర్యా దవిముక్తకే
కురుక్షేత్రేతు యో దద్యా త్కోటివారం రవిగ్రహే 9

కోటి స్సువర్ణ భారాణాం శ్రోత్రియేషు ద్విజన్మసు
యః కోటిం హయమేధానాం మాహరే ద్గాంగరోధసి 10

ఆచరే త్పాపకోటి ర్యో నిర్జలే మరుభూతలే
దుర్భిక్షే యః ప్రతిదినం కోటి బ్రాహ్మణ భోజనమ్ 11

శ్రద్ధయా పరయా కుర్యా త్సహస్ర పరివత్సరాన్
తత్పుణ్యం కోటిగుణితం భవేత్పుణ్య మనుత్తమమ్ 12

రహస్యనామ సాహస్రే నామ్నోఽప్యేకస్య కీర్తనాత్
రహస్యనామ సాహస్రే నామైకమపి యః పఠేత్ 13

తస్య పాపాని నశ్యంతి మహాంత్యపి న సంశయః
నిత్యకర్మా ననుష్ఠానా న్నిషిద్ధ కరణాదపి 14

యత్పాపం జాయతే పుంసాం తత్సర్వం నశ్యతి ధ్రువమ్
బహునాత్ర కిముక్తేన శ్రుణు త్వం కలశీసుతా! 15

అత్రైకనామ్నో యా శక్తిః పాతకానాం నివర్తనే
తన్నివర్త్య మఘం కర్తుం నాలం లోకా శ్చతుర్దశ 16

యస్త్యక్త్వా నామసాహస్రం పాపహాని మభీప్సతి
సహి శీత నివృత్త్యర్థం హిమశైలం నిషేవతే 17

భక్తో యః కీర్తయే న్నిత్య మిదం నామసహస్రకం
తస్మై శ్రీలలితాదేవీ ప్రీతాభీష్టం ప్రయచ్ఛతి 18

అకీర్తయ న్నిదం స్తోత్రం కథం భక్తో భవిష్యతి
నిత్యం సంకీర్త నాశక్తః కీర్తయే త్పుణ్యవాసరే 19

సంక్రాంతౌ విషువేచైవ స్వజన్మ త్రితయే అయనే
నవమ్యాం వా చతుర్దశ్యాం సితాయాం శుక్రవాసరే 20

కీర్తయే న్నామ సాహస్రం పౌర్ణమాస్యాం విశేషతః
పౌర్ణమాస్యాం చంద్రబింబే ధ్యాత్వా శ్రీలలితాంబికామ్ 21

పంచోపచారై స్సంపూజ్య పఠేన్నామ సహస్రకం
సర్వే రోగాః ప్రణశ్యంతి దీర్ఘాయుష్యం చ విందతి 22

అయం ఆయుష్కరోనామ ప్రయోగః కల్పచోదితః
జ్వరార్త శిరసి స్పృష్ట్వా పఠేన్నామ సహస్రకమ్ 23

తత్క్షణా త్ప్రశమం యాతి శిరోబాధా జ్వరోపిచ
సర్వ వ్యాధి నివృత్త్యర్థం స్పృష్ట్వా భస్మ జపేదిదం 24

తద్భస్మ ధారాణాదేవ నశ్యంతి వ్యాధయః క్షణాత్
జలంసమ్మంత్ర్య కుంభస్థం నామసాహస్రతో మునే 25

అభిషించే ద్గ్రహగ్రస్తాన్ గ్రహాన్నశ్యంతి తత్ క్షణాత్
సుధాసాగర మధ్యస్థాం ధ్యాత్వా శ్రీలలితాంబికామ్ 26

యః పఠే న్నామ సాహస్రం విషం తస్య వినశ్యతి
వంధ్యానాం పుత్రలాభాయ నామసాహస్ర మంత్రితమ్ 27

నవనీతం ప్రదద్యాత్తు పుత్రలాభో భవే ద్ధ్రువం
దేవ్యాః పాశేన సంబద్ధా మాకృష్టా మంకుశేనచ 28

ధ్యాత్వా అభీష్టాం ప్రియం రాత్రౌ జపేన్నామసహస్రకం
ఆయాతి స్వ సమీపం సా యద్యప్యంతఃపురం గతా 29

రాజాకర్షణ కామశ్చే ద్రాజావసథ దిఙ్ముఖః
త్రిరాత్రం యః పఠే దేతత్ శ్రీదేవీ ధ్యాస తత్పరః 30

స రాజా పారవశ్యేన తురంగం వా మతంగజం
ఆరూహ్యాయాతి నికటం దాస వత్ప్రణిపత్య చ 31

తస్మై రాజ్యం చ కోశం చ దద్యాదేవ వశంగతః
రహస్య నామ సాహస్రం యః కీర్తయతి నిత్యశః 32

తన్ముఖాలోక మాత్రేణ ముహ్యే ల్లోకత్రయం మునే
యస్త్విదం నామ సాహస్రం సకృత్పఠతి భక్తిమాన్ 33

తస్య యే శత్రవ స్తేషాం నిహంతి శరభేశ్వరః
యోవాభిచారం కురుతే నామసాహస్ర పాఠకే 34

నిర్వర్త్య తత్క్రియాం హన్యాత్తంవై ప్రత్యంగిరాస్వయమ్
యే క్రూరదృష్ట్యా వీక్షంతే నామ సాహస్ర పాఠకమ్ 35

తాన్ అంధాన్ కురుతే క్షిప్రం స్వయం మార్తండభైరవః
ధనం యో హరతే చోరైః నామసాహస్ర జాపినః 36

యత్రతంత్ర స్థితంవాపి క్షేత్రపాలో నిహంతి తం
విద్యాసు కురుతే వాదం యో విద్వాన్నామజాపినా 37

తస్య వాక్స్తంభనం సద్యః కరోతి వకులేశ్వరీ
యో రాజా కురుతే వైరం నామసాహస్ర జాపినా 38

చతురంగ బలం తస్య దండినీ సంహరేత్స్వయం
యః పఠే న్నామసాహస్రం షణ్మాసం భక్తిసంయుతః 39

లక్ష్మీ శ్చాంచల్య రహితా సదా తిష్ఠతి తద్గృహే
మాసమేకం ప్రతిదినం త్రివారం యః పఠేన్నరః 40

భారతీ తస్య జిహ్వాగ్రే రంగే నృత్యతి నిత్యశః
యస్త్వేకవారం పఠతి పక్షమాత్ర మతంద్రితః 41

ముహ్యంతి కామవశగా మృగాక్ష్య స్తస్య వీక్షణాత్
యః పఠే న్నామసాహస్రం జన్మమధ్యే సకృన్నరః 42

తద్దృష్టి గోచరా త్సర్వే ముచ్యంతే సర్వ కిల్బిషైః
యో వేత్తి నామసాహస్రం తస్మై దేయం ద్విజన్మనే 43

అన్నం వస్త్రం ధనం ధాన్యం నాన్యేభ్యస్తు కదాచన
శ్రీమంత్రరాజం యో వేత్తి శ్రీచక్రం య స్సమర్చతి 44

యః కీర్తయతి నామాని తం సత్పాత్ర విదుర్బుధాః
తస్మై దేయం విశేషేణ శ్రీదేవి ప్రీతి మిచ్ఛతా 45

న కీర్తయతి నామాని మంత్రరాజం న వేత్తి యః
పశుతుల్య స్సజ్ఞేయ స్తస్మై దత్తం నిరర్థకమ్ 46

పరీక్ష్య విద్యా విదుష స్తేభ్యో దద్యా ద్విచక్షణః
శ్రీమంత్రరాజ సదృశో యథామంత్రో న విద్యతే 47

దేవతా లలితా తుల్యా యథా నాస్తి ఘటోద్భవ
రహస్య నామసాహస్ర తుల్యా నాస్తి తథా స్తుతిః 48

లిఖిత్వా పుస్తకే యస్తు నామసాహస్ర ముత్తమమ్
సమర్చయే త్సదా భక్త్యా తస్య తుష్యతి సుందరీ 49

బహునాత్ర కిముక్తేన శ్రుణు త్వం కుంభసంభవ!
నానేన సదృశం స్తోత్రం సర్వ తంత్రేషు విద్యతే 50

తస్మా దుపాసకో నిత్యం కీర్తయే దిద మాదరాత్
ఏతన్నామసహస్రైస్తు శ్రీచక్రం యో అర్చయేత్ సకృత్ 51

పద్మైర్వా తులసీపత్రైః కల్హారై ర్వా కదంబకైః
చంపకై ర్జాతి కుసుమై ర్మల్లికా కరవీరకైః 52

ఉత్పలై ర్బిల్వపత్రై ర్వా కుంద కేసర పాటలైః
అన్యై స్సుగంధి కుసుమైః కేతకీ మాధవీ ముఖైః 53

తస్య పుణ్యఫలం వక్తుం న శక్నోతి మహేశ్వరః
సా వేత్తి లలితాదేవీ స్వచక్రార్చనజం ఫలమ్ 54

అన్యే కథం విజానీయుః బ్రహ్మాద్యా స్స్వల్ప మేధసః
ప్రతిమాసం పౌర్ణమాస్యా మేభిర్నామ సహస్రకైః 55

రాత్రౌ య శ్చక్రరాజస్థా మర్చయే త్పరదేవతాం
స ఏవ లలితారూప స్తద్రూపా లలితా స్వయమ్ 56

న తయో ర్విద్యతే భేదో భేదకృ త్పాపకృ ద్భవేత్
మహా నవమ్యాం యో భక్తః శ్రీదేవీం చక్రమధ్యగాం 57

అర్చయే న్నామసాహస్రై స్తస్య ముక్తిః కరే స్థితా
యస్తు నామ సహస్రేణ శుక్రవారే సమర్చయేత్ 58

చక్రరాజే మహాదేవీం తస్య పుణ్యఫలం శ్రుణు
సర్వాన్కామా నవాప్నోతి సర్వ సౌభాగ్య సంయుతః 59

పుత్ర పౌత్రాది సంయుక్తో భుక్త్వా భోగా న్యథేప్సితాన్
అంతే శ్రీలలితాదేవ్యా స్సాయుజ్య మతి దుర్లభమ్ 60

ప్రార్థనీయం శివాద్యైశ్చ ప్రాప్నోత్యేవ న సంశయః
య స్సహస్రం బ్రాహ్మణానా మేభిర్నామ సహస్రకైః 61

సమర్చ్య భోజయే ద్భక్త్యా పాయసాపూప షడ్రసైః
తస్యై ప్రీణాతి లలితా స్వ సామ్రాజ్యం ప్రయచ్ఛతి 62

న తస్య దుర్లభం వస్తు త్రిషులోకేషు విద్యతే
నిష్కామః కీర్తయే ద్యస్తు నామ సాహస్ర ముత్తమం 63

బ్రహ్మజ్ఞాన మవాప్నోతి యే న ముచ్యేత బంధనాత్
ధనార్థీ ధన మాప్నోతి యశోఽర్థీ చాప్నుయా ద్యశః 64

విద్యార్థీ చాప్నుయా ద్విద్యాం నామసాహస్ర కీర్తనాత్
నానేన సదృశం స్తోత్రం భోగమోక్ష ప్రదం మునే 65

కీర్తనీయ మిదం తస్మా ద్భోగ మోక్షార్థిభి ర్నరైః
చతురాశ్రమ నిష్ఠైశ్చ కీర్తనీయ మిదం సదా 66

స్వధర్మ సమనుష్ఠాన వైకల్య పరిపూర్తయే
కలౌ పాపైక బహుళే ధర్మానుష్ఠాన వర్జితే 67

నామసంకీర్తనం ముక్త్వా నృణాం నాన్యత్పరాయణం
లౌకికా ద్వచనాన్ముఖ్యం విష్ణు నామానుకీర్తనమ్ 68

విష్ణునామ సహస్రాచ్చ శివనామైక ముత్తమం
శివనామ సహస్రాంచ్చ దేవ్యా నామైక ముత్తమమ్ 69

దేవీనామ సహస్రాణి కోటిశ స్సంతి కుంభజ!
తేషు ముఖ్యం దశవిధం నామసాహస్ర ముచ్యతే 70

గంగా భవానీ గాయత్రీ కాళీ లక్ష్మీ సరస్వతీ
రాజరాజేశ్వరీ బాలా శ్యామలా లలితా దశ 71

రహస్యనామ సాహస్ర మిదం శస్తం దశస్వపి
తస్మాత్త త్కీర్తయే న్నిత్యం కలిదోష నివృత్తయే 72

ముఖ్యం శ్రీమాతృ నామేతి న జానంతి విమోహితాః
విష్ణునామ పరాః కేచి చ్ఛివనామ పరాః పరే 73

న కశ్చిదపి లోకేషు లలితానామ తత్పరః
యై శ్చాన్య దేవతానామ కీర్తనం జన్మకోటిషు 74

తస్యైవ భవతి శ్రద్ధా శ్రీదేవీ నామ కీర్తనే
చరమే జన్మని యథా శ్రీవిద్యోపాసకో భవేత్ 75

నామసాహస్ర పాఠశ్చ తథా చరమ జన్మని
యథైవ విరళా లోకే శ్రీవిద్యాచార వేదినః 76

తథైవ విరళా గుహ్యా నామ సాహస్ర పాఠకాః
మంత్రరాజ జపశ్చైవ చక్రరాజార్చనం తథా 77

రహస్యనామ పాఠశ్చ నాల్పస్య తపసః ఫలమ్
అపఠన్నామ సాహస్రం ప్రీణయే ద్యో మహేశ్వరీమ్ 78

న చక్షుషా వినా రూపం పశ్యే దేవ విమూఢ ధీః
రహస్యనామ సాహస్రం త్యక్త్వా య స్సిద్ధికాముకః 79

స భోజనం వినా నూనం క్షున్నివృత్తి మభీప్సతి
యో భక్తో లలితాదేవ్యా స్స నిత్యం కీర్తయే దిదం 80

నాన్యథా ప్రీయతే దేవీ కల్పకోటి శతైరపి
తస్మా ద్రహస్యనామాని శ్రీమాతుః ప్రీతయే పఠేత్ 81

ఇతి తే కథితం స్తోత్రం రహస్యం కుంభసంభవ
నా విద్యా వేదినే బ్రూయా న్నా భక్తాయ కదాచన 82

యథైవ గోప్యా శ్రీవిద్యా తథా గోప్యమిదం మునే
పశుతుల్యేషు నాబ్రూయా జ్జనేషు స్తోత్ర ముత్తమమ్ 83

యో దదాతి విమూఢాత్మా శ్రీవిద్యా రహితాయ చ
తస్మై కుప్యంతి యోగిన్య స్సో అనర్థస్సుమహాన్ స్మృతః 84

రహస్యనామ సాహస్రం తస్మా త్సంగోపయే దిదమ్
స్వాతంత్ర్యేణ మయానోక్తం తవాపి కలశీసుత! 85

లలితా ప్రేరణేనైవ మయోక్తం స్తోత్ర ముత్తమమ్
కీర్తయ త్వ మిదం భక్త్యా కుంభయోనే నిరంతరమ్ 86

తేన తుష్టా మహాదేవీ తవాభీష్టం ప్రదాస్యతి
ఇత్యుక్త్వా శ్రీహయగ్రీవః ధ్యాత్వా శ్రీలలితాంబికాం 87

**ఆనంద మగ్న హృదయ స్సద్యః పులకితో అభవత్**
**ఇతి శ్రీ బ్రహ్మాండ పురాణే ఉత్తరఖండే శ్రీ హయగ్రీవాగస్త్య సంవాదే**
**శ్రీ లలితా రహస్యనామ సాహస్ర ఫలనిరూపణం నామ తృతీయోఽధ్యాయః**
**శ్రీ లలితా రహస్యనామ స్తోత్రరత్నం సంపూర్ణం**

# ధ్యాన శ్లోకం

సిందూరారుణ విగ్రహాం త్రినయనాం మాణిక్య మౌళి స్ఫుర
త్తారా నాయక శేఖరాం స్మితముఖీ మాపీన వక్షోరుహాం
పాణిభ్యా మలిపూర్ణ రత్న చషకం రక్తోత్పలం బిభ్రతీం
సౌమ్యాం రత్నఘటస్థ రక్తచరణాం ధ్యాయేత్పరామంబికాం

న్యాస: అస్య శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర మాలా మంత్రస్య

| | |
|---|---|
| వశిన్యాదిభ్యో వాగ్దేవతాభ్యః ఋషిభ్యో న్నమః | శిరసి |
| అనుష్టుప్ ఛందసే నమః | ముఖే |
| మహాత్రిపురసుందర్యై దేవతాయై నమః | హృదయే |
| క బీజాయ నమః | నాభౌ |
| స శక్తయే నమః | గుహ్యే |
| హ కాలకాయ నమః | పాదయోః |
| చతుర్విధ పురుషార్థ సిధ్యర్థే జపే | |
| వినియోగాయ నమః | సర్వాంగే. |

# పూర్వ పీఠిక

ఓ హయగ్రీవా! పరమాద్భుతమైన లలితాదేవి చరిత్రాన్ని చెప్పేవు. లలితాంబ జననం, పట్టాభిషేకం, భండాసుర వధ తెలియజేసేవు. దేవీ పుర మహావైభవాన్ని విస్తరంగా చెప్పేవు. శ్రీమత్పంచాదశాక్షరీ మంత్ర మహిమని వర్ణించేవు. ఆరు విధాలైన న్యాసాదులను న్యాసఖండంలో చెప్పేవు. అంతర్భాగ క్రమం, బహిర్భాగ క్రమం, మహాయాగ క్రమం పూజాఖండంలో వివరించేవు. జప లక్షణం పురశ్చరణ ఖండంలోను, హోమద్రవ్యవిధి క్రమం హోమఖండంలోను నీచేత తెలియజేయబడ్డాయి. శ్రీచక్రం, శ్రీవిద్య, గురువు, శిష్యుడు వీరికిగల అభేదం రహస్యఖండంలో చెప్పేవు. పలువిధాలైన స్తుతుల్ని స్తోత్రఖండంలో పేర్కొన్నావు. శ్యామల, వారాహి సహస్రనామాలు చెప్పేవు. కాని శ్రీలలితాదేవి సహస్రనామం మాత్రం చెప్పలేదు. ఓ దయానిధీ! అక్కడే నాకు సందేహం కలుగుతోంది. నువ్వు మరిచిపోయావా? ఉపేక్షించావా? లేకపోతే ఆ సహస్రనామం వినడానికి నాకు యోగ్యతలేదా? నీవు చెప్పకపోవడానికి కారణమేమిటి? చెప్పు అని అగస్త్యునిచే ప్రశ్నింపబడిన శ్రీ హయగ్రీవులవారు సంతోషించి కుంభసంభవునికి ఇలా బదులు పలికేరని సూతుడు చెబుతున్నాడు.

ఓ లోపాముద్రాపతీ! అగస్త్యా! నీకు లలితా సహస్రనామం ఎందుకు చెప్పలేదో తెలియజేస్తాను. సావధానంగ విను. రహస్యమైనదని మాత్రమే నీకు నేను ఆ సహస్రనామం చెప్పలేదు. అంతకుమించి వేరే కారణమేమీ లేదు. నీవు భక్తితో అడుగుతున్నావు. కాబట్టి ఇపుడు నీకు ఆ రహస్య సహస్రనామాన్ని చెబుతాను. భక్తుడైన శిష్యునికి గురువు రహస్యమునైనా చెప్పాలి. భక్తిలేని వానికెప్పుడూ దీన్ని చెప్పకూడదు. మూర్ఖునికి, దుష్టునికి, విశ్వాసంలేని వానికి చెప్పకూడదుసుమా! లలితాదేవియందు భక్తికలవానికి, శ్రీవిద్య నెఱిగినవానికి ఇది చెప్పవచ్చు. ఉపాసకులకు, పరిశుద్ధులకు ఉపదేశించవచ్చు. ఓ అగస్త్యా! వెంటనే ఫలసిద్ధినిచ్చే సహస్రనామాల్లో ఇదే శ్రేష్ఠమైనది. మంత్రవిద్యలలో శ్రీవిద్య ఎలా శ్రేష్ఠమైనదో, అందులోనూ కాదివిద్య ఎలా శ్రేష్ఠమైనదో అలాగే లలితా సహస్రనామం తంత్రవిద్యలలో శ్రేష్ఠతమమైనది. పురములలో శ్రీపురములాగ, శక్తులలో

లలితాదేవిలాగ, శ్రీవిద్యోపాసకులలో పరమశివునిలాగ సహస్రనామాలన్నిటిలో లలితా సహస్రనామం శ్రేష్ఠమైనది. ఈ సహస్రనామం జపించడంవలన లలితాంబ సంతుష్ఠురాలైనట్లు ఇతర సహస్రనామములవలన సంతుష్టురాలు కాదు. కాబట్టి లలితాదేవి సంతోషంకోసం నిత్యం దీన్ని పారాయణ చేయాలి. ఎవరు శ్రీచక్రంలో లలితాంబను ఈ సహస్రనామంతో మారేడు దళాలుకాని, తామర పూలుకాని, తులసీదళాలతోకాని పూజిస్తారో వారికి శ్రీచక్రసింహాసనేశ్వరి వెంటనే కరుణిస్తుంది. మొదట శ్రీచక్రార్చన చేసి, పంచదశాక్షరీ మంత్రం జపించి, ఆ తరువాత ఈ సహస్రనామం పారాయణ చేయాలి. జప పూజాదులు చేయలేనివారు ఈ సహస్రనామం పారాయణ చేస్తే చాలు. సాంగార్చన, సాంగజప ఫలం పొందుతారు. ఉపాసకుడు ఇతర స్తోత్రాలను కూడా పఠిస్తే అది అభ్యుదయమేకదా! అయితే ఈ సహస్రనామాన్ని మాత్రం నిత్యకర్మలయిన సంధ్యావందనాదులవలె జపించాలి. శ్రీచక్రార్చనం, శ్రీదేవీమంత్ర జపం, లలితా సహస్రనామ కీర్తనం ఇదే భక్తునికి కర్తవ్యం. ఆపైన కలిగే అభ్యుదయం అదే తెలిసివస్తుంది. కాబట్టి ఈ రహస్య సహస్రనామ పారాయణం భక్తునికి అవశ్య విధి.

ఓ అగస్త్యా! లలితా సహస్రనామ పారాయణానికి ఇంత ఫలం కలగడానికి కారణం చెబుతాను విను. పూర్వం లలితాంబ భక్తుల హితంకోరి వాగ్దేవి, వశిని మొదలైన వారిని పిలిచి ఇలా చెప్పింది. ‘ఓ వశినీముఖ్యులారా! నా మాట వినండి. మీరు నా అనుగ్రహంచేత చక్కగా ప్రకాశిస్తున్న వాగ్విభూతి కలిగియున్నారు. నా అనుగ్రహంతో నా భక్తులకి వాగ్విభూతినిస్తున్నారు. మీకు నా శ్రీచక్రరహస్యం తెలుసు. నిత్యం నా నామ పరాయణలు మీరు. కాబట్టి మీరు మిమ్మల్ని నా సహస్రనామ నిర్మాణం చేయవల్సిందిగా ఆజ్ఞాపిస్తున్నాను. ఏ స్తోత్రాన్ని పఠిస్తే నాకు అమితమైన ప్రీతి కలుగుతుందో అలాంటి నా సహస్రనామ స్తోత్రాన్ని మీరు చేయండి’ అని శ్రీదేవి లలితాంబ ఆజ్ఞాపిస్తే వాగ్దేవిలు శ్రేష్ఠములు, రహస్యములు అయిన నామాలతో మిక్కిలి శ్రేష్ఠమైన స్తోత్రాన్ని చేసేరు. అదే రహస్య సహస్రనామ స్తోత్రంగా ప్రసిద్ధమైన లలితా సహస్రనామం.

ఓ అగస్త్యా! ఒకనాడు లలితాంబ పెద్ద సభచేసి సింహాసనస్థయై వచ్చినవారందరికీ సేవాభాగ్యం కల్గించింది. లలితాంబను సేవించడానికి బ్రహ్మాణి,

బ్రహ్మకోటులు, లక్ష్మీనారాయణకోటులు, గౌరీ రుద్రకోటులు విచ్చేశారు. లలితాంబను సేవించడానికి అనేక రూపాల్లో వచ్చిన మంత్రిణి, దండిని మొదలైన శక్తులకు లెక్కలేదు. దేవతలు, మానవులు, సిద్ధులు గుంపులుగా వచ్చేరు. వారందరికీ శ్రీ లలితాదేవి దర్శనభాగ్యమిచ్చింది. లలితాంబను సేవించి వశినీ దేవతలు క్రమం తప్పకుండా వారివారి స్థానాల్లో ఆసీనులయ్యేరు. అప్పుడు లలితాదేవి కటాక్షములతో ప్రేరతలై వాగ్దేవిలు తాముచేసిన సహస్రనామంతో శ్రీమాతను స్తుతించేరు. నిగ్రహానుగ్రహ సమర్ధురాలైన శ్రీదేవి వశిన్యాదుల స్తోత్రాన్ని విని ప్రసన్నురాలయింది. ఆ సభలోనివారంతా ఆశ్చర్యచకితులయ్యేరు. అపుడు లలితాదేవి సభలోనివారితో 'ఓ దేవతలారా! నా ఆజ్ఞతో వాగ్దేవతలు శ్రేష్ఠమైన నా స్తోత్రాన్ని చేసేరు. నాకు ప్రీతికరమైన ఈ సహస్రనామ స్తోత్రాన్ని మీరు నిత్యం పారాయణ చేయండి. భక్తులందరికి ప్రచారం చేయండి. ఈ సహస్రనామాన్ని ఒక్కసారి జపించినా వాడు నాకు ఇష్టుడవుతాడు. నేను వాని కోరికలనన్నిటినీ తీరుస్తాను. మొదట శ్రీచక్రమందు నన్ను పూజించి, తరువాత పంచదశాక్షరీ మంత్రం జపించి, ఆపైన సహస్రనామం పఠించాలి. ఇలా చేయడం నాకు ప్రీతికరం. నన్ను పూజించినా, పూజించకపోయినా పంచదశాక్షరీ మంత్రాన్ని జపించినా, జపించకపోయినా, ఈ సహస్రనామాన్ని నా ప్రీతికోసం నిత్యం పారాయణ చేయాలి. నా ప్రేమకలవాడు సమస్త కోరికలను పొందుతాడు. ఈ విషయంలో సందేహమే లేదు. ఆ కారణంచేత సహస్రనామాన్ని ఆదరంతో పారాయణ చేయండి' అని నిగ్రహానుగ్రహ సమర్ధురాలైన లలితాంబ సమస్త దేవతలను ఆజ్ఞాపించింది.

ఆ లలితాదేవి ఆజ్ఞతో అది మొదలుకొని బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, మంత్రిణి, దండిని మున్నగు శక్తులు ఈ సహస్రనామాన్ని భక్తితో నిత్యం పారాయణ చేస్తున్నారు. కనుక 'అగస్త్యా! ఇది భక్తునికి అవశ్యపఠనీయం. ఎందుకు పారాయణ చేయాలో నీకు వివరంగా చెప్పేను. ఇప్పుడు రహస్యమైన సహస్రనామాన్ని చెబుతాను శ్రద్ధగా విను' అని హయగ్రీవులవారు చెబుతున్నారని సూతుడు చెప్పేడు.

# ఉత్తర పీఠిక (ఫలశ్రుతి)

లలితాంబ ప్రీతిని పొందడానికి పారాయణ యోగ్యంగా లలితానామ సహస్రాన్ని చెప్పి, పరిసమాప్తి చేస్తూ శ్రీ హయగ్రీవులవారు ఫలశ్రుతి పలుకుతున్నారు.

ఓ అగస్త్యా! ఇలా నీకు రహస్యములలో రహస్యమైన, లలితాదేవికి ప్రీతికరమైన లలితా సహస్రనామాన్ని చెప్పడం జరిగింది. రహస్యములైన జపము, న్యాసము మొదలైనవాటిలో ఈ లలితా సహస్రనామం మిక్కిలి రహస్యమైనది. ఈ స్తోత్రంతో సమానమైన స్తోత్రం ఇదివరకు లేదు, ఇకపై ఉండదు. సర్వవ్యాధి నివారకము, సర్వ సంపత్కరము, సర్వ అపమృత్యు వారకము అయిన నామ సహస్రం ఇపుడు నీకు చెప్పడం జరిగింది. ఇది సమస్త జ్వరాలను, బాధలను ఉపశమింపచేసి దీర్ఘాయువు నిస్తుంది. అపుత్రులకు పుత్రప్రదము, పురుషార్థప్రదము నైనది ఈ సహస్రనామం.

లలితాదేవి ఉపాసనయందాసక్తికలవాడు శ్రీదేవికి విశేష ప్రీతిదాయకమగు ఈ స్తోత్రాన్ని ప్రతిరోజూ జపించాలి. ఉదయాన్నే స్నానంచేసి, సంధ్యవార్చి, పూజాగృహంలో శ్రీచక్రార్చన చేయాలి. వెయ్యిసార్లు గాని, మూడువందలసార్లు గాని, నూటయెనిమిదిసార్లు గాని పంచదశి, షోడశి మంత్రాన్ని దేన్నైనా జపించాలి. ఆ తరువాతే ఈ సహస్రనామాన్ని పారాయణ చేయాలి.

ఏ సుబుద్ధి తన జీవితకాలంలో ఒక్కసారైనా పైన చెప్పినవిధంగా చేస్తాడో వాని పుణ్యఫలం చెబుతాను అగస్త్యా! విను 'ఎవడు గంగాది సర్వతీర్థాల్లో కోటిజన్మలు స్నానంచేస్తాడో, ఎవడు కురుక్షేత్రంలో సూర్యగ్రహణంనాడు శ్రోత్రియులైన బ్రాహ్మణులకి బంగారు భారము (20 తులాలు)ను కోట్లు కోట్లుగా ఇస్తాడో, ఎవడు గంగాతీరంలో కోటి అశ్వమేధయాగాలు చేస్తాడో, ఎవడు మరుభూముల్లో కోట్లాది నూతులు తవ్విస్తాడో, ఎవడు కరువుకాలంలో అన్నదానం చేస్తాడో అందువలన కలిగే పుణ్యంకన్న కోటిరెట్ల పుణ్యం ఈ సహస్రనామ పారాయణంవలన లభిస్తుంది. రహస్యమైన ఈ సహస్రనామంలోని ఒక్క నామాన్నయినా జపిస్తే వాని మహా మహా పాపాలన్నీ నాశనమౌతాయనడంలో సందేహం లేదు. నిత్యకర్మల నాచరించక నిషిద్ధకర్మల నాచరించడంవలన ఏ పాపాలు కలుగుతాయో ఆ పాపాలన్నీ ఈ నామజపంవల్ల నాశనమౌతాయి.

ఓ అగస్త్యా! పాతకములను పోగొట్టే ఈ సహస్రనామంలో ఏ నామానికి ఎంత శక్తి ఉందో అధికంగా చెప్పడంవలన ఏమి ప్రయోజనం? పదునాలుగు లోకాల్లోను ఈ నామపారాయణతో పోని పాపాన్ని ఎవడూ చేయలేడు. ఎంత గొప్ప పాపమైనా ఈ నామ సహస్రం పోగొడుతుంది. ఈ సహస్రనామాన్ని విడచి పాపనాశనం కోరుకునేవాడు చలిబాధ పోగొట్టుకోడానికి హిమవత్పర్వతాన్ని ఆశ్రయించేవాడవుతాడు. ఈ సహస్రనామం నిత్యం పఠించేవారికి లలితాదేవి ప్రీతితో అభీష్టములీడేరుస్తుంది. ఈ స్తోత్ర పారాయణ చేయనివాడు భక్తుడనబడడు. ప్రతిదినం నామ పారాయణ చేయలేనివారు పుణ్యదినాలయందు, సంక్రాంతులందు, మేష, తుల లగ్నాల్లో సూర్యప్రవేశ సమయాల్లోను తన జన్మకాలములు మూడింటియందు, కర్కాటక, మకర సంక్రమణములందు తప్పక పారాయణ చేయాలి. శుక్లపక్ష అష్టమి, నవమి, చతుర్దశి తిధులందు, శుక్రవారంనాడు, తప్పకుండా పౌర్ణమినాడు ఈ సహస్రనామాన్ని పారాయణ చేయాలి. పౌర్ణమినాడు చంద్రబింబంలో లలితాదేవిని ధ్యానించి పంచోపచారాలతో పూజించి సహస్ర నామాన్ని పఠించాలి. దానివల్ల సమస్త రోగాలు పోతాయి. దీర్ఘాయువు కలుగుతుంది. ఇది కల్పశాస్త్రంలో చెప్పబడ్డ ఆయుష్కర ప్రయోగం. జ్వరబాధితుని శిరసు తాకి సహస్రనామాన్ని జపిస్తే వెంటనే తలనొప్పి, జ్వరం మొదలైన బాధలన్నీ మాయమవుతాయి.

ఈ సహస్రనామం జపించిన విభూతి ధరిస్తే సర్వవ్యాధులు క్షణంలో నయమవుతాయి. ఈ సహస్రనామంతో మంత్రించిన నీటితో స్నానం చేయిస్తే సమస్త గ్రహబాధలు తొలగిపోతాయి. శ్రీలలితాదేవిని సుధాసాగరమధ్యస్థగా ధ్యానించి సహస్రనామం జపిస్తే ఎలాంటి విషమైనా విరిగిపోతుంది. గొడ్రాలికి సహస్రనామ మంత్రిత నవనీతాన్ని తినిపిస్తే పుత్రలాభం కలుగుతుంది. ఇది నిశ్చయం. తాను వలచిన స్త్రీని దేవీపాశబద్ధురాలిగా, అంకుశాకృష్టురాలినిగా తలచి ధ్యాననిష్ఠతో రాత్రి సహస్రనామం జపిస్తే తన ప్రియురాలు అంత:పురంలో ఉన్నా తన సమీపానికి వచ్చి తీరుతుంది. రాజు స్వాధీనుడు కావాలంటే రాజుగృహంవున్నవైపు ముఖంపెట్టి లలితాదేవిని ధ్యానంచేస్తూ మూడురోజులు రాత్రింబవళ్ళు లలితా సహస్రనామ పారాయణం చేస్తే ఆ రాజు తనకుతాను గుఱ్ఱంపైనగాని, ఏనుగుపైనగాని వచ్చి సేవకుడిలా నమస్కరించి తన ధనాన్ని, రాజ్యాన్ని కూడా స్వయంగా అర్పణచేస్తాడు. ఈ విషయంలో సందేహానికి తావేలేదు.

ఓ అగస్త్యమునీ! ప్రతిరోజు విడిచిపెట్టకుండా జీవితాంతం సహస్రనామ

పారాయణ చేసేవాని ముఖంచూస్తే ముల్లోకవాసులు మోహం పొందుతారు. భక్తితో ఒక్కసారి నామపారాయణ చేస్తే వారి శత్రువులని శరభేశ్వరుడు సంహరిస్తాడు. నామపారాయణ చేసేవారిమీద ఎవరైనా ఏదైనా మంత్రప్రయోగం చేస్తే ప్రత్యంగిరాదేవి ఆ మంత్ర ప్రయోగాన్ని వెనక్కి తిప్పి ప్రయోగించినవాణ్ణే బలిచేస్తుంది. నామపారాయణ చేసేవారిని తీక్షణదృష్టితో చూస్తే మార్తండభైరవుడు వారిని వెంటనే గ్రుడ్డివారిని చేసేస్తాడు. సహస్రనామం జపించేవారి ధనం చోరులపహరిస్తే క్షేత్రపాలుడు వారెచ్చటవున్నా సంహరిస్తాడు. నామపారాయణ చేసేవారితో విద్యలలో వివాదం పెట్టుకునే విద్వాంసులకు శకులీశ్వరీదేవి వాక్ స్తంభనం చేస్తుంది. నామపారాయణ చేసే వారితో విరోధం పెట్టుకుంటే అట్టివాడు రాజైనా వాని సేననంతను దండినీదేవి స్వయంగా సంహరిస్తుంది. ఆరుమాసములు భక్తితో నామపారాయణ చేస్తే వాని ఇంట లక్ష్మి స్థిరనివాసముంటుంది. రోజుకు మూడుసార్లు ఒక నెలరోజులపాటు నామపారాయణ చేస్తే వాని నాలుకపై సరస్వతి నాట్యమాడుతుంది. అలసత్వం, నిద్ర, కునికిపాటు లేకుండా పక్షంరోజులు రోజుకొక్కసారి పారాయణ చేస్తే వారు ఏ స్త్రీని చూచినా ఆ స్త్రీ మన్మధార్తయై మోహవశురాలౌతుంది.

ఎవడు తన జీవితకాలంలో ఒక్కసారి నామపారాయణ చేస్తాడో వాని కంటికి అగపడు వారందరు సమస్త పాపములచేతను విముక్తులౌతారు. సహస్రనామాన్ని చదివి, అర్థం తెలుసుకున్నవారికి అన్నం, వస్త్రం, ధనం, ధాన్యం ఇచ్చుకోవాలి. ఇతరులకు ఇవ్వడం ప్రయోజన శూన్యం. శ్రీ విద్యామంత్రం ఎరిగినవాడు, శ్రీచక్రార్చన చేసేవాడు, సహస్రనామ పారాయణ చేసేవాడు వీరు మువ్వురు సత్పాత్రులని పండితులు చెబుతారు. దేవి ప్రీతి కోరేవాడు అలాంటి సత్పాత్రునికి ప్రయత్నించైనా దానం చెయ్యాలి. సహస్రనామ పారాయణ చెయ్యనివాడు, పంచదశీ మంత్రార్థం తెలియనివాడు పశుతుల్యుడు. అట్టివారికి దానంచేస్తే అది నిష్ప్రయోజనం. కనుక వివేకవంతుడు ఎప్పుడూ సత్పాత్రునికే దానం చెయ్యాలి.

ఓ కలశభవా! పంచదశాక్షరీ మంత్రంతో సమానమైన మంత్రం, లలితాదేవితో సమానమైన దేవి లేనట్లే లలితా సహస్రనామ స్తోత్రంతో సమానమైన స్తోత్రం లేనేలేదు. శ్రేష్ఠమైన ఈ సహస్రనామాన్ని పుస్తకంలో వ్రాసి భక్తితో నిత్యం పూజిస్తే వానికి త్రిపురసుందరి సంతుష్టురాలౌతుంది. ఎక్కువ మాటలెందుకు? అగస్త్యా! ఒక్కమాట చెబుతాను విను. ఈ సహస్రనామ స్తోత్రంతో సమానమైన స్తోత్రం ఏ

తంత్రంలోను చెప్పబడలేదు. కనుక భక్తుడు ప్రతిరోజూ శ్రద్ధగ ఈ స్తోత్రాన్ని జపించాలి. ఒక్కసారి శ్రీచక్రాన్ని ఈ సహస్రనామంతో పద్మాలతోగాని, తులసిదళాలతో గాని, కల్హారములు, కదంబములతోగాని, సంపెంగ, మాలతి, మల్లె, కరవీర పుష్పాలతోగాని, నల్లకలువలు, మారేడు దళములు, మొల్ల, పొగడ, పాటలి, మొగలి, విరజాజి మొదలైన పరిమళ పుష్పాలతోగాని పూజిస్తే దాని పుణ్యఫలం సదాశివుడుకూడా చెప్పలేడు. శ్రీచక్రార్చన ఫలం ఆ దేవికే తెలియాలి. అంతేకాని అది బ్రహ్మాదులకుకూడా తెలీదు. నెలనెలా వచ్చే పౌర్ణమినాడు రాత్రి ఈ సహస్రనామంతో శ్రీచక్రార్చన చేస్తూ లలితాదేవిని పూజిస్తే వాడు లలితా స్వరూపుడౌతాడు. లలితాదేవి స్వయంగా వాని రూపంగలది అవుతుంది. వారిరువురికి భేదం లేదు. అలా భేదం ఉందన్నవాడు మహాపాపాత్ముడు.

మహర్నవమినాడు శ్రీచక్రస్థిత శ్రీదేవిని సహస్రనామంతో అర్చిస్తే మోక్షం కరతలామలకం. శుక్రవారంనాడు శ్రీచక్రస్థిత త్రిపురసుందరిని సహస్రనామంతో పూజిస్తే వాడు భూలోకంలో సమస్త సుఖాలు అనుభవించి, సమస్త సౌభాగ్యాలు పొంది, పుత్ర పౌత్రాదులతో యథేచ్ఛగ భోగములనుభవించి మరణకాలంలో మిక్కిలి దుర్లభమైనది, శంకరాదులు నిత్యం కోరుకునేది అయిన శ్రీలలితాసాయుజ్యం పొందుతాడనడంలో ఏమీ సందేహం లేదు. ఈ సహస్రనామంతో బ్రాహ్మణ సహస్రాన్ని పూజించి భక్తిగా పాయసంతో, అప్పాలతో షడ్రసోపేతంగా భుజింపచేస్తే వానికి లలితాదేవి ఇష్టురాలై తన సామ్రాజ్యాన్నే ఇచ్చేస్తుంది. వానికి ముల్లోకాల్లో పొందశక్యంకానిది ఏదీ లేదు. సహస్రనామాన్ని నిష్కాముడై జపిస్తే వాడు బ్రహ్మజ్ఞానం పొందుతాడు. ఈ సహస్రనామ పారాయణవలన ధనం కోరేవాడు ధనాన్ని, కీర్తి కోరేవాడు కీర్తిని, విద్యార్థి విద్యని పొందుతాడు.

ఓ అగస్త్యా! దీనితో సమానమైన భోగ, మోక్షప్రదమైన స్తోత్రం వేరేదీ లేదు. అందువల్ల భోగ, మోక్షాలకోసం మానవుడు ఈ లలితా సహస్రనామ స్తోత్రం పారాయణ చేయాలి. బ్రహ్మచారి, గృహస్థు, వానప్రస్థు, సన్యాసి ఈ నాలుగు ఆశ్రమములవారికి వారివారి ధర్మాచరణమందు కలిగే వైకల్య పరిపూర్తికి నిత్యం ఈ నామపారాయణ చేస్తూండాలి. పాపపంకిలమై, ధర్మానుష్ఠాన వర్జితమైన కలియుగంలో నామసంకీర్తన మొక్కటే దిక్కు. లౌకిక నామము లన్నిటిలో విష్ణునామము పుణ్యప్రదము, విష్ణు సహస్రనామముకంటె ఒక్క శివనామము శ్రేష్ఠము. శివ సహస్రనామము కంటె ఒక్క లలితానామము శ్రేష్ఠము.

ఓ కుంభసంభవా! దేవీ సహస్రనామములు కోట్లాది. అందులో పది సహస్రనామములే ముఖ్యమైనవి. ఆ పదింటిలోను రహస్యమైన ఈ లలితా సహస్రనామమే శ్రేష్ఠాతిశ్రేష్ఠం. ఆ కారణంచేత కలిదోష నివారణకోసం నిత్యం ఈ సహస్రనామం జపించాలి. అజ్ఞానంచేత ఈ లలితానామ ప్రాధాన్యాన్ని తెలుసుకోలేక కొందరు విష్ణునామ పరాయణులు, మరికొందరు శివనామ పరాయణులు అవుతున్నారే కాని ఎవరూ లలితానామ పరాయణులు కావడంలేదు. కోట్లాది జన్మలెత్తి ఇతర దేవతల నామజపంచేస్తేకాని శ్రీలలితానామ పారాయణమందు ఆసక్తి కలుగదు. అంతిమజన్మమందు శ్రీవిద్యోపాసకు డవుతాడన్నట్లుగానే సహస్రనామ పాఠకునకు అదే అంతిమజన్మ మవుతుంది. అంటే ఇతరనామాలు లౌకికసుఖాలనిస్తాయి. లలితా సహస్రనామం జన్మరాహిత్యాన్ని (మోక్షాన్ని) ఇస్తుంది. శ్రీవిద్యోపాసకులు లోకంలో చాలా తక్కువమందే ఉంటారు. అలాగే రహస్యమైన లలితా సహస్రనామ పాఠకులు కూడా. శ్రీవిద్యోపాసన, శ్రీచక్రార్చన, సహస్రనామ పారాయణ ఈ మూడూ అత్యధిక తపోఫలంచేతనే లభిస్తాయి. సహస్రనామ పారాయణ చేయకుండా లలితాదేవికి ప్రీతి కలిగించాలనుకోవడం కళ్ళులేకుండా రూపం చూడాలనుకోవడం, భోజనం చేయకుండానే ఆకలి తీర్చుకోవాలనుకోవడం. ఇది నిశ్చయం. లలితాదేవి భక్తుడగువాడు నిత్యం ఈ సహస్రనామం జపించాలి. మరోవిధంగా వందల కోట్లు కల్పములైనా ఆమె సంతుష్టురాలు కాదు. కాబట్టి లలితాంబ రహస్య సహస్రనామాన్ని పరమ పవిత్రంగా పారాయణ చేయాలి.

ఓ అగస్త్యా! రహస్యమైన ఈ స్తోత్రం నీకు చెప్పేను. శ్రీవిద్య తెలీనివానికి దీన్ని చెప్పకూడదు. భక్తిలేనివానికి అసలు చెప్పకూడదు. శ్రీవిద్య గోప్యమైనది. అలాగే ఈ నామము గోప్యమైనది. శ్రేష్ఠమైన ఈ స్తోత్రమును పశుతుల్యులైన జనులకు ఉ పదేశింపకూడదు. అలా కాదని మూర్ఖత్వంతో శ్రీవిద్యా రహితునికి ఉపదేశిస్తే వానికి యోగినులు కోపిస్తారు. ఆ కోపం మిక్కిలి అనర్థదాయకంసుమా! తస్మాత్ ఈ రహస్య సహస్రనామాన్ని చక్కగా దాచి కాపాడుకోవాలి.

ఓ కలశభవా! ఎవరి ప్రేరణా లేకుండానే నేను నీకిది చెప్పేను. అలా చెప్పడానికి ఆ లలితాదేవి ప్రేరణే కారణం. నిరంతరం దీన్ని భక్తితో జపించు. దానివల్ల లలితాదేవి సంతుష్టురాలై నీ అభీప్సితాలిస్తుంది – అని పలికి శ్రీహయగ్రీవులవారు లలితాదేవిని ధ్యానిస్తూ ఆనందమగ్నహృదయుడై పులకితగాత్రుడయ్యేడని సూతుడు పలికేడు.

శ్రీరస్తు

శ్రీ బాలా త్రిపురసుందర్యై నమః

# శ్రీ లలితా సహస్రనామావళిః

ఓం - ఐం - హ్రీం - శ్రీం
శ్రీ మాత్రే నమః
శ్రీ మహారాజ్ఞై
శ్రీమత్సింహాసనేశ్వర్యై
చిదగ్నికుండ సంభూతాయై
దేవకార్య సముద్యతాయై
ఉద్యద్భాను సహస్రాభాయై
చతుర్బాహు సమన్వితాయై
రాగస్వరూప పాశాఢ్యాయై
క్రోధాకారాంకుశోజ్జ్వలాయై
మనోరూపేక్షు కోదండాయై 10
పంచతన్మాత్ర సాయకాయై
నిజారుణప్రభాపూర మజ్జద్బ్రహ్మాండ మండలాయై
చంపకాశోక పున్నాగ సౌగంధిక లసత్కచాయై
కురువిందమణిశ్రేణీ కనత్కోటీర మండితాయై
అష్టమీచంద్ర విభ్రాజదళికస్థల శోభితాయై
ముఖ చంద్ర కళంకాభ మృగనాభి విశేషకాయై
వదనస్మర మాంగల్య గృహతోరణ చిల్లికాయై
వక్త్రలక్ష్మీపరీవాహ చలన్మీనాభ లోచనాయై
నవచంపక పుష్పాభ నాసాదండ విరాజితాయై
తారాకాంతి తిరస్కారి నాసాభరణ భాసురాయై 20
కదంబ మంజరీ క్లుప్త కర్ణపూర మనోహరాయై
తాటంకయుగళీభూత తపనోడుప మండలాయై
పద్మరాగ శిలాదర్శ పరిభావి కపోలభువే

నవ విద్రుమ బింబశ్రీ న్యక్కారి రదనచ్ఛదాయై
శుద్ధ విద్యాంకురాకార ద్విజపంక్తి ద్వయోజ్జ్వలాయై
కర్పూరవీటికామోద సమాకర్షి దిగంతరాయై
నిజసల్లాప మాధుర్య వినిర్భర్త్సిత కచ్ఛప్యై
మందస్మిత ప్రభాపూర మజ్జత్కామేశ మానసాయై
అనాకలిత సాదృశ్య చిబుకశ్రీ విరాజితాయై
కామేశబద్ధ మాంగల్యసూత్ర శోభిత కంధరాయై 30
కనకాంగదకేయూర కమనీయ భుజాన్వితాయై
రత్నగ్రైవేయ చింతాకలోల ముక్తాఫలాన్వితాయై
కామేశ్వర ప్రేమరత్నమణి ప్రతిపణ స్తన్యై
నాభ్యాలవాల రోమాళి లతాఫల కుచద్వయ్యై
లక్ష్యరోమలతాధారతా సమున్నేయ మధ్యమాయై
స్తనభార దలన్మధ్య పట్టబన్ధ వలిత్రయాయై
అరుణారుణ కౌసుంభ వస్త్ర భాస్వత్కటీతట్యై
రత్నకింకిణికా రమ్య రశనాదామ భూషితాయై
కామేశజ్ఞాత సౌభాగ్య మార్దవోరు ద్వయాన్వితాయై
మాణిక్య ముకుటాకార జానుద్వయ విరాజితాయై 40
ఇంద్రగోప పరిక్షిప్త స్మరతూణాభ జంఘికాయై
గూఢ గుల్ఫాయై
కూర్మపృష్ఠ జయిష్ణు ప్రపదాన్వితాయై
నఖదీధితి సంఛన్న నమజ్జన తమోగుణాయై
పదద్వయ ప్రభాజాల పరాకృత సరోరుహాయై
శింజాన మణిమంజీర మండిత శ్రీపదాంబుజాయై
మరాళీ మంద గమనాయై
మహాలావణ్య శేవధయే
సర్వారుణాయై
అనవద్యాంగ్యై 50
సర్వాభరణ భూషితాయై

శివకామేశ్వరాంకస్థాయై
శివాయై
స్వాధీనవల్లభాయై
సుమేరు మధ్య శృఙ్గస్థాయై
శ్రీమన్నగర నాయికాయై
చింతామణి గృహాంతస్థాయై
పంచబ్రహ్మాసన స్థితాయై
మహాపద్మాటవీ సంస్థాయై
కదంబవన వాసిన్యై 60
సుధాసాగర మధ్యస్థాయై
కామాక్ష్యై
కామదాయిన్యై
దేవర్షిగణసంఘాత స్తూయమానాత్మ వైభవాయై
భండాసురవధోద్యుక్త శక్తిసేనా సమన్వితాయై
సంపత్కరీ సమారూఢ సింధురవ్రజ సేవితాయై
అశ్వారూఢాధిష్ఠిత అశ్వకోటి కోటిభిరావృతాయై
చక్రరాజరథారూఢ సర్వాయుధ పరిష్కృతాయై
గేయచక్రరథారూఢ మంత్రిణీ పరిసేవితాయై
కిరిచక్రరథారూఢ దండనాథా పురస్కృతాయై 70
జ్వాలామాలినికాక్షిప్త వహ్నిప్రాకార మధ్యగాయై
భండసైన్య వధోద్యుక్త శక్తి విక్రమ హర్షితాయై
నిత్యా పరాక్రమాటోప నిరీక్షణ సముత్సుకాయై
భండపుత్ర వధోద్యుక్త బాలా విక్రమ నందితాయై
మంత్రిణ్యంబా విరచిత విషంగవధ తోషితాయై
విశుక్రప్రాణహరణ వారాహీ వీర్య నందితాయై
కామేశ్వరముఖాలోక కల్పిత శ్రీగణేశ్వరాయై
మహాగణేశ నిర్భిన్న విఘ్నయంత్ర ప్రహర్షితాయై
భండాసురేంద్ర నిర్ముక్త శస్త్ర ప్రత్యస్త్ర వర్షిణ్యై

కరాంగుళి నఖోత్పన్న నారాయణ దశాకృత్యై 80
మహాపాశుపతాస్త్రాగ్ని నిర్దగ్ధాసుర సైనికాయై
కామేశ్వరాస్త్ర నిర్దగ్ధ సభండాసుర శూన్యకాయై
బ్రహ్మోపేంద్ర మహేంద్రాది దేవసంస్తుత వైభవాయై
హరనేత్రాగ్ని సందగ్ధ కామసంజీవ నౌషధ్యై
శ్రీమద్వాగ్భవకూటైకస్వరూప ముఖ పంకాజాయై
కంఠాథః కటిపర్యంత మధ్యకూట స్వరూపిణ్యై
శక్తికూటైకతాపన్న కట్యథోభాగ ధారిణ్యై
మూలమంత్రాత్మికాయై
మూలకూటత్రయ కళేబరాయై
కులామృతైక రసికాయై 90
కులసంకేత పాలిన్యై
కులాంగనాయై
కులాంతస్థాయై
కౌలిన్యై
కులయోగిన్యై
అకులాయై
సమయాంతస్థాయై
సమయాచారతత్పరాయై
మూలాధారైకనిలయాయై
బ్రహ్మగ్రంధి విభేదిన్యై 100
మణిపూరాన్తరుదితాయై
విష్ణుగ్రంధి విభేదిన్యై
ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై
రుద్రగ్రంధి విభేదిన్యై
సహస్రారాంబుజారూఢాయై
సుధాసారాభివర్షిణ్యై

తటిల్లతా సమ రుచ్యై
షట్చక్రోపరి సంస్థితాయై
మహాసక్త్యై
కుండలిన్యై 110
బిసతంతు తనీయస్యై
భవాన్యై
భావనాగమ్యాయై
భవారణ్య కుఠారికాయై
భద్రప్రియాయై
భద్రమూర్త్యై
భక్తసౌభాగ్యదాయిన్యై
భక్తిప్రియాయై
భక్తిగమ్యాయై
భక్తివశ్యాయై 120
భయాపహాయై
శాంభవ్యై
శారదారాధ్యాయై
శర్వాణ్యై
శర్మదాయిన్యై
శాంకర్యై
శ్రీకర్యై
సాధ్వ్యై
శరచ్చంద్రనిభాననాయై
శాతోదర్యై 130
శాంతిమత్యై
నిరాధారాయై
నిరంజనాయై
నిర్లేపాయై
నిర్మలాయై
నిత్యాయై
నిరాకారాయై
నిరాకులాయై
నిర్గుణాయై
నిష్కలాయై 140
శాంతాయై
నిష్కామాయై
నిరుపప్లవాయై
నిత్యముక్తాయై
నిర్వికారాయై
నిష్ప్రపంచాయై
నిరాశ్రయాయై
నిత్యశుద్ధాయై
నిత్యబుద్ధాయై
నిరవద్యాయై 150
నిరంతరాయై
నిష్కారణాయై
నిష్కళంకాయై
నిరుపాధయే
నిరీశ్వరాయై
నీరాగాయై
రాగమథన్యై
నిర్మదాయై
మదనాశన్యై
నిశ్చింతాయై 160
నిరహంకారాయై
నిర్మోహాయై
మోహనాశిన్యై
నిర్మమాయై

మమతాహంత్ర్యై
నిష్పాపాయై
పాపనాశిన్యై
నిష్క్రోధాయై
క్రోధశమన్యై
నిర్లోభాయై 170
లోభనాశిన్యై
నిస్సంశయాయై
సంశయఘ్న్యై
నిర్భవాయై
భవనాశిన్యై
నిర్వికల్పాయై
నిరాభాధాయై
నిర్భేధాయై
భేదనాశిన్యై
నిర్నాశాయై 180
మృత్యుమధిన్యై
నిష్క్రియాయై
నిష్పరిగ్రహాయై
నిస్తులాయై
నీలచికురాయై
నిరపాయాయై
నిరత్యయాయై
దుర్లభాయై
దుర్గమాయై
దుర్గాయై 190
దుఃఖహంత్ర్యై
సుఖప్రదాయై
దుష్టదూరాయై
దురాచారశమన్యై
దోషవర్జితాయై
సర్వజ్ఞాయై
సాంద్రకరుణాయై
సమానాధికవర్జితాయై
సర్వశక్తిమయ్యై
సర్వమంగళాయై 200
సద్గతిప్రదాయై
సర్వేశ్వర్యై
సర్వమయ్యై
సర్వమంత్రస్వరూపిణ్యై
సర్వయంత్రాత్మికాయై,
సర్వతంత్రాత్మికాయై
మనోన్మన్యై
మాహేశ్వర్యై
మహాదేవ్యై
మహాలక్ష్మ్యై 210
మృడప్రియాయై
మహారూపాయై
మహాపూజ్యాయై
మహాపాతకనాశిన్యై
మహామాయాయై
మహాసత్త్వాయై
మహాశక్త్యై
మహారత్యై
మహాభోగాయై
మహైశ్వర్యాయై 220
మహావీర్యాయై
మహాబలాయై

మహాబుద్ధ్యై
మహాసిద్ధ్యై
మహాయోగీశ్వరేశ్వర్యై
మహాతంత్రాయై
మహామంత్రాయై
మహాయంత్రాయై
మహాసనాయై
మహాయాగక్రమారాధ్యాయై
మహాభైరవపూజితాయై
మహేశ్వరమహాకల్ప
మహాతాండవసాక్షిణ్యై
మహాకామేశమహిష్యై
మహాత్రిపురసుందర్యై
చతుష్షష్ట్యుపచారాఢ్యాయై
చతుష్షష్టికళామయ్యై
మహాచతుష్షష్టికోటి
యోగినీగణసేవితాయై
మనువిద్యాయై
చంద్రవిద్యాయై
చంద్రమండలమధ్యగాయై 240
చారురూపాయై
చారుహాసాయై
చారుచంద్రకళాధరాయై
చరాచరజగన్నాథాయై
చక్రరాజనికేతనాయై
పార్వత్యై
పద్మనయనాయై
పద్మరాగసమప్రభాయై
పంచప్రేతాసనాసీనాయై
పంచబ్రహ్మస్వరూపిణ్యై 250
చిన్మయ్యై
పరమానందాయై
విజ్ఞానఘనరూపిణ్యై
ధ్యానధ్యాతృధ్యేయరూపాయై
ధర్మాధర్మవివర్జితాయై
విశ్వరూపాయై
జాగరిణ్యై
స్వపన్త్యై
తైజసాత్మికాయై
సుప్తాయై 260
ప్రాజ్ఞాత్మికాయై
తుర్యాయై
సర్వావస్థావివర్జితాయై
సృష్టికర్త్ర్యై
బ్రహ్మరూపాయై
గోప్త్ర్యై
గోవిందరూపిణ్యై
సంహారిణ్యై
రుద్రరూపాయై
తిరోధానకర్త్ర్యై 270
ఈశ్వర్యై
సదాశివాయై
అనుగ్రహదాయై
పంచకృత్యపరాయణాయై
భానుమండల మధ్యస్థాయై
భైరవ్యై
భగమాలిన్యై
పద్మాసనాయై

భగవత్యై
పద్మనాభసహోదర్యై 280
ఉన్మేష నిమిషోత్పన్న
విపన్న భువనావళ్యై
సహస్రశీర్షవదనాయై
సహస్రాక్ష్యై
సహస్రపదే
ఆబ్రహ్మకీటజనన్యై
వర్ణాశ్రమవిధాయిన్యై
నిజాజ్ఞారూపనిగమాయై
పుణ్యాపుణ్యఫలప్రదాయై
శ్రుతిసీమంతసిందూరీకృత
పాదాబ్జధూళికాయై
సకలాగమసందోహశుక్తి
సంపుటమౌక్తికాయై 290
పురుషార్థప్రదాయై
పూర్ణాయై
భోగిన్యై
భువనేశ్వర్యై
అంబికాయై
అనాదినిధనాయై
హరిబ్రహ్మేంద్రసేవితాయై
నారాయణ్యై
నాదరూపాయై
నామరూపవివర్జితాయై 300
హ్రీంకార్యై
హ్రీమత్యై
హృద్యాయై
హేయోపాదేయవర్జితాయై

రాజరాజార్చితాయై
రాజ్ఞ్యై
రమ్యాయై
రాజీవలోచనాయై
రంజన్యై
రమణ్యై 310
రస్యాయై
రణత్కింకిణిమేఖలాయై
రమాయై
రాకేందువదనాయై
రతిరూపాయై
రతిప్రియాయై
రక్షాకర్యై
రాక్షసఘ్న్యై
రామాయై
రమణలంపటాయై 320
కామ్యాయై
కామకళారూపాయై
కదంబకుసుమప్రియాయై
కల్యాణ్యై
జగతీకందాయై
కరుణారససాగరాయై
కలావత్యై
కలాలాపాయై
కాంతాయై
కాదంబరీప్రియాయై 330
వరదాయై
వామనయనాయై
వారుణీమదవిహ్వలాయై

విశ్వాధికాయై
వేదవేద్యాయై
వింధ్యాచలనివాసిన్యై
విధాత్ర్యై
వేదజనన్యై
విష్ణుమాయాయై
విలాసిన్యై 340
క్షేత్రస్వరూపాయై
క్షేత్రేశ్యై
క్షేత్రక్షేత్రజ్ఞపాలిన్యై
క్షయవృద్ధివినిర్ముక్తాయై
క్షేత్రపాలసమర్చితాయై
విజయాయై
విమలాయై
వంద్యాయై
వందారు జన వత్సలాయై
వాగ్వాదిన్యై 350
వామకేశ్యై
వహ్నిమండల వాసిన్యై
భక్తిమత్కల్పలతికాయై,
పశుపాశవిమోచిన్యై
సంహృతాశేష పాషండాయై
సదాచారప్రవర్తికాయై
తాపత్రయాగ్నిసంతప్త
సమాహ్లాదనచంద్రికాయై
తరుణ్యై
తాపసారాధ్యాయై
తనుమధ్యాయై 360
తమోపహాయై
చిత్యై
తత్పదలక్ష్యార్థాయై
చిదేకరసరూపిణ్యై
స్వాత్మానందలవీభూత
బ్రహ్మాద్యానందసంతత్యై
పరాయై
ప్రత్యక్చితీరూపాయై
పశ్యంత్యై
పరదేవతాయై
మధ్యమాయై 370
వైఖరీరూపాయై
భక్తమానసహంసికాయై
కామేశ్వరప్రాణనాడ్యై
కృతజ్ఞాయై
కామపూజితాయై
శృంగారరస సంపూర్ణాయై
జయాయై
జాలంధరస్థితాయై
ఓడ్యాణపీఠ నిలయాయై
బిందుమండల వాసిన్యై 380
రహోయాగ క్రమారాధ్యాయై
రహస్తర్పణ తర్పితాయై
సద్యఃప్రసాదిన్యై
విశ్వసాక్షిణ్యై
సాక్షివర్జితాయై
షడంగదేవతా యుక్తాయై
షాడ్గుణ్య పరిపూరితాయై
నిత్యక్లిన్నాయై

నిరుపమాయై
నిర్వాణ సుఖదాయిన్యై 390
నిత్యాషోడశికా రూపాయై
శ్రీకంఠార్ధ శరీరిణ్యై
ప్రభావత్యై
ప్రభారూపాయై
ప్రసిద్ధాయై
పరమేశ్వర్యై
మూలప్రకృత్యై
అవ్యక్తాయై
వ్యక్తావ్యక్తస్వరూపిణ్యై
వ్యాపిన్యై 400
వివిధాకారాయై
విద్యాఽవిద్యాస్వరూపిణ్యై
మహాకామేశనయన
కుముదాహ్లాద కౌముద్యై
భక్తహార్దతమోభేద
భానుమద్భానుసంతత్యై
శివదూత్యై
శివారాధ్యాయై
శివమూర్త్యై
శివంకర్యై
శివప్రియాయై
శివపరాయై 410
శిష్టేష్టాయై
శిష్టపూజితాయై
అప్రమేయాయై
స్వప్రకాశాయై
మనోవాచామగోచరాయై
చిచ్ఛక్త్యై
చేతనారూపాయై
జడశక్త్యై
జడాత్మికాయై
గాయత్ర్యై 420
వ్యాహృత్యై
సంధ్యాయై
ద్విజబృంద నిషేవితాయై
తత్త్వాసనాయై
తస్మై
తుభ్యం
అయ్యై
పంచకోశాంతర స్థితాయై
నిస్సీమ మహిమ్నే
నిత్య యౌవనాయై 430
మదశాలిన్యై
మదఘూర్ణిత రక్తాక్ష్యై
మదపాటల గండభువే
చందనద్రవ దిగ్ధాంగ్యై
చాంపేయకుసుమ
ప్రియాయై
కుశలాయై
కోమలాకారాయై
కురుకుళ్ళాయై
కులేశ్వర్యై
కులకుండాలయాయై 440
కౌలమార్గ తత్పరసేవితాయై
కుమార గణనాధాంబాయై
తుష్ట్యై

పుష్ట్యై
మత్యై
ధృత్యై
శాంత్యై
స్వస్తిమత్యై
కాంత్యై
నందిన్యై 450
విఘ్ననాశిన్యై
తేజోవత్యై
త్రినయనాయై
లోలాక్షీకామరూపిణ్యై
మాలిన్యై
హంసిన్యై
మాత్రే
మలయాచలవాసిన్యై
సుముఖ్యై
నళిన్యై 460
సుభ్రువే
శోభనాయై
సురనాయికాయై
కాలకంఠ్యై
కాంతిమత్యై
క్షోభిణ్యై
సూక్ష్మరూపిణ్యై
వజ్రేశ్వర్యై
వామదేవ్యై
వయోవస్థావివర్జితాయై 470
సిద్ధేశ్వర్యై
సిద్ధవిద్యాయై
సిద్ధమాత్రే
యశస్విన్యై
విశుద్ధిచక్రనిలయాయై
ఆరక్తవర్ణాయై
త్రిలోచనాయై
ఖట్వాంగాదిప్రహరణాయై
వదనైకసమన్వితాయై
సాయసాన్నప్రియాయై 480
త్వక్స్థాయై
పశులోకభయంకర్యై
అమృతాదిమహాశక్తిసంవృతాయై
డాకినీశ్వర్యై
అనాహతాబ్జనిలాయాయై
శ్యామాభాయై
వదనద్వయాయై
దంష్ట్రోజ్వలాయై
అక్షమాలాదిధరాయై
రుధిరసంస్థితాయై 490
కాలరాత్ర్యాదిశక్త్యౌఘవృతాయై
స్నిగ్ధౌదనప్రియాయై
మహావీరేంద్రవరదాయై
రాకిణ్యంబాస్వరూపిణ్యై
మణిపూరాబ్జనిలయాయై
వదనత్రయసంయుతాయై
వజ్రాదికాయుధోపేతాయై
డామర్యాదిభిరావృతాయై
రక్తవర్ణాయై
మాంసనిష్ఠాయై 500
గుడాన్నప్రీతమానసాయై

సమస్తభక్తసుఖదాయై
లాకిన్యంబాస్వరూపిణ్యై
స్వాధిష్ఠానాంబుజగతాయై
చతుర్వక్త్రమనోహరాయై
శూలాద్యాయుధసంపన్నాయై
పీతవర్ణాయై
అతిగర్వితాయై
మేదోనిష్ఠాయై
మధుప్రీతాయై 510
బంధిన్యాదిసమన్వితాయై
దధ్యన్నాసక్తహృదయాయై
కాకినీరూపధారిణ్యై
మూలాధారాంబుజారూఢాయై
పంచవక్త్రాయై
అస్థిసంస్థితాయై
అంకుశాదిప్రహరణాయై
వరదాదినిషేవితాయై
ముద్గౌదనాసక్తచిత్తాయై
సాకిన్యంబాస్వరూపిణ్యై 520
ఆజ్ఞాచక్రాబ్జనిలయాయై
శుక్లవర్ణాయై
షడాననాయై
మజ్జా సంస్థాయై
హంసవతీముఖ్యశక్తి
సమన్వితాయై
హరిద్రాన్నైక రసికాయై
హాకినీరూప ధారిణ్యై
సహస్రదళ పద్మస్థాయై
సర్వవర్ణోప శోభితాయై
సర్వాయుధ ధరాయై 530
శుక్ల సంస్థితాయై
సర్వతోముఖ్యై
సర్వౌదనప్రీతచిత్తాయై
యాకిన్యంబా స్వరూపిణ్యై
స్వాహాయై
స్వధాయై
అమత్యై
మేధాయై
శ్రుత్యై
స్మృత్యై 540
అనుత్తమాయై
పుణ్యకీర్తయే
పుణ్యలభ్యాయై
పుణ్యశ్రవణ కీర్తనాయై
పులోమజార్చితాయై
బంధమోచన్యై
బన్ధురాలకాయై
విమర్శరూపిణ్యై
విద్యాయై
వియదాది జగత్ప్రసవే 550
సర్వవ్యాధి ప్రశమన్యై
సర్వమృత్యు నివారిణ్యై
అగ్రగణ్యాయై
అచింత్య రూపాయై
కలికల్మష నాశిన్యై
కాత్యాయన్యై
కాలహంత్ర్యై
కమలాక్ష నిషేవితాయై

తాంబూలపూరిత ముఖ్యై
దాడిమీకుసమ ప్రభాయై 560
మృగాక్ష్యై
మోహిన్యై
ముఖ్యాయై
మృడాన్యై
మిత్రరూపిణ్యై
నిత్యతృప్తాయై
భక్తనిధయే
నియంత్ర్యై
నిఖిలేశ్వర్యై
మైత్ర్యాది వాసనాలభ్యాయై 570
మహాప్రళయ సాక్షిణ్యై
పరాశక్త్యై
పరానిష్ఠాయై
ప్రజ్ఞానఘనరూపిణ్యై
మాధ్వీపానాలసాయై
మత్తాయై
మాతృకావర్ణరూపిణ్యై
మహాకైలాస నిలయాయై
మృణాళ మృదుదోర్లతాయై
మహనీయాయై 580
దయామూర్త్యై
మహాసామ్రాజ్యశాలిన్యై
ఆత్మవిద్యాయై
మహావిద్యాయై
శ్రీవిద్యాయై
కామసేవితాయై
శ్రీషోడశాక్షరీ విద్యాయై
త్రికూటాయై
కామకోటికాయై
కటాక్షకింకరీభూత
కమలాకోటిసేవితాయై 590
శిరస్థితాయై
చంద్రనిభాయై
ఫాలస్థాయై
ఇంద్రధనుఃప్రభాయై
హృదయస్థాయై
రవిప్రఖ్యాయై
త్రికోణాంతర దీపికాయై
దాక్షాయణ్యై
దైత్యహంత్ర్యై
దక్షయజ్ఞవినాశిన్యై 600
దరాందోళిత దీర్ఘాక్ష్యై ,
దరహాసోజ్వల న్ముఖ్యై
గురుమూర్తయే
గుణనిధయే
గోమాత్రే
గుహజన్మభువే
దేవేశ్యై
దండనీతిస్థాయై
దహరాకాశ రూపిణ్యై
ప్రతిపన్ముఖ్యరాకాంతతిథి
మండలపూజితాయై 610
కలాత్మికాయై
కలానాథాయై
కావ్యాలాపవిమోదిన్యై
సచామరరమావాణీ
సవ్యదక్షిణసేవితాయై

ఆదిశక్త్యై
అమేయాయై
ఆత్మనే
పరమాయై
పావనాకృతయే
అనేకకోటిబ్రహ్మాండజనన్యై 620
దివ్యవిగ్రహాయై
క్లీంకార్యై
కేవలాయై
గుహ్యాయై
కైవల్యపదదాయిన్యై
త్రిపురాయై
త్రిజగద్వంద్యాయై
త్రిమూర్త్యై
త్రిదశేశ్వర్యై
త్ర్యక్షర్యై 630
దివ్యగంధాఢ్యై
సిందూరతిలకాంచితాయై
ఉమాయై
శైలేంద్రతనయాయై
గౌర్యై
గంధర్వసేవితాయై
విశ్వగర్భాయై
స్వర్ణగర్భాయై
అవరదాయై
వాగధీశ్వర్యై 640
ధ్యానగమ్యాయై
అపరిచ్ఛేద్యాయై
జ్ఞానదాయై
జ్ఞానవిగ్రహాయై
సర్వవేదాన్తసంవేద్యాయై
సత్యానందస్వరూపిణ్యై
లోపాముద్రార్చితాయై
లీలాక్లుప్త బ్రహ్మాండ
మండలాయై
అదృశ్యాయై
దృశ్యరహితాయై 650
విజ్ఞాత్ర్యై
వేద్యవర్జితాయై
యోగిన్యై
యోగదాయై
యోగ్యాయై
యోగానందాయై
యుగంధరాయై
ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తి
క్రియాశక్తిస్వరూపిణ్యై
సర్వాధారాయై
సుప్రతిష్ఠాయై 660
సదసద్రూపధారిణ్యై
అష్టమూర్త్యై
అజాజేత్ర్యై
లోకయాత్రావిధాయిన్యై
ఏకాకిన్యై
భూమరూపాయై
నిర్ద్వైతాయై
ద్వైతవర్జితాయై

అన్నదాయై
వసుదాయై 670
వృద్ధాయై
బ్రహ్మాత్మైక్యస్వరూపిణ్యై
బృహత్యై
బ్రాహ్మణ్యై
బ్రాహ్మ్యై
బ్రహ్మానందాయై
బలిప్రియాయై
భాషారూపాయై
బృహత్సేనాయై
భావాభావవివర్జితాయై 680
సుఖారాధ్యాయై
శుభకర్యై
శోభనాయైసులభాయైగత్యై
రాజరాజేశ్వర్యై
రాజ్యదాయిన్యై
రాజ్యవల్లభాయై
రాజత్కృపాయై
రాజపీఠనివేశిత నిజాశ్రితాయై
రాజ్యలక్ష్మ్యై
కోశనాథాయై 690
చతురంగబలేశ్వర్యై
సామ్రాజ్యదాయిన్యై
సత్యసంధాయై
సాగరమేఖలాయై
దీక్షితాయై
దైత్యశమన్యై
సర్వలోకవశంకర్యై
సర్వార్థదాత్ర్యై
సావిత్ర్యై
సచ్చిదానందరూపిణ్యై 700
దేశకాలపరిచ్ఛిన్నాయై
సర్వగాయై
సర్వమోహిన్యై
సరస్వత్యై
శాస్త్రమయ్యై
గుహాంబాయై
గుహ్యరూపిణ్యై
సర్వోపాధివినిర్ముక్తాయై
సదాశివపతివ్రతాయై
సంప్రదాయేశ్వర్యై 710
సాధునే
యై
గురుమండలరూపిణ్యై
కులోత్తీర్ణాయై
భగారాధ్యాయై
మాయాయై
మధుమత్యై
మహ్యై
గణాంబాయై
గుహ్యకారాధ్యాయై 720
కోమలాంగ్యై
గురుప్రియాయై
స్వతంత్రాయై
సర్వతంత్రేశ్యై

దక్షిణామూర్తిరూపిణ్యై
సనకాదిసమారాధ్యాయై
శివజ్ఞానప్రదాయిన్యై
చిత్కళాయై
ఆనందకలికాయై
ప్రేమరూపాయై 730
ప్రియంకర్యై
నామపారాయణప్రీతాయై
నందివిద్యాయై
నటేశ్వర్యై
మిథ్యాజగదధిష్ఠానాయై
ముక్తిదాయై
ముక్తిరూపిణ్యై
లాస్యప్రియాయై
లయకర్యై
లజ్జాయై 740
రంభాది వందితాయై
భవదావసుధా వృష్ట్యై
పాపారణ్య దవానలాయై
దౌర్భాగ్యతూల వాతూలాయై
జరాధ్వాంత రవిప్రభాయై
భాగ్యాబ్ధి చంద్రికాయై
భక్తచిత్తకేకి ఘనాఘనాయై
రోగపర్వత దంభోళయే
మృత్యుదారు కుఠారికాయై
మహేశ్వర్యై 750
మహాకాళ్యై
మహాగ్రాసాయై
మహాశనాయై
అపర్ణాయై
చండికాయై
చండముండాసుర నిషూదిన్యై
క్షరాక్షరాత్మికాయై
సర్వలోకేశ్యై
విశ్వధారిణ్యై
త్రివర్గదాత్ర్యై 760
సుభగాయై
త్ర్యంబకాయై
త్రిగుణాత్మికాయై
స్వర్గాపవర్గదాయై
శుద్ధాయై
జపాపుష్ప నిభాకృత్యై
ఓజోవత్యై
ద్యుతిధరాయై
యజ్ఞరూపాయై
ప్రియవ్రతాయై 770
దురారాధ్యాయై
దురాధర్షాయై
పాటలీకుసుమ ప్రియాయై
మహత్యై
మేరునిలయాయై
మందారకుసుమ ప్రియాయై
వీరారాధ్యాయై
విరాడ్రూపాయై
విరజసే
విశ్వతోముఖ్యై 780

ప్రత్యగ్రూపాయై
పరాకాశాయై
ప్రాణదాయై
ప్రాణరూపిణ్యై
మార్తండభైరవారాధ్యాయై
మంత్రిణీన్యస్త రాజ్యధురే
త్రిపురేశ్యై
జయత్సేనాయై
నిస్త్రైగుణ్యాయై
పరాపరాయై 790
సత్యజ్ఞానానంద రూపాయై
సామరస్య పరాయణాయై
కపర్దిన్యై
కళామాలాయై
కామదుఘే
కామరూపిణ్యై
కళానిధయే
కావ్యకళాయై
రసజ్ఞాయై
రసశేవధయే 800
పుష్టాయై
పురాతనాయై
పూజ్యాయై
పుష్కరాయై
పుష్కరేక్షణాయై
పరస్మై జ్యోతిషే
పరంధామ్నే
పరమాణవే

పరాత్పరాయై
పాశహస్తాయై 810
పాశహంత్ర్యై
పరమంత్ర విభేదిన్యై
మూర్తాయై
అమూర్తాయై
అనిత్య తృప్తాయై
మునిమానస హంసికాయై
సత్యవ్రతాయై
సత్యరూపాయై
సర్వాంతర్యామిన్యై
సత్యై 820
బ్రహ్మణ్యై
బ్రహ్మయే
జనన్యై
బహురూపాయై
బుధార్చితాయై
ప్రసవిత్ర్యై
ప్రచండాయై
ఆజ్ఞాయై
ప్రతిష్ఠాయై
ప్రకటాకృత్యై 830
ప్రాణేశ్వర్యై
ప్రాణదాత్ర్యై
పంచాశత్పీఠ రూపిణ్యై
విశృంఖలాయై
వివిక్తస్థాయై
వీరమాత్రే

వియత్ప్రసవే
ముకుందాయై
ముక్తినిలయాయై
మూలవిగ్రహరూపిణ్యై 840
భావజ్ఞాయై
భవరోగఘ్న్యై
భవచక్రప్రవర్తిన్యై
ఛందస్సారాయై
శాస్త్రసారాయై
మంత్రసారాయై
తలోదర్యై
ఉదారకీర్త్యై
ఉద్దామ వైభవాయై
వర్ణరూపిణ్యై 850
జన్మమృత్యుజరాతప్త
జనవిశ్రాంతిదాయిన్యై
సర్వోపనిషదుద్ఘుష్టాయై
శాంత్యతీత కళాత్మికాయై
గంభీరాయై
గగనాంతస్థాయై
గర్వితాయై
గానలోలుపాయై
కల్పనా రహితాయై
కాష్ఠాయై
అకాంతాయై 860
కాంతార్ధ విగ్రహాయై
కార్యకారణ నిర్ముక్తాయై
కామకేళి తరంగితాయై
కనత్కనక తాటంకాయై
లీలావిగ్రహ ధారిణ్యై
అజాయై
క్షయ వినిర్ముక్తాయై
ముగ్ధాయై
క్షిప్ర ప్రసాదిన్యై
అంతర్ముఖ సమారాధ్యాయై 870
బహిర్ముఖ సుదుర్లభాయై
త్రయ్యై
త్రివర్గ నిలాయాయై
త్రిస్థాయై
త్రిపుర మాలిన్యై
నిరామయాయై
నిరాలంబాయై
స్వాత్మారామాయై
సుధాస్రుత్యై
సంసారపంకనిర్మగ్న
సముద్ధరణపండితాయై 880
యజ్ఞ ప్రియాయై
యజ్ఞకర్త్ర్యై
యజమాన స్వరూపిణ్యై
ధర్మాధారాయై
ధనాధ్యక్షాయై
ధనధాన్య వివర్ధిన్యై
విప్ర ప్రియాయై
విప్ర రూపాయై
విశ్వభ్రమణ కారిణ్యై
విశ్వగ్రాసాయై 890

విద్రుమాభాయై
వైష్ణవ్యై
విష్ణురూపిణ్యై
అయోన్యై
యోని నిలయాయై
కూటస్థాయై
కులరూపిణ్యై
వీరగోష్ఠీ ప్రియాయై
వీరాయై
నైష్కర్మ్యాయై 900
నాదరూపిణ్యై
విజ్ఞాన కలనాయై
కల్యాయై
విదగ్ధాయై
బైందవాసనాయై
తత్త్వాధికాయై
తత్త్వమయ్యై
తత్త్వమర్థ స్వరూపిణ్యై
సామగాన ప్రియాయై
సోమ్యాయై 910
సదాశివ కుటుంబిన్యై
సవ్యాపసవ్య మార్గస్థాయై
సర్వాపద్వినివారిణ్యై
స్వస్థాయై
స్వభావ మధురాయై
ధీరాయై
ధీర సమర్చితాయై
చైతన్యార్ఘ్య సమారాధ్యాయై

చైతన్యకుసుమ ప్రియాయై
సదోదితాయై 920
సదాతుష్టాయై
తరుణాదిత్య పాటలాయై
దక్షిణాదక్షిణారాధ్యాయై
దరస్మేర ముఖాంబుజాయై
కౌలిన్యై కేవలాయై
అనర్ఘ్య కైవల్యపద దాయిన్యై
స్తోత్రప్రియాయై
స్తుతిమత్యై
శ్రుతిసంస్తుత వైభవాయై
మనస్విన్యై 930
మానవత్యై
మహేశ్యై
మంగళాకృత్యై
విశ్వమాత్రే
జగద్ధాత్ర్యై
విశాలాక్ష్యై
విరాగిణ్యై
ప్రగల్భాయై
పరమోదారాయై
పరామోదాయై 940
మనోమయ్యై
వ్యోమకేశ్యై
విమానస్థాయై
వజ్రిణ్యై
వామకేశ్వర్యై
పంచయజ్ఞ ప్రియాయై

పంచప్రేతమంచాధిశాయిన్యై
పంచమ్యై
పంచభూతేశ్యై
పంచసంఖ్యోపచారిణ్యై 950
శాశ్వత్యై
శాశ్వతైశ్వర్యాయై
శర్మదాయై
శంభుమోహిన్యై
ధరాయై
ధరసుతాయై
ధన్యాయై
ధర్మిణ్యై
ధర్మవర్ధిన్యై
లోకాతీతాయై 960
గుణాతీతాయై
సర్వాతీతాయై
శమాత్మికాయై
బంధూకకుసుమ ప్రఖ్యాయై
బాలాయై
లీలావినోదిన్యై
సుమంగల్యై
సుఖకర్యై
సువేషాఢ్యాయై
సువాసిన్యై 970
సువాసిన్యర్చన ప్రీతాయై
ఆశోభనాయై
శుద్ధమానసాయై
బిందుతర్పణ సంతుష్టాయై
పూర్వజాయై
త్రిపురాంబికాయై
దశముద్రా సమారాధ్యాయై
త్రిపురా శ్రీవశంకర్యై
జ్ఞానముద్రాయై
జ్ఞానగమ్యాయై 980
జ్ఞానజ్ఞేయ స్వరూపిణ్యై
యోనిముద్రాయై
త్రిఖండేశ్యై
త్రిగుణాయై
అంబాయై
త్రికోణగాయై
అనఘాయై
అద్భుతచారిత్రాయై
వాంఛితార్థ ప్రదాయిన్యై
అభ్యాసాతిశయ జ్ఞాతాయై 990
షడధ్వాతీత రూపిణ్యై
అవ్యాజ కరుణామూర్త్యై
అజ్ఞానధ్వాంత దీపికాయై
ఆబాలగోప విదితాయై
సర్వానుల్లంఘ్య శాసనాయై
శ్రీచక్రరాజ నిలయాయై
శ్రీమత్త్రిపురసుందర్యై
శ్రీశివాయై
శివశక్త్యైక్యరూపిణ్యై
ఓం - ఐం - హ్రీం - శ్రీం
లలితాంబికాయై 1000
ఓం

# సౌభాగ్య భాస్కర దీపిక

## లలితా సహస్రనామ సంగ్రహ వ్యాఖ్య

1. **శ్రీమాతా**

శ్రీ = శోభగల, మాతా = తల్లి

1. సంసార దుఃఖమును పోగొట్టి మోక్షము నిచ్చునది
2. మోక్షలక్ష్మీ స్వరూపురాలు
3. లక్ష్మి సరస్వతి రుద్రాణి అను శక్తి త్రయమునకు కూడా తల్లియగు పరాభట్టారికా స్వరూపురాలు
4. బ్రహ్మకిచ్చిన వేదముల ప్రథమాభివ్యక్తతగల స్వభావురాలు
5. వేదములను విభజించిన వ్యాస స్వరూపురాలు
6. విషమును కంఠమందు ధరించిన శివస్వరూపురాలు
7. సకలమును ఆవిర్భవింపచేసిన తల్లి
8. త్రికూటములుగల మాతృ మంత్రస్వరూపురాలు

2. **శ్రీమహారాజ్ఞీ**

శ్రీ = శోభతోకూడిన, మహా = గొప్పదగు, రాజ్ఞీ = రాణి

1. శోభతోకూడిన గొప్ప రాణి
2. సకల ప్రపంచములను పరిపాలించునది
3. శ్రీవిద్యాక్షరత్రయ స్వరూపురాలు
4. మాయారాజ్ఞీ మంత్రస్వరూపము కలది

3. **శ్రీమత్సింహాసేశ్వరీ**

శ్రీమత్ = లక్ష్మిగల, సింహాసన = సింహాసనమునకు,
ఈశ్వరీ = ప్రభువురాలు

1. సకల ప్రపంచ సామ్రాజ్యలక్ష్మిగల సింహాసనమునకు అధిపతిరాలు
2. సింహమను ఆసనమును అధిష్ఠించినది
3. పంచ సింహాసన మంత్ర ప్రభువురాలు
4. ప్రళయమందు అన్ని జీవులను ఉపసంహరింపగల సామర్థ్యము కలది

4. **చిదగ్నికుండసంభూతా**

చిత్ = చైతన్యమనెడు, అగ్నికుండ = అగ్నికుండమునుండి, సంభూతా = పుట్టినది

1. చైతన్యమునందు అభేదమును పొందియున్నది

2. అగ్నికుండమనెడు చిత్తునుండి పుట్టినది
3. అగ్నివంటిది చిత్తు, దాని కుండమునుండి పుట్టినది

5. **దేవకార్యసముద్యతా**
దేవ = దేవతలయొక్క, కార్య = కార్యములకై, సముద్యతా = ఆవిర్భవించినది
1. దేవతల కార్యములకై ఆవిర్భవించినది

6. **ఉద్యద్భానుసహస్రాభా**
ఉద్యత్ = ఉదయించుచున్న, భానుసహస్ర = వేయి సూర్యులయొక్క,
ఆభా = కాంతివంటి కాంతి కలది
1. ఉదయించుచున్న అనేక సూర్యుల రక్తవర్ణము కలది
2. ఉదయించు సూర్యునివలె ఎఱ్ఱని కాంతి కలది

7. **చతుర్బాహు సమన్వితా**
చతుః = నాలుగయిన, బాహు = చేతులతో, సమన్వితా = కూడినది
1. చతుర్బాహు మంత్రములతో కూడినది 2. చతుర్బాహువులు కలది

8. **రాగస్వరూపపాశాఢ్యా**
రాగ = అనురాగమనెడు, స్వరూప = స్వరూపముగల, పాశ = పాశముతో,
ఆఢ్యా = ఒప్పుచున్నది
1. ఎడమవైపున ఉన్న క్రింది చేతిలో అనురాగమనెడు పాశము కలది

9. **క్రోధాకారాంకుశోజ్జ్వలా**
క్రోధ = ద్వేషమనెడు, ఆకార = సవిషయక జ్ఞానమనెడు, అంకుశ = అంకుశముచే,
ఉజ్జ్వలా = ప్రకాశించుచున్నది
1. కుడివైపున ఉన్న క్రిందిచేతిలో క్రోధ, జ్ఞానములనెడు రెండింటిని అంకుశముగా ధరించినది

10. **మనోరూపేక్షుకోదండా**
మనః = మనస్సనెడు, రూప = స్వరూపముగల, ఇక్షు = చెఱకుగడయను,
కోదండా = ధనుస్సు కలది
1. ఎడమవైపున పైచేతిలో మనోరూపమగు ఇక్షు కోదండము కలది

11. **పంచతన్మాత్రసాయకా**
పంచ = అయిదగు, తన్మాత్ర = శబ్ద,స్పర్శ,రూప,రస,గంధములు,
సాయకా = బాణములుగా కలది
1. శబ్దాది తన్మాత్రలు అయిదింటిని బాణములుగా కలది

12. **నిజారుణ ప్రభాపూర మజ్జద్బ్రహ్మాండ మండలా**

నిజ = తనయొక్క, అరుణ = ఎఱ్ఱని, ప్రభా = కాంతులయొక్క, పూర = ప్రవాహమున, మజ్జత్ = మునుగుచున్న, బ్రహ్మాండ మండలా = బ్రహ్మాండముల సముదాయము కలది

1. తన రక్తకాంతిలో భేదము తెలియనట్లుగా మునుగుచున్న బ్రహ్మాండముల సముదాయము కలది

13. **చంపకాశోకపున్నాగ సౌగంధిక లసత్కచా**

చంపక = సంపంగి, అశోక = అశోక, పున్నాగ = సురపొన్న, సౌగంధిక = సౌగంధిక పుష్పములచేతను, లసత్ = ప్రకాశించుచున్న, కచా = జుట్టు కలది

1. సంపంగి అశోకము పున్నాగము సౌగంధికము వీని పుష్పములచే పరిమళించు జుట్టు కలది

2. సంపంగి మున్నగు పువ్వులను పరిమళింపజేయు జుట్టు కలది

14. **కురువిందమణిశ్రేణీ కనత్కోటీర మండితా**

కురువిందమణి = పద్మరాగమణులయొక్క, శ్రేణీ = పంక్తిచేత, కనత్ = ప్రకాశించుచున్న, కోటీర = కిరీటముచే, మండితా = అలంకరింపబడినది.

1. పద్మరాగమణులచే ప్రకాశించు కిరీటమును ధరించినది

15. **అష్టమీచంద్రవిభ్రాజదలికస్థల శోభితా**

అష్టమీ = అష్టమి తిథియందలి, చంద్ర = చంద్రునివలె, విభ్రాజత్ = ప్రకాశించుచున్న, అలికస్థల = నుదిటి ప్రదేశముచే, శోభితా = ప్రకాశించుచున్నది

1. అష్టమినాటి చంద్రునివంటి నుదుటితో ప్రకాశించుచున్నది

16. **ముఖచంద్ర కలంకాభ మృగనాభి విశేషకా**

ముఖ = ముఖమనెడు, చంద్ర = చంద్రునియొక్క, కలంక = కలంకముతో, ఆభ = సమానమైన, మృగనాభి = కస్తూరియొక్క, విశేషకా = బొట్టు కలది

1. ఈమె ముఖము చంద్రబింబమువలెను, ముఖమందు ధరించిన కస్తూరితిలకము చంద్రమండలమందలి కలంకమువలెను ఉన్నది

17. **వదనస్మరమాంగల్య గృహతోరణ చిల్లికా**

వదన = ముఖమనెడు, స్మర = మన్మధుని, మాంగల్యగృహ = శుభము కొరకయిన గృహము యొక్క, తోరణ = తోరణమనెడు, చిల్లికా = కనుబొమ్మలు కలది

1. ముఖమనెడు మన్మథ మంగళగృహమునకు కట్టిన తోరణమనెడు కనుబొమ్మలు కలది

18. **వక్త్రలక్ష్మీపరీవాహ చలన్మీనాభ లోచనా**

వక్త్ర = ముఖముయొక్క, లక్ష్మీ = కాంతియనెడు, పరీవాహ = జలప్రవాహములో,

చలత్ = కదులుచున్న, మీన = చేపలతో, ఆభ = సమానమగు, లోచనా = నేత్రములు కలది

1. ముఖకాంతియను జలప్రవాహమున సంచరించు చేపల వంటి కన్నులు కలది

2. ముఖకాంతియను జలప్రవాహమునందు సంచరించు చేపల చూపులవంటి చూపులు కలది

19. **నవచంపక పుష్పాభ నాసాదండ విరాజితా**

నవ = అప్పుడే వికసించిన, చంపకపుష్ప = సంపంగిపూవుతో, ఆభ = సమానమగు, నాసాదండ = ముక్కు దూలముతో, విరాజితా = ప్రకాశించుచున్నది

1. కొంచెము వికసించిన సంపంగి పూవువలెనున్న ముక్కుదూలముతో ప్రకాశించుచున్నది

20. **తారాకాంతి తిరాస్కారి నాసాభరణ భాసురా**

తారా = శుక్ర, అంగారక నక్షత్రములయొక్క, కాంతి = కాంతిని, తిరస్కారి = జయించుచున్న,, నాసాభరణ = అడ్డబాసచే, భాసురా = ప్రకాశించుచున్నది

1. శుక్ర అంగారక గ్రహ కాంతిని తిరస్కరించు అడ్డబాసచే ప్రకాశించుచున్నది

2. తారకాదేవిని తిరస్కరించు కాంతిగల అడ్డబాసచే ప్రకాశించుచున్నది

21. **కదంబమంజరీక్లప్త కర్ణపూర మనోహరా**

కదంబ = కడిమిపూలయొక్క, మంజరీ = గుత్తిచే, క్లప్త = కల్పింపబడిన, కర్ణపూర = చెవిపై నుంచుకొను ఆభరణముచే, మనోహరా = అందమైనది

1. కర్ణాభరణముగా కడిమిపూవుల గుత్తిని ధరించుటచే అందముగా నున్నది

22. **తాటంకయుగళీభూత తపనోడుప మండలా**

తాటంక = చెవిదుద్దులయొక్క, యుగళీభూత = జంటగానయిన, తపన = సూర్యునియొక్క, ఉడుప = చంద్రునియొక్క, మండలా = బింబములు కలది

1. చెవికమ్మలుగా అయిన సూర్య చంద్ర మండలములు కలది

23. **పద్మరాగశిలాదర్శ పరిభావి కపోలభూః**

పద్మరాగశిలా = పద్మరాగమాణిక్యమనెడు, ఆదర్శ = అద్దమును, పరిభావి = తిరస్కరించు, కపోల = చెక్కిళ్ళయొక్క, భూః = ప్రదేశము కలది

1. పద్మరాగములచే చేయబడిన అద్దమును తిరస్కరించు చెక్కిళ్ళు కలది

24. **నవవిద్రుమ బింబశ్రీ న్యక్కారి రదనచ్ఛదా**

నవ = క్రొత్తదయిన, విద్రుమ = పగడములయొక్క, బింబ = దొండపండ్లయొక్క శ్రీ = శోభను, న్యక్కారి = తిరస్కరించు, రదనచ్ఛదా = పెదవులు కలది

1. పగడముల నూతన కాంతిని, దొండపండుల మృదుత్వమును, కాంతిని

తిరస్కరించు పెదవులు కలది

25. **శుద్ధవిద్యాంకురాకార ద్విజపంక్తి ద్వయోజ్జ్వలా**

శుద్ధవిద్యా = శ్రీవిద్యయొక్క, అంకుర = అంకురములయొక్క, ఆకార = స్వరూపముకల ద్విజ = దంతములయొక్క, పంక్తిద్వయ = రెండు వరుసలచే, ఉజ్జ్వలా = ప్రకాశించు చున్నది

1. షోడశీ విద్యయందలి పదునారు బీజములు దంతపంక్తి ద్వయముగా కలది (ఒక్కొక్క బీజమునకు రెండు అంకురములు - 2×16 = 32)

2. విద్యాంకురస్వరూపులగు బ్రాహ్మణులనెడు దంతపంక్తి ద్వయముచే ప్రకాశించు చున్నది

3. ముప్పదిరెండు దీక్షలను ముప్పదిరెండు దంతములుగా కలిగి ప్రకాశించుచున్నది

26. **కర్పూరవీటికామోద సమాకర్షిదిగంతరా**

కర్పూరవీటికా = కర్పూరతాంబూలముయొక్క, ఆమోద = పరిమళమును, సమాకర్షి = గ్రహించుచున్న, దిక్ = దిక్కులనెడు, అంతరా = ఆవరణము కలది

1. దేవి వేసుకొనిన కర్పూరతాంబూల పరిమళమును గ్రహించుచున్న దిగ్దేవతలనెడు ఆవరణము కలది

2. తాను వేసుకొనిన కర్పూరతాంబూల పరిమళముచే అన్ని దిక్కుల మధ్యభాగమును పరిమళింప చేయుచున్నది

27. **నిజసంలాప మాధుర్య వినిర్భత్సిత కచ్ఛపీ**

నిజ = తనయొక్క, సంలాప = మాటలయొక్క, మాధుర్య = మధురత్వముచే, వినిర్భర్త్సిత = మిక్కిలి తిరస్కరింపబడిన, కచ్ఛపీ = వీణ కలది

1. తానుచ్చరించు వర్ణముల మాధుర్యముచే సరస్వతీ వీణను కూడా తిరస్కరించు చున్నది.

28. **మందస్మిత ప్రభాపూర మజ్జత్కామేశ మానసా**

మంద = మందమయిన, స్మిత = చిరునవ్వుయొక్క, ప్రభాపూర = కాంతి ప్రవాహ మందు, మజ్జత్ = మునుగుచున్న, కామేశ = రాజరాజేశ్వరునియొక్క, మానసా = మనస్సు కలది

1. తన మందమగు చిరునవ్వు కాంతిప్రవాహంలో మునుగుచున్న కామేశ్వరుని (రాజరాజేశ్వరుని) మనస్సు కలది

29. **అనాకలిత సాదృశ్య చిబుకశ్రీ విరాజితా**

అనాకలిత = పొందబడని, సాదృశ్య = పోలికగల, చిబుక = గడ్డముయొక్క, శ్రీ = శోభచే, విరాజితా = ప్రకాశించుచున్నది

1. సాటిలేని సొగసుకల గడ్డపు శోభతో ప్రకాశించుచున్నది

30. **కామేశబద్ధ మాంగల్యసూత్ర శోభిత కంధరా**

కామేశ = పరమశివునిచే, బద్ధ = కట్టబడిన, మాంగల్యసూత్ర = మంగళసూత్రముచే, శోభిత = ప్రకాశించు, కంధరా = మెడ కలది

1. పరమశివుడు కట్టిన మంగళసూత్రముచే ప్రకాశించు మెడ కలది

31. **కనకాంగద కేయూర కమనీయ భుజాన్వితా**

కనక = బంగారమే, అంగద = శరీరముగాగల, కేయూర = భుజకీర్తులచే, కమనీయ = అందమైన, భుజ = భుజములతో, అన్వితా = కూడినది

1. బంగారుతో చేయబడిన భుజకీర్తులచే అందమయిన భుజములు కలది

2. బంగారు వికారమయిన అంగదములు, భుజకీర్తులు అనే ఆభరణములచే అందమైన భుజములు కలది

32. **రత్న గ్రైవేయ చిన్తాకలోలముక్తా ఫలాన్వితా**

రత్న = రత్నములతో చెక్కబడిన, గ్రైవేయ = మెడలో ధరించు, చిన్తాక = చింతాకు ఆభరణములతోను, లోల = కదలుచున్న, ముక్తాఫల = హారములుగానున్న ముత్యములతోను, అన్వితా = కూడినది

1. రత్నములతో చెక్కబడిన చింతాకుపతకమును, ముత్యాలహారములను ధరించునది

2. క్రిందిభాగమునందు వ్రేలాడునట్లు కట్టిన ముత్యాల దండలుగల చింతాకును ధరించినది

3. సకామభక్తులకు, స్వరూప ధ్యానముచేయువారికిని, ముక్తులకును వారివారికితగిన ఫలము నిచ్చునది

33. **కామేశ్వర ప్రేమరత్నమణి ప్రతిపణస్తనీ**

కామేశ్వర = కామేశ్వరునియొక్క, ప్రేమ = ప్రేమయనెడు, రత్నమణి = ఉత్తమ మాణిక్యమునకు, ప్రతిపణ = అమ్మిన ద్రవ్యముగా నయిన, స్తనీ = స్తనములు కలది

1. కామేశ్వరుని ప్రేమ అను ఉత్తమ రత్నమునకు తన స్తనములను అమ్మినది

2. కామేశ్వరుని ప్రేమరత్నమునకు తన స్తనరత్నముల రెండింటిని అమ్మినది

34. **నాభ్యాలవాల రోమాలి లతాఫల కుచద్వయీ**

నాభి = బొడ్డు అనెడు, ఆలవాల = పాదునందలి, రోమాలి = రోమముల సముదాయమనెడు, లతా = తీగకు, ఫల = ఫలములుగానయిన, కుచ = స్తనముల, ద్వయీ = జంట కలది

1. నాభియనెడి పాదునందు మొలచిన రోమరాజియనెడు తీగయొక్క ఫలములవలె

నున్న స్తనద్వయముకలది

35. **లక్ష్యరోమ లతాధారతా సమున్నేయ మధ్యమా**

లక్ష్య = కనిపించుచున్న, రోమలతా = తీగవలెనున్న రోమములయొక్క, ఆధారతా = ఆధారత్వముచే, సమున్నేయ = ఊహింపదగిన, మధ్యమా = నడుము కలది

1. తెలియబడుచున్న రోమలతచే నూహింపదగిన నడుము కలది

36. **స్తనభార దలన్మధ్య పట్టబంధ వలిత్రయా**

స్తన = స్తనములయొక్క, భార = బరువుచేత, దలత్ = ఛేదింపబడుచున్న, మధ్య = నడుమునకు కట్టిన, పట్ట = పట్టీలయొక్క, బంధ = బంధమువలెనున్న, వలిత్రయా = ముడుతలు మూడు కలది

1. స్తనభారముచే విరుగుచున్న నడుమునకు కట్టిన బంగారుపట్టీలవలెనున్న కడుపుమీద మూడు ముడుతలు కలది

37. **అరుణారుణ కౌసుంభ వస్త్రభాస్వత్కటీతటీ**

అరుణారుణ = మిక్కిలి ఎఱ్ఱనైన, కౌసుంభ = కుంకుమ రంగునువేసిన, వస్త్ర = వస్త్రములచే, భాస్వత్ = ప్రకాశించుచున్న, కటీతటీ = కటి ప్రదేశము కలది

1. మిక్కిలి ఎఱ్ఱనైనది, కుంకుమ రంగు వేసినది అగు వస్త్రమును ధరించుటచే ప్రకాశించు కటి ప్రదేశము కలది

2. అనూరుడువలె ఎఱ్ఱనైనది. కుంకుమ రంగు వేసినదియగు వస్త్రమును ధరించుటచే ప్రకాశించు కటి ప్రదేశము కలది

38. **రత్న కింకిణికా రమ్య రశనాదామ భూషితా**

రత్న = రత్నములతో చేయబడిన, కింకిణికా = చిరుగంటలచే, రమ్య = అందమైన, రశనాదామ = ఒడ్డాణపు త్రాటిచే, భూషితా = అలంకరింపబడినది

1. మాణిక్యపు చిరుగంటలచే అందమైన ఒడ్డాణపు త్రాటిచే అలంకరింపబడినది

39. **కామేశజ్ఞాత సౌభాగ్య మార్దవోరు ద్వయాన్వితా**

కామేశ = ఈశ్వరునిచే, జ్ఞాత = తెలియబడిన, సౌభాగ్య = లావణ్యము, మార్దవ = మృదుత్వముకల, ఊరుద్వయ = తొడలజంటతో, అన్వితా = కూడినది

1. కామేశ్వరునిచే మాత్రమే తెలియబడిన సొగసు, మృదుత్వముగల తొడలతో కూడినది

40. **మాణిక్య ముకుటాకార జానుద్వయ విరాజితా**

మాణిక్య = ఒక పెద్ద మాణిక్యముచే చేయబడిన, ముకుట = టోపీయొక్క, ఆకార = స్వరూపముగల, జాను = మోకాళ్ళయొక్క, ద్వయ = జంటచే, విరాజితా = ప్రకాశించుచున్నది

1. ఒకపెద్ద మాణిక్యముతో చేసిన టోపీవంటి రెండు మోకాటి చిప్పలచే ప్రకాశించు

చున్నది

41. **ఇంద్రగోప పరిక్షిప్త స్మరతూణాభ జంఘికా**

ఇంద్రగోప = ఆరుద్ర పురుగులచే, పరిక్షిప్త = చుట్టును పొదగబడిన, స్మర = మన్మథుని యొక్క, తూణ = అమ్ములపొదులతో, ఆభ = సమానమైన, జంఘికా = పిక్కలు కలది

1. ఆరుద్రపురుగులతో అతుకబడిన మన్మథుని అమ్ములపొదులతో సమానమగు పిక్కలు కలది

42. **గూఢగుల్ఫా**

గూఢ = బలిసిన, గుల్ఫా = చీలమండలు కలది

1. బలిసిన చీలమండలు కలది

43. **కూర్మపృష్ఠ జయిష్ణు ప్రపదాన్వితా**

కూర్మ = తాబేళ్ళయొక్క, పృష్ఠ = వీపును, జయిష్ణు = జయించు స్వభావముకల, ప్రమద = మీగాళ్ళతో, అన్వితా = కూడినది

1. తాబేటి వీపును జయించు మీగాళ్ళు కలది

44. **నఖదీధితి సంఛన్న నమజ్జన తమోగుణా**

నఖ = గోళ్ళయొక్క, దీధితి = కాంతులచే, సంఛన్న = చక్కగా కప్పివేయబడిన, నమత్ = నమస్కరించుచున్న, జన = జనుల, తమోగుణా = అజ్ఞానము కలది

1. కాలిగోళ్ళ స్వచ్ఛకాంతిచే నమస్కరించువారి అజ్ఞానమును పోగొట్టునది

45. **పదద్వయ ప్రభాజాల పరాకృత సరోరుహా**

పదద్వయ = పదద్వంద్వముయొక్క, ప్రభా = కాంతులయొక్క, జాల = సముదాయముచే, పరాకృత = తిరస్కరింపబడిన, సరోరుహా = పద్మములు కలది

1. పాదకాంతిచే పద్మములను తిరస్కరించుచున్నది

46. **శింజాన మణిమంజీర మండిత శ్రీపదాంబుజా**

శింజాన = ధ్వనిచేయుచున్న, మణి = మణులుగల, మంజీర = అందెలచేత, మండిత = అలంకరింపబడిన, శ్రీ = శోభగల, పదాంబుజా = పద్మములవంటి పాదములు కలది

1. ధ్వనించు మణులుగల అందెలచే అలంకరింపబడిన శోభగల పాదపద్మములు కలది

2. ధ్వనించు మణులుగల అందెలచే అలంకరింపబడినవియు, శోభతో కూడినవియు నగు పాదపద్మములు కలది

47. **మరాళీ మందగమనా**

మరాళీ = ఆడుహంసయొక్క, మంద = మెల్లనైన, గమనా = నడకవంటి నడక కలది

1. ఆడుహంసవలె మందముగా నడచునది

48. **మహాలావణ్యశేవధిః**

మహాలావణ్య = గొప్ప అందమునకు, శేవధిః = గనియైనది

1. మహా సౌందర్యమునకు గనియైనది

49. **సర్వారుణా**

సర్వ = సకల వస్తువులయందును, అరుణా = ఎఱుపురంగు కలది

1. ఎఱ్ఱని కాంతిగల సకల వస్తువులు కలది

50. **అనవద్యాంగీ**

అనవద్య = నిందింపబడని, అంగీ = అవయవములు కలది

1. చక్కని లక్షణములుకల అవయవములు కలది

51. **సర్వాభరణ భూషితా**

సర్వ = సమస్తమైన, ఆభరణ = నగలచేత, భూషితా = అలంకరింపబడినది

1. చూడామణి మొదలు కాలివ్రేలి చుట్టువరకున్న అన్ని ఆభరణములను ధరించునది
2. కల్పసూత్రములలో తెల్పిన నలుబది విధములగు ఆభరణములను ధరించునది
3. ఇతర ఆభరణములనూ ధరించునది

52. **శివ కామేశ్వరంకస్థా**

శివ = శివస్వరూపుడు, కామ = కామస్వరూపుడునగు, ఈశ్వర = శంకరునియొక్క, అంక = తొడయందు, స్థా = ఉన్నది

1. శివుడు, కాముడునగు ఈశ్వరుని ఎడమ తొడయందున్నది

53. **శివా**

శివా = పరమశివుని ఇచ్ఛా స్వరూపురాలు

1. సదాశివుని ఇచ్ఛాశక్తి స్వరూపురాలు
2. మంగళములను చేయునది
3. శుభగుణములు కలది
4. మోక్షమిచ్చునది (శివమనగా మోక్షము)
5. సచ్చిదానంద లక్షణములుగల పరమాత్మయే శివుడు. అతనితో అభేదమును పొందినది
6. ప్రళయకాలమందు జగములన్నియు ఈమెయందు లయించుచున్నవి
7. జీవులందరు రాత్రులందు ఈమెయందు లయించుచున్నారు

8. శాంతించునది లేదా శమము నిచ్చునది
9. సగుణ శివునితో అభేదము పొందిన స్వరూపము కలది
10. శివుని అష్టమూర్తులలో నాల్గవ మూర్తియగు వాయుదేవుని భార్య (వాయుదేవుని భార్య పేరు శివ)

54. **స్వాధీనవల్లభా**

స్వ = తనకు, అధీన = లోబడిన, వల్లభా = భర్త కలది

1. తనకు స్వాధీనమైన భర్త కలది
2. ఇతర స్త్రీలకు కూడ వారి భర్తలను వారికి స్వాధీనము చేసినది (సుకన్య, శచీదేవిలకు – దేవీభాగవతం)

55. **సుమేరు మధ్య శృంగస్థా**

సుమేరు = మేరుపర్వతముయొక్క, మధ్య = మధ్యప్రదేశమందున్న, శృంగ = శిఖరమందు, స్థా = ఉన్నది

1. మేరుపర్వతమందలి మధ్య శిఖరమునందున్నది
2. అందమయిన మేరుపర్వత మధ్య శిఖరమందున్నది

56. **శ్రీమన్నగరనాయికా**

శ్రీమత్ = ఐశ్వర్యముగల, నగర = విద్యానగరమునకు, నాయికా = ప్రభువురాలు

1. మేరుపర్వత శృంగమందలి విద్యానగరమునకు నాయకురాలు
2. సుధాసాగరము మధ్యనున్న రత్నద్వీపమందు, తత్త్వాత్మకములగు నిరువదియైదు ప్రాకారముల మధ్యనున్న నగరమునకు ప్రభువురాలు
3. శ్రీచక్రమునకు నాయకురాలు

57. **చింతామణి గృహాన్తస్థా**

చింతామణి = చింతామణులచే నిర్మింపబడిన, గృహ = గృహముయొక్క
అన్తస్థా = లోపలనున్నది

1. చింతామణులతో నిర్మింపబడిన గృహమందున్నది
2. చింతితార్థప్రద (చింతామణి) మంత్రములన్నిటికీ ఆధారమైన మంత్రమున కధిష్ఠాన దేవతగా నున్నది

58. **పంచబ్రహ్మాసనస్థితా**

పంచ = అయిదుగురు, బ్రహ్మ = బ్రహ్మలచే, ఆసన = మంచమువంటి ఆసనమందు, స్థితా = ఉన్నది

1. పంచ బ్రహ్మలచే నిర్మింపబడిన మంచమందున్నది

59. **మహా పద్మాటవీ సంస్థా**

మహా = గొప్ప, పద్మ = పద్మములుగల, అటవీ = అడవియందు, సంస్థా = ఉన్నది
1. గొప్ప పద్మాటవియందు ఉన్నది
2. బ్రహ్మరంధ్రమందలి సహస్రార పద్మమందున్నది

60. **కదంబవనవాసినీ**
కదంబ = కడిమిచెట్లయొక్క, వన = తోటయందు, వాసినీ = నివసించునది
1. కడిమిచెట్ల తోటయందు నివసించునది

61. **సుధాసాగరమధ్యస్థా**
సుధాసాగర = అమృత సముద్రముయొక్క, మధ్యస్థా = మధ్యనున్నది
1. బ్రహ్మాండమందన్నిటికంటె నూర్ధ్వముననున్న సుధాసాగర మధ్యనున్నది
2. పిండాండమందలి, సహస్రారకమల మధ్యనున్న కర్ణికయందలి చంద్రమండల మందలి సుధాసాగర మధ్యనున్నది
3. అపరాజిత నగరమందలి అర అను పేరుగల, ణ్య అను పేరుగల సుధాహ్రదముల మధ్యనున్నది

62. **కామాక్షీ**
కామ = అందమైన, అక్షీ = నేత్రములు కలది
1. అందమైన కన్నులు కలది 2. కామేశ్వరుడే కన్నులుగా కలది

63. **కామదాయినీ**
కామ = కోరికలను, దాయినీ = ఇచ్చునది
1. కోరికల నెరవేర్చునది
2. భక్తులకు కామేశ్వరాభేదము నొసంగునది
3. మన్మథ సంహారముచేసి నిష్కాముడగు శివునితో మంగళ నిధానములను పొందినది
4. కామేశ్వరాభేదమనెడు దాయము (తాతలనాటి ఆస్తి) అనాదికాలమునుండి స్వభావముగా పొందియున్నది

64. **దేవర్షి గణసంఘాత స్తూయమానాత్మ వైభవా**
దేవ = దేవతలయొక్క, ఋషి = ఋషులయొక్క, గణ = గణదేవతలయొక్క, సంఘాత = సముదాయముచే, స్తూయమాన = స్తోత్రము చేయబడుచున్న, ఆత్మ = తనయొక్క వైభవా = గొప్పతనము కలది
1. దేవర్షి గణములు సంఘీభవించి వర్ణించు వైభవము కలది
2. దేవర్షులు వర్ణించు వ్యాపక ధర్మము కలది
3. దేవర్షులచే అనేక విధముల వర్ణింపబడు వైభవము కలది

4. దేవర్షి గణములు తమకు రాబోవు సంఘాత నరకమును పోగొట్టుమని స్తుతించు వైభవము కలది
5. భండాసురవధ కొరకు దేవర్షి గణముచే స్తుతింపబడుచున్నది
6. దేవర్షులచేతను, గణదేవతలచేతను స్తుతింపబడు వైభవము కలది
7. అనంతశక్తులుగల పరమాత్మ చైతన్య స్వరూపురాలని దేవర్షి గణముచే స్తుతింపబడు వైభవము కలది

65. **భండాసుర వధోద్యుక్త శక్తిసేనా సమన్వితా**

భండాసుర = భండుడను రాక్షసునియొక్క, వధ = సంహరించుటయందు, ఉద్యుక్త = ప్రయత్నించు, శక్తి = స్త్రీ దేవతల, సేనా = సేనలతో, సమన్వితా = కూడియున్నది

1. భండాసురుని సంహరించు శక్తిసేనతో కూడినది
2. జీవబంధమును పోగొట్టుటకు కావలసిన శక్తులన్నియు కలది

66. **సంపత్కరీ సమారూఢ సింధుర వ్రజ సేవితా**

సంపత్కరీ = సంపత్కరీ దేవిచేత, సమారూఢ = చక్కగా అధిష్ఠింపబడిన, సింధుర వ్రజ = ఏనుగుల సముదాయముచే, సేవితా = సేవింపబడినది

1. సంపత్కరీదేవి ఎక్కిన ఏనుగుల సముదాయముచే సేవింపబడినది
2. సుఖ సంపత్కరీ చిత్త వృత్తులందలి విషయములచే సేవింపబడినది
3. ఐక్య సంపత్కరీ జ్ఞానముచే సేవింపబడినది

67. **అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటి కోటిభిరావృతా**

అశ్వారూఢా = అశ్వారూఢయను దేవిచేత, అదిష్ఠిత = ఎక్కబడిన, అశ్వ = గుఱ్ఱములయొక్క, కోటి = కోటిసంఖ్యచే గుణింపబడిన, కోటిభిః = కోట్లుచే, ఆవృతా = ఆవరింపబడినది

1. అశ్వారూఢయగు దేవతచే నధిష్ఠింపబడిన జలధి సంఖ్యగల గుఱ్ఱములచే నావరింపబడినది
2. ఒక్క మనస్సుతో అనేక ఇంద్రియములను పొంది తద్వారా విషయ సుఖములనొందుచున్నది
3. అనేక మనస్సులతో అనేక ఇంద్రియములద్వారా అనేక విషయములను పొందుచున్నది

68. **చక్రరాజరథారూఢ సర్వాయుధ పరిష్కృతా**

చక్రరాజ = చక్రరాజమను పేరుగల, రథ = రథమందు, ఆరూఢ = అధిష్ఠించిన, సర్వ = సమస్తమైన, ఆయుధ = ఆయుధములచే, అలంకరింపబడినది

1. చక్రరాజమను రథమందుంచబడిన ఆయుధములచే అలంకరింపబడినది

2. శ్రీచక్రమను రథమందుంచబడిన ఆత్మజ్ఞాన సాధనములతో కూడినది

3. చక్రేశత్వసిద్ధినిచ్చు కర్మోపాసనాది సాధనములు పరిసమాప్తి నొందు జ్ఞాన స్వరూపురాలు

69. **గేయచక్రరథారూఢ మంత్రిణీ పరిసేవితా**

గేయచక్ర = గేయచక్రమను పేరుగల, రథ = రథమును, ఆరూఢ = అధిష్ఠించిన, మంత్రిణీ = మంత్రిణియగు శ్యామలాదేవిచే, పరిసేవితా = అన్నివైపులను సేవింప బడుచున్నది

1. గేయచక్రమను రథమునెక్కిన మంత్రిణియగు శ్యామలాదేవిచే సేవింపబడుచున్నది

2. శ్రీవిద్యోపాసన చేయు యోగినులు సూర్యుని ఏకచక్ర రథమందుండి లలితను సేవించుచున్నారు

3. త్రిపురసుందరిని తన బుద్ధియందు తాదాత్మ్య భావనతో అనుసంధానము చేసినచో మంత్రవీర్యము కలుగును. దాని అనుభవముచే సేవింపబడుచున్నది

70. **కిరిచక్రరథారూఢ దండనాథా పురస్కృతా**

కిరి = వరాహములచే లాగబడుచున్న, చక్ర = చక్రములుగల, రథ = రథమును, ఆరూఢ = ఎక్కిన, దండనాథా = దండము చేతియందెల్లప్పుడూగల వారాహీదేవిచేత, పురస్కృతా = సేవింపబడుచున్నది

1. వరాహములచే లాగబడుచున్న చక్రములుగల రథమునెక్కిన వారాహియను పేరుగల దండనాథచే సేవింపబడుచున్నది.

2. వరాహములవలెనున్న చక్రములుగల రథమునెక్కిన వారాహి అను దండనాథచే సేవింపబడుచున్నది

3. సృష్టి, స్థితి, లయములను చేయునపుడుకూడా యమధర్మరాజునకు స్వాధీనకాక స్వతంత్రముగా నున్నది

71. **జ్వాలామాలినికాక్షిప్త వహ్ని ప్రాకారమధ్యగా**

జ్వాలామాలినికా = జ్వాలామాలిని అను పేరుగల చతుర్దశీ తిథిచేత, ఆక్షిప్త = నిర్మింపబడిన, వహ్నిప్రాకార = అగ్ని ప్రాకారముయొక్క, మధ్యగా = మధ్యన యున్నది

1. చతుర్దశీ తిథి నిత్యయగు జ్వాలామాలినిచే నిర్మింపబడిన అగ్నిప్రాకార మధ్యన యున్నది

2. చైతన్యాగ్నినుండి జగత్తులనెడు మిణుగురులుపుట్టి నశించుచున్నను మధ్యవర్తివలె నిర్వికారముగానున్నది

3. శక్తికోణము లయిదును, శివకోణములు నాలుగును సామరస్యమును పొందిన శ్రీచక్రమందు మధ్యగా నున్నది

72. **భండసైన్యవధోద్యుక్త శక్తి విక్రమహర్షితా**
భండ = భండాసురుని, సైన్య = సేనయొక్క, వధ = సంహరించుట యందు, ఉద్యుక్త = ప్రయత్నించిన, శక్తి = వకులీశక్తి మొదలగు వారియొక్క, విక్రమ = పరాక్రమముచేత, హర్షితా = సంతోషించినది

1. భండాసురుని సేనను సంహరించుట కుద్యుక్తులైన వకుల్యాది దేవతల పరాక్రమమును చూచి సంతోషించునది

2. జీవుల ద్వైతవృత్తులను నశింపచేయు అద్వైత శక్తులను చూచి ఆనందించునది

73. **నిత్యాపరాక్రమాటోప నిరీక్షణ సముత్సకా**
నిత్యా = నిత్యలయొక్క (15గురు నిత్యలు), పరాక్రమ = పరాక్రమముయొక్క, ఆటోప = విస్తారముయొక్క, నిరీక్షణ = చూచుటయందు, సముత్సుకా = వేడుక కలది

1. దమనకాదులగు పదునైదుగురు సేనా నాయకులను సంహరించిన తిథి నిత్యదేవతల పరాక్రమమునకు ఆనందించుచున్నది

2. బుద్ధియందలి అజ్ఞాన కళలను పోగొట్టి స్ఫురించు నిత్యయగు జ్ఞానకళయొక్క నిత్యాభివృద్ధిని చూచి సంతోషించునది

74. **భండపుత్ర వధోద్యుక్త బాలా విక్రమనందితా**
భండ = భండాసురునియొక్క, పుత్ర = కుమారులయొక్క, వధ = సంహరించుట యందు, ఉద్యుక్త = ప్రయత్నించిన, బాలా = బాలాదేవియొక్క, విక్రమ = పరాక్రమముచే, నందితా = సంతోషించినది

1. తన పుత్రికయగు బాలాదేవి భండాసుర కుమారులను సంహరించినపుడు చూపిన పరాక్రమమును విని సంతోషించినది

75. **మంత్రిణ్యంబా విరచిత విషంగవధతోషితా**
మంత్రిణీ = మంత్రిణియగు, అంబా = శ్యామలచేత, విరచిత = చేయబడిన, విషంగ = విషంగునియొక్క, వధ = సంహారముచే, తోషితా = సంతోషించినది

1. తన మంత్రిణియగు శ్యామలాదేవి విషంగుని సంహరించినదని సంతోషించినది

2. విరుద్ధమగు విషయాభిలాష బలమును పోగొట్టు సద్వృత్తుల శక్తిచే ఆనందించినది

3. అజ్ఞాన బలము నశించి జ్ఞానశక్తి కలిగినతోడనే సంతోషించుచున్నది

76. **విశుక్ర ప్రాణహరణ వారాహీ వీర్య నందితా**
విశుక్ర = విశుక్రునియొక్క, ప్రాణ = ప్రాణములను, హరణ = పోగొట్టిన, వారాహీ = వారాహిదేవియొక్క (ఈమె లలితకు దండినీదేవి), వీర్య = పరాక్రమముచే, నందితా = సంతోషించినది

1. విశుక్రుని ప్రాణహరణమును చేసిన వారాహీదేవి పరాక్రమమును చూచి సంతోషించినది

2. జీవుని జీవత్వముపోయి ఈశ్వరత్వము రాగానే దానిని చూచి సంతోషించునది

77. **కామేశ్వర ముఖాలోక కల్పిత శ్రీగణేశ్వరా**

కామేశ్వర = శంకరునియొక్క, ముఖ = ముఖముయొక్క, ఆలోక = చూచుటచే, కల్పిత = సృష్టింపబడిన, శ్రీగణేశ్వరా = విఘ్నేశ్వరుడు కలది

1. ఈమె కామేశ్వరుని ముఖమును చూచుటచే గణపతిని పుట్టించినది

2. కామేశ్వరుడు దేవీ ముఖము చూచుటతోడనే పుట్టిన గణపతి కలది

3. సదాశివానుభవమువలన పుర్యష్టకాధీశ్వరత్వమును కల్పించినది (జీవత్వమును పోగొట్టి ఈశ్వరత్వమును కలిగించినది)

78. **మహాగణేశ నిర్భిన్న విఘ్నయంత్ర ప్రహర్షితా**

మహాగణేశ = గొప్పవాడగు గణపతిచే, నిర్భిన్న = మిక్కిలి నశింపచేయబడిన, విఘ్నయంత్ర = జయ విఘ్న యంత్రముచే, ప్రహర్షితా = మిక్కిలి సంతోషించినది

1. విశుక్రుడు ప్రయోగించిన జయవిఘ్నయంత్రమును మహాగణపతి నశింపచేసెను. దానిచే ఈమె సంతోషించినది

2. జీవుని అజ్ఞానమును, తత్కార్యములను పుర్యష్టకాధీశుడగు గణేశుడు నశింప చేయుటవలన సంతోషించినది

79. **భండాసురేంద్ర నిర్ముక్త శస్త్ర ప్రత్యస్త్ర వర్షిణీ**

భండ = భండుడనే, అసురేంద్ర = రాక్షసరాజుచే, నిర్ముక్త = ప్రయోగింపబడిన, శస్త్ర = శస్త్రాస్త్రములకు, ప్రత్యస్త్ర = ఎదురుగావేయు శస్త్రాస్త్రములను, వర్షిణీ = కురిపించినది

1. భండాసురుడు ప్రయోగించిన శస్త్రాస్త్రములకు ప్రతికూలములగు శస్త్రాస్త్రములను వర్షించినది

2. జీవుని అజ్ఞానమును తత్కార్యములగు అహంకార, మమకారములను నశింప చేయుటకై పరాహంతానుసంధానము, జ్ఞానము, చిదానందములను వర్షించునది

80. **కరాంగులి నఖోత్పన్న నారాయణ దశాకృతిః**

కర = రెండుచేతులయొక్క, అంగులి = వ్రేళ్ళయొక్క, నఖ = పదిగోళ్ళవలన, ఉత్పన్న = పుట్టిన, నారాయణ = శ్రీమన్నారాయణునియొక్క, దశ = పది, ఆకృతిః = అవతారములు కలది

1. ఈమె చేతుల పదిగోళ్ళనుండి మత్స్యాద్యవతారములు పది పుట్టినవి

2. జీవుని జాగ్రదాది కృత్యములు, ఈశ్వరుని సృష్ట్యాది కృత్యములను పదీ కూడా

లలితాంబ చేతిగోళ్ళనుండి పుట్టినవి

81. **మహా పాశుపతాస్త్రాగ్ని నిర్దగ్ధాసుర సైనికా**

మహాపాశుపత = మహాపాశుపతమను పేరుగల, అస్త్ర = అస్త్రముయొక్క, అగ్ని = అగ్నిచే, నిర్దగ్ధ = పూర్తిగా దహింపచేయబడిన, అసుర = భండాసురునియొక్క, సైనికా = సేనలు కలది

1. మహాపాశుపతాస్త్రమును ప్రయోగించి భండాసురుని సేనలను నశింపచేసినది

2. తన భక్తుల అభ్యాసమునుబట్టి అద్వైతవృత్తులను కలిగింపచేసి వానిచే ద్వైత వృత్తులను నశింపచేయునది

82. **కామేశ్వరాస్త్ర నిర్దగ్ధ సభండాసుర శూన్యకా**

కామేశ్వర = కామేశ్వరునియొక్క, అస్త్ర = బాణముచే, నిర్దగ్ధ = మిక్కిలి దహింపబడిన, సభండాసుర = భండాసురునితో కూడిన, శూన్యకా = శూన్యక నగరము కలది

1. కామేశ్వరాస్త్రముచే భండాసురుని, వాని నగరమును నిశ్శేషముగా దహించినది

2. చిదగ్నిచే జీవత్వమును, శూన్యకాదుల శూన్యత్వమును పోగొట్టి చైతన్య స్వరూపముతో మిక్కిలి ప్రకాశించుచున్నది

83. **బ్రహ్మోపేంద్ర మహేంద్రాది దేవసంస్తుత వైభవా**

బ్రహ్మ = బ్రహ్మదేవుడు, ఉపేంద్ర = విష్ణువు, మహేంద్ర = దేవేంద్రుడు, ఆది = మొదలుగాగల, దేవ = దేవతలచే, సంస్తుత = స్తోత్రముచేయబడిన, వైభవా = పరాక్రమము కలది

1. బ్రహ్మ విష్ణు శక్రాదులచే స్తోత్రముచేయబడిన పరాక్రమము కలది

2. బ్రహ్మేంద్రాదులచే స్తుతింపబడిన సర్వవ్యాపకత్వ ధర్మము కలది

84. **హరనేత్రాగ్ని సందగ్ధ కామసంజీవనౌషధిః**

హర = శంకరునియొక్క, నేత్ర = తృతీయనేత్రమందలి, అగ్ని = అగ్నిచే, సందగ్ధ = పూర్తిగ దహింపబడిన, కామ = మన్మధునియొక్క, సంజీవన = బ్రతికించుటకొరకైన, ఓషధిః = ఓషధి అయినది

1. శంకరుని నేత్రాగ్నిచే దగ్ధుడయిన మన్మధుని మరల బ్రతికించుటకు సంజీవనౌషధి యయినది

2. మూలాజ్ఞానముచే కామేశ్వరుని బ్రహ్మత్వము నశించి జీవత్వము కలిగినది. ఈమె ఆ అజ్ఞానమును పోగొట్టి జీవత్వమును నశింపచేసి మరల బ్రహ్మ స్వరూపైక్య మనెడు మోక్షమిచ్చునది

85. **శ్రీమద్వాగ్భవ కూటైక స్వరూప ముఖపంకజా**

శ్రీమత్ = మహిమగల, వాగ్భవ = వాగ్భవమను పేరుగల, కూట = అక్షర

సముదాయమే, ఏక = ముఖ్యమగు, స్వరూప = స్వరూపముగాగల, ముఖపంకజా = తామరపూవువంటి ముఖము కలది

1. పంచదశీ మంత్రమందలి ప్రథమకూటమే ముఖముగా కలది (ముఖం స్థూలరూపం, కూటాక్షరం సూక్ష్మరూపం)

86. **కంఠాధః కటిపర్యంత మధ్యకూటస్వరూపిణీ**

కంఠ = కంఠముయొక్క, అధః = క్రింద, కటి పర్యంత = మొలవరకూ ఉన్న శరీరము, మధ్యకూట = శ్రీవిద్యలోని మధ్యనున్న షడక్షర సముదాయమే, స్వరూపిణీ = స్వరూపముగా కలది

1. పంచదశీ మంత్రమధ్య కూటమైన కంఠము మొదలు కటివరకునున్న మధ్య దేహముగా కలది

87. **శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణీ**

శక్తికూట = శక్తికూటముతో, ఏకతా = ఏకత్వమును, ఆపన్న = పొందిన, కటి = కటిప్రదేశముయొక్క, అధోభాగ = క్రింది ప్రదేశమును, ధారిణీ = ధరించినది

1. పంచదశీ మంత్ర తృతీయకూటము కటి క్రింది ప్రదేశముగా కలది

88. **మూలమంత్రాత్మికా**

మూలమంత్ర = పంచదశీ మూలమంత్రమే, ఆత్మికా = స్వరూపముగా కలది

1. పంచదశీ మూలమంత్రమే స్వరూపముగా కలది

89. **మూలకూటత్రయ కలేబరా**

మూల = మూలమంత్రముయొక్క, కూటత్రయ = కూటత్రయమే, కలేబరా = శరీరముగా కలది

1. మూలమంత్రమందలి కూటత్రయమే స్థూల కళేబరముగా కలది
2. మూలమంత్ర కూటత్రయమే సూక్ష్మరూపముగా కలది

90. **కులామృతైకరసికా**

కుల = కులమునుండి వచ్చిన, అమృత = అమృతముయొక్క, ఏకరసికా = ముఖ్య రసానుభూతి కలది

1. త్రిపుటియందలి అమృతరసము నాస్వాదించుట యందాసక్తురాలు
2. మూలాధారమందలి అమృతరసము నాస్వాదించునది
3. పుష్పితాకులాంగారామృత రసజ్ఞురాలు
4. సుషుమ్నా మార్గము (సహస్రారం) ద్వారా స్రవించు అమృతము నాస్వాదించునది

91. **కులసంకేతపాలినీ**

కుల = శాస్త్రమందలి, సంకేత = రహస్యములను, పాలినీ = రక్షించునది

1. కులశాస్త్రము, ఆచార రహస్యములను ఉపాసకులు కానివారికి బోధింపక సంప్రదాయికులకు మాత్రమే బోధించి సమయ పరిపాలన చేయునది

92. **కులాంగనా**

కుల = సద్వంశమందు పుట్టిన, అంగనా = స్త్రీ

1. పాతివ్రత్యాది సద్గుణ వంశమందలి స్త్రీవలె ఎవరికిని గోచరించనిది

93. **కులాంతస్థా**

కుల = కులముయొక్క, అంతః = మధ్యమందు, స్థా = ఉన్నది

1. కులశాస్త్రములో చక్కగ చెప్పబడుటచే ఆ శాస్త్రము చదివినవారికి బాగుగా తెలియునది. సకల ప్రదేశములందును పూజింపదగినది

2. త్రిపుటిలో ప్రమాణ స్వరూపురాలు

94. **కౌలినీ**

కౌలినీ = కౌలము కలది (సహస్రార కమల సంబంధము)

1. సహస్రార కమల సంబంధము కలది

2. శివశక్తుల సామరస్య స్వరూపము కలది

3. బాహ్యాకాశమందు లిఖించిన శ్రీచక్రమందలి పూజాదులు కలది

95. **కులయోగినీ**

కుల = వెనుక చెప్పిన కుల శబ్దార్థములతో, యోగినీ = సంబంధము కలది

1. కుల శబ్దార్థములన్నిటితో సంబంధము కలది

96. **అకులా**

అకులా = అకులా స్వరూపురాలు లేదా కులము లేనిది

1. సుషుమ్నా నాడి కంటె పైనున్న సహస్రదళ కమలమందున్నది

2. సుషుమ్నా నాడికంటె పైనున్న సహస్రదళ కమల స్వరూపురాలు

3. కుల శబ్దార్థములలో నేదియు లేనిది

97. **సమయాంతస్థా**

సమయ = సమయముయొక్క, అంతస్థా = లోపల ఉన్నది

1. దహరాకాశమందు భావించిన శ్రీచక్రమందలి పూజాది స్వరూపము కలది

2. వశిష్ఠాది తంత్రపంచకమందు బోధింపబడిన స్వరూపము కలది

3. శివునితో పంచవిధ సామ్యమును పొందిన స్వరూపము కలది

98. **సమయాచారతత్పరా**

సమయాచార = సమయమను పేరుగల ఆచారమందు, తత్పరా = ఆసక్తి కలది

1. రుద్రయామళమందు బోధించిన సమయాచారమందు ఆసక్తురాలు

2. దీక్ష కలవాడు మూలాధారమునుండి సహస్రారము వరకు దేవిని తీసుకొనివెళ్ళి శివునితోకలిపి తెరవేసి, వేరొకచోటనుండి ఆమె తిరిగి ఎప్పుడు వచ్చునో అని సమయమునకై కనిపెట్టుకొని చేయు ఆచారమందాసక్తి కలది

99. **మూలాధారైక నిలయా**

మూలాధార = మూలాధార చక్రమే, ఏక = ముఖ్యమగు, నిలయా = నివాసముగా కలది

1. మూలాధార చక్రమందు ముఖ్యముగా నుండునది

100. **బ్రహ్మగ్రంథి విభేదినీ**

బ్రహ్మగ్రంథి = బ్రహ్మగ్రంథిని, విభేదినీ = విడగొట్టునది

1. బ్రహ్మగ్రంథులను విడగొట్టునది (ఈ గ్రంథులు స్వాధిస్థాన చక్రమందుండును)

101. **మణిపూరాంతరుదితా**

మణిపూర = మణిపూర చక్రముయొక్క, అంతః = క్రింది భాగమునుండి, ఉదితా = ప్రకటమైనది

1. మణిపూర చక్రమునకు క్రిందనున్న బ్రహ్మగ్రంథిని భేదించి పైభాగమునకు వచ్చినది

102. **విష్ణుగ్రంథి విభేదినీ**

విష్ణుగ్రంథి = విష్ణుగ్రంథిని, విభేదినీ = విడగొట్టునది

1. విష్ణుగ్రంథిని విశేషముగా భేదించునది

103. **ఆజ్ఞా చక్రాంతరాళస్థా**

ఆజ్ఞాచక్ర = ఆజ్ఞాచక్రముయొక్క, అంతరాళ = మధ్యప్రదేశమందు, స్థా = ఉన్నది

1. ఆజ్ఞాచక్రము మధ్య నుండునది
2. కొంచెము జ్ఞానము కలుగు ఆజ్ఞాచక్ర మధ్యనుండునది

104. **రుద్రగ్రంథి విభేదినీ**

రుద్రగ్రంథి = రుద్రగ్రంథిని, విభేదినీ = విడగొట్టునది

1. రుద్రగ్రంథిని భేదించునది (అనాహతచక్ర సంబంధ గ్రంథులు)

105. **సహస్రారాంబుజారూఢా**

సహస్రార = వెయ్యి దళములుగల, అంబుజ = పద్మమును, అరూఢా = అధిష్ఠించియున్నది

1. సహస్రార పద్మమందున్నది

106. **సుధాసారాభివర్షిణీ**

సుధా = అమృతముయొక్క, ఆసారా = ధారావర్షమును, అభివర్షిణీ = కురిపించినది

1. అమృతమును ధారావర్షముగ కురిపించునది

107. **తటిల్లతా సమరుచిః**

తటిల్లతా = మెరుపుతీగతో, సమ = సమానమైన, రుచిః = కాంతి కలది

1. మెరుపుతీగతో సమానమగు కాంతి కలది

108. **షట్చక్రోపరి సంస్థితా**

షట్ = ఆరువిధములైన, చక్ర = మూలాధారాది చక్రములయొక్క, ఉపరి = పైభాగమందు, సంస్థితా = చక్కగా ఉన్నది

1. మూలాధారాది షట్ చక్రములకు పైదియైన సహస్రారమందు చక్కగా నున్నది

109. **మహాసక్తిః**

మహః = ఉత్సవమునందు, ఆసక్తిః = ఆసక్తి కలది

1. సహస్రారమందలి శివశక్తి సంయోగ రూపోత్సవమందు ఆసక్తి కలది
2. అగ్ని తేజస్సునందు ఆసక్తి కలది
3. అంతటను గొప్పదగు (విడదీయ శక్యముకాని) సంయోగము కలది

110. **కుండలినీ**

కుండలినీ = పామువంటి ఆకారము కలది

1. భుజంగాకారము కలది 2. చదుకమయిన రూపము కలది
3. వాగ్భవబీజ స్వరూపురాలు

111. **బిసతంతు తనీయసీ**

బిసతంతు = తామరకాడలోని దారమువలె, తనీయసీ = సన్నని స్వరూపము (సూక్ష్మ) కలది

1. తామరకాడలోని దారమువలె సూక్ష్మమైన స్వరూపము కలది

112. **భవానీ**

భవానీ = భవుని భార్య

1. మహాదేవుని జీవింపచేసినది 2. సంసారమును జీవింపచేయునది
3. మన్మధుని జీవింపచేసినది 4. జలరూపుడగు శివుని జీవింపచేసినది
5. భవుని భార్య ఐనది (పార్వతీదేవి ఐదు స్వరూపములను తెల్పి, ఈపై ఆమెను పొందుటకు తగిన ఉపాయములను కొన్ని నామములు తెల్పుచున్నవి)

113. **భావనాగమ్యా**

భావనా = భావనచేత (భావన అనే ఉపాసన లేదా ధ్యానము), గమ్యా = పొందదగినది లేదా అగమ్యా = పొందశక్యముకానిది

1. కేవల వైదికశబ్దోచ్చారణముచే పొందశక్యముకానిది

2. కేవల వైదికశబ్దోచ్చారణముచే కల్గిన చిత్తశుద్ధి స్వరూపురాలు
3. వేదవిహిత కర్మానుష్ఠానముచే పొందశక్యము కానిది
4. వేదవిహిత కర్మానుష్ఠానముచే కల్గిన చిత్తశుద్ధి స్వరూపురాలు
5. అవ్యక్తోపాసనచే పొందదగినది
6. వ్యక్తోపాసనచే (విరాడుపాసన) పొందదగినది
7. సగుణోపాసనచే కూడ పొందదగినది
8. సకలోపాసనచే తెలియదగినది
9. సకల నిష్కళోపాసనచే తెలియదగినది
10. కేవల నిష్కళోపాసనచే తెలియదగినది

114. **భవారణ్య కుఠారికా**

భవ = సంసారమనెడు, అరణ్య = అడవికి, కుఠారికా = గండ్రగొడ్డలి వంటిది

1. సంసారారణ్యమును నరకుటకు గండ్రగొడ్డలి వంటిది

115. **భద్రప్రియా**

భద్ర = మంగళములు, ప్రియా = ఇష్టముగా కలది

1. మంగళములు ఇష్టమైనది 2. భద్రగజములు ఇష్టమైనది

116. **భద్రమూర్తిః**

భద్ర = మంగళమగు, మూర్తిః = స్వరూపము కలది

1. మంగళ స్వరూపము కలది

117. **భక్త సౌభాగ్యదాయినీ**

భక్త = భక్తులకు, సౌభాగ్య = సౌభాగ్యమును, దాయినీ = ఇచ్చునది

1. భక్తులకు సౌభాగ్యము నిచ్చునది 2. భక్తులకు తనతో ఐక్యము నిచ్చునది
3. భక్తులకు చక్కని ఇంద్రియ నిగ్రహము నిచ్చుచున్నది

118. **భక్తిప్రియా**

భక్తి = భక్తి, ప్రియా = ఇష్టముగా కలది

1. భక్తియే ఇష్టముగా కలది

119. **భక్తిగమ్యా**

భక్తి = చక్కని ఆరాధన (సమాధి)చే, గమ్యా = ప్రత్యక్షమగునది

1. భక్తిచే పొందదగినది 2. లక్షణచే బోధింపదగినది (భక్తియే లక్షణావృత్తి)

120. **భక్తివశ్యా**

భక్తి = భక్తికి, వశ్యా = స్వాధీనురాలు

1. భక్తికి స్వాధీనురాలగును 2. భక్తిచే స్వాధీనురాలగును

121. **భయాపహా**

భయ = భయములను, అపహా = పోగొట్టునది

1. భయమును పోగొట్టునది

122. **శాంభవీ**

శాంభవీ = శంభుని భార్య

1. శంభుని భార్య 2. శాంభవుల తల్లి

3. శాంభవీ ముద్ర 4. శాంభవీ దీక్షా స్వరూపురాలు

5. ఎనిమిది వత్సరముల కన్యా స్వరూపురాలు

123. **శారదారాధ్యా**

శారాదా = సరస్వతిచే, ఆరాధ్యా = ఆరాధింపదగినది

1. సరస్వతిచే ఆరాధింపదగినది 2. వాగ్దేవతలచే ఆరాధింపదగినది

3. శరదృతువునందు ఆరాధింపదగినది

4. సంవత్సర ప్రారంభమునందు (వసంత నవరాత్రులు) ఆరాధింపదగినది

5. శాలీనా (శాలలోనే ఉండి అంతర్ముఖులైన పండితులు) ఆశ్రమమందున్న పండితులచే ఆరాధింపదగినది

6. శరదృతువునందు ప్రబోధింపబడినదియు, బ్రహ్మ విష్ణువులచే ఆరాధింపదగినదియు నైనది

124. **శర్వాణీ**

శర్వాణీ = శర్వుని భార్య (కుజుడు ఈమె కుమారుడు)

1. శంకరుని అష్టమూర్తులలో భూమిమూర్తి భార్య శర్వాణి

125. **శర్మదాయినీ**

శర్మ = సుఖమును, దాయినీ = ఇచ్చునది

1. సుఖము నిచ్చునది

126. **శాంకరీ**

శాంకరీ = శంకరుని స్త్రీ

127. **శ్రీకరీ**

శ్రీకరీ = ఐశ్వర్యము నిచ్చునది

1. ఐశ్వర్యము నిచ్చునది 2. విష్ణుని స్త్రీ

128. **సాధ్వీ**

సాధ్వీ = పతివ్రత

1. ఇతరులకు సాధ్యముకాని పాతివ్రత్యము కలది

129. **శరచ్చంద్రనిభాననా**

శరత్ = శరత్కాలమందలి, చంద్ర = చంద్రునితో, నిభ = సమానమగు, ఆననా = ముఖము కలది

1. శరత్కాలమందలి చంద్రునితో సమానమగు ముఖము కలది

130. **శాతోదరీ**

శాత = కృశించిన, ఉదరీ = పొట్ట కలది

1. సూక్ష్మమగు ఉదరము కలది 2. హిమవంతుని కూతురు

131. **శాంతిమతీ**

శాంతిమతీ = శాంతి కలది

1. భక్తులపై గర్వము, తీక్షణత్వము చూపనిది

132. **నిరాధారా**

నిరాధారా = సర్వమునకు ఆమె ఆధారమే కాని ఆమెకు వేరొక ఆధారము లేనిది

1. మూలాధారమునుండి బయలుదేరినది

2. తనకు వేరొక ఆధారము లేనిది 3. నిరాధార పూజా స్వరూపురాలు

133. **నిరంజనా**

నిరంజనా = మాయా సంబంధము లేనిది

1. మాయా సంబంధము లేనిది 2. అవిద్యా సంబంధము లేనిది

3. మిక్కిలి ఎరుపు కలది 4. మిక్కిలి సంతోషము కలది

134. **నిర్లేపా**

నిర్లేపా = కర్మసంబంధము లేనిది

1. కర్మ సంబంధముతో పూయబడనిది

2. జ్ఞానముచే కర్మ సంబంధము నశించినది

135. **నిర్మలా**

నిర్మలా = అణవమలము లేనిది (కేవల శాస్త్రజ్ఞానముండి ఆత్మజ్ఞానము లేకుండుట)

1. అణవ మలము లేనిది 2. త్రివిధ మలములు లేనిది 3. అవిద్య లేనిది

136. **నిత్యా**

నిత్యా = త్రికాలములందు ఒక్క విధముగా నున్నది

1. త్రికాలములందు ఒక్క విధముగా నుండునది

2. తిథి నిత్యామంత్ర స్వరూపురాలు 3. కాల నిత్యామంత్ర స్వరూపురాలు

137. **నిరాకారా**

నిరాకారా = స్వరూపము లేనిది

138. **నిరాకులా**

నిరాకులా = తొట్రుపాటు లేనిది

1. అవిద్యతో కలిసినను తొట్రుపాటు లేనిది

2. తొట్రుపాటు కలవారికి లభ్యము కానిది 3. శూన్యము కానిది

139. **నిర్గుణా**

నిర్గుణా = సత్వాది గుణములు లేనిది

140. **నిష్కళా**

నిష్కళా = కళలు (అవయవములు) లేనిది

1. వాస్తవికమైన అంశలు లేనిది 2. నిర్గుణచింతా స్వరూపురాలు

3. కళాతీత స్వరూపురాలు

141. **శాంతా**

శాంతా = శమము కలది

1. శమము కలది 2. అమృతబీజ స్వరూపురాలు

3. సకల దిగంతముల వరకు వ్యాపించినది

142. **నిష్కామా**

నిష్కామా = కోరికలు లేనిది

1. కోరికలు లేనిది 2. నిష్కాముని పొందినది

143. **నిరుపప్లవా**

నిరుపప్లవా = నాశనము లేనిది

1. పిండాండమందే మిక్కిలి అమృతస్రావమును కలిగించునది

2. నాశనము లేనిది

144. **నిత్యముక్తా**

నిత్యముక్తా = ఎల్లప్పుడు ముక్తురాలు

1. ఈమె భక్తులు నిత్యము మోక్షమును పొందిరి

2. ఈమె ఎల్లప్పుడు సంసారము విడిచినది

3. ఈమె ఎల్లప్పుడు సంసారముచే విడువబడినది

145. **నిర్వికారా**

నిర్వికారా = వికారములు లేనిది

1. ఏ వికారములు లేనిది

146. **నిష్ప్రపంచా**

నిష్ప్రపంచా = ప్రపంచములు లేనిది

1. సముదాయములు లేనిది 2. విస్తారము(కొలత) లేనిది 3. మోసము లేనిది

147. **నిరాశ్రయా**

నిరాశ్రయా = ఆధారము లేనిది

148. **నిత్యశుద్ధా**

నిత్య = ఎల్లప్పుడు, శుద్ధా = పరిశుద్ధమైనది

1. ఎల్లప్పుడు మాలిన్యము లేనిది

149. **నిత్యబుద్ధా**

నిత్య = ఎల్లప్పుడు, బుద్ధా = జ్ఞానస్వరూపురాలు

1. ఎల్లప్పుడు జ్ఞానస్వరూపురాలు

2. శుద్ధుడు బుద్ధుడు అను జైనులుపాసన చేసిన తారయను పేరుగల దేవీస్వరూపురాలు

150. **నిరవద్యా**

నిరవద్యా = నిందింపదగిన అజ్ఞాన వికారము లేవియు లేనిది

1. నిందింపదగిన అజ్ఞానవికారములు ఏవియు లేనిది

2. ఈమె అనుగ్రహము పొందినవాడు అవద్య నరకమును పొందడు

151. **నిరంతరా**

నిరంతరా = అవకాశము లేనిది

1. సజాతీయాది భేదము లేవియు లేనిది

(1. అవకాశము లేనిది, 2. హద్దు లేనిది, 3. భేదము లేనిది, 4. ఛిద్రము లేనిది)

152. **నిష్కారణా**

నిష్కారణా = తనకితర కారణములు లేనిది

1. తనకితర కారణములు లేనిది

2. ప్రథమ స్పందనముచే గలిగిన ఆనందము గలది

153. **నిష్కళంకా**

నిష్కళంకా = పాపములు లేనిది

154. **నిరుపాధిః**

నిరుపాధిః = అవిద్య లేనిది

1. అవిద్యోపాధి లేనిది 2. తన నిష్కళంకత్వ సాధనకు సద్ధేతువయినది

3. సఖండాఖండోపాధి ధర్మములు రెండును లేనిది

155. **నిరీశ్వరా**

నిరీశ్వరా = తనకు వేరొక ప్రభువు లేనిది

1. తనకు వేరొక ప్రభువు లేనిది

2. సేశ్వర, నిరీశ్వర స్వరూపములు రెండును తానే అయినది

156. **నీరాగా**

నీరాగా = కోరికలు లేనిది

1. కోరికలు లేనిది 2. భక్తి నతిక్రమించినది (జ్ఞాన స్వరూపురాలు)

3. జల, పర్వత ఉభయ స్వరూపురాలు

157. **రాగమధనీ**

రాగమధనీ = భక్తులకు వైరాగ్యమును కలిగించి అనురాగమును పోగొట్టునది

1. భక్తులకు వైరాగ్యమును కలిగించి దేహాదులందనురాగము పోగొట్టునది

158. **నిర్మదా**

నిర్మదా = మదము లేనిది

159. **మదనాశనీ**

మదనాశనీ = మదమును పోగొట్టునది

1. మదమును పోగొట్టునది 2. ఉమ్మెత్తకాయలను భక్షించునది

160. **నిశ్చింతా**

నిశ్చింతా = విచారము లేనిది

1. విచార జనక స్మరణము లేనిది 2. కపటము లేనిది

161. **నిరహంకారా**

నిరహంకారా = అహంకారము లేనిది

1. ఏ అహంకారము లేనిది

162. **నిర్మోహా**

నిర్మోహా = వైచిత్ర్యము లేనిది

1. విచిత్రత్వము లేనిది

163. **మోహనాశినీ**

మోహనాశినీ = వైచిత్ర్యమును పోగొట్టునది

164. **నిర్మమా**

నిర్మమా = మమకారము లేనిది

165. **మమతాహన్త్రీ**

మమతాహన్త్రీ = మమకారమును పోగొట్టునది

166. **నిష్పాపా**

నిష్పాపా = పాపములు లేనిది

167. **పాపనాశినీ**

పాపనాశినీ = పాపములు పోగొట్టునది

168. **నిష్క్రోధా**

నిష్క్రోధా = క్రోధము లేనిది

169. **క్రోధశమనీ**

క్రోధశమనీ = క్రోధమును పోగొట్టునది

1. భక్తుల క్రోధమును పోగొట్టునది

170. **నిర్లోభా**

నిర్లోభా = లోభగుణము లేనిది

171. **లోభనాశనీ**

లోభ = లోభమును, నాశినీ = పోగొట్టునది

1. భక్తుల లోభమును నశింపచేయునది

172. **నిస్సంశయా**

నిస్సంశయా = సంశయములు లేనిది

173. **సంశయఘ్నీ**

సంశయఘ్నీ = సంశయములను నశింపచేయునది

174. **నిర్భవా**

నిర్భవా = పుట్టుక లేనిది

175. **భవనాశినీ**

భవనాశినీ = సంసారమును నశింపచేయునది

176. **నిర్వికల్పా**

నిర్వికల్పా = వికల్పములు లేనిది

1. నిర్విషయక నిత్యజ్ఞాన స్వరూపురాలు
2. విశేషణ విశేష్య సంబంధాదులు లేని బ్రహ్మాకారవృత్తి స్వరూపురాలు
3. విరుద్ధ పక్షములు లేని నిర్విశేష బ్రహ్మ స్వరూపురాలు

177. **నిరాబాధా**

నిరాబాధా = బాధ (నాశనము) లేనిది

178. **నిర్భేదా**

నిర్భేదా = భేదములు లేనిది

179. **భేదనాశినీ**

భేదనాశినీ = భేదములను పోగొట్టునది

180. **నిర్నాశా**

నిర్నాశా = నాశనము లేనిది

181. **మృత్యుమథనీ**

మృత్యుమథనీ = మృత్యువును పోగొట్టునది

1. భక్తుల మృత్యువును పోగొట్టునది

182. **నిష్క్రియా**

నిష్క్రియా = ఏ క్రియలు లేనిది

1. విహిత, నిషిద్ధ క్రియలేవియు లేనిది
2. క్రియాసంబంధము లేకపోయినను కర్తృత్వాదులున్నట్లు చెప్పబడుచున్నది

183. **నిష్పరిగ్రహా**

నిష్పరిగ్రహా = పరిజనము లేనిది

1. పరివారము లేనిది

184. **నిస్తులా**

నిస్తులా = సాటిలేనిది

185. **నీలచికురా**

నీల = నల్లని, చికురా = జుట్టు కలది

1. నల్లని జుట్టు కలది

186. **నిరపాయా**

నిరపాయా = అపాయము లేనిది

187. **నిరత్యయా**

నిరత్యయా = అతిక్రమాదులు లేనిది

1. తిరస్కారము లేనిది 2. శిక్షలేనిది 3. వినాశము లేనిది
4. దోషము లేనిది 5. పాపము లేనిది

188. **దుర్లభా**

దుర్లభా = పొందశక్యము కానిది

189. **దుర్గమా**

దుర్గమా = తెలియశక్యము కానిది

1. తెలియశక్యము కానిది 2. దుర్గముడను రాక్షసుని సంహరించినది

190. **దుర్గా**

దుర్గా = దుర్గముని సంహరించుటచే దుర్గ అను పేరు కలది

1. దుర్గముడను రాక్షసుని సంహరించుటవలన దుర్గ అను పేరు కలది
2. దుర్గముని భయమునుండి ఇంద్రాదులను తరింప జేసినది

3. సుబాహురాజు ప్రార్థనచే వారణాసిలో నున్నది
4. తొమ్మిది సంవత్సరముల కన్యా స్వరూపురాలు

191. **దుఃఖహంత్రీ**
దుఃఖహంత్రీ = దుఃఖములను పోగొట్టునది
1. సాంసారిక దుఃఖములను పోగొట్టునది

192. **సుఖప్రదా**
సుఖప్రదా = సుఖముల నిచ్చునది
1. అన్నివిధములగు సుఖముల నిచ్చునది

193. **దుష్టదూరా**
దుష్టదూరా = దోషముగలవారిచే పొందశక్యము కానిది
1. చెడు నడవడికను పోగొట్టునది

194. **దురాచారశమనీ**
దురాచార = చెడునడవడికను, శమనీ = పోగొట్టునది
1. చెడు నడవడికను పోగొట్టునది

195. **దోషవర్జితా**
దోషవర్జితా = రాగద్వేషాది దోషములు లేనిది

196. **సర్వజ్ఞా**
సర్వజ్ఞా = అన్నిటిని తెలిసినది
1. సమస్తమును తెలిసినది

197. **సాంద్రకరుణా**
సాంద్రకరుణా = గొప్పదయ కలది
1. ఘనమైన కరుణ కలది

198. **సమానాధికవర్జితా**
సమానాధికవర్జితా = సమానమగు వానిచేతను, అధికమగు వానిచేతను విడిచి పెట్టబడినది
1. తనతో సముదుగాని, తనకంటె అధికుడుగాని లేనిది

199. **సర్వశక్తిమయీ**
సర్వశక్తిమయీ = సకల శక్తుల స్వరూపురాలు
1. బాల, బగళ మున్నగు సకల శక్తి స్వరూపురాలు
2. సకల దేవతా శక్తి సముదాయమే స్వరూపముగా కలది
3. సకల వస్తువులందలి శక్తులన్నియు స్వరూపముగా కలది

200. **సర్వమంగళా**

సర్వమంగళా = సర్వ శుభముల నిచ్చునది

201. **సద్గతిప్రదా**

సద్గతిప్రదా = స్వర్గము మొదలు మోక్షము వరకుగల సద్గతుల నిచ్చునది

1. స్వర్గాది మోక్ష పర్యంతమున్న సద్గతుల నిచ్చునది
2. బ్రహ్మజ్ఞాన మిచ్చునది 3. సత్పురుషులకు కలుగు గతుల నిచ్చునది

202. **సర్వేశ్వరీ**

సర్వేశ్వరీ = సమస్తమునకు అధిపతిరాలు

1. అన్నిటిని ఈయగల స్వామిత్వము కలది

203. **సర్వమయీ**

సర్వమయీ = పృథ్వీతత్త్వము మొదలు శివతత్త్వము వరకుగల సకల తత్త్వ స్వరూపురాలు

204. **సర్వమంత్రస్వరూపిణీ**

సర్వమంత్రస్వరూపిణీ = సప్తకోటి మహామంత్రములు స్వరూపముగా కలది

205. **సర్వయంత్రాత్మికా**

సర్వయంత్రాత్మికా = సకల యంత్రముల స్వరూపమే స్వరూపముగా కలది

206. **సర్వతంత్రాత్మికా**

సర్వతంత్రాత్మికా = సర్వతంత్రములు శరీరముగా కలది

1. సకల తంత్రములను శరీరభాగములుగా కలది
2. సకల తంత్రముల చేతను బోధింపబడుచున్నది

207. **మనోన్మనీ**

మనోన్మనీ = త్రిపుటి నశించిన అవ్యక్తావస్థా స్వరూపురాలు

1. భ్రూమధ్యమునకు పైన ఎనిమిదవ చక్రస్థానము ( బ్రహ్మ రంధ్రమునకు క్రింది ప్రదేశము కలదు. దానికి మనోన్మని అని పేరు. ఆ స్వరూపురాలు)
2. మనస్సులను ఉత్కృష్ట జ్ఞానముతో కూడిన దానినిగా చేయునది

208. **మాహేశ్వరీ**

మాహేశ్వరీ = మహేశ్వరుని శక్తి స్వరూపురాలు

1. త్రిగుణాతీతుడగు మహేశ్వరుని శక్తి స్వరూపురాలు
2. పంచవింశతి వ్యూహములుగల మహేశ్వరుని భార్య

209. **మహాదేవీ**

మహాదేవీ = గొప్పదగు దేవి

1. ప్రత్యక్షాది ప్రమాణములచే తెలియశక్యముగాని శరీరము కలది
2. శివుని అష్టమూర్తులలో చంద్రమూర్తియగు మహాదేవుని భార్య (గండకీ నదిలోని చక్రతీర్థాధిష్ఠాన దేవత)

210. **మహాలక్ష్మీః**
మహాలక్ష్మీః = పూజ్యురాలగు లక్ష్మి
1. కోలాపురమందున్న దేవి మహాలక్ష్మి. ఆ స్వరూపురాలు
2. పార్వతి అంశ సంభూతురాలగు మహాలక్ష్మి
3. పదమూడు సంవత్సరముల వయసుగల కన్య

211. **మృడప్రియా**
మృడప్రియా = మృడుడను పేరుగల శివుని భార్య

212. **మహారూపా**
మహారూపా = గొప్పరూపము కలది
1. ప్రధాన పురుషవ్యక్త కాలములకంటె గొప్ప స్వరూపము కలది

213. **మహాపూజ్యా**
మహాపూజ్యా = గొప్పవారిచే కూడ పూజింపదగినది
1. బ్రహ్మేంద్రాదులచే కూడ పూజింపదగినది

214. **మహాపాతకనాశినీ**
మహాపాతకనాశినీ = బ్రహ్మహత్యాది మహాపాపములను పోగొట్టునది
1. బ్రహ్మహత్యాది మహాపాపములను పోగొట్టునది
2. ఉపాసకులను సంహరించుటచే కలుగు పాపములను పోగొట్టునది

215. **మహామాయా**
మహామాయా = అందరకు మోహము (అజ్ఞానము)ను కలిగించునది
1. బ్రహ్మేంద్రాదులకుకూడ మోహమును కలిగించునది, 2. మిక్కిల దయ కలది

216. **మహాసత్త్వా**
మహాసత్త్వా = గొప్ప బలము కలది లేదా గొప్ప సత్వగుణము కలది

217. **మహాశక్తిః**
మహాశక్తిః = గొప్ప సామర్థ్యము కలది
1. గొప్ప సామర్థ్యము కలది 2. గొప్ప బలము కలది
3. గొప్ప ఆయుధము కలది

218. **మహారతిః**
మహారతిః = జ్ఞానులకు ఈమెయందు అధికమగు ఆసక్తి కలదు

1. విషయాసక్తికంటె అధికమగు జ్ఞానుల ఆసక్తి కలది
2. మహాకామేశ్వరుని సుందరి

219. **మహాభోగా**
మహాభోగా = మిక్కిలి విస్తారముగా పెరుగుట కలది
1. పృథివ్యాది రూపమున విస్తారమైనది
2. గొప్ప సుఖము కలది 3. గొప్ప ధనము కలది

220. **మహైశ్వర్యా**
మహైశ్వర్యా = గొప్ప ప్రభుత్వము కలది
1. గొప్ప ప్రభుత్వము, ఐశ్వర్యము కలది

221. **మహావీర్యా**
మహావీర్యా = గొప్ప వీర్యము కలది
1. గొప్ప శుక్రము కలది 2. గొప్ప ప్రభావము కలది
3. గొప్ప తేజస్సు కలది 4. గొప్ప సామర్థ్యము కలది

222. **మహాబలా**
మహాబలా = గొప్ప గంధాదులు కలది
1. అధికమగు గంధము కలది 2. అధికమగు రసము కలది
3. అధికమగు రూపము కలది 4. అధికమగు ఆత్మ కలది
5. అధికమగు స్థూలత్వము కలది 6. అధిక సేన కలది
7. తనవలన ముక్తిని పొందిన భుసుండాదులు కలది

223. **మహాబుద్ధిః**
మహాబుద్ధిః = అధికమగు బుద్ధి స్వరూపురాలు
1. అధికమగు బుద్ధి(జ్ఞాన) స్వరూపురాలు 2. ఈమెవలన మహాబుద్ధి కలుగును

224. **మహాసిద్ధిః**
మహాసిద్ధిః = గొప్ప సిద్ధి స్వరూపురాలు
1. అధికములగు అణిమాదిసిద్ధి స్వరూపురాలు 2. రసోల్లాసాదిసిద్ధి స్వరూపురాలు

225. **మహాయోగీశ్వరేశ్వరీ**
మహాయోగీశ్వరేశ్వరీ = గొప్పవారగు యోగీశ్వరులకు కూడ ప్రభువురాలు
1. తాదాత్మ్యమును పొందిన యోగీశ్వరులకు కూడా ప్రభువురాలు

226. **మహాతంత్రా**
మహాతంత్రా = గొప్ప తంత్రములు కలది
1. అనేక ఫలములనిచ్చు గొప్ప తంత్రములు కలది

227. **మహామంత్రా**
మహామంత్రా = అనేక మంత్రములు కలది (తత్త్వ స్వరూపురాలు)
228. **మహాయంత్రా**
మహాయంత్రా = మహాయంత్ర స్వరూపురాలు
229. **మహాసనా**
మహాసనా = షట్ త్రింశ తత్త్వములు (36) ఆసనముగా కలది
230. **మహాయాగక్రమారాధ్యా**
మహాయాగక్రమారాధ్యా = మహాయాగ పరిపాటిచే ఆరాధింపదగినది
(బ్రాహ్మ్యాదులు అష్టమాతృకలు ఒక్కొక్కరికి ఎనమండుగురు చొప్పున అక్షోభ్యాదులు 64గురు యోగినులు. వీరియొక్క పూజతో కూడినది మహాయాగము)
1. 64గురు యోగినుల యొక్క పూజతో కూడిన విధానముచే ఆరాధింపదగినది
2. భావనోపనిషత్తునందలి మహాయాగ విధానముచే ఆరాధింపదగినది
231. **మహాభైరవపూజితా**
మహాభైరవపూజితా = మహాభైరవునిచే పూజింపబడినది
1. మహాభైరవునిచే పూజింపబడినది
2. మహాశంభువుచే మహాయాగమున ఆరాధింపబడినది
232. **మహేశ్వర మహాకల్ప మహాతాండవ సాక్షిణీ**
మహేశ్వర = శంకరునియొక్క, మహాకల్ప మహాతాండవ = ప్రళయకాలమందు చేయు తాండవమునకు, సాక్షిణీ = సాక్షిగా నున్నది
1. మహాప్రళయమందు శంకరుడు చేసిన నాట్యమునకు సాక్షీభూతురాలు
233. **మహాకామేశ మహిషీ**
మహాకామేశ మహిషీ = పరమశివుడనెడు రాజుగారి భార్య
1. పరమశివుడనెడు రాజుగారితో పట్టాభిషిక్తయైన భార్య
234. **మహాత్రిపురసుందరీ**
మహాత్రిపురసుందరీ = త్రిపుటి స్వరూపురాలయిన గొప్ప సుందరి
235. **చతుష్షష్ట్యుపచారాఢ్యా**
చతుష్షష్ట్యుపచారాఢ్యా = 64 ఉపచారములే ధనముగా కలది
236. **చతుష్షష్టి కళామయీ**
చతుష్షష్టి కళామయీ = 64 కళలు స్వరూపముగా కలది
1. 64 కళలు స్వరూపముగా కలది
2. 64 తంత్రములు ప్రధానముగా కలది

64 కళలు : 1. అష్టాదశ లిపి బోధ, 2. అష్టాదశ లిపి లేఖనము, 3. అష్టాదశ లిపి వాచకము, 4. బహువిధ భాషా జ్ఞానము, 5. బహువిధ భాషాకవితా నిగదిక ద్యూతము, 6-9. వేదములు (4), 10-13. ఉపవేదములు (4), 14-19. శాస్త్రములు (6), 20-25. వేదాంగములు (6), 26. తంత్రములు, 27. పురాణములు, 28. స్మృతులు, 29. కార్యములు, 30. నాటకములు - అలంకారములు, 31-36. ప్రయోగములు (6) : శాన్తి, వశ్యము, ఆకర్షణము, విద్వేషము, ఉచ్చాటనము, మారణము - ఈ ఆరు మంత్ర శాస్త్ర ప్రసిద్ధములు, 37-43. స్తంభన సప్తకము : గతి స్తంభనము, జల స్తంభనము, దృష్టి స్తంభనము, అగ్ని స్తంభనము, ఆయుధ స్తంభనము, వాక్ స్తంభనము, రేతః స్తంభనము, 44. శిల్పములు, 45-48. శిక్షలు : గజశిక్ష, అశ్వశిక్ష, రథశిక్ష, సర్పశిక్ష 49. సాముద్రికము, 50. మల్లము, 51. సూదము, 52. గారుడము, 53. తతము, 54. సుషిరము, 55. ఆనందము, 56. ఘనము, 57. ఇంద్రజాలము, 58. నృత్యము, 59. గీతము, 60. రసవాదము, 61. రత్నపరీక్ష, 62. చౌర్యము, 63. ధాతుపరీక్ష, 64. అదృశ్యకరణి.

237. **మహాచతుష్షష్టికోటి యోగినీగణసేవితా**

మహాచతుష్షష్టికోటి యోగినీగణసేవితా = గొప్పవారైన 64 కోట్ల యోగినీ గణములచే సేవించబడినది

1. గొప్పవారయిన 64 కోట్ల యోగినీ గణములచే సేవింపబడుచున్నది

2. త్రైలోక్యమోహనాది తొమ్మిది చక్రములలోను ప్రతిచక్రమునందు 64 కోట్లు చొప్పున వేరువేరుగనున్న యోగినులచే పూజింపబడునది

238. **మనువిద్యా**

మనువిద్యా = మనువు ఉపాసించిన విద్యా స్వరూపురాలు

239. **చంద్రవిద్యా**

చంద్రవిద్యా = చంద్రుడు ఉపాసించిన విద్యా స్వరూపురాలు

240. **చంద్రమండల మధ్యగా**

చంద్రమండల మధ్యగా = చంద్రబింబములో మధ్య ఉన్నది

1. చంద్రబింబము మధ్య ఉన్నది  2. శ్రీచక్ర మధ్యమందున్నది

241. **చారురూపా**

చారురూపా = అందమైన శరీరకాంతి విశేషము కలది

242. **చారుహాసా**

చారుహాసా = సుందరమగు నవ్వుగలది

1. సుందరమగు చిరునవ్వు కలది
2. మోక్షానంద జనకమగు జ్ఞానవిశేషరూపమైన హాసము కలది

243. **చారుచంద్రకళాధరా**
చారుచంద్రకళాధరా = వృద్ధిక్షయములు లేని చంద్రకళను ధరించినది
1. వృద్ధిక్షయములు లేని చంద్రకళను ధరించినది
2. కాశీరాజుకూతురగు చంద్రకళకు శుభము కలుగునట్లు ఆధారభూతురాలు

244. **చరాచరజగన్నాథా**
చరాచరజగన్నాథా = జంగమము, స్థావరము అను జగత్తునకు ప్రభువురాలు

245. **చక్రరాజనికేతనా**
చక్రరాజనికేతనా = శ్రీచక్రమే నివాసస్థానముగా కలది

246. **పార్వతీ**
పార్వతీ = హిమవత్పర్వతకుమారి

247. **పద్మనయనా**
పద్మనయనా = పద్మములవంటి నేత్రములు కలది

248. **పద్మరాగసమప్రభా**
పద్మరాగసమప్రభా = పద్మరాగ మాణిక్యములతో సమానమగు కాంతి కలది
1. పద్మరాగ మాణిక్యములతో సమానమగు కాంతి కలది
2. కోకనదమను తామరపువ్వుతో సమానమగు కాంతి కలది

249. **పంచప్రేతాసనాసీనా**
పంచప్రేతాసనాసీనా = అయిదుగురు ప్రేతలచే నిర్మింపబడిన ఆసనమందు కూర్చున్నది (బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వరుడు సదాశివుడు వీరికి పంచప్రేతలని పేరు)

250. **పంచబ్రహ్మస్వరూపిణీ**
పంచబ్రహ్మస్వరూపిణీ = పంచబ్రహ్మల స్వరూపము కలది
1. సదాశివాది పంచబ్రహ్మల స్వరూపము కలది (బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివ)
2. సద్యోజాతాది పంచబ్రహ్మల స్వరూపము కలది (సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాన)
3. వాసుదేవాది విష్ణు పంచక స్వరూపురాలు (వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, నారాయణ)

251. **చిన్మయీ**
చిన్మయీ = చైతన్య స్వరూపురాలు

252. **పరమానందా**
పరమానందా = ఉత్కృష్టమగు ఆనంద స్వరూపురాలు

253. **విజ్ఞానఘనరూపిణీ**
విజ్ఞానఘనరూపిణీ = ఘనీభవించిన చైతన్యరసమే స్వరూపముగా కలది
1. ఘనీభవించిన చైతన్యరస స్వరూపురాలు
2. జీవ సమిష్టి అభిమాన దేవతయగు హిరణ్యగర్భ స్వరూపురాలు

254. **ధ్యానధ్యాతృధ్యేయరూపా**
ధ్యానధ్యాతృధ్యేయరూపా = ధ్యానము, ధ్యానము చేయువాడు, ధ్యానము చేయబడునది ఈ మూడింటి స్వరూపము కలది
1. త్రిపుటీ స్వరూపురాలు

255. **ధర్మాధర్మ వివర్జితా**
ధర్మాధర్మవివర్జితా = ధర్మాధర్మములు రెండును లేనిది
1. ధర్మాధర్మములు రెండును లేనిది ((పుణ్యపాపములు)
2. బంధమోక్షములు లేనిది 3. ధర్మి ధర్మ రూపములు లేనిది
4. శివశక్తి పంచాక్షర ద్వయముచే జగద్రూపమున వృద్ధి పొందినది

256. **విశ్వరూపా**
విశ్వరూపా = ప్రపంచ స్వరూపురాలు
1. స్థూలభూతములతో కూడి జాగ్రదవస్థనుపొంది చైతన్యరూపులగు జీవులును, జీవ సమిష్టియగు వైశ్వానరుడును స్వరూపముగా కలది
2. ధర్మ ధర్మి రూపములు రెండును లేనిది 3. షోడశీకళా స్వరూపురాలు
4. అనుగ్రహమువలన పశుత్వము పోగొట్టునది
5. కృష్ణపక్ష పంచమీ దివస స్వరూపురాలు
6. అహోరాత్ర రూపమగు కాలస్వరూపురాలు
7. శుక్లపక్ష చతుర్థీ రాత్రి, వాగ్భవకూట చతుర్థాక్షరము, శుద్ధవిద్యా ఈ మూడింటి స్వరూపము కలది

257. **జాగరణీ**
జాగరణీ = జాగ్రదవస్థను పొందిన జీవస్వరూపురాలు

258. **స్వపంతీ**
స్వపంతీ = స్వప్నావస్థాభిమాని జీవస్వరూపురాలు

259. **తైజసాత్మికా**
తైజసాత్మికా = హిరణ్యగర్భ స్వరూపురాలు

260. **సుప్తా**

సుప్తా = కారణ శరీరాభిమాని జీవ (ప్రాజ్ఞ) స్వరూపురాలు

261. **ప్రాజ్ఞాత్మికా**

ప్రాజ్ఞాత్మికా = ప్రాజ్ఞుల సమిష్టియైన ఈశ్వర స్వరూపురాలు

262. **తుర్యా**

తుర్యా = తురీయావస్థా స్వరూపురాలు

1. తురీయావస్థా స్వరూపురాలు 2. తురీయావస్థానాథుని దేవీ స్వరూపురాలు
3. మహాకారణ శరీరాభిమాని జీవస్వరూపురాలు
4. వేదమందు చెప్పబడిన శివము, అద్వైతమునగు చతుర్థావస్థా స్వరూపురాలు
5. తురీయమను ఒక దేవతా స్వరూపురాలు

263. **సర్వావస్థావివర్జితా**

సర్వావస్థావివర్జితా = అన్ని అవస్థలచే విడువబడినది

1. జాగ్రదాద్యవస్థలు ఏవియును లేనిది

264. **సృష్టికర్త్రీ**

సృష్టికర్త్రీ = జగత్తులను నిర్మించినది

265. **బ్రహ్మరూపా**

బ్రహ్మరూపా = చతుర్ముఖ బ్రహ్మ స్వరూపురాలు

266. **గోప్త్రి**

గోప్త్రి = జగత్తులను రక్షించునది

267. **గోవిందరూపిణీ**

గోవిందరూపిణీ = విష్ణు స్వరూపము కలది

1. విష్ణు స్వరూపురాలు 2. బృహస్పతి స్వరూపురాలు

268. **సంహారిణీ**

సంహారిణీ = జగత్తులను సంహరించునది

269. **రుద్రరూపా**

రుద్రరూపా = రుద్రుని స్వరూపము కలది

270. **తిరోధానకరీ**

తిరోధానకరీ = కనిపించకుండునట్లు చేయునది

1. నిరవశేష ప్రళయమును చేయునది 2. తిరస్కరిణీ శక్తి స్వరూపురాలు

271. **ఈశ్వరీ**

ఈశ్వరీ = పరాహంతా (చైతన్య) స్వరూపురాలు

1. ఘనీభవించిన శుద్ధ సత్త్వమే ప్రధానముగాగల ఈశ్వర స్వరూపురాలు
2. పరాహంత కలది

272. **సదాశివా**
సదాశివా = సదాశివుడగు ఈశ్వరునితో అభేదమును పొందినది

273. **అనుగ్రహదా**
అనుగ్రహదా = ప్రళయమందు లయించిన జగములను మరల సృష్టించునది
1. సృష్ట్యాదియందు జగములకు మరల పరమాణ్వాది రూపముల నొసంగునది
2. బంధ మోక్షములను కలిగించునది

274. **పంచకృత్యపరాయణా**
పంచకృత్యపరాయణా = అయిదు విధములైన కృత్యములందు ఆసక్తురాలు (సృష్టి, స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహములు)
1. పంచవిధ కృత్యములను చేయుటకు ఆధారముగా ఉన్నది
2. పంచకృత్యములందు ఆసక్తి కలది 3. పంచకృత్యములు అభీష్టమయినది

275. **భానుమండల మధ్యస్థా**
భాను = సూర్యునియొక్క, మండల = బింబముయొక్క, మధ్యస్థా = మధ్య ఉన్నది
1. సూర్యబింబము మధ్య ఉన్నది 2. అనాహత కమలమందున్నది

276. **భైరవీ**
భైరవీ = భైరవుడగు పరమశివుని భార్య
1. భైరవుని భార్య 2. భైరవీమంత్ర స్వరూపురాలు
3. లోకములోని అందరును తన విభూతిగా కలది
4. పండ్రెండు సంవత్సరముల వయస్సుకల కన్యా స్వరూపురాలు

277. **భగమాలినీ**
భగమాలినీ = షడ్గుణైశ్వర్యములను ధరించినది
1. షడ్గుణైశ్వర్యములను ధరించినది 2. తిథి నిత్యా స్వరూపురాలు
3. ఈమె మంత్రమునందు అనేక భగ శబ్దములుండుటచేతను, భగ శబ్దముతో కూడిన ఆవరణ దేవతా నామము లుండుటచేతను భగమాలిని అయ్యెను

278. **పద్మాసనా**
పద్మాసనా = పద్మము పీఠముగా కలది
1. పద్మము పీఠముగా కలది 2. శూరుడగు పద్మాసురుని పోగొట్టినది
3. ప్రకృతి అనే రేకులు, వికారములనే కేసరములు, జ్ఞానమనే కాడ కల పద్మమే ఆసనముగా కలది

4. తన భక్తులకు ఐశ్వర్యమును వారి పుణ్యానుసారముగా విభజించి ఇచ్చునది
5. బిందువు ఆసనముగా కలది

279. **భగవతీ**

భగవతీ = షడ్గుణైశ్వర్య సంపన్నురాలు
1. కాళికాపురాణమందు చెప్పిన ఐశ్వర్యాదులు ఆరును కలది (ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, శ్రీ, జ్ఞానము, విజ్ఞానము ఈ ఆరింటికి భగమని పేరు)
2. నిఘంటువులో భగ శబ్దమునకు చెప్పిన అర్థములన్నియు కలది
3. దేవీపురాణమునందు చెప్పిన ఉత్పత్తి వినాశాదులు ఆరింటిని తెలిసికొనుచున్నది
4. దేవతలచేతను, లోకముచేతను పూజింపబడినది

280. **పద్మనాభ సహోదరీ**

పద్మనాభ సహోదరీ = విష్ణుమూర్తికి తోడబుట్టినది

281. **ఉన్మేష నిమేషోత్పన్న విపన్న భువనావళీ**

ఉన్మేష = కంటిరెప్పలు విప్పుట, నిమేష = మూయుటచే, ఉత్పన్న = పుట్టినవి, విపన్న = నశించినవి అగు, భువనావళీ = లోకముల సముదాయము కలది
1. కనురెప్పలు విప్పినంతమాత్రముననే బ్రహ్మాండములు సృష్టించి, మూసినంతనే లయింప చేయునది (ఇచ్ఛామాత్ర కారిణి)

282. **సహస్రశీర్షవదనా**

సహస్ర = అనేక, శీర్ష = తలలు, వదనా = ముఖములు కలది

283. **సహస్రాక్షీ**

సహస్ర = అనేక, అక్షీ = నేత్రములు కలది

284. **సహస్రపాత్**

సహస్ర = అనేక, పాత్ = పాదములు కలది

285. **ఆబ్రహ్మకీట జననీ**

ఆబ్రహ్మ = హిరణ్యగర్భుడు మొదలుకొని స్తంబమను పురుగు వరకుగల, కీట = జీవులకు, జననీ = తల్లి

286. **వర్ణాశ్రమవిధాయినీ**

వర్ణ = బ్రాహ్మణాది వర్ణములను, ఆశ్రమ = బ్రహ్మచర్యాది ఆశ్రమములను, విధాయినీ = నిర్మించినది

287. **నిజాజ్ఞారూపనిగమా**

నిజాజ్ఞారూప = తన ఆజ్ఞగానైన, నిగమా = వేదములు కలది
1. తన ఆజ్ఞ ఐన వేదములు కలది

2. తన ఆజ్ఞ ఐన కామికాది నిగమమములు కలది

288. **పుణ్యాపుణ్య ఫలప్రదా**

పుణ్య = పుణ్య ఫలమును, అపుణ్య = పాప ఫలమును కూడ, ఫలప్రదా = ఇచ్చునది

289. **శ్రుతిసీమంత సిందూరీ కృత పాదాబ్జధూళికా**

శ్రుతిసీమంత = ఉపనిషత్తులయందు, సిందూరీకృత = ఎరుపు రంగుకలదిగా చేయబడిన, (రహస్యార్థము కలదిగా చేయబడిన), పాదాబ్జ = పాదపద్మములయొక్క ధూళికా = పరాగము కలది

1. ఉపనిషత్తులయందలి రహస్యార్థముగా చేసిన పాదపద్మ ధూళి కలది. లేదా తన పాదపద్మ ధూళిని ఉపనిత్తులయందలి రహస్యార్థముగా చేసినది

290. **సకలాగమసందోహ శుక్తి సంపుటమౌక్తికా**

సకలాగమసందోహ = అన్ని ఆగమముల సముదాయమనెడు, శుక్తి = ముత్యపు చిప్పల, సంపుట = సంపుటమందలి (ఒకదానిమీద ఒకటి బోర్లించినచో సంపుటము అంటారు), మౌక్తికా = అడ్డబాసయందలి ముత్యము కలది

1. ఆగమ సముదాయమనెడు ముత్యపు చిప్పల సంపుటియందు ముత్యము వంటిది

291. **పురుషార్థప్రదా**

పురుషార్థప్రదా = చతుర్విధపురుషార్థములను ఇచ్చునది

1. చతుర్విధ పురుషార్థములను ఇచ్చునది
2. రుద్రునకు పురుషార్థప్రదత్వము శక్తివలననే కలిగినది

292. **పూర్ణా**

పూర్ణా = అంతట నిండియున్నది

1. దేశ, కాల, వస్తువులచే కొలవశక్యము కానిది
2. పంచమీ తిథి స్వరూపురాలు
3. దశమీ తిథి స్వరూపురాలు
4. పూర్ణానదీ స్వరూపురాలు
5. పంచదశీ తిథి స్వరూపురాలు. శుక్లపక్ష చతుర్దశీ రాత్రి స్వరూపురాలు

293. **భోగినీ**

భోగినీ = భోగములు కలది

1. సుఖానుభవము కలది
2. భోగినీ స్వరూపురాలు
3. నాగకన్యా స్వరూపురాలు

294. **భువనేశ్వరీ**

భువనేశ్వరీ = సకల లోకములకు ప్రభువురాలు

1. సకల లోకములకు ప్రభువురాలు
2. భువనేశ్వరీ దేవతా స్వరూపురాలు

3. భువనేశ్వరీ మంత్ర స్వరూపురాలు 4. జలములకు ప్రభువురాలు
5. భువనజనక మంత్రాక్షర స్వరూపురాలు

295. **అంబికా**
అంబికా = మాతృదేవత అయినది
1. సకల లోకములకు తల్లి 2. నిద్రారూపురాలు 3. రాత్రి స్వరూపురాలు
4. భారత్యాది దేవీత్రయ స్వరూపురాలు
5. ఇచ్ఛాది శక్తిత్రయ స్వరూపురాలు

296. **అనాదినిధనా**
అనాదినిధనా = జనన మరణములు లేనిది
1. జనన మరణములు లేనిది 2. మరణ సాధనములు ఎనుబదియు లేనిది
3. మరణ సాధనములను పోగొట్టునది

297. **హరి బ్రహ్మేంద్ర సేవితా**
హరి = విష్ణువు, బ్రహ్మ = బ్రహ్మ, ఇంద్ర = ఇంద్రుడు, సేవితా = వీరిచే సేవింపబడునది
1. విష్ణువు బ్రహ్మ ఇంద్రుడు వీరిచే సేవింపబడునది

298. **నారాయణీ**
నారాయణీ = శివుని భార్య (విష్ణువు సోదరి)
1. శివుని భార్య 2. నారాయణునితో అభేదమును పొందినది
3. లక్ష్మితో అభేదమును పొందినది 4. నారాయణుని సోదరి
5. సుపార్శ్వ క్షేత్ర నివాసురాలు

299. **నాదరూపా**
నాదరూపా = నాదమే స్వరూపముగా కలది
1. నాదమందు స్వరూపముగా కలది 2. నాదమే స్వరూపముగా కలది

300. **నామరూపవివర్జితా**
నామ = నామము, రూప = రూపములచే, వివర్జితా = విడువబడినది
1. నామరూపములచే విడువబడినది

301. **హ్రీంకారీ**
హ్రీంకారీ = సిగ్గు కలుగచేయునది
1. సిగ్గును కలిగించునది 2. సృష్ట్యాదులను చేయునది
3. భువనేశ్వరీబీజ స్వరూపురాలు

302. **హ్రీమతీ**

హ్రీమతీ = సిగ్గుకలది

303. **హృద్యా**

హృద్యా = మనోహరమైనది

1. ముని హృదయముల నుండునది 2. మనోహరమైనది

304. **హేయోపాదేయవర్జితా**

హేయ = విడిచిపెట్ట తగినవి, ఉపాదేయ = గ్రహించదగినవి, వర్జితా = రెంటిచేతను విడువబడినది

1. విడచునవి, చేయునవి కూడా లేనిది (విధి నిషేధములు)

305. **రాజరాజార్చితా**

రాజరాజ = కుబేరునిచే, అర్చితా = ఉపాసింపబడునది

1. మనువుచే ఉపాసింపబడునది 2. కుబేరునిచే ఉపాసింపబడునది

3. కుబేరాది విద్యా స్వరూపురాలు

306. **రాజ్ఞీ**

రాజ్ఞీ = రాణి ఐనది

1. రాజరాజేశ్వరుని పట్టమహిషి

307. **రమ్యా**

రమ్యా = సౌందర్యము కలది

308. **రాజీవలోచనా**

రాజీవ = పద్మములవంటి, లోచనా = నేత్రములు కలది

1. పద్మములవంటి నేత్రములు కలది 2. లేడివంటి కన్నులు కలది

3. చేపలవంటి కన్నులు కలది 4. రాజసేవకులను రక్షించుటకు చూచునది

309. **రంజనీ**

రంజనీ = భక్తులను ఆనందింపచేయునది

1. భక్తులను రంజింపచేయునది

2. అరుణవర్ణయై తనదగ్గరగానున్న తెల్లని శంకరుని రంజింప చేయునది

310. **రమణీ**

రమణీ = భక్తులతో క్రీడించునది

311. **రస్యా**

రస్యా = అనుభవింపదగినది (ఇదమిద్ధమని చెప్పశక్యము కానిది)

312. **రణత్కింకిణి మేఖలా**

రణత్ = ధ్వనిచేయుచున్న, కింకిణి = చిరుగంటలుగల, మేఖలా = ఒడ్డాణము కలది

313. **రమా**

రమా = లక్ష్మీ స్వరూపురాలు

314. **రాకేందువదనా**

రాకేందు = పూర్ణచంద్రునివంటి, వదనా = మోము కలది

315. **రతిరూపా**

రతిరూపా = రతీదేవియే రూపముగా కలది

1. రతీదేవి స్వరూపురాలు 2. కామకళామంత్ర స్వరూపురాలు

316. **రతిప్రియా**

రతిప్రియా = రతీదేవి ఇష్టముగా కలది

1. రతీదేవి ఇష్టముగా కలది 2. సురతము ఇష్టముగా కలది

317. **రక్షాకరీ**

రక్షాకరీ = రక్షించునది

1. రక్షించునది (స్థితిని చేయునది) 2. సంహరించునది

318. **రాక్షసఘ్నీ**

రాక్షసఘ్నీ = రాక్షసులను సంహరించునది

319. **రామా**

రామా = స్త్రీ యైనది (అన్ని స్త్రీ స్వరూపములు తానైనది)

320. **రమణలంపటా**

రమణ = భర్తయందు, లంపటా = ఆసక్తి కలది

1. సకల స్త్రీ స్వరూపురాలగుటచేత తమ భర్తలందాసక్తి కలది

2. సంభోగమందు ఆసక్తి కలది 2. క్రీడయందాసక్తి కలది

321. **కామ్యా**

కామ్యా = ముముక్షువులచే కోరబడుచున్నది

1. ముముక్షువులచే కోరదగినది 2. కృష్ణపక్ష ద్వాదశీ తిథి స్వరూపురాలు

322. **కామకలారూపా**

కామకలారూపా = కామకళా స్వరూపురాలు

1. కామకళా స్వరూపురాలు 2. పంచదశీ స్వరూపురాలు

3. కామాఖ్య అని చెప్పబడినది

323. **కదంబ కుసుమప్రియా**

కదంబ కుసుమప్రియా = కడిమిపువ్వులు ఇష్టముగా కలది

324. **కల్యాణీ**

కల్యాణీ = మంగళ స్వరూపురాలు

1. మంగళ స్వరూపురాలు 2. మలయపర్వతమందున్న కల్యాణి స్వరూపురాలు

3. శుభాత్మకములగు వాక్యములను పలుకునది

325. **జగతీకన్దా**

జగతీకన్దా = జగత్తుయొక్క మూలము కలది

1. జగత్తుయొక్క పూరణము కలది

2. జగత్తుయొక్క మూలమగు దుంప కలది

326. **కరుణారస సాగరా**

కరుణారస = కరుణ అనెడు రసముగల, సాగరా = సముద్రములు కలది

1. దయ అనెడు నీరుగల అనేక సముద్రములు కలది

327. **కలావతీ**

కలావతీ = 64 కళలు కలది

328. **కలాలాపా**

కలాలాపా = అవ్యక్త మధురమైన మాటలు కలది

1. కళయే భాషణముగా కలది 2. అవ్యక్త మధురమగు మాటలు కలది

3. పరమాత్మ ప్రాప్తిని లాలాజలమువలె అతిసులభముగా కలిగించునది

4. తన భక్తులకు పరమాత్మను లాలాజల ప్రాయముగా చేయునది

329. **కాన్తా**

కాన్తా = పరమాత్మయే సిద్ధాంతమను బుద్ధిని కలిగించునది

1. పరమాత్మయే సిద్ధాంతమను బుద్ధిని కలిగించునది

2. కృష్ణపక్షమందలి ఏకాదశీ రాత్రి స్వరూపురాలు

330. **కాదంబరీప్రియా**

కాదంబరీ = ఉత్తమమగు మద్యమే, ప్రియా = ఇష్టముగా కలది

331. **వరదా**

వరదా = కోరికల నెరవేర్చునది

1. వరముల నిచ్చునది

332. **వామనయనా**

వామనయనా = అందమైన నేత్రములు కలది

1. సుందరమగు నేత్రములు కలది 2. సుందరమగు ప్రమాణములు కలది

3. వామమార్గమును పొందించునది 4. కర్మఫలము నిచ్చునది

333. **వారుణీమదవిహ్వలా**

వారుణీమదవిహ్వలా = వారుణీ (ఖర్జూర) రసపానజన్య ఆనందముచే బాహ్యస్పృహ లేనిది

1. శేషుడువలె భూభారమును వహించుటయందు చంచలత్వము లేనిది
2. ఖర్జూర రసపానముచే కల్గిన ఆనందమువలన బాహ్యస్పృహ లేనిది
3. వారుణీనాడిని జయించినవారు ఏకాగ్రమనస్కులు అగునట్లు చేయునది

334. **విశ్వాధికా**

విశ్వాధికా = సమస్తముకంటె అధికురాలు

335. **వేదవేద్యా**

వేదవేద్యా = వేదములచే తెలియదగినది

1. వేదములచే తెలియదగినది
2. ఋగ్వేదాది వేదదేవతలయిన శుద్ధ విద్యాదులచే తెలియదగినది
3. వేదరూపములగు ద్వారములద్వారా లోనికి ప్రవేశించి తెలియదగినది

336. **వింధ్యాచలనివాసినీ**

వింధ్యాచల = వింధ్యపర్వతమునందు, నివాసినీ = వసించునది

337. **విధాత్రీ**

విధాత్రీ = జగత్తులను ధరించునది

1. జగత్తులను ధరించునది 2. జగత్తులను పోషించునది 3. బ్రహ్మదేవుని భార్య
4. పెద్ద ఉసిరిక యందెక్కువ ఇష్టము కలది (ధాత్రి = పెద్ద ఉసిరిక)

338. **వేదజననీ**

వేదజననీ = వేదములకు తల్లి ఐనది

1. వేదముల ఉత్పత్తి స్థానమైనది
2. సర్వవ్యాపకుడగు భగవంతునకు సంబంధించినది

339. **విష్ణుమాయా**

విష్ణుమాయా = సర్వవ్యాపకుడగు భగవంతుని మాయ

1. సర్వవ్యాపకుడగు భగవంతునకు పరిచ్ఛేదమును కలిగించునది

340. **విలాసినీ**

విలాసినీ = విక్షేపశక్తి కలది

1. విక్షేపశక్తి కలది 2. పీఠశక్తులలో నొకతె
3. బ్రహ్మరంధ్రము నడ్డుపెట్టియున్నది

341. **క్షేత్రస్వరూపా**

క్షేత్ర = శరీరములే, స్వరూపా = స్వరూపముగా కలది

1. ప్రకృతియే స్వరూపముగా కలది
2. స్వేచ్ఛారూపములే తన నిజరూపముగా కలది

342. **క్షేత్రేశీ**
క్షేత్రేశీ = శరీరములకు ప్రభువైన శంకరుని భార్య

343. **క్షేత్ర క్షేత్రజ్ఞ పాలినీ**
క్షేత్ర = శరీరమును, క్షేత్రజ్ఞ = జీవుని, పాలినీ = పరిపాలించునది

344. **క్షయవృద్ధి వినిర్ముక్తా**
క్షయవృద్ధి = వృద్ధిక్షయములు, వినిర్ముక్తా = లేనిది
1. షడ్భావ వికారములలోని శరీర క్షయవృద్ధులు లేనిది
2. కర్మలచే కలుగు క్షయవృద్ధులు లేనిది

345. **క్షేత్రపాలసమర్చితా**
క్షేత్రపాల = క్షేత్రపాలునిచే, సమర్చితా = పూజింపబడునది (క్షేత్రపాలుడు = యాగపురుషుడు)

346. **విజయా**
విజయా = విశేషమగు జయము కలది
1. విశేష జయము కలది 2. సంవిద్బిందు స్వరూపురాలు (జ్ఞాన స్వరూపురాలు)
3. పద్ముడను రాక్షసరాజును జయించినది 4. విజయమను గృహ స్వరూపురాలు
5. విజయతీర్థమందలి శివస్వరూపురాలు (68 శివతీర్థాల్లో ఒకటి)
6. విజయమను కాలస్వరూపురాలు (ఆశ్వయుజ శుద్ధ దశమి సాయంకాలం నక్షత్రములు కనిపించు కాలము విజయము)

347. **విమలా**
విమలా = అజ్ఞానరూపమగు మాలిన్యము లేనిది
1. అవిద్యా మాలిన్యము లేనిది 2. పురుషోత్తమ తీర్థమందలి దేవీ స్వరూపురాలు
3. వాస్తుశాస్త్రమందలి విమల గృహ స్వరూపురాలు

348. **వన్ద్యా**
వన్ద్యా = నమస్కరింపదగినది
1. నమస్కరించుటకు తగిన యోగ్యత కలది

349. **వన్దారుజనవత్సలా**
వన్దారు = నమస్కరించు, జన = జనులపై, వత్సలా = ప్రేమ కలది
1. నమస్కరించువారి ననుగ్రహించునది

350. **వాగ్వాదినీ**

వాగ్వాదినీ = వాక్కులను పలుకు దేవత

1. వాగ్వాదినీ దేవతా స్వరూపురాలు 2. వాక్కులను పలికించునది

351. **వామకేశీ**

వామకేశీ = అందమైన జుట్టు కలది

1. సుందరములగు కేశములు కలది 2. వామకేశుడని చెప్పబడు శివుని స్త్రీ

3. వామకేశ తంత్రమందు చెప్పబడునది

4. దాని సంబంధము కలదిగాన వామకేశి

352. **వహ్నిమండలవాసినీ**

వహ్నిమండలవాసినీ = వహ్నిమండలమందున్నది

1. మూలాధారమందలి వహ్నిమండలమందు నివసించునది

2. సహస్రారమందలి పరాకాశ వహ్నిమండలమందున్నది

3. సోమసూర్యాగ్ని మండలములు మూడింటియందున్నది

353. **భక్తిమత్కల్పలతికా**

భక్తిమత్కల్పలతికా = భక్తి కలవారికి కల్పలతవంటిది

1. భక్తి కలవారికి కల్పలతవలె కోరికల నిచ్చునది

2. తక్కువ భక్తివారి భక్తిని పూర్తిచేయునది

3. తక్కువ భక్తికలవారి భక్తికి కూడా పరిమళము నిచ్చునది

354. **పశుపాశవిమోచనీ**

పశుపాశవిమోచనీ = అజ్ఞానులగు జీవుల బంధములను విడిపించునది

1. అజ్ఞానులకుగల భోజనేచ్ఛ అను పాశములను పోగొట్టునది

2. చక్కగా వరుణపాశములను విడిపించునది

3. శివునితో ద్యూతక్రీడయందు చక్కగా పాచికలను వేయునది

4. శంకరునితో ఐక్యము పొందవలెనను భక్తుల ఆశను నెరవేర్చునది

5. బ్రహ్మాది స్థావరాంతమైన జీవుల అవిద్యకములైన పాశములను శివభక్తిచే పోగొట్టునది

6. జీవుల ఆణవ, మాయిక, కార్మిక మలపాశములను పోగొట్టునది

355. **సంహృతాశేష పాషండా**

సంహృత = సంహరింపబడిన, అశేష = సమస్త, పాషండా = పాషండులు కలది

1. పాషండుల నందరిని సంహరించినది

2. వేదార్థములను ఖండించువారిని సంహరించునది

356. **సదాచార ప్రవర్తికా**

సదాచార = సదాచారములు, ప్రవర్తికా = ప్రవర్తింప చేసినది
1. శ్రేష్ఠమైన ఆచారమును లోకమున ప్రవర్తింపచేయునది
2. శిష్టులయొక్క, బ్రహ్మయొక్క ఆచారమును ప్రవర్తింప చేసినది

357. **తాపత్రాయాగ్ని సంతప్త సమాహ్లాదన చంద్రికా**
తాపత్రయ = తాపములు మూడును కలిగిన అగ్నిసంసారమనెడు అగ్నిచే, సంతప్త = తపింపబడినవారికి, సమాహ్లాదన = ఆనందము కలిగించుటయందు, చంద్రికా = వెన్నెల వంటిది
1. తాపత్రయముగల సంసారాగ్నిచేత తపింపబడినవారికి వెన్నెలవలె శాంతి నిచ్చునది

358. **తరుణీ**
తరుణీ = యౌవనము కలది
1. నిత్య యౌవనవంతురాలు

359. **తాపసారాధ్యా**
తాపసారాధ్యా = తపశ్శాలురచే ఆరాధింప దగినది
1. తపశ్శాలురచే ఆరాధింపదగినది
2. సంసారమందు సారమైన ధ్యానము కలది (ఈమె ధ్యానమే సంసారమందు శ్రేష్ఠమైనది)

360. **తనుమధ్యా**
తనుమధ్యా = కృశించిన నడుము కలది
1. సన్నని నడుము కలది 2. కంచిలోని తనుమధ్య దేవీ స్వరూపురాలు
3. గాయత్రీ ఛందములోని తనుమధ్యా వృత్త స్వరూపురాలు

361. **తమోపహా**
తమోపహా = అజ్ఞానమును పోగొట్టునది

362. **చితిః**
చితిః = చైతన్య స్వరూపురాలు
1. జ్ఞాన స్వరూపమైనది, 2. జీవితము కోరువారిని జీవింపచేయునది

363. **తత్పదలక్ష్యార్థా**
తత్పదలక్ష్యార్థా = తత్త్వమసి అను మహావాక్యమందున్న తత్ అను పదమునకు లక్ష్యమైన అర్థము కలది
1. 'తత్' పదముయొక్క లక్ష్యార్థము కలది

364. **చిదేకరసరూపిణి**
చిదేకరసరూపిణి = చైతన్యముతో ఏకమైనస్వరూపముగల ఆనందాదిధర్మములు కలది

1. చైతన్యముతో అభేదమును పొందిన ఆనందాది లక్షణములు కలది
2. చైతన్యమే ప్రధాన స్వరూపముగాగల ఆనందాదులు కలది

365. **స్వాత్మానందలవీభూత బ్రహ్మాద్యానంద సంతతిః**
స్వాత్మానంద = తన బ్రహ్మస్వరూపానందములో, లవీభూత = లేశములుగానయిన, బ్రహ్మాది=బ్రహ్మాదుల, ఆనంద = ఆనందముల, సంతతిః = సముదాయములు కలది
1. తన బ్రహ్మస్వరూపానందములో లేశములుగానయిన బ్రహ్మాదుల ఆనందముల సముదాయములు కలది

366. **పరా**
పరా = శబ్దబ్రహ్మ స్వరూపురాలు

367. **ప్రత్యక్చితీరూపా**
ప్రత్యక్చితీరూపా = ప్రత్యక్ చైతన్య స్వరూపురాలు
1. అవ్యక్త బ్రహ్మ స్వరూపురాలు

368. **పశ్యంతీ**
పశ్యంతీ = పశ్యంతీ వాగ్రూపురాలు
1. అన్నిటిని ఆత్మయందే చూచునది

369. **పరదేవతా**
పరదేవతా = శ్రేష్ఠురాలగు దేవతా స్వరూపురాలు
1. శ్రేష్ఠమగు దేవతాస్వరూపురాలు 2. ఉపాస్యుడైన ఈశ్వరుని స్వరూపముకలది

370. **మధ్యమా**
మధ్యమా = మధ్యమా వాగ్రూపురాలు
1. పశ్యంతీ వైఖరులకు మధ్యగానున్న వాగ్రూపురాలు

371. **వైఖరీరూపా**
వైఖరీరూపా = మిక్కిలి కఠినమైన రూపము కలది
1. మిక్కిలి కఠినమైన రూపము కలది 2. చెవులతో వినుటకు అనుకూలమైనది
3. విఖర వాయువుచే పైకి తీసికొని రాబడినది

372. **భక్తమానస హంసికా**
భక్తమానస = భక్తుల మనస్సు అనెడు సరసులో, హంసికా = హంసవలె ఉండునది
1. హంసలు మానససరస్సులో ఉండునట్లు ఈమె భక్తుల మానసములందుండునది

373. **కామేశ్వర ప్రాణనాడీ**
కామేశ్వర = కామేశ్వరునకు, ప్రాణనాడీ = జీవనాడి వంటిది

374. **కృతజ్ఞా**

కృతజ్ఞా = పుణ్యాపుణ్యములు రెండును తెలిసినది

1. పుణ్యపాపములు రెండింటిని తెలిసినది
2. చేసిన మేలునకు ప్రత్యుపకారము చేయునది
3. కృతము (కర్మ)లను తెలిసికొను తొమ్మండుగురి స్వరూపురాలు (సూర్యుడు, చంద్రుడు, యముడు, కాలము, పంచ మహాభూతములు = 9)
4. కృతయుగమందువలె ఎల్లప్పుడూ పరిపూర్ణ జ్ఞానము కలది
5. ఇతర ద్యూతములన్నిటియందు వ్యాపించిన కృతద్యూతమువలె సర్వవ్యాపకమగు జ్ఞానము కలది
6. శంకరునితో జూదమాడునపుడు కృతక్రీడాజ్ఞానముతో నుండునది

375. **కామపూజితా**

కామపూజితా = మన్మథునిచే ఉపాసింపబడినది

376. **శృంగార రస సంపూర్ణా**

శృంగార = శృంగారమనెడు, రస = రసముతో, సంపూర్ణా = నిండినది

1. శృంగారమనెడు రసముతో చక్కగ నిండినది
2. ద్వాదశ దళమగు అనాహతమందున్న పూర్ణగిరి పీఠమందున్నది
3. సగుణబ్రహ్మ నిర్గుణబ్రహ్మ ఉభయ స్వరూపము కలది

377. **జయా**

జయా = జయ స్వరూపురాలు

1. జయ స్వరూపురాలు    2. వరాహగిరియందున్న దేవి

378. **జాలంధరస్థితా**

జాలంధరస్థితా = జాలంధర పీఠమందున్నది

1. ఆధ్యాత్మికముగా జాలంధర పీఠమందున్నది
2. అధిభూతమగు జాలంధర పీఠమందున్నది

379. **ఓడ్యాణపీఠనిలయా**

ఓడ్యాణపీఠ నిలయా = ఓడ్యాణపీఠము నివాసముగ కలది

1. ఆజ్ఞా కమలమే ఓడ్యాణపీఠము. అక్కడ ఉండునది

380. **బిందుమండలవాసినీ**

బిందుమండలవాసినీ = సర్వానందమయ చక్రమందు నివసించుచున్నది

1. సర్వానందమయ చక్రమునందు నివసించుచున్నది
2. సహస్రారమందు నివసించునది

381. **రహోయాగ క్రమారాధ్యా**

రహోయాగ క్రమారాధ్యా = అంతర పూజావిధానముచే ఆరాధింపదగినది

1. అంతరపూజా విధానముచే ఆరాధింపదగినది

2. చైతన్యాగ్నియందు పుణ్యాది హోమరూప యాగముచే ఆరాధింపదగినది

3. ఏకాంతమందు జీవేశ్వర సంగతిని చేయుటచే ఆరాధింపదగినది

382. **రహస్తర్పణతర్పితా**

రహస్తర్పణతర్పితా = అన్నిటిని చైతన్యాగ్నియందు హోమము చేయుటచే తృప్తి పొందించబడినది

1. ధర్మాధర్మాదులన్నిటిని చైతన్యాగ్నియందు హోమము చేయుదునను భావనచే తృప్తిపొందింపబడినది

2. పృథివీతత్త్వము మొదలు ఈశ్వరునివరకుగల సమస్తమును హోమము చేయుదునను భావనచే తృప్తి పొందింపబడినది

383. **సద్యఃప్రసాదినీ**

సద్యః = వెంటనే, ప్రసాదినీ = అనుగ్రహించునది

1. రహోయాగ, రహస్తర్పణములను చేసినవారిని వెంటనే అనుగ్రహించునది

384. **విశ్వసాక్షిణీ**

విశ్వసాక్షిణీ = ప్రపంచకమునకు సాక్షిగా నున్నది

385. **సాక్షివర్జితా**

సాక్షివర్జితా = తనకు వేరొక సాక్షి లేనిది

386. **షడంగ దేవతాయుక్తా**

షడంగ దేవతాయుక్తా = అంగదేవతలు ఆరుగురితో కూడినది (హృదయము, శిరస్సు, నేత్రములు, కర్ణములు, కవచము, అస్త్రము – ఇవి షడంగములు)

1. హృదయాద్యంగదేవతలు ఆరుగురితో కూడినది

2. సర్వజ్ఞత్వాది షడంగములకు అధిష్ఠాత మహేశ్వరునితో కూడినది (సర్వజ్ఞత్వము, తృప్తి, అనాదిబోధ, స్వాతంత్ర్యము, నిత్యమలుప్తశక్తి (నశించని శక్తి), అనంతత్వము – ఈ ఆరు మహేశ్వరుని షడంగములు)

3. శిక్షాది షడంగ దేవతలతో కూడిన వేదస్వరూపురాలు

387. **షాడ్గుణ్య పరిపూరితా**

షాడ్గుణ్య పరిపూరితా = షడ్గుణ సముదాయముతో నిండియున్నది (సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సమాశ్రయములు –షడ్గుణములు)

1. కామందకుడు వ్రాసిన సంధ్యాది ఆరు గుణములతో కూడినది

2. పురాణములలోని ఐశ్వర్యాది షడ్గుణములతో నిండియున్నది (ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము – ఈ ఆరింటికి భగమని పేరు. ఇది కలవాడు భగవంతుడు)

388. **నిత్యక్లిన్నా**

నిత్యక్లిన్నా = నిత్యము దయార్ద్రమైనది

1. నిత్యము దయార్ద్రమైనది
2. తిథి నిత్యలలో మూడవదగు నిత్యక్లిన్నా స్వరూపురాలు
3. గరుడ పురాణములో వివరించిన నిత్యక్లిన్నా రూపురాలు

389. **నిరుపమా**

నిరుపమా = సాటిలేనిది

1. సాదృశ్యము లేనిది

390. **నిర్వాణసుఖదాయినీ**

నిర్వాణసుఖదాయినీ = మోక్ష సుఖము నిచ్చునది

391. **నిత్యా షోడశికారూపా**

నిత్యా షోడశికారూపా = పదునారుగురు నిత్యల స్వరూపము కలది

1. పదునారుగురు నిత్యల స్వరూపము కలది 2. షోడశీ మంత్ర స్వరూపురాలు
3. షోడశీ గ్రహము నిత్యమైన యాగములచే మిక్కిలి సంతోషించునది

392. **శ్రీకంఠార్ధశరీరిణీ**

శ్రీకంఠ = శంకరుని, అర్ధ = సగభాగము, శరీరిణీ = శరీరముగ కలది

1. శంకరుని అర్ధశరీరము కలది 2. శంకరునితో అభిన్నమగు అర్ధశరీరము కలది
3. శంకరునివలె సగము శరీరము నలుపు, సగము శరీరము తెలుపు కలది
4. వాగ్రూపురాలగు ఈమె శరీరమునందు అర్ధభాగము ఆకాశరూపము
5. సగముశరీరము పూర్ణోదరి మున్నగు శక్తులచేతను, సగముశరీరము శ్రీకంఠాది శివులచేతను పూర్ణమైనది 6. కామకళా స్వరూపురాలు

393. **ప్రభావతీ**

ప్రభావతీ = అణిమాద్యావరణ దేవతలు కలది

1. తనచుట్టును ఆవరణ దేవతలు కలది

394. **ప్రభారూపా**

ప్రభారూపా = ఆవరణ దేవతా స్వరూపురాలు

1. కిరణరూపురాలైన ఆవరణ దేవతలే స్వరూపముగా కలది

395. **ప్రసిద్ధా**

ప్రసిద్ధా = అందరిచేతను నేను నేను అని తెలియబడుచున్న ప్రసిద్ధి కలది

1. జీవులకు లోపల చైతన్య రూపములోనుండి నేను నేను అని తెలియబడుచున్నది. ఇట్లు ప్రసిద్ధి కలది

396. **పరమేశ్వరీ**

పరమేశ్వరీ = శ్రేష్ఠురాలగు ప్రభు స్వరూపురాలు (రాణి)

397. **మూలప్రకృతిః**

మూలప్రకృతిః = పరమాత్మ స్వరూపురాలు

1. అకార హకార వర్గ ద్వయాత్మకమైనది 2. సాంఖ్యమత ప్రసిద్ధమైన మూలప్రకృతి
3. మహదాది సప్తకముతో కూడిన కుండలినీ స్వరూపురాలు
4. ఆకాశమునకు ప్రకృతియగు పరమాత్మ స్వరూపురాలు
5. అవ్యక్తమునకు ప్రకృతి అయిన పరమాత్మ స్వరూపురాలు
6. అష్టవిధ ప్రకృతి స్వరూపురాలు

398. **అవ్యక్తా**

అవ్యక్తా = అవ్యక్తా స్వరూపురాలు

1. మొదటి మాయాస్ఫురణ స్వరూపురాలు 2. పరబ్రహ్మము
3. సాంఖ్యమతములో చెప్పిన ప్రకృతి స్వరూపురాలు 4. విష్ణు రూపురాలు

399. **వ్యక్తావ్యక్తస్వరూపిణీ**

వ్యక్తావ్యక్తస్వరూపిణీ = మహత్తత్త్వ అహంకార స్వరూపురాలు

1. మహత్తత్త్వాహంకార స్వరూపురాలు 2. షడ్భావ వికారములు కలది లేనిది
3. పరాహంతా (త్రిపురసుందరీ) స్వరూపురాలు (భిన్నపద పక్షమున)
4. క్షరాక్షర స్వరూపురాలు 5. సమిష్టి వ్యష్టి స్వరూపురాలు
6. స్వయంభూ, బాణ, శైలములనెడు త్రివిధ లింగస్వరూపురాలు
7. పాశముక్తులకు గోచరించునది. పాశబద్ధులకు గోచరించనిది

400. **వ్యాపినీ**

వ్యాపినీ = అంతట నిండియున్నది

1. అహంకారమునుండి పుట్టిన ప్రాకృతసృష్టులుగా పరిణమించినది
2. సర్వజగత్తులందును వ్యాపించినది

401. **వివిధాకారా**

వివిధాకారా = అనేక విధములైన ఆకారములు కలది

402. **విద్యావిద్యాస్వరూపిణీ**

విద్యావిద్యా స్వరూపిణీ = విద్య అవిద్య రెండింటి స్వరూపము కలది

1. స్వాత్మస్వరూప జ్ఞానము, చరమవృత్తి జ్ఞానము స్వరూపముగా కలది

2. చరమవృత్తి జ్ఞానము, భేదభ్రాంతి జ్ఞానము, పరబ్రహ్మ జ్ఞానము ఈ మూడును స్వరూపముగా కలది

403. **మహాకామేశనయన కుముదాహ్లాద కౌముదీ**

మహా = గొప్పవాడగు, కామేశ = కామేశ్వరుని, నయన = నేత్రములనెడు, కుముద = తెల్లకలువపూవులకు, ఆహ్లాద = ఆనందమును కలిగించుటయందు, కౌముదీ = వెన్నెలవంటిది

1. మహేశ్వరుని నేత్రములనెడు తెల్లకలువపూవులకు ఆనందమును కలిగించుటయందు వెన్నెలవంటిది

2. మహాకామముగల శంకరుని నేత్రములనెడు ఎఱ్ఱతామరపూవులు అధికానందముచే మూతపడునట్లు చేయుటయందు వెన్నెలవంటిది

3. శంకరుని నేత్రములనెడు కలువలకు అధికానందమును కలిగించుటయందు కార్తీకపూర్ణిమ వంటిది

4. ఈశ్వరునిదగ్గరకు పంపించుటచేత విషయానందముకలవారికి కూడ మోక్షానందమును ప్రకాశింప చేయునది

404. **భక్తహార్దతమోభేద భానుమద్భాను సంతతిః**

భక్త = భక్తుల, హార్ద = హృదయమందున్న, తమః = అజ్ఞానమనెడు చీకటిని, భేద = పోగొట్టుటయందు, భానుమద్భాను సంతతిః = సూర్యుని కిరణసముదాయము వంటిది

1. భక్తుల హృదయమందున్న అజ్ఞానచీకటిని పోగొట్టుటయందు సూర్యుని కిరణ సముదాయము వంటిది

405. **శివదూతీ**

శివదూతీ = శంకరుడు దూతగా కలది

1. శంకరుడు దూతగా కలది 2. పుష్కర క్షేత్రమందు నివసించునది

406. **శివారాధ్యా**

శివారాధ్యా = శంకరునిచే ఉపాసింపబడినది

1. శంకరునిచే ఆరాధింపబడినది

2. శంకరుడుపాసించిన చతుష్కూట శ్రీవిద్యాస్వరూపురాలు

407. **శివమూర్తిః**

శివమూర్తిః = శంకరుడే స్వరూపముగా కలది

1. శంకరుడే స్వరూపముగా కలది 2. మంగళ స్వరూపురాలు

3. మోక్ష స్వరూపురాలు

408. **శివంకరీ**

శివంకరీ = తన భక్తులకు మంగళమగు బ్రహ్మత్వమును కలిగించునది

1, భక్తుని శివునిగా చేయునది 2. తన భక్తులను బ్రహ్మరూపులనుగా చేయునది

3. తన భక్తులకు శుభములను కలిగించునది

409. **శివప్రియా**

శివప్రియా = శివుని భార్య

1. శంకరుడు ప్రియుడుగా కలది

410. **శివపరా**

శివపరా = శివుని కంటె శ్రేష్ఠురాలు

1. శివునికంటె పరురాలు 2. ఈశ్వరుడీమెకంటె పరుడుగా కలది

3. ఈశ్వరుని బోధించునది

411. **శిష్టేష్టా**

శిష్ట = శిష్టులు, ఇష్టా = ఇష్టులుగా కలది

1. వేద శాస్త్ర విహిత కర్మలు ఇష్టముగా కలది

2. వేదశాస్త్ర విహిత కర్మలచే పూజింపబడునది

3. సాంగ వేదాధ్యయనపరులు ఇష్టముగా కలది

4. వేదాధ్యయనపరులగు శిష్టులచే పూజింపబడునది

412. **శిష్టపూజితా**

శిష్ట = శిష్టులచే, పూజితా = పూజింపబడునది

413. **అప్రమేయా**

అప్రమేయా = ప్రత్యక్షాది ప్రమాణములచే తెలియదగినది కాదు

1. ప్రత్యాక్షాది ప్రమాణములచే తెలియబడనిది

2. బ్రహ్మ విష్ణ్వాదులచే తెలియదగినది

3. ఆమెకు వీరు ఉత్పత్తిస్థానము కనుక వీటియందు తెలియదగినది

414. **స్వప్రకాశా**

స్వప్రకాశా = తానే ప్రకాశముగా నున్నది

1. తానే ప్రకాశరూపమైనది 2. నీటియందు చక్కగా గోచరించునది

415. **మనోవాచామగోచరా**

మనః = మనస్సులకు, వాచామ్ = వాక్కులకు, అగోచరా = గోచరించునది కాదు

1. మనస్సునకు వాక్కులకు గోచరించునది కాదు

2. మనోవాక్కులకు గోచరించని అనంతగుణములు కలది
3. పరిపక్వమగు మనోవాక్కులకు గోచరించునది

416. **చిచ్ఛక్తిః**
చిచ్ఛక్తిః = ఔపమ్య శక్తి చైతన్య శక్తి
1. ఔపమ్య శక్తి స్వరూపురాలు
2. అజ్ఞానమును పోగొట్టు సామర్థ్యస్వరూపురాలు

417. **చేతనారూపా**
చేతనారూపా = చైతన్య స్వరూపురాలు

418. **జడశక్తిః**
జడశక్తిః = జగదాత్మక శక్తి
1. జగద్రూపముగా పరిణమించిన శక్తి స్వరూపురాలు

419. **జడాత్మికా**
జడాత్మికా = దృశ్య స్వరూపురాలు
1. జగత్తే స్వరూపముగా కలది

420. **గాయత్రీ**
గాయత్రీ = గాయత్రీ స్వరూపురాలు
1. గాయత్రీ ఛందః స్వరూపురాలు 2. గాయత్రీ మంత్ర స్వరూపురాలు (వేదమాత)
3. బ్రహ్మదేవుని చిన్నభార్యయు, గోపకన్యయునగు గాయత్రీ స్వరూపురాలు

421. **వ్యాహృతిః**
వాహృతిః = ఉచ్చారణ స్వరూపురాలు
1. ఉచ్చారణ స్వరూపురాలు 2. వ్యాహృతి మంత్ర స్వరూపురాలు

422. **సంధ్యా**
సంధ్యా = సంధ్యాకాల ఉపాస్య దేవతా స్వరూపురాలు
1. సూర్యునియందలి చైతన్యమునకును తనకును అభేదభావనచే సంధికాలమందు ఉపాసన చేయబడు దేవతా స్వరూపురాలు
2. బ్రహ్మ మానసపుత్రియగు సంధ్యాదేవి స్వరూపురాలు
3. ఇడా పింగళ సుషుమ్న నాడీత్రయ స్వరూపురాలు
4. ఒక సంవత్సరము వయస్సుగల కన్యా స్వరూపురాలు

423. **ద్విజబృంద నిషేవితా**
ద్విజ బృంద = మూడు వర్ణములవారి సముదాయముచే, నిషేవితా =ఉపాసించ దగినది

1. త్రైవర్ణికులచే ఉపాసింపబడునది 2. సుషుప్తికి స్థానమయినది

424. **తత్త్వాసనా**

తత్త్వాసనా = ముప్పదియారు తత్త్వములే ఆసనముగా కలది

1. 36 తత్త్వములను యోగపీఠములుగా కలది

2. తత్త్వములను పోగొట్టునది (మోక్షమిచ్చునది)

425. **తత్**

తత్ = తత్ పదముచే చెప్పబడునది

1. తత్ పద వాచ్యార్థ స్వరూపురాలు

426. **త్వమ్**

త్వమ్ = యుష్మచ్ఛబ్ద వాచ్యురాలు

427. **అయీ**

అయీ = పిలువ దగినది

1. జనులందరిచే పిలువదగినది 2. ఐక్య బోధకురాలు

3. మంగళప్రదములగు విధులే స్వరూపముగా కలది

428. **పంచకోశాన్తరస్థితా**

పంచకోశ = అన్నమయాది కోశములయిదింటికి, అంతర = లోపల, స్థితా = ఉన్నది (అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ - అయిదు కోశములు)

1. పంచకోశ మంత్రముల లోపల ఉన్నది

2. పంచకోశ మంత్ర దేవతల మధ్యనున్నది

(శ్రీవిద్య, పరంజ్యోతి, పరా, నిష్కళ, శాంభవి, అణవ, మాతృక పంచకోశ దేవతలు)

3. అన్నమయాది పంచకోశములలో ఆనందమయకోశ స్వరూపురాలై యున్నది

4. అన్నమయాది పంచకోశముల లోపల సూక్ష్మముగా లీనమైయున్నది

429. **నిస్సీమ మహిమా**

నిస్సీమ = హద్దులేని, మహిమా = మహిమ కలది

1. తాను ఊహింపలేని మహిమ కలది 2. హద్దులేని మహిమ కలది

430. **నిత్యయౌవనా**

నిత్యయౌవనా = ఎల్లప్పుడూ యౌవనము కలది

431. **మదశాలినీ**

మదశాలినీ = ఆనంద విశేషముతో నొప్పుచున్నది

1. బ్రహ్మానందవృత్తిచే ప్రకాశించునది

432. **మదఘూర్ణిత రక్తాక్షీ**

మద = మత్తుచే, ఘూర్ణిత = బాహ్యవిషయములను తెలియనట్టివియు, రక్తా = ఎఱ్ఱనివియునగు, అక్షీ = కన్నులు కలది

1. మత్తుచే బాహ్య విషయములను గ్రహించనట్టి ఎఱ్ఱని కన్నులు కలది

433. **మదపాటల గండభూః**

మద = మద్యపానముచే, పాటల = తెలుపు, ఎఱుపు రంగుకల, గండభూః = చెక్కిళ్ళ ప్రదేశము కలది

1. మద్యపానముచే ఎఱుపు, తెలుపు రంగులతో కూడిన చెక్కిళ్ళు కలది
2. కస్తూరిచే వ్రాయబడిన మకరికా చిత్రములుకల చెక్కిళ్ళు కలది
3. చెవిలో అలంకారముగా ధరించిన సురపొన్నపూలతో కూడిన చెక్కిళ్ళు కలది

434. **చందనద్రవ దిగ్ధాంగీ**

చందన = సానమీద తీసిన మంచి గంధరసముతో, దిగ్ధ = పూయబడిన, అంగీ = అవయవములు కలది

1. మంచి గంధపురసమును శరీరావయవములన్నిటికి పూసికొన్నది

435. **చాంపేయ కుసుమప్రియా**

చాంపేయ కుసుమ = దేవదారు పుష్పములు (లేదా సంపెంగ), ప్రియా = ఇష్టముగా కలది

436. **కుశలా**

కుశలా = నేర్పు కలది

1. సృష్ట్యాదులను చేయుటయందు నేర్పుకలది 2. జలమును ధరించునది
3. చంద్రునికంటె అధిక కాంతి కలది

437. **కోమలాకారా**

కోమలాకారా = సుకుమారమగు స్వరూపము కలది

438. **కురుకుల్లా**

కురుకుల్లా = కురుకుల్ల అను దేవీ స్వరూపురాలు

1. విమర్శమయ వాపికయందు అధికారముకల కురుకుల్లా దేవీ స్వరూపురాలు

439. **కులేశ్వరీ**

కులేశ్వరీ = త్రిపుటికి ఆధారము కలది

1. కులమునకు ప్రభువురాలు

440. **కులకుండాలయా**

కులకుండాలయా = కులకుండము నిద్రాస్థానముగా కలది

1. మూలాధార కర్ణిక మధ్యనున్న బిందువు నిద్రాస్థానముగా కలది
2. మూలాధార కర్ణిక మధ్య బిందువందంతటను నిద్రించునదివలె ఉన్నది

441. **కౌలమార్గ తత్పర సేవితా**

కౌలమార్గ = కౌలమార్గమందు, తత్పర = ఆసక్తిగలవారిచే, సేవితా = సేవింపబడునది
1. కౌలమార్గమందు ఆసక్తి కలవారిచే సేవింపబడునది
2. వంశపరంపరగా వచ్చు పద్ధతియందు ఆసక్తికలవారిచే సేవింపబడునది

442. **కుమార గణనాథాంబా**

కుమార = కుమారస్వామికి, గణనాథ = విఘ్నేశ్వరునికి, అంబా = తల్లి
1. కుమారస్వామికి, గణపతికి తల్లి
2. అత్యంత అహంకారావిష్టులను బంధించునది
3. కుత్సితమగు మన్మథ వికారముగల నాథులను బంధించునది

443. **తుష్టిః**

తుష్టిః = సంతోషస్వరూపురాలు

444. **పుష్టిః**

పుష్టిః = అందరియందున్న పుష్టి స్వరూపురాలు

445. **మతిః**

మతిః = జ్ఞాన స్వరూపురాలు

446. **ధృతిః**

ధృతిః = అందరియందున్న ధైర్య స్వరూపురాలు

447. **శాన్తిః**

శాన్తిః = శమ స్వరూపురాలు

448. **స్వస్తిమతీ**

స్వస్తిమతీ = శోభనమగు సత్త (ఉనికి) కలది (వినాశము లేకుండ ఉన్నది)

449. **కాంతిః**

కాంతిః = కాంతి స్వరూపురాలు (కోరదగినది)
1. ఇచ్ఛా స్వరూపురాలు 2. శక్తి స్వరూపురాలు

450. **నందినీ**

నందినీ = ఆనందింపచేయునది
1. ఆనందింప చేయునది 2. గంగా స్వరూపురాలు
3. కామధేను వంశమందలి నందినీ ధేను స్వరూపురాలు

451. **విఘ్ననాశినీ**

విఘ్ననాశినీ = విఘ్నములను పోగొట్టునది

1. జ్ఞానమునకు కలుగు విఘ్నములను పోగొట్టునది

452. **తేజోవతీ**

తేజోవతీ = తేజస్సు కలది

1. సూర్యాది తేజస్సులకు ఆధారమగు తేజస్సు కలది

453. **త్రినయనా**

త్రినయనా = మూడు నేత్రములు కలది

1. సూర్యచంద్రాగ్ని రూపములగు మూడు నేత్రములు కలది

2. వౌషడ్రూపురాలు 3. దక్షిణోత్తర బ్రహ్మమార్గములను పొందించునది

4. శబ్ద, అనుమాన, ప్రత్యక్షములనెడు మూడు ప్రమాణములు కలది

454. **లోలాక్షీ కామరూపిణీ**

లోలాక్షీ కామరూపిణీ = స్త్రీలకు మన్మథునివంటి స్వరూపురాలు (స్రీలు కూడా కోరదగినంత సుందరరూపము కలది)

1. స్త్రీలకు మన్మథ స్వరూపురాలు 2. స్త్రీలకు యోగేశ్వరీ స్వరూపురాలు

455. **మాలినీ**

మాలినీ = మాలలు కలది

1. మాలలు కలది 2. మాలినియను చెలికత్తె స్వరూపురాలు

3. మాలినీ వృత్త స్వరూపురాలు 4. మందాకినీ స్వరూపురాలు

5. 51 అక్షరముల అక్షర సమామ్నాయమునకు అభిమానదేవతయైన మాలినీ స్వరూపురాలు

6. ఏడు సంవత్సరముల వయస్సుగల కన్యా స్వరూపురాలు

456. **హంసినీ**

హంసినీ = హంసలు కలది

1. యతీశ్వరులలో శ్రేష్ఠులగు హంసలు కలది 2. అజపారూపమగు హంస కలది

457. **మాతా**

మాతా = తల్లి

1. సకలమును సృష్టించునది కాన మాత 2. అక్షర స్వరూపురాలు

3. చైతన్యమునకు పరిమాణమును కలుగజేసినది

4. దశమీ తిథి నిత్యామంత్ర స్వరూపురాలు

5. కాయావరోహణ క్షేత్రాధి దేవత 6. లక్ష్మీబీజ స్వరూపురాలు

458. **మలయాచల వాసినీ**

మలయాచల వాసినీ = మలయపర్వతమునందు నివసించునది

459. **సుముఖీ**

సుముఖీ = ప్రకాశించుచున్న ముఖము కలది

1. ప్రకాశించుచున్న ముఖము కలది
2. షోడశీమంత్రాంగదేవతయగు సుముఖీదేవీ స్వరూపురాలు

460. **నలినీ**

నలినీ = కమలరూపములైన కరచరణాదులు కలది

1. నలినరూపములైన కరచరణాదులు కలది 2. గంగా స్వరూపురాలు
3. తనలో ఐక్యమునందిన నలుడను రాజు కలది

461. **సుభ్రూః**

సుభ్రూః = చక్కని కనుబొమలు కలది

462. **శోభనా**

శోభనా = సౌందర్యముచే ప్రకాశించునది

1. శోభ కలది (సౌందర్యముచే ప్రకాశించుటకు శోభ అనిపేరు)

463. **సురనాయికా**

సురనాయికా = దేవతలకు ప్రభువురాలు

1. దేవతలకు కూడా ప్రభువురాలు

464. **కాలకంఠీ**

కాలకంఠీ = కాలకంఠుని (శివుని) భార్య

1. నల్లని కంఠముగల శివుని భార్య
2. కాలంజర క్షేత్ర అధిష్ఠాన దేవతా స్వరూపురాలు
3. అవ్యక్త మధురమగు కంఠము కలది
4. దారుకాసుర వధకై శివునిచే సృష్టించబడిన కాలకంఠి రూపురాలు

465. **కాంతిమతీ**

కాంతిమతీ = కాంతి కలది

466. **క్షోభిణీ**

క్షోభిణీ = సృష్టిచేయుటకై భగవంతునియందు క్షోభను కలిగించునది

1. సృష్టికై భగవత్తత్త్వమందు క్షోభను (చలనమును) కలిగించునది
2. తన మనోక్షోభమువలన అనేక కోట్ల దేవీరూపములను సృజించినది

467. **సూక్ష్మరూపిణీ**

సూక్ష్మరూపిణీ = తెలియశక్యముకాని రూపము కలది

1. తెలియశక్యముకాని స్వరూపము కలది
2. సూక్ష్మ హోమ స్వరూపురాలు 3. సూక్ష్మ రూపము కలది

468. **వజ్రేశ్వరీ**
వజ్రేశ్వరీ = ఆరవ తిథి నిత్యా స్వరూపురాలు
1. ఆరవ తిథి నిత్యా స్వరూపురాలు
2. జాలంధర పీఠాధిష్ఠాన దేవత 3. వజ్రానదికి ప్రభువురాలు

469. **వామదేవీ**
వామదేవీ = వామదేవుని భార్య
1. అందరిచే నమస్కరింపదగిన దేవుని భార్య
2. సదాశివ వ్యూహములోని ఒకని భార్య 3. కర్మఫలముల నిచ్చు దేవి
4. ఎడమభాగమందు ప్రకాశించు అర్ధనారీశ్వరుని భార్య
5. సౌందర్యముగల దేవి 6. వామాచారులకు సుఖమునిచ్చు దేవి

470. **వయోవస్థా వివర్జితా**
వయోవస్థా వివర్జితా = బాలాద్యవస్థలు లేనిది

471. **సిద్ధేశ్వరీ**
సిద్ధేశ్వరీ = సిద్ధులకు ప్రభువురాలు

472. **సిద్ధవిద్యా**
సిద్ధవిద్యా = సిద్ధమైన విద్యా స్వరూపురాలు
1. ఎల్లప్పుడూ సిద్ధమైన విద్యా స్వరూపురాలు

473. **సిద్ధమాతా**
సిద్ధమాతా = మంత్రసిద్ధి కలవారిని తల్లివలె రక్షించునది
1. సిద్ధులను రక్షించునది

474. **యశస్వినీ**
యశస్వినీ = కీర్తి కలది

475. **విశుద్ధిచక్ర నిలయా**
విశుద్ధిచక్ర నిలయా = విశుద్ధి చక్రమందున్నది
1. కంఠమందున్న విశుద్ధిచక్ర కర్ణికయే నివాసముగా కలది

476. **ఆరక్తవర్ణా**
ఆరక్తవర్ణా = కొంచెము ఎఱుపు రంగు కలది

477. **త్రిలోచనా**
త్రిలోచనా = మూడు నేత్రములు కలది

478. **ఖట్వాంగాది ప్రహరణా**
ఖట్వాంగాది ప్రహరణా = ఖట్వాంగము (మంచపు కోదు) మొదలగు ఆయుధములు కలది

479. **వదనైకసమన్వితా**
ఏక = ఒక్క, వదన = ముఖముతో, సమన్వితా = కూడినది

480. **పాయసాన్న ప్రియా**
పాయసాన్న = పరమాన్నము, ప్రియా = ఇష్టముగా కలది

481. **త్వక్స్థా**
త్వక్స్థా = చర్మధాతువునందు ఉండునది

482. **పశులోక భయంకరీ**
పశులోక = అద్వైత జ్ఞానములేని పశువులగు మనుష్యులకు, భయంకరీ = భయమును కలిగించునది

483. **అమృతాది మహాశక్తి సంవృతా**
అమృతాది = అమృతము మున్నగు, మహాశక్తి = గొప్ప శక్తులతో, సంవృతా = కూడినది

1. అమృతము మొదలగు పదునారుగురు శక్తులు చుట్టును కలది

484. **డాకినీశ్వరీ**
డాకినీశ్వరీ = డాకినియను పేరుగల ప్రభువురాలు

485. **అనాహతాబ్జ నిలయా**
అనాహత = అనాహతమను పేరుగల, అబ్జ = హృదయమందలి పద్మము, నిలయా = నివాసముగా కలది

1. అనాహత చక్రమందలి కర్ణికయందు ఉన్నది

486. **శ్యామాభా**
శ్యామాభా = శ్యామల వర్ణము కలది

1. 16 వత్సరముల వయస్సుకల కన్యకకు శ్యామ అని పేరు. ఆమెతో సమానమైనది
2. శ్యామల వర్ణము కలది

487. **వదనద్వయా**
వదనద్వయా = రెండు ముఖములు కలది

488. **దంష్ట్రోజ్జ్వలా**
దంష్ట్రోజ్జ్వలా = దంతములతో ప్రకాశించునది

1. పెద్ద కోరలతో ప్రకాశించునది

489. **అక్షమాలాదిధరా**

అక్షమాలాది = జపమాల మున్నగు వానిని, ధరా = ధరించినది

1. జపమాల మున్నగు వానిని ధరించినది

2. చక్రము మున్నగు వానిని ధరించినది

490. **రుధిర సంస్థితా**

రుధిర = రక్తధాతువునందు, సంస్థితా = ఉన్నది

491. **కాళరాత్ర్యాది శక్త్యౌఘవృతా**

రాళరాత్ర్యాది = కాళరాత్రి మొదలగు, శక్త్యౌఘ = శక్తుల సముదాయముచే, వృతా = చుట్టుకొనబడినది

492. **స్నిగ్ధౌదనప్రియా**

స్నిగ్ధౌదనప్రియా = నేతితో కలిపిన అన్నమందు ఇష్టము కలది

493. **మహావీరేంద్రవరదా**

మహా = గొప్పవారగు, వీరేంద్ర = స్తోత్రపాఠకులకు, వరదా = వరముల నిచ్చునది

1. అనేక విధములుగా స్తుతించువారికి వరముల నిచ్చునది

2. బ్రహ్మాత్మ సాక్షాత్కారము కలవారికి వరములిచ్చునది

3. మూడవస్థలందును తురీయానుసంధానముచేయువారికి వరముల నిచ్చునది

4. ప్రహ్లాదునకును, దేవేంద్రునకును వరములిచ్చినది

494. **రాకిన్యంబా స్వరూపిణీ**

రాకిన్యంబా స్వరూపిణీ = రాకిణీదేవి స్వరూపముగా కలది

495. **మణిపూరాబ్జనిలయా**

మణిపూరాబ్జనిలయా = మణిపురమను పేరుగల నాభికమలము నివాసముగా కలది

496. **వదనత్రయ సంయుతా**

వదనత్రయ = మూడు ముఖములతో, సంయుతా = కూడినది

497. **వజ్రాదికాయుధోపేతా**

వజ్రాదిక = వజ్రము మొదలైన. ఆయుధ = ఆయుధములతో, ఉపేతా = కూడియున్నది

498. **డామర్యాదిభిరావృతా**

డామర్యాదిభిరావృతా = డామరి మున్నగు శక్తులచే నావరింపబడినది

499. **రక్తవర్ణా**

రక్తవర్ణా = ఎఱ్ఱని రంగు కలది

500. **మాంసనిష్ఠా**

మాంసనిష్ఠా = మాంస ధాతువునందు ఉండునది

501. **గుడాన్నప్రీతమానసా**
గుడాన్న = బెల్లముతో కలిపిన అన్నముచేత, ప్రీత = సంతోషించు, మానసా = మనస్సు కలది

502. **సమస్త భక్త సుఖదా**
సమస్త భక్త = అందరు భక్తులకు, సుఖదా = సుఖము లిచ్చునది

503. **లాకిన్యంబా స్వరూపిణీ**
లాకిన్యంబా స్వరూపిణీ = లాకినీదేవి స్వరూపము కలది

504. **స్వాధిస్థానాంబుజ గతా**
స్వాధిస్థాన = స్వాధిస్థానమను పేరుగల, అంబుజ = పద్మమందు, గతా = ఉన్నది

505. **చతుర్వక్త్ర మనోహరా**
చతుర్వక్త్ర మనోహరా = నాలుగు ముఖములచే అందముగా ఉన్నది

506. **శూలాద్యాయుధసంపన్నా**
శూలాది = త్రిశూలము మొదలగు, ఆయుధ = ఆయుధములతో, సంపన్నా = కూడినది

507. **పీతవర్ణా**
పీతవర్ణా = పచ్చని రంగు కలది

508. **అతిగర్వితా**
అతిగర్వితా = మిక్కిలి గర్వము కలది

509. **మేదోనిష్ఠా**
మేదోనిష్ఠా = మేదస్సు అను ధాతువునందు ఉండునది

510. **మధుప్రీతా**
మధుప్రీతా = మద్యముచే (తేనెచే) సంతోషించునది

511. **బన్ధిన్యాది సమన్వితా**
బన్ధిన్యాది సమన్వితా = బంధిని మొదలగు యోగినులతో కూడినది

512. **దధ్యాన్నాసక్త హృదయా**
దధ్యాన్నాసక్త హృదయా = పెరుగుతో కలిపిన అన్నమందు ఆసక్తి కలది
1. దధ్యోదనమందు ఆసక్తమగు హృదయము కలది

513. **కాకినీరూపధారిణీ**
కాకినీ = కాకినీ దేవియొక్క, రూప = రూపమును, ధారిణీ = ధరించినది

514. **మూలాధారాంబుజారూఢా**
మూలాధార = మూలాధారమందున్న, అంబుజ = పద్మమును, ఆరూఢా = అధిష్ఠించినది

515. **పంచవక్త్రా**

పంచవక్త్రా = అయిదు ముఖములు కలది

516. **అస్థి సంస్థితా**

అస్థి సంస్థితా = ఎముకలయందు ఉన్నది

517. **అంకుశాది ప్రహరణా**

అంకుశాది ప్రహరణా = అంకుశము మొదలయిన ఆయుధములు కలది

518. **వరదాది నిషేవితా**

వరదాది నిషేవితా = వరద మొదలయిన శక్తులచే సేవింపబడునది

519. **ముద్గౌదనాసక్త చిత్తా**

ముద్గౌదనాసక్త చిత్తా = పులగమునందు ఆసక్తిగల మనసు కలది

520. **సాకిన్యంబా స్వరూపిణీ**

సాకిన్యంబా స్వరూపిణీ = సాకినీదేవి స్వరూపము కలది

521. **ఆజ్ఞాచక్రాబ్జ నిలయా**

ఆజ్ఞా చక్ర = ఆజ్ఞా చక్రమనెడు, అబ్జ = పద్మము, నిలయా = నివాసముగా కలది

522. **శుక్లవర్ణా**

శుక్లవర్ణా = తెల్లని రంగు కలది

523. **షడాననా**

షడాననా = ఆరు ముఖములు కలది

524. **మజ్జాసంస్థా**

మజ్జాసంస్థా = మజ్జయందున్నది

1. మజ్జధాతువునందు అంతట అభిమాన దేవతగా నున్నది

525. **హంసవతీ ముఖ్య శక్తి సమన్వితా**

హంసవతీ ముఖ్య శక్తి సమన్వితా = హంసవతీ శక్తి మొదటగల క్షమావతీ శక్తితో కూడినది

1. హంసవతీ శక్తి క్షమావతీ శక్తులతో కూడినది

526. **హరిద్రాన్నైకరసికా**

హరిద్రాన్నైక రసికా = పులిహోరయందు ముఖ్యముగా ప్రీతి కలది

527. **హాకినీ రూపధారిణీ**

హాకినీ రూపధారిణీ = హాకినీదేవి స్వరూపమును ధరించినది

528. **సహస్రదళ పద్మస్థా**

సహస్రదళ పద్మస్థా = వెయ్యి రేకులుగల బ్రహ్మరంధ్రమందలి సహస్రార పద్మమందు

ఉన్నది

1. బ్రహ్మరంధ్రమందలి సహస్రార పద్మమందు ఉన్నది

529. **సర్వవర్ణోపశోభితా**

సర్వవర్ణోపశోభితా = అన్ని రంగులతో ప్రకాశించుచున్నది

1. అన్ని రంగులతో ప్రకాశించుచున్నది

2. ఏబదివర్ణ (అక్షర) శక్తులతో చుట్టుకొనబడినది

530. **సర్వాయుధ ధరా**

సర్వాయుధ ధరా = అన్ని ఆయుధములను ధరించునది

531. **శుక్లసంస్థితా**

శుక్లసంస్థితా = శుక్ల ధాతువునందు ఉన్నది

1. వీర్య ధాతువునందున్నది    2. రమణకాల ధ్యానమందున్నది

532. **సర్వతోముఖీ**

సర్వతోముఖీ = అన్నివైపులకు ముఖములు కలది

533. **సర్వౌదన ప్రీతచిత్తా**

సర్వౌదన = అన్నివిధములగు అన్నములచేతను, ప్రీత = సంతోషించు, చిత్తా = మనస్సు కలది

534. **యాకిన్యంబా స్వరూపిణీ**

యాకిన్యంబా = యాకినీదేవియొక్క, స్వరూపిణీ = స్వరూపము కలది

535. **స్వాహా**

స్వాహా = స్వాహా స్వరూపురాలు

1. దేవతలనుద్దేశించి ద్రవ్య త్యాగ రూపార్థ స్వరూపురాలు

2. స్వర్గము కొరకయిన ఆహుతి స్వరూపురాలు  3. ఆత్మగతి స్వరూపురాలు

4. తననుగూర్చి చెప్పుటయే స్వరూపముగా కలది  5. స్వీయ వాగ్రూపురాలు

6. చక్కగ పలుకుట రూపముగా కలది  7. తనవారిని చక్కగా తెలిసికొనుచున్నది

8. దీనితో చక్కగా హోమము చేయబడుచ్నుది

9. మాహేశ్వరీ పీఠాధిష్ఠాన దేవత   10. వహ్నిమూర్తియగు శంకరుని భార్య

11. చతుర్ముఖ బ్రహ్మ తనవాడని చక్కగ తెలిసికొనుచున్నది

536. **స్వధా**

స్వధా = స్వధా స్వరూపురాలు

1, ఈ శబ్దముచే అగ్నియందు హోమద్రవ్యము చక్కగ నుంచబడుచున్నది

2. చక్కగ విష్ణువును పోషించుచున్నది

537. **అమతిః**
అమతిః = అవిద్యా స్వరూపురాలు
1. స్వల్పమగు వృత్తి జ్ఞానమే స్వరూపముగా కలది
2. ఆత్మజ్ఞాన స్వరూపురాలు (రూపశూన్యురాలు)
3. అబుద్ధిపూర్వక సృష్టి స్వరూపురాలు (పరమాత్మయందలి ఇచ్ఛాస్వరూపురాలు)

538. **మేధా**
మేధా = ధారణాశక్తిగల బుద్ధి స్వరూపురాలు
1. ధారణాశక్తిగల బుద్ధి స్వరూపురాలు 2. కాశ్మీరదేశమందలి దేవీ స్వరూపురాలు

539. **శ్రుతిః**
శ్రుతిః = వేదస్వరూపురాలు
1. వేద స్వరూపురాలు 2. శ్రవణాత్మక జ్ఞాన స్వరూపురాలు

540. **స్మృతిః**
స్మృతిః = స్మృతుల స్వరూపురాలు
1. మన్వాది స్మృతి స్వరూపురాలు 2. స్మరణజ్ఞాన స్వరూపురాలు

541. **అనుత్తమా**
అనుత్తమా = అన్నిటికంటె ఉత్తమమైనది
1. అన్నిటికంటే ఉత్తమమైనది 2. సహజమైన ఐశ్వర్యము కలది
3. స్వతంత్ర బుద్ధి కలది

542. **పుణ్యకీర్తిః**
పుణ్యకీర్తిః = పుణ్యమును కలిగించు కీర్తి కలది

543. **పుణ్యలభ్యా**
పుణ్యలభ్యా = పూర్వపుణ్యములచే పొందదగినది

544. **పుణ్యశ్రవణ కీర్తనా**
పుణ్యశ్రవణ కీర్తనా = పుణ్యస్వరూపమైన చరిత్ర శ్రవణము, కీర్తనము కలది

545. **పులోమజార్చితా**
పులోమజార్చితా = శచీదేవిచే పూజింపబడినది

546. **బంధమోచనీ**
బంధమోచనీ = అజ్ఞానబంధమును విడిపించునది
1. అజ్ఞానబంధమునుండి విడిపించునది
2. కారాగార బంధమునుండి విడిపించునది

547. **బంధురాలకా**

బంధురాలకా = ఎత్తుపల్లములుగానున్న జుట్టు కలది

548. **విమర్శ రూపిణీ**

విమర్శ రూపిణీ = పరమాత్మయొక్క స్వతస్సిద్ధమైన స్ఫురణ స్వరూపురాలు

1. పరమాత్మయొక్క స్వాభావికమైన స్ఫురణరూపము కలది

2. వాచక శబ్ద స్వరూపము కలది 3. వాచ్యార్థ స్వరూపము కలది

549. **విద్యా**

విద్యా = జ్ఞాన స్వరూపురాలు

1. జ్ఞాన స్వరూపురాలు 2. అంతఃకరణమందలి జ్ఞానక్రియాత్మక కళా స్వరూపురాలు

550. **వియదాది జగత్ప్రసూః**

వియదాది జగత్ప్రసూః = ఆకాశము మొదలుకొనియున్న జగత్తంతను కలిగించునది

551. **సర్వవ్యాధి ప్రశమనీ**

సర్వ = అన్ని, వ్యాధి = రోగములను, ప్రశమనీ = పోగొట్టునది

552. **సర్వమృత్యునివారిణీ**

సర్వ = అన్ని, మృత్యు = మృత్యువులను, నివారిణీ = పోగొట్టునది

553. **అగ్రగణ్యా**

అగ్రగణ్యా = ముందుగ లెక్కింపదగినది

1. జగత్తుకంటె ముందున్నదియు, గణమును (ఆకాశాది తత్త్వ సమదాయము) పొందినదియునగు రూపము కలది 2 అన్నిటికంటె ముందుగ లెక్కింపదగినది

554. **అచింత్యరూపా**

అచింత్యరూపా = ఊహింపశక్యముకాని రూపము కలది

555. **కలికల్మషనాశినీ**

కలికల్మషనాశినీ = కలియుగమందలి దోషములను పోగొట్టునది

556. **కాత్యాయనీ**

కాత్యాయనీ = కతుడను మహర్షి కూతురు

1. కతుడను మహర్షి కూతురు 2. ఓడ్యాణ పీఠ అభిమాన దేవత

3. బ్రహ్మాదులను ధరించినది 4. బ్రహ్మాదులందు నివసించియున్నది

557. **కాలహంత్రీ**

కాలహంత్రీ = మృత్యువును నశింపచేయునది

558. **కమలాక్ష నిషేవితా**

కమలాక్ష = విష్ణువుచే, నిషేవితా = ఉపాసింపబడినది

559. **తాంబూలపూరిత ముఖీ**

తాంబూలపూరిత ముఖీ= తాంబూలముతో నిండిన ముఖము కలది

560. **దాడిమీ కుసుమ ప్రభా**

దాడిమీ కుసుమ = దానిమ్మపువ్వువలె ఎఱ్ఱనైన, ప్రభా = కాంతి కలది

561. **మృగాక్షీ**

మృగాక్షీ = లేడికన్నులవంటి కన్నులు కలది

562. **మోహినీ**

మోహినీ = లోకములనన్నిటిని మోహింప చేయునది

1. జగత్తంతను మోహింప చేయునది
2. మోహినీ అవతార స్వరూపమును పొందినది

563. **ముఖ్యా**

ముఖ్యా = సృష్టిలో అన్నిటికంటె మొదట పుట్టినది

564. **మృడానీ**

మృడానీ = మృడుని (శంకరుడు) భార్య

565. **మిత్రరూపిణీ**

మిత్రరూపిణీ = సూర్యుల రూపమువంటి రూపము కలది

1. సూర్యుల రూపమువంటి రూపము కలది 2. స్నేహితుల రూపము కలది

566. **నిత్యతృప్తా**

నిత్యతృప్తా = ఎల్లప్పుడు తృప్తి కలది

1. ఎల్లప్పుడు తృప్తి కలది 2. నిత్యానందముచే తృప్తి పొందినది

567. **భక్తనిధిః**

భక్తనిధిః = తన భక్తులకు గని వంటిది

568. **నియంత్రీ**

నియంత్రీ = అన్ని జగములను నియమించునది

569. **నిఖిలేశ్వరీ**

నిఖిలేశ్వరీ = సమస్త ప్రపంచమునకు ప్రభువురాలు

570. **మైత్ర్యాది వాసనా లభ్యా**

మైత్ర్యాది వాసనా లభ్యా = మైత్రి మొదలగు వాసనలచే పొందదగినది

571. **మహాప్రళయసాక్షిణీ**

మహాప్రళయసాక్షిణీ = మహాప్రళయమందు సాక్షీభూతురాలై యుండునది

572. **పరాశక్తిః**

పరాశక్తిః = ఉత్కృష్టమగు శక్తి స్వరూపురాలు

1. శరీరమందలి పదియవ ధాతు స్వరూపురాలు
2. సర్వత్రగల శక్తి సామాన్య స్వరూపురాలు
3. పరామంత్రముయొక్క శక్తి స్వరూపురాలు

573. **పరానిష్ఠా**

పరానిష్ఠా = ఉత్కృష్టమగు జ్ఞాన స్వరూపురాలు

574. **ప్రజ్ఞానఘన రూపిణీ**

ప్రజ్ఞానఘన రూపిణీ = నిత్య జ్ఞానముచే లోపల బయట దట్టమగు రూపము కలది

575. **మాధ్వీపానాలసా**

మాధ్వీపానాలసా = ద్రాక్షాసవమును త్రాగుటచే పారవశ్యముతో నున్నది

576. **మత్తా**

మత్తా = మదించినది

1. మదించినది వలెయున్నది 2. పరాహంతా స్వరూపురాలు

577. **మాతృకావర్ణరూపిణీ**

మాతృకావర్ణరూపిణీ = అక్షరములకుగల వర్ణములన్నియు స్వరూపముగా కలది

1. అక్షరములకు కల వర్ణము (రంగు) లన్నియు స్వరూపముగా కలది
2. ఏబది అక్షరములే స్వరూపముగా కలది 3. అక్షమాలా స్వరూపురాలు
4. మాతృకావర్ణములచే చెప్పబడుచున్నది
5. మాతృకావర్ణములను కలిగింప జేసినది
6. కైలాస ప్రస్తారమగు శ్రీచక్రాత్మక స్వరూపురాలు

578. **మహాకైలాస నిలయా**

మహా = గొప్పదగు, కైలాస = కైలాస పర్వతము, నిలయా = నివాసముగా కలది

1. మహా కైలాసలోకము నివాసముగా కలది
2. కైలాస ప్రస్తారమే నివాసముగా కలది 3. సహస్రారమే నివాసముగా కలది

579. **మృణాల మృదు దోర్లతా**

మృణాల = తామరతూడులోని దారమువలె, మృదు = మృదువైన, దోర్లతా = బాహువులు కలది

580. **మహనీయా**

మహనీయా = గొప్పది

581. **దయామూర్తిః**

దయామూర్తిః = దయయే స్వరూపముగా కలది

582. **మహాసామ్రాజ్యశాలినీ**

మహాసామ్రాజ్యశాలినీ = సకలలోకాధిపత్యముతో నొప్పుచున్నది

583. **ఆత్మవిద్యా**

ఆత్మవిద్యా = ఆత్మజ్ఞాన స్వరూపురాలు

1. ఆత్మజ్ఞాన స్వరూపురాలు
2. ఆత్మ అష్టాక్షర మంత్ర స్వరూపురాలు (హంసః శివ స్సోహం హంసః)

584. **మహావిద్యా**

మహావిద్యా = గొప్ప జ్ఞానస్వరూపురాలు

1. గొప్ప జ్ఞానస్వరూపురాలు
2. వనదుర్గా మంత్ర స్వరూపురాలు

585. **శ్రీవిద్యా**

శ్రీవిద్యా = పంచదశీ మంత్ర స్వరూపురాలు

586. **కామసేవితా**

కామసేవితా = మన్మధునిచే ఉపాసింపబడినది

587. **శ్రీ షోడశాక్షరీ విద్యా**

శ్రీ షోడశాక్షరీ విద్యా = పూజ్యమగు షోడాశాక్షరీ విద్యా స్వరూపురాలు

1. పూజ్యమగు పదహారక్షరములుకల విద్యా స్వరూపురాలు
2. శ్రీ బీజము పదునారవదిగాకల విద్యా స్వరూపురాలు

588. **త్రికూటా**

త్రికూటా = మూడు కూటములు కలది

1. బ్రహ్మాదుల సముదాయము కలది
2. త్రిత్వ సంఖ్య కలవాని సముదాయము కలది

(అవస్థాత్రయము, పీఠత్రయము, లోకత్రయము, గుణత్రయములు)

3. వాగ్భవాదులయిన మూడు కూటములు కలది (వాగ్భవకూటము, కామరాజ కూటము, శక్తికూటము)

589. **కామకోటికా**

కామకోటికా = పరమశివుడు కొంత శరీరమందు కలది (అర్థ నారీశ్వరీ)

590. **కటాక్ష కింకరీభూత కమలాకోటి సేవితా**

కటాక్ష = క్రీగంటి చూపులకు, కింకరీ భూత = సేవకురాండ్రుగానయిన, కమలాకోటి = కోట్లకొలది లక్ష్మీదేవులచే, సేవితా = సేవింపబడుచున్నది

591. **శిరఃస్థితా**

శిరఃస్థితా = బ్రహ్మరంధ్రమందున్నది

592. **చంద్రనిభా**
చంద్రనిభా = చంద్రునితో సమానమైనది

593. **ఫాలస్థా**
ఫాలస్థా = ఫాలమందు బిందురూపముగ నున్నది

594. **ఇంద్రధనుఃప్రభా**
ఇంద్రధనుఃప్రభా = ఇంద్రధనుస్సు కాంతి కలది (అనేక వర్ణములు కలది)

595. **హృదయస్థా**
హృదయస్థా = హృదయమందున్నది
1. హృదయమందు ధ్యేయస్వరూపమున ఉన్నది 2. పరా బీజమందున్నది
3. హృదయోపనిషత్తునందు అంతర్యామిగా ఉన్నది
4. హృదయోపనిషత్తుచే చెప్పబడుచున్నది
5. హృదయమందు జగద్రూపమున ఉన్నది

596. **రవిప్రఖ్యా**
రవిప్రఖ్యా = సూర్యునితో సమానమైనది (సూర్య స్వరూపురాలు)
1. హృదయమందలి సూర్యమండలమేయైన ద్వితీయకూట స్వరూపురాలు
2. సూర్యునికాంతితో సమానమగు కాంతి కలది

597. **త్రికోణాంతర దీపికా**
త్రికోణాంతర దీపికా = త్రికోణమధ్యమునందు దీపమువలె ఉన్నది
1. మూలాధార పద్మకర్ణికలోని త్రికోణమందు దీపమువలె ఉన్నది

598. **దాక్షాయణీ**
దాక్షాయణీ = దక్షుని కన్యక
1. దక్షుని కుమార్తె 2. అశ్విన్యాది నక్షత్ర స్వరూపురాలు
3. దాక్షాయణ యజ్ఞ స్వరూపురాలు

599. **దైత్యహంత్రీ**
దైత్యహంత్రీ = భండుడు మున్నగు రాక్షసులను సంహరించినది

600. **దక్షయజ్ఞ వినాశినీ**
దక్షయజ్ఞ వినాశినీ = దక్షప్రజాపతి యజ్ఞమును నశింపచేసినది

601. **దరాందోలిత దీర్ఘాక్షీ**
దర = కొంచెము, ఆందోలిత = చంచలమగు, దీర్ఘాక్షీ = పెద్ద కన్నుల కలది
1. కొంచెముగా కదలుచున్న పెద్ద కన్నులు కలది
2. భయమును నశింపచేయు పెద్ద కన్నులు కలది

602. **దరహాసోజ్జ్వలన్ముఖీ**
దరహాస = చిఱునవ్వుతో, ఉజ్జ్వలత్ = ప్రకాశించు, ముఖీ = ముఖము కలది

603. **గురుమూర్తిః**
గురుమూర్తిః = గురువే శరీరముగా కలది

604. **గుణనిధిః**
గుణనిధిః = గుణములకు గనియైనది
1. గుణములకు గనియైనది 2. సత్త్వాది గుణములకు గని
3. నవ వ్యూహాత్మక గుణస్వరూపురాలు (కాల, కుల, నామ, జ్ఞాన, చిత్త, నాద, బిందు, కల్ప, జీవ-9వ్యూహములు)
4. వటీరిక అను పెద్దత్రాడును ధరించినది(ప్రళయకాలమందు నౌకకు కట్టిన త్రాడు)

605. **గోమాతా**
గోమాతా = ఆవులకు తల్లియగు సురభి స్వరూపురాలు

606. **గుహజన్మభూః**
గుహజన్మభూః = గుహునకు తల్లి
1. గుహుని (జీవుని) తల్లి 2. జీవులు పుట్టు చోటు

607. **దేవేశీ**
దేవేశీ = దేవతలకు ప్రభువురాలు

608. **దండనీతిస్థా**
దండనీతిస్థా = అర్థశాస్త్రమందు ఆజ్ఞారూపమున ఉన్నది

609. **దహరాకాశరూపిణీ**
దహరాకాశరూపిణీ = హృదయమందున్న అల్ప ఆకాశ స్వరూపురాలు

610. **ప్రతిపన్ముఖ్యరాకాంతతిథి మండలపూజితా**
ప్రతిపన్ముఖ్యరాకాంత = పాడ్యమి మొదలు పున్నమివరకు గల, తిథిమండల = పదునైదు తిథులందును, పూజితా = పూజింపబడుచున్నది
1. పాడ్యమి మొదలు పూర్ణిమ వరకుగల తిథి సముదాయమందు పూజింపబడినది
2. కామేశ్వరి మొదలు చిత్ర వరకుగల తిథి దేవతల సముదాయముచే పూజింపబడినది
3. పాడ్యమి మొదలు పౌర్ణమి వరకుగల తిథి దేవతల సముదాయముచే పూజింపబడినది (తిథి దేవతలు – అగ్ని, అశ్వినీదేవతలు, ఉమ, గణపతి, నాగము, కుమారస్వామి, సూర్యుడు, మాతృకలు, దుర్గ, దిక్కులు, కుబేరుడు, విష్ణువు, యముడు, శంకరుడు, చంద్రుడు)

611. **కలాత్మికా**

కలాత్మికా = సకల కళా స్వరూపురాలు

612. **కలానాథా**

కలానాథా = అన్ని కళలకు ప్రభువురాలు

613. **కావ్యాలాప వినోదినీ**

కావ్యాలాప వినోదినీ = కావ్యములు చెప్పుటచే సంతోషించునది

614. **సచామర రమావాణీ సవ్య దక్షిణ సేవితా**

సచామర = వింజామరలను ధరించినవారగు, రమా వాణీ సవ్య దక్షిణ = లక్ష్మీదేవి ఎడమవైపునను, సరస్వతీదేవి కుడివైపునను ఉండి, సేవితా = వీచుచున్నారు.

615. **ఆదిశక్తిః**

ఆదిశక్తిః = అన్నిటికంటె మొదటనున్న శక్తి స్వరూపురాలు

616. **అమేయా**

అమేయా = కొలచుటకు శక్యయు కానిది

1. కొలవను అలవి కానిది
2. సర్వమేయ స్వరూపురాలు

617. **ఆత్మా**

ఆత్మా = ఆత్మ (జీవ) స్వరూపురాలు

1. జీవ స్వరూపురాలు
2. పరమాత్మ స్వరూపురాలు
3. సకల శరీర స్వరూపురాలు
4. సర్వ ప్రాణుల బుద్ధ్యాది స్వరూపురాలు

618. **పరమా**

పరమా = శ్రేష్ఠమగు రూపము కలది

1. పరమాత్మకు కూడ పరిమాణమును కల్పించినది
2. పరమశివుని ఐశ్వర్య స్వరూపురాలు
3. పరబ్రహ్మకుగల నాలుగు రూపములకంటె ఉత్కృష్టమయిన రూపురాలు

619. **పావనాకృతిః**

పావనాకృతిః = పవిత్రింపచేయు స్వరూపము కలది

620. **అనేక కోటి బ్రహ్మాండజననీ**

అనేక కోటి బ్రహ్మాండజననీ = అనేక కోట్లకొలది బ్రహ్మాండములను కలిగింపచేయునది

1. అనేక కోట్లకొలది బ్రహ్మాండములను సృజించినది
2. బ్రహ్మాండాభిమాని దేవతలను ముగ్గురిని కలిగింప చేసినది

621. **దివ్యవిగ్రహా**

దివ్యవిగ్రహా = అందమగు స్వరూపము కలది

1. అందమగు జగద్రూపముగా చక్కని విభాగము చేసినది

2. ఆకాశమందుండి యుద్ధము చేసినది 3. రమణీయమగు శరీరము కలది
4. రమణీయ ఆకాశరూప వైశాల్యము కలది

622. **క్లీంకారీ**
క్లీంకారీ = కామబీజ స్వరూపురాలు
1. కామబీజమును చేయునది 2. కామబీజ స్వరూపురాలు
3. శివకాముని స్త్రీ స్వరూపురాలు

623. **కేవలా**
కేవలా = అద్వితీయురాలు
1. ఏ ధర్మములు లేని అద్వితీయురాలు 2. సమస్తము కలది
3. కకార లకారములు లేని కామకళా స్వరూపురాలు
4. జ్ఞాన విశేష రూపురాలు 5. నిర్ణీతార్థము కలది

624. **గుహ్యా**
గుహ్యా = గుహయందున్నది

625. **కైవల్య పదదాయినీ**
కైవల్య పదదాయినీ = మోక్షపదము నిచ్చునది
1. కైవల్య పదము (నిరతిశయ బ్రహ్మత్వము) నిచ్చునది
2. కైవల్యమను సాలోక్యాది స్థానచతుష్టయమును ఇచ్చునది

626. **త్రిపురా**
త్రిపురా = మూడు పురములు కలది
1. మూర్తిత్రయముకంటె ముందున్నది
2. అనేకములగు వర్గ త్రయములుగా భేదమును పొందినది. తద్రూపురాలు (మూర్తిత్రయము, వేదత్రయము, అగ్నిత్రయము, పుష్కరత్రయము, శక్తిత్రయము, స్వరత్రయము, లోకత్రయము, పురత్రయము, బ్రహ్మత్రయము, వర్ణత్రయము)

627. **త్రిజగద్వంద్యా**
త్రిజగద్వంద్యా = మూడు లోకములచేతను నమస్కరింపదగినది
1. త్రిజగత్తులచే నమస్కరింపదగినది 2. జగద్వంద్యులు ముగ్గురు కలది

628. **త్రిమూర్తిః**
త్రిమూర్తిః = మూడు మూర్తులు కలది
1. మూడు సంవత్సరముల వయస్సుకల కన్యక
2. సత్త్వాది గుణత్రయ స్వరూపురాలు
3. రక్త శుక్ల మిశ్ర వర్ణములుగల స్వరూపము కలది

4. బ్రహ్మాదులు, వామాదులు, ఇచ్ఛాదులునగు త్రయములు స్వరూపముగా కలది

629. **త్రిదశేశ్వరీ**

త్రిదశేశ్వరీ = దేవతలకు ప్రభువురాలు

1. దేవతలకు ప్రభువురాలు 2. మూడవస్థలకు ప్రభువురాలు
3. విశ్వేదేవులకు ప్రభువురాలు 4. 33 గణములకు ప్రభువురాలు

630. **త్ర్యక్షరీ**

త్ర్యక్షరీ = మూడక్షరముల సముదాయమే స్వరూపముగా కలది

1. వాగ్భవాద్యక్షర త్రయ స్వరూపురాలు 2. శుద్ధ విద్యా స్వరూపురాలు
3. కుమారీమంత్ర స్వరూపురాలు 4. హృదయ రూపురాలు
5. త్రివిధ నామాక్షర స్వరూపురాలు 6. సత్య రూపురాలు

631. **దివ్యగంధాఢ్యా**

దివ్యగంధాఢ్యా = దేవతా సంబంధముచే పరిపూర్ణురాలు

1. చైతన్యపదార్థరూపులగు దేవతలతో నిండియున్నది
2. దివ్య గంధములతో ఒప్పుచున్నది
3. తన అనుగ్రహముచే భక్తులను యోగశాస్త్రములోని దివ్యగంధాది సంపన్నులనుగా చేయునది

632. **సిందూర తిలకాంచితా**

సిందూర తిలకాంచితా = సిందూరపు బొట్టుతో నొప్పుచున్నది

1. ఎఱ్ఱని చూర్ణముతో పెట్టిన బొట్టుతో కూడినది 2. ఏనుగువలె నడచునది
3. గోరోచనముతో పెట్టిన బొట్టుతో కూడినది 4. స్త్రీలచే పూజింపబడునది
5. ఎఱ్ఱని చూర్ణముతోను, పుట్టుమచ్చతోను కూడినది

633. **ఉమా**

ఉమా = తపస్సు చేయవద్దని తల్లిచే నిషేధింపబడినది

1. పరమశివునకు పరిమాణమును కల్పించునది 2. శంకరుని భార్య
3. అవిసెపువ్వువంటి రంగు కలది 4. పసుపు రంగు కలది
5. తపస్సు చేయవద్దని తల్లిచే నిషేధింపబడినది 6. ప్రణవ స్వరూపురాలు
7. ఉత్తమ చిత్తవృత్తి ఇచ్ఛాశక్తి స్వరూపురాలు 8. యోగుల ఇచ్ఛాశక్తి స్వరూపురాలు
9. సింధువనమందలి దేవీ స్వరూపురాలు 10. వినాయక పీఠాధిష్ఠాన దేవత
11. ఆరు సంవత్సరముల కన్యకా స్వరూపురాలు

634. **శైలేంద్ర తనయా**

శైలేంద్ర తనయా = పర్వతరాజగు హిమవంతుని పుత్రిక

635. **గౌరీ**
గౌరీ = గౌర (తెలుపు) వర్ణము కలది
1. గౌర వర్ణము కలది 2. వరుణ భార్యా స్వరూపురాలు
3. గౌరీయను నదీ స్వరూపురాలు 4. 10 సంవత్సరముల కన్యా స్వరూపురాలు
5. కాన్యకుబ్జ పీఠాధిష్ఠాన దేవత

636. **గంధర్వ సేవితా**
గంధర్వ సేవితా = గంధర్వులచే సేవింపబడినది
1. గంధర్వులచే సేవింపబడినది 2. గుఱ్ఱములచే సేవింపబడినది
3. అశ్వారూఢ దేవతచే సేవింపబడినది 4. దివ్యగానముచే సేవింపబడినది

637. **విశ్వగర్భా**
విశ్వగర్భా = లోకములన్నియు తన గర్భమున కలది

638. **స్వర్ణగర్భా**
స్వర్ణగర్భా = సువర్ణము గర్భమందు కలది
1. సువర్ణము గర్భమందు కలది 2. మాతృకా వర్ణములకు శోభను కలిగించునది
3. సువర్ణముయొక్క గర్భమునుండి పుట్టినది
4. చక్కని వర్ణములుగల మంత్రములు గర్భమందుకలది

639. **అవరదా**
అవరదా = రాక్షసులను ఖండించునది
1. అనార్యులగు రాక్షసులను ఖండించునది 2. కాంతిగల దంతములు కలది

640. **వాగధీశ్వరీ**
వాగధీశ్వరీ = వాక్కుల కన్నిటికి అధీశ్వరురాలు

641. **ధ్యానగమ్యా**
ధ్యానగమ్యా = ధ్యానముచే పొందదగినది

642. **అపరిచ్ఛేద్యా**
అపరిచ్ఛేద్యా = దేశ కాల వస్తువుల పరిమాణము లేనిది
1. దేశ కాల వస్తువులచే పరిచ్ఛిన్నురాలు కానిది

643. **జ్ఞానదా**
జ్ఞానదా = జ్ఞానమిచ్చునది
1. మోక్షమును కలిగించు జ్ఞానమిచ్చునది
2. జీవుని బంధించు లోకజ్ఞానమును నశింపచేయునది

644. **జ్ఞాన విగ్రహా**

జ్ఞాన విగ్రహా = జ్ఞానమే శరీరమైనది

1. జ్ఞానమే శరీరముగా కలది 2. అధికమగు జ్ఞానమును కలిగించునది

645. **సర్వ వేదాంత సంవేద్యా**

సర్వ వేదాంత సంవేద్యా = ఉపనిషత్తు లన్నిటిచేతను చక్కగ తెలియదగినది

646. **సత్యానంద స్వరూపిణీ**

సత్యానంద స్వరూపిణీ = సత్యము, ఆనందము స్వరూపముగా కలది

1. సత్యము ఆనందము స్వరూపముగా కలది 2. సత్య (దృశ్య) స్వరూపురాలు

3. ప్రాణ అన్న ఆదిత్య స్వరూపురాలు 4. సత్యభామా స్వరూపురాలు

5. సత్పురుషుల విషయంలో సాధువుగా నుండునది 6. ఆనంద స్వరూపురాలు

647. **లోపాముద్రార్చితా**

లోపాముద్రార్చితా = లోపాముద్రచే ఉపాసింపబడినది

1. లోపాముద్రచే పూజింపబడినది 2. లోప అను ముద్ర కలది

3. లోపాముద్ర అను విద్యచే పూజింపబడినది

648. **లీలాక్లప్త బ్రహ్మాండ మండలా**

లీలా = అనాయాసముగ, క్లప్త = నిర్మించిన, బ్రహ్మాండ మండలా = బ్రహ్మాండములు కలది

649. **అదృశ్యా**

అదృశ్యా = ఇంద్రియ గోచరము కానిది

1. దృశ్యమగు జగత్తుకంటె విలక్షణమయినది

2. చక్షురాది ఇంద్రియ గోచరము కానిది

650. **దృశ్య రహితా**

దృశ్య రహితా = దృశ్యరూపము ( జగత్తు)గ లేనిది

1. పరమార్థ దశలో లేకుండునది 2. నిర్విషయక జ్ఞాన స్వరూపురాలు

651. **విజ్ఞాత్రీ**

విజ్ఞాత్రీ = విశేషముగా తెలిసికొనునది

652 **వేద్యవర్జితా**

వేద్యవర్జితా = తెలిసికొనదగిన వస్తువేదియు లేనిది

653. **యోగినీ**

యోగినీ = ఏకత్వభావన కలది

654. **యోగదా**

యోగదా = ఏకత్వ భావన కలిగించునది

655. **యోగ్యా**

యోగ్యా = ఏకత్వ భావనకు తగినది 3. విషయ భోగము కలది

1. జీవేశ్వరుల ఏకత్వ భావన కలది

3. జ్యోతిశ్శాస్త్రమందలి మంగళాది యోగినీ స్వరూపురాలు

4. మంత్రశాస్త్రమందలి డాకిన్యాది యోగినీ స్వరూపురాలు

656. **యోగానందా**

యెగానందా = యోగము చేతనైన ఆనందము కలది

1. శివ శక్తి సామరస్యానందము కలది 2. యోగనిద్రా స్వరూపురాలు

3. యోగానందాఖ్య నృసింహ స్వరూపురాలు

657. **యుగంధరా**

యుగంధరా = సకలలోక భారమును మోయునది

1. సకలలోక భారమును మోయునది 2. శివశక్తుల యుగమును ధరించునది

3. కృతాది యుగములను ధరించునది

658. **ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపిణీ**

ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపిణీ = ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తులు మూడును శరీరముగా కలది

1. ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తులు మూడును శరీరముగా కలది

2. ఇచ్ఛా చలన స్వరూపురాలు

659. **సర్వాధారా**

సర్వాధారా = సర్వ జగత్తులకు ఆధారమయినది

1. సర్వజగత్తులకు ఆధారమయినది 2. సర్వ జగత్తులు ఆధారముగా కలది

660. **సుప్రతిష్ఠా**

సుప్రతిష్ఠా = జగత్తునకు చక్కని అధిష్ఠానమైనది

661. **సదసద్రూపధారిణీ**

సదసద్రూపధారిణీ = చిత్ జడాత్మకమగు రెండు రూపములు ధరించినది

1. చిత్ జడాత్మకమగు రూపములు రెండును కలది

2. వ్యావహారిక సత్యమును మాయనుగూడ ప్రకాశింప చేయునది

3. సత్యత్వ బాధ్యత్వాది ధర్మ స్వరూపురాలు

4. భావాభావములు రెండింటికి ఆధారమైనది

662. **అష్టమూర్తిః**

అష్టమూర్తిః = ఎనిమిది స్వరూపములు కలది

1. లక్ష్మి మొదలగు ఎనిమిది మూర్తులు కలది
(లక్ష్మి, మేధ, ధర, పుష్టి, గౌరి, తుష్టి, ప్రభ, ధృతి – అష్టమూర్తులు)
2. జీవాత్మ మున్నగు అష్టాత్మలు స్వరూపములుగా కలది (జీవాత్మ, అంతరాత్మ, పరమాత్మ, నిర్మలాత్మ, శుద్ధాత్మ, జ్ఞానాత్మ, మహాత్మ, భూతాత్మ – అష్టాత్మలు)
3. పంచమహాభూతములు, సూర్యచంద్రులు, సోమయాజి స్వరూపముగా కలది (విష్ణు పురాణము)
4. పంచభూతములు, సూర్యచంద్రులు, స్వర్గము – ఈ ఎనిమిది స్వరూపముగా కలది–(శక్తిరహస్యములు)
5. అష్టప్రకృతులే మూర్తులుగా కలది (లింగపురాణం) (భూమి, ఉదకము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము –అష్ట ప్రకృతులు)
6. సమయాచార స్మృతిలో చెప్పిన కులాష్టకము స్వరూపములుగా కలది (గణిక, శౌండిక (కల్లు అమ్మునది), కైవర్తి (పడవ నడుపునది), రజకి (చాకిత), తంత్రకారి (గొల్లది), చర్మకారి, మాతంగి, పుంశ్చలి (అంకులాడి) – కులాష్టకం)
7. రుద్రయామకములోని లక్షణములుకల కులాష్టక స్వరూపురాలు
8. బ్రాహ్మి మున్నగు మాతృకాష్టక స్వరూపురాలు
9. వశిన్యాది వాగ్దేవతా స్వరూపురాలు

663. **అజాజేత్రీ**
అజాజేత్రీ = అవిద్య (మాయ) ను జయించునది

664. **లోకయాత్రావిధాయినీ**
లోకయాత్రావిధాయినీ = లోకముల సంరక్షణాదులను చేయునది

665. **ఏకాకినీ**
ఏకాకినీ = తనకంటె రెండవవారు లేనిది
1. అద్వితీయురాలు

666. **భూమరూపా**
భూమరూపా = బ్రహ్మ స్వరూపురాలు
1. బ్రహ్మ స్వరూపురాలు 2. బహు రూపములను పొందినది

667. **నిర్ద్వైతా**
నిర్ద్వైతా = ద్వైతభావము పోయినది (లేనిది)

668. **ద్వైతవర్జితా**
ద్వైతవర్జితా = ఎప్పుడును భేదము లేనిది

669. **అన్నదా**

అన్నదా = ప్రజలకు అన్నము నిచ్చునది

670. **వసుదా**

వసుదా = ధనము ఇచ్చునది

671. **వృద్ధా**

వృద్ధా = పెద్దది

1. అందరికంటె జ్యేష్ఠురాలు 2. తానే జగద్రూపమున వృద్ధిపొందినది
3. వృద్ధురాలు 4. స్థూలముగా జగత్తులను వృద్ధి పొందించినది

672. **బ్రహ్మాత్మైక్య స్వరూపిణీ**

బ్రహ్మాత్మైక్య స్వరూపిణీ = చైతన్యముతో జీవు లైక్యమును పొందుటయే తన నిజస్వరూపముగా కలది

1. చైతన్యముతో జీవులందరు ఐక్యమును పొందుటయే తన నిజస్వరూపముగా కలది
2. జీవేశ్వరులకు ఐక్యమును బోధించు హంస మంత్రమే స్వరూపముగా కలది

673. **బృహతీ**

బృహతీ = అన్నిటికంటె గొప్పది

1. గొప్పవాని కన్నిటికంటె గొప్పది 2. బృహతీ ఛందో రూపురాలు
3. బృహత్సామ స్వరూపురాలు 4. జ్యేష్ఠ సామ స్వరూపురాలు

674. **బ్రాహ్మణీ**

బ్రాహ్మణీ = బ్రాహ్మణ స్త్రీ స్వరూపురాలు

1. ఒక ఓషధీ విశేష స్వరూపురాలు 2. బ్రాహ్మణ స్త్రీ స్వరూపురాలు
3. సంవిద్విశేష స్వరూపురాలు 4. శివుని భార్య

675. **బ్రాహ్మీ**

బ్రాహ్మీ = జ్ఞాన స్వరూపురాలు

1. బ్రహ్మ చైతన్య స్వరూపురాలు 2. వాక్స్వరూపురాలు

676. **బ్రహ్మానందా**

బ్రహ్మానందా = బ్రహ్మానంద స్వరూపురాలు

1. బ్రహ్మమనెడు ఆనందముగల సగుణస్వరూపురాలు 2. బ్రహ్మానందము కలది

677. **బలిప్రియా**

బలిప్రియా = పూజాద్రవ్యములు ఇష్టమయినది

1. బలవంతులందు ఇష్టము కలది (అరిషడ్వర్గము జయించిన ఉపాసకులు)
2. వామనమూర్తి స్వరూపురాలు 3. పూజాద్రవ్యములు ఇష్టమైనది

678. **భాషారూపా**

భాషారూపా = సమస్త భాషలు స్వరూపముగా కలది

1. భాషలు స్వరూపముగా కలది 2. భాషలచే నిర్ణయింపబడుచున్నది

679. **బృహత్సేనా**

బృహత్సేనా = పెద్ద సేన కలది

1. హద్దులేనంత చతురంగ సేన కలది 2. బృహత్సేనుడు రాజ స్వరూపురాలు

680. **భావాభావ వివర్జితా**

భావాభావ వివర్జితా = ద్రవ్యాదులచేతను అభావములచేతను విడువబడినది

681. **సుఖారాధ్యా**

సుఖారాధ్యా = ఉపవాసాది కామ క్లేశములు లేకుండగ పూజింపదగినది

682. **శుభకరీ**

శుభకరీ = పుణ్యమునే కలిగించునది

683. **శోభనాసులభా గతిః**

శోభనాసులభా గతిః = పురుషార్థ రూపము, సుఖోపాస్యము అగు గమ్యస్థానము

1. పురుషార్థ రూపము, సుఖోపాస్యము అగు గమ్యస్థానము
2. శోభనము సులభమునగు జ్ఞాన స్వరూపురాలు.
3. పునర్జన్మ దుర్లభమగునట్లు చేయునది
4. శోభనము సులభమునగు ఉపాయభూతురాలు
5. మనుష్యాది జన్మమును సార్థకము చేయునది

684. **రాజరాజేశ్వరీ**

రాజరాజేశ్వరీ = రాజరాజుకు ప్రభువురాలు

1. బ్రహ్మ విష్ణు రుద్రులకుకూడా ప్రభువురాలు 2. కుబేరునికి ప్రభువురాలు

685. **రాజ్యదాయినీ**

రాజ్యదాయినీ = ఆధిపత్యమును ఇచ్చునది

1. స్వర్గాధిపత్యము మున్నగువానిని ఇచ్చునది (వాసుదేవవ్యూహము, ప్రద్యుమ్నవ్యూహము, అనిరుద్ధవ్యూహము, సంకర్షణవ్యూహము– విష్ణు, భాగవత పురాణాలు)

686. **రాజ్యవల్లభా**

రాజ్యవల్లభా = రాజ్యములు ఇష్టముగా కలది

1. స్వర్గాది రాజ్యములందు ఇష్టము కలది
2. ఆయా రాజ్యాధిపతులందు ఇష్టము కలది

687. **రాజత్కృపా**
రాజత్కృపా = ప్రకాశించుచున్న దయ కలది

688. **రాజపీఠ నివేశిత నిజాశ్రితా**
రాజపీఠ నివేశిత నిజాశ్రితా = ఇంద్రాదుల సింహాసనములందు తన భక్తులను ప్రవేశపెట్టినది

689. **రాజ్యలక్ష్మీః**
రాజ్యలక్ష్మీః = రాజ్యమందు అభిమానముకల లక్ష్మి

690. **కోశనాథా**
కోశనాథా = ధనాగారమునకు అధిపతిరాలు
1. దేవతల ధనాగారమునకు ప్రభువురాలు
2. అన్నమయకోశము మున్నగు పంచకోశములకు ప్రభువురాలు

691. **చతురంగ బలేశ్వరీ**
చతురంగ బలేశ్వరీ = చతురంగ బలములుగల సేనకు అధిపతిరాలు
1. చతురంగములతో కూడిన సేనకు ప్రభువురాలు
2. నాలుగు అంగములుగల సేనా వ్యూహములకు ప్రభువురాలు
3. చతుర్విధ పురుష స్వరూపురాలు
4. శక్తివ్యూహ స్వరూపురాలు (శరీరపురుషుడు, ఛందఃపురుషుడు, వేదపురుషుడు, మహాపురుషుడు – బృహదోపనిషత్తు)

692. **సామ్రాజ్యదాయినీ**
సామ్రాజ్యదాయినీ = సామ్రాజ్యము నిచ్చునది

693. **సత్యసంధా**
సత్యసంధా = సత్యమగు ప్రతిజ్ఞా మర్యాదలు కలది

694. **సాగరమేఖలా**
సాగరమేఖలా = సముద్రములే ఒడ్డాణముగా కలది (భూమి)

695. **దీక్షితా**
దీక్షితా = దీక్ష కలది
1. జ్ఞానమును పొందించునది
2. జ్ఞానమును కలిగించు దీక్షకలవాని స్వరూపమైనది

696. **దైత్యశమనీ**
దైత్యశమనీ = రాక్షసులను నశింపచేసినది

697. **సర్వలోక వశంకరీ**

సర్వలోక వశంకరీ = అన్ని లోకములను తన అధీనములో పెట్టుకొన్నది

698. **సర్వార్థ ధాత్రీ**

సార్వర్థ ధాత్రీ = చతుర్విధ పురుషార్థముల నిచ్చునది

699. **సావిత్రీ**

సావిత్రీ = లోకములన్నిటిని పుట్టించునది

1. లోకములన్నిటిని పుట్టించు పరమశివుని భార్య
2. సూర్యునకు ప్రకాశము కలిగించునది
3. వేదశబ్ద ప్రయోగముతో దేవతలచే పూజింపబడినదియు, భావశుద్ధి గలదియు నగుటచే సావిత్రి అని పేరు పొందినది 4. పుష్కరతీర్థ అధిష్ఠాన దేవత
5. సృష్టి ఉన్ముఖమయి క్రిందికి జారునపుడు తేజస్సుతో పుట్టినది

700. **సచ్చిదానంద రూపిణీ**

సచ్చిదానంద రూపిణీ = సత్తు చిత్తు ఆనందములే స్వరూపముగా కలది

701. **దేశకాలాపరిచ్ఛిన్నా**

దేశకాలాపరిచ్ఛిన్నా = దేశకాలములచే కొలవబడునది కాదు

702. **సర్వగా**

సర్వగా = అన్ని వస్తువులను పొందియున్నది

1. సకల స్థూల స్వరూపములను పొందియున్నది
2. సకల స్వరూపములందంతర్యామిగా ఉన్నది
3. సకల స్వరూపములతో అభేదమును పొందియున్నది

703. **సర్వమోహినీ**

సర్వమోహినీ = అందరను మోహపెట్టునది

1. అందరను మోహపెట్టునది 2. త్రైలోక్య మోహనచక్ర స్వరూపురాలు
3. త్రైలోక్య మోహనమంత్ర రూపురాలు

704. **సరస్వతీ**

సరస్వతీ = జ్ఞానాభిమాని దేవతా రూపురాలు

1. జ్ఞాన స్వరూపురాలు 2. ప్రాణుల జిహ్వలయందుండు వాగ్రూపురాలు
3. అందరి దృష్టుల ప్రసారము కలది
4. రెండు సం. వయస్సుకల కన్యా స్వరూపురాలు

705. **శాస్త్రమయీ**

శాస్త్రమయీ = శాస్త్రమే (వేదమే) ప్రధానముగా కలది

1. శాస్త్రముచే ప్రధానముగా బోధింపబడునది

2. శాస్త్ర వికారమయిన అవయవములు కలది

706. **గుహాంబా**

గుహాంబా = హృదయ గుహయందున్న తల్లి

1. హృదయ గుహయందున్న తల్లి 2. గుహు (కుమారస్వామి)ని తల్లి

707. **గుహ్యరూపిణీ**

గుహ్యరూపిణీ = రహస్యమగు జ్ఞాన స్వరూపము కలది

1. దహరమందలి జ్ఞాన స్వరూపురాలు 2. గుహ్యోపనిషత్ స్వరూపురాలు

708. **సర్వోపాధి వినిర్ముక్తా**

సర్వోపాధి వినిర్ముక్తా = సకల ధర్మములచే విడువబడినది

1. ఉపాధి శూన్యురాలు(సత్‌హేతువుచే పొందబడునది) 2. ధర్మ శూన్యురాలు

709. **సదాశివ పతివ్రతా**

సదాశివ పతివ్రతా = సదాశివుడను పతియే వ్రతముగా కలది

1. ఎల్లప్పుడు శివుడే పతియను నియమము కలది

2. సదాశివుని పతివ్రతయగు భార్య

710. **సంప్రదాయేశ్వరీ**

సంప్రదాయేశ్వరీ = సంప్రదాయములందు సమర్థురాలు

1. సంప్రదాయముచే తెలియదగినది

2. సంప్రదాయమను మంత్రార్థమునకు ఈశ్వరి

711. **సాధు**

సాధు = ఉచితమయినది (తగియున్నది)

712. **ఈ**

ఈ = తురీయ స్వరూపురాలు

1. తురీయ స్వరూపురాలు 2. విష్ణువునకు భగినీ స్వరూపురాలు

713. **గురుమండలరూపిణీ**

గురుమండలరూపిణీ = గురు సముదాయమే నిరూపించునదిగా కలది

714. **కులోత్తీర్ణా**

కులోత్తీర్ణా = ఇంద్రియ సముదాయమునకు గోచరించనిది

715. **భగారాధ్యా**

భగారాధ్యా = సూర్యమండలమందు ఉపాసింపదగినది.

1. సూర్యమండలమందు ఉపాసింపదగినది

2. ఏకారముచే ఆరాధింపదగినది

716. **మాయా**
మాయా = మాయా స్వరూపురాలు
1. అందరికీ స్పష్టముగా గోచరించుచున్న దానిని కనిపించకుండ చేయునది
2. విచిత్ర కార్యకర్తృత్వము 3. భగవచ్ఛక్తి

717. **మధుమతీ**
మధుమతీ = మధువు (పుష్పరసం) కలది
1. పూజాదులలో పుష్పరసం కలది 2. మధుమతీ నదీ స్వరూపురాలు
3. వైదికమగు మధుమతీ విద్యా స్వరూపురాలు
4. యోగశాస్త్రమందలి నాల్గవ ప్రజ్ఞాప్రాంత భూమికా (మధుమతి) స్వరూపురాలు

718. **మహీ**
మహీ = భూదేవి స్వరూపురాలు
1. భూమి స్వరూపురాలు 2. మహియను నదీ స్వరూపురాలు
3. ప్రకృతి స్వరూపురాలు

719. **గణాంబా**
గణాంబా = ప్రమథాది గణములకు తల్లి
1. ప్రమథాది గణములకు తల్లి 2. గణపతికి తల్లి

720. **గుహ్యకారాధ్యా**
గుహ్యకారాధ్యా = గుహ్యకులచే పూజింపబడినది
1. గుహ్యకులచే ఆరాధింపబడినది
2. అజ్ఞాతములగు (ఎవరికి తెలియని) రహస్యస్థలములందు ఆరాధింపదగినది

721. **కోమలాంగీ**
కోమలాంగీ = సుకుమార అవయవములు కలది

722. **గురుప్రియా**
గురుప్రియా = గురువులయందు ఇష్టము కలది

723. **స్వతంత్రా**
స్వతంత్రా = పరాధీనత లేనిది
1. పరాధీనము లేనిది 2. స్వతంత్రమను నిత్యా తంత్ర స్వరూపురాలు
3. ఆత్మీయములైన అన్ని తంత్రములు కలది
4. పరమశివుడు అధీనములో కలది 5. పరమశివునకు అధీనురాలు

724. **సర్వ తంత్రేశీ**
సర్వ తంత్రేశీ = 64 తంత్రములకు ప్రభువురాలు

725. **దక్షిణామూర్తి రూపిణీ**
దక్షిణామూర్తి రూపిణీ = దక్షిణామూర్తి స్వరూపము కలది

726. **సనకాది సమారాధ్యా**
సనకాది సమారాధ్యా = సనకాది మహర్షులచే ఆరాధింపబడినది

727. **శివజ్ఞాన ప్రదాయినీ**
శివజ్ఞాన ప్రదాయినీ = శివ విషయక జ్ఞానమును కలిగించునది
1. శివుని గూర్చిన జ్ఞానమును అధికముగా నిచ్చునది
2. పార్వతిని గూర్చిన జ్ఞానమును కలిగించు శంకరుడు కలది

728. **చిత్కలా**
చిత్కలా = అఖండ చైతన్యములోని అంశ మాత్రమే కలది
1. అఖండానందములో అంశమాత్రమే కలది
2. అంతఃకరణ చైతన్య స్వరూపురాలు

729. **ఆనందకలికా**
ఆనందకలికా = బ్రహ్మానందములోని అంశమాత్రమే కలది
1. అఖండానందములో అంశమాత్రమే కలది 2. జీవుల ఆనంద స్వరూపురాలు
3. ఆనందమనెడు కోరక (మొగ్గ) స్వరూపురాలు

730. **ప్రేమరూపా**
ప్రేమరూపా = ప్రేమయే స్వరూపముగా కలది

731. **ప్రియంకరీ**
ప్రియంకరీ = భక్తులకు ఇష్టమును చేయునది

732. **నామపారాయణ ప్రీతా**
నామపారాయణ ప్రీతా = నామ పారాయణముచే సంతోషించునది
1. మాతృకానామ పారాయణముచే సంతోషించునది
2. సహస్రనామ పారాయణముచే సంతోషించునది

733. **నందివిద్యా**
నందివిద్యా = నందికేశ్వరుడు ఉపాసించిన విద్యా స్వరూపురాలు

734. **నటేశ్వరీ**
నటేశ్వరీ = చిదంబర నటేశ్వరుని అనుకరించినది

735. **మిధ్యా జగదధిష్ఠానా**
మిధ్యా జగదధిష్ఠానా = అసత్యమగు జగత్తు భాసించుటకు ఆధారమయినది
1. అసత్యమగు జగత్తు భాసించుటకు ఆధారమయినది

2. పరమాత్మయే ప్రాణముగా కలది 3. మిధ్యా జగద్రూప ఆధేయము కలది
4. ఏ దేవియందు జగత్తు భేదఘటిత సంబంధముతో నుండుట మిధ్యయో ఆమె

736. **ముక్తిదా**
ముక్తిదా = మోక్షము నిచ్చునది

737. **ముక్తిరూపిణీ**
ముక్తిరూపిణీ = మోక్షమే స్వరూపముగా కలది

738. **లాస్యప్రియా**
లాస్యప్రియా = నర్తనము ఇష్టమైనది

739. **లయకరీ**
లయకరీ = చిత్తమును లయింపచేయునది
1. చిత్తమును లయింప చేయునది
2. నృత్య గీతములలోని కాలపరిచ్ఛేదము (కొలత) చేయునది

740. **లజ్జా**
లజ్జా = లజ్జా స్వరూపురాలు
1. లజ్జా స్వరూపురాలు 2. హ్రీం బీజ స్వరూపురాలు

741. **రంభాది వందితా**
రంభాది వందితా = రంభాదులచే సమస్కరింపదగినది

742. **భవదా వసుధా వృష్టిః**
భవదా వసుధా వృష్టిః = సంసారమనెడు దావాగ్నికి అమృతవర్షము అయినది
1. సంసారమనెడు దావాగ్నిని శాంతింప చేయు అమృతవర్ష రూపురాలు
2. సంసార అరణ్యమును బ్రతికించు అమృతవర్ష రూపురాలు
3. పరమశివుని ఇచ్చునది. ధన రత్నాదుల నిచ్చునదియునగు వర్ష రూపురాలు (మోక్ష, భోగముల రెండింటిని ఇచ్చు వర్ష రూపురాలు)

743. **పాపారణ్య దవానలా**
పాపారణ్య దవానలా = పాపమనెడు అరణ్యమునకు దావాగ్నియైనది
1. పాపములనెడు అరణ్యమునకు దావాగ్ని వంటిది
2. ఈ దేవీ నామము పాపారణ్యములకు దావాగ్ని వంటిది
3. పాపారణ్యములను దహింపచేయు ఉపాసనాదులకు ప్రాణముల నిచ్చునది (ఉపాసనాది కర్మలను వెల్లడించునది)

744. **దౌర్భాగ్యతూల వాతూలా**

దౌర్భాగ్యతూల వాతూలా = దారిద్ర్యమనెడు దూదికి సుడిగాలి వంటిది
1. దారిద్ర్యమనెడు దూదికి సుడిగాలి వంటిది
2. దూదివంటి దారిద్ర్యమును పోగొట్టు ధర్మములు దేవివలన కలుగును
3. దేవికి సంబంధించిన ధర్మములన్నియు దారిద్ర్యమును పోగొట్టునవి

745. **జరాధ్వాంత రవిప్రభా**
జరాధ్వాంత రవిప్రభా = ముసలితనమనెడు చీకటికి సూర్యకాంతి వంటిది

746. **భాగ్యాబ్ధి చంద్రికా**
భాగ్యాబ్ధి చంద్రికా = అదృష్టమనెడు సముద్రమునకు వెన్నెల వంటిది

747. **భక్తచిత్తకేకి ఘనాఘనా**
భక్తచిత్తకేకి ఘనాఘనా = భక్తుల మనస్సులనెడు నెమళ్ళకు తొలకరి మబ్బువంటిది
1. భక్తుల మనస్సులనెడు నెమళ్ళకు తొలకరి మేఘమువంటిది
2. భక్తుల చిత్తములనెడు నెమళ్ళకు మేఘములవంటి చరిత్రములతో నెల్లప్పుడు వ్యాపించియున్నది

748. **రోగపర్వత దంభోలిః**
రోగపర్వత దంభోలిః = వ్యాధులనెడు పర్వతములకు వజ్రాయుధమువంటిది

749. **మృత్యుదారు కుఠారికా**
మృత్యుదారు కుఠారికా = మృత్యువనెడు కఱ్ఱకు గండ్రగొడ్డలివంటిది
1. మృత్యువనెడు కట్టెలకు గొడ్డలి వంటిది
2. 28 విధములగు మృత్యువులను పోగొట్టునది

750. **మహేశ్వరీ**
మహేశ్వరీ = గొప్ప ప్రభువురాలు

751. **మహాకాళీ**
మహాకాళీ = గొప్ప కాళిక (నల్లని వర్ణము కలది)
1. మిక్కిలి నల్లనైనది 2. నాశనము లేనిది
3. తపస్సునందు పర్ణమునైనను భుజింపకయున్నది

755. **చండికా**
చండికా = భక్తిలేనివారియందు కోపము కలది
1. భక్తి లేనివారియందు కోపము కలది
2. ఏడు సంవత్సరముల కన్యా స్వరూపురాలు

756. **చండముండాసుర నిషూదినీ**
చండముండాసుర నిషూదినీ = చండుడు, ముండుడు అను రాక్షసులను

సంహరించినది

1. చండ ముండులను రాక్షసులను సంహరించినది
2. భయంకరమగు శిరస్సులుకల రాక్షసులను సంహరించినది

757. **క్షరాక్షరాత్మికా**

క్షరాక్షరాత్మికా = సంఖ్యలేనన్ని అక్షరములే స్వరూపముగా కలది

1. అపరిమితాక్షరములే స్వరూపముగా కలది
2. సర్వభూతములకు కూటస్థుడు స్వరూపముగా కలది

758. **సర్వలోకేశీ**

సర్వలోకేశీ = అన్ని లోకములకు ఈశ్వరి

759. **విశ్వధారిణీ**

విశ్వధారిణీ = సమస్తమును ధరించునది

760. **త్రివర్గధాత్రీ**

త్రివర్గధాత్రీ = ధర్మార్థ కామముల నొసగునది

761. **సుభగా**

సుభగా = సౌభాగ్యము కలది

1. అయిదు సం. కన్యా స్వరూపురాలు
2. శోభనములగు శ్రీకామ మున్నగునవి కలది
3. సూర్యునియందుండి కార్యములను చేయుశక్తి స్వరూపురాలు
4. లోకత్రయమందలి చరాచర గత సౌభాగ్య స్వరూపురాలు

762. **త్ర్యంబకా**

త్ర్యంబకా = మూడు నేత్రములు కలది

1. సూర్య చంద్ర అగ్నులు ముప్వురు మూడు నేత్రములుగా కలది
2. త్రిమూర్తులకు తల్లి

763. **త్రిగుణాత్మికా**

త్రిగుణాత్మికా = త్రిగుణముల సామ్య స్వరూపురాలు

764. **స్వర్గాపవర్గదా**

స్వర్గాపవర్గదా = స్వర్గమును మోక్షమును ఇచ్చునది

1. నిత్యానిత్య సుఖముల రెంటిని ఇచ్చునది

765. **శుద్ధా**

శుద్ధా = పరిశుద్ధమైనది

1. అజ్ఞానముచే కలిగిన మాలిన్య దోషములు లేనిది

766. **జపాపుష్పనిభాకృతిః**
జపాపుష్పనిభాకృతిః = మంకెనపువ్వుతో సమానమగు శరీరము కలది

767. **ఓజోవతీ**
ఓజోవతీ = ఓజస్సు కలది

768. **ద్యుతిధరా**
ద్యుతిధరా = కాంతిని ధరించినది

769. **యజ్ఞరూపా**
యజ్ఞరూపా = యజ్ఞ స్వరూపురాలు
1. విష్ణు స్వరూపురాలు 2. యజ్ఞములే స్వరూపముగా కలది
3. ముఖ్యామ్నాయ రహస్యమందు చెప్పబడిన యజ్ఞ స్వరూపురాలు

770. **ప్రియవ్రతా**
ప్రియవ్రతా = వ్రతములందు ప్రియము కలది (ప్రియమైన వ్రతములు కలది)
1. ప్రియమైన వ్రతములు కలది 2. ప్రియవ్రతుడను రాజ స్వరూపురాలు

771. **దురారాధ్యా**
దురారాధ్యా = అతికష్టముచే ఆరాధింపదగినది

772. **దురాధర్షా**
దురాధర్షా = కష్టమయినను స్వాధీనము చేసికొనుట కలది

773. **పాటలీకుసుమ ప్రియా**
పాటలీకుసుమ ప్రియా = పాటలీ పుష్పములందు ఇష్టము కలది

774. **మహతీ**
మహతీ = మిక్కిలి గొప్ప పరిమాణము కలది
1. పరిమాణములో అన్నిటికంటే గొప్పది 2. నారదుని వీణా స్వరూపురాలు

775. **మేరు నిలయా**
మేరు నిలయా = మేరువు నివాసస్థానముగా కలది
1. మేరుపర్వతము నివాసముగా కలది
2. మేరు ప్రస్తారము నివాసముగా కలది
3. మేరు మంత్రము నివాసముగా కలది

776. **మందారకుసుమ ప్రియా**
మందారకుసుమ ప్రియా = మందారపుష్పములు ఇష్టమయినది
1. మందారపుష్పములు ఇష్టమయినది 2. తెల్ల జిల్లేడు పువ్వులు ఇష్టమయినది

777. **వీరారాధ్యా**

వీరారాధ్యా = వీరులచే ఆరాధింపదగినది

778. **విరాడ్రూపా**

విరాడ్రూపా = విరాట్పురుషుని స్వరూపము కలది

779. **విరజా**

విరజా = పాపములు లేనిది

1. రజోగుణము లేనిది 2. పాపము లేనిది 3. విరజక్షేత్ర అధిష్ఠాన దేవత

780. **విశ్వతోముఖీ**

విశ్వతోముఖీ = అంతట ముఖములు కలది

781. **ప్రత్యగ్రూపా**

ప్రత్యగ్రూపా = ప్రత్యగాత్మ స్వరూపురాలు

1. ప్రత్యగాత్మ స్వరూపురాలు
2. అంతరాత్మకు అభిముఖముగానున్న స్వరూపము కలది

782. **పరాకాశా**

పరాకాశా = ఉత్కృష్టమగు ఆకాశమే స్వరూపముగా కలది

1. ఉత్కృష్టమగు ఆకాశమే స్వరూపముగా కలది
2. బ్రహ్మాండ ఆకాశ స్వరూపురాలు 3. పిండాండ ఆకాశ స్వరూపురాలు
4. సప్తసముద్రముల కావలనున్న పరాకాశ స్వరూపురాలు
5. కృచ్ఛ్ర తపస్సుచే కలిగిన ఫలము ననుభవించునది
6. తపస్సుచే పొందదగిన మార్గము 7. ఉత్కృష్ట పాపమును నశింపచేయునది
8. ఉత్కృష్ట దుఃఖమును నశింపచేయునది
9. ఉపమాన శూన్యురాలు (సాటి లేనిది)

783. **ప్రాణదా**

ప్రాణదా = ప్రాణములు ఇచ్చునది

784. **ప్రాణరూపిణీ**

ప్రాణరూపిణీ = బ్రహ్మరూపురాలు

1. బ్రహ్మ స్వరూపురాలు 2. ప్రాణాత్మ స్వరూపురాలు

785. **మార్తండ భైరవారాధ్యా**

మార్తండ భైరవారాధ్యా = మార్తండ భైరవునిచే పూజింపబడినది

1. మార్తండ భైరవునిచే ఆరాధింపబడినది
2. మార్తండునిచేతను, భైరవులచేతను ఆరాధింపబడినది
3. ఉదయించు సూర్యునితో తుల్యమగు ప్రయత్నముచే ఆరాధింపదగినది

786. **మంత్రిణీ న్యస్త రాజ్యధూః**

మంత్రిణీ న్యస్త రాజ్యధూః=శ్యామలాదేవియందు ఉంచబడిన రాజ్యభారము కలది

1. మంత్రిణియందుంచిన తన రాజ్యభారము కలది
2. మంత్రము కల ఉపాసకులను దేవిలో ఐక్యమును పొందించునది
3. నిర్మలచిత్తులకు దేవితో ఐక్యమును పొందించునది

787. **త్రిపురేశీ**

త్రిపురేశీ = త్రిపురేశి అను దేవతా స్వరూపురాలు

788. **జయత్సేనా**

జయత్సేనా = జయించునట్టి సేన కలది

1. యుద్ధములలో అంతట జయించునట్టి సేన కలది
2. జయత్సేనుడను రాజ స్వరూపురాలు

789. **నిస్త్రైగుణ్యా**

నిస్త్రైగుణ్యా = త్రిగుణములు లేనిది

790. **పరాపరా**

పరాపరా = పరాపర స్వరూపురాలు

1. పరాపర శబ్ద వాచ్యార్థ స్వరూపురాలు 2. శత్రు మిత్ర భావము లేనిది
3. ఇతరుడు తనవాడు అను భేదము లేనిది
4. ఉత్కృష్టుడు నీచుడు అను భేదము లేనిది
5. దూరముగా నున్నవాని స్వరూపము, దగ్గరగానున్నవాని స్వరూపము కలది

791. **సత్యజ్ఞానానందరూపా**

సత్యజ్ఞానానందరూపా = సత్యజ్ఞానానందములు రూపముగా కలది

1. సత్యము, జ్ఞానము, ఆనందము స్వరూపముగా కలది
2. అవిద్యోపాసకులకు దుఃఖమును కలిగించునది
3. విద్యాదేవి నెరుంగనివారికి అంధతామిస్రలోకముల నిచ్చునది

792. **సామరస్యపరాయణా**

సామరస్యపరాయణా = హెచ్చుతగ్గులు లేని శివశక్తి భావము నివాసముగా కలది

1. హెచ్చుతగ్గులు లేని శివశక్తి ధర్మములే నివాసముగా కలది
2. లోకమునకు ఆధారమయినది 3. సామగానము ఇష్టముగా కలది

793. **కపర్దినీ**

కపర్దినీ = అంతటను దట్టముగా వ్యాపించునది

1. బాహుల్యము కలది 2. ఆధిక్యము కలది 3. గవ్వల దండను ధరించునది

4. గంగాజల ప్రవాహమును శుద్ధిచేయ జటలు కలది
5. కపర్దియను శంకరుని భార్య
6. చంద్రఖండముతో నలంకరింపబడిన జటలు కలది

794. **కలామాలా**
కలామాలా = 64 కళలను దండగా కలది
1. 64 కళలను దండగా కలది 2. లావణ్యమును శోభను పొందినది

795. **కామదుక్**
కామదుక్ = కోరికల నిచ్చునది
1. కోరికల నెరవేర్చునది 2. కామధేను స్వరూపురాలు

796. **కామరూపిణీ**
కామరూపిణీ = కామేశ్వరుని స్వరూపము కలది
1. కామేశ్వరుని స్వరూపము కలది 2. కోరిన రూపములను పొందగలది

797. **కలానిధిః**
కలానిధిః = కళలకు నిధి వంటిది
1. కళలకు నిధియయినది 2. జీవులకు ఆశ్రయమైనది
3. చంద్రబింబ స్వరూపురాలు
4. కర్మలన్నియు నుంచబడిన ప్రదేశము (జ్ఞాన స్వరూపురాలు)

798. **కావ్యకళా**
కావ్యకళా = కావ్యముల కళా స్వరూపురాలు
1. కావ్యకళా స్వరూపురాలు 2. కావ్యరచనా ప్రతిభా స్వరూపురాలు
3. శుక్రాచార్యుని మృతసంజీవనీ కళా స్వరూపురాలు

799. **రసజ్ఞా**
రసజ్ఞా = రసములను తెలిసినది
1. రసములను తెలిసినది 2. రుచులను గ్రహించు జిహ్వా స్వరూపురాలు

800. **రసశేవధిః**
రసశేవధిః = రసమునకు నిధి వంటిది
1. రసములకు నిధి వంటిది 2. రసములనిధి కలది

801. **పుష్టా**
పుష్టా = పోషింపబడినది
1. 36 తత్త్వములచే పోషింపబడినది 2. అనేక గుణములచే పోషింపబడినది
3. బ్రాహ్మణులచే పోషింపబడినది 4. బ్రహ్మానంద రసముచే పోషింపబడినది

802. **పురాతనా**
పురాతనా = అన్నిటికంటె ముందున్నది
1. అన్నిటికంటె ఆదియందున్నది 2. పురాతన గుణములు కలది

803. **పూజ్యా**
పూజ్యా = పూజింపదగినది
1. పూజింప దగినది 2. ప్రతీక్షింప దగినది

804. **పుష్కరా**
పుష్కరా = పోషించునది
1. పోషణము నిచ్చుచున్నది 2. అంతటా వ్యాపించినది
3. పుష్కరమను పేరుగల తీర్థ స్వరూపురాలు

805. **పుష్కరేక్షణా**
పుష్కరేక్షణా = తామరపువ్వులవంటి కన్నులు కలది
1. తామరపూవులవంటి కన్నులు కలది
2. పుష్కరయోగమందు వేడుక కలది 3. వృథివియందు వేడుక కలది
4. పృథివి విషయమందు నిర్వ్యాపారముగా నున్నది
5. వటపత్రశాయి విష్ణువునందు దయావీక్షణము కలది
6. అంభఃపద వాచ్యులగు వారియందు వీక్షణము కలది

806. **పరంజ్యోతిః**
పరంజ్యోతిః = ఉత్కృష్టమగు కాంతి స్వరూపురాలు
1. ఉత్కృష్టమగు కాంతి స్వరూపురాలు
2. ఎనిమిది అక్షరములుగల పరంజ్యోతి మంత్ర స్వరూపురాలు

807. **పరంధామ**
పరంధామ = ఉత్కృష్టమగు తేజోరూపురాలు
1. ఉత్కృష్టమగు తేజోరూపురాలు 2. తురీయాతీతావస్థా స్వరూపురాలు
3. ఉత్కృష్టపద స్వరూపురాలు

808. **పరమాణుః**
పరమాణుః = మిక్కిలి సూక్ష్మమైన స్వరూపురాలు
1. మిక్కిలి సూక్ష్మ స్వరూపురాలు 2. ఉత్కృష్టమగు మంత్ర స్వరూపురాలు
3. పీలు (తార్కికుల పరమాణు) స్వరూపురాలు

809. **పరాత్పరా**
పరాత్పరా = ఉత్కృష్టములగువాని కన్నిటికంటె శ్రేష్ఠురాలు

1. బ్రహ్మాదులకంటె ఉత్కృష్టురాలు 2. ఆయుఃపరిమాణము లేనిది

810. **పాశహస్తా**

పాశహస్తా = పాశము ఎడమచేతియందు కలది

1. ఎడమవైపునయున్న క్రిందిచేతిలో పాశమును ధరించినది

2. పాశములను చేతితో త్రోసివేయునది

811. **పాశహన్త్రీ**

పాశహన్త్రీ = పాశములను నశింపచేయునది

812. **పరమంత్ర విభేదినీ**

పరమంత్ర విభేదినీ = శత్రువుల మంత్రములను పోగొట్టునది

1. శత్రురాజుల శక్తులను నశింపచేయునది

2. శత్రువులు ప్రయోగించిన శస్త్రాస్త్రములను పోగొట్టునది

3. పంచదశీ మంత్రమును పన్నెండు భేదములు కలదిగా చేసినది (పంచదశీ మంత్రోపాసకులు 12 మంది – మనువు, చంద్రుడు, కుబేరుడు, లోపాముద్ర, మన్మథుడు, ఆగస్తి, అగ్ని, సూర్యుడు, నందీశ్వరుడు, స్కందుడు, శివుడు, పరశు రాముడు)

4. శ్రద్ధగా మననము చేయువారి పాపములను పోగొట్టునది

813. **మూర్తా**

మూర్తా = స్వరూపముగల సకల వస్తు స్వరూపురాలు

1. స్వరూపముగల వస్తు స్వరూపురాలు

2. పంచీకృత పంచ మహాభూత స్వరూపురాలు

814. **అమూర్తా**

అమూర్తా = స్వరూప శూన్యమగు పదార్థ స్వరూపురాలు

1. స్వరూప శూన్య వస్తు స్వరూపురాలు

2. అపంచీకృత పంచమహాభూత సూక్ష్మాంశ స్వరూపురాలు

815. **అనిత్యతృప్తా**

అనిత్యతృప్తా = అనిత్యములగు ఉపచారములచే తృప్తి నొందునది

1. అనిత్యోపచారములచే గూడ తృప్తినొందునది

2. జీవులచే తృప్తి నొందునది కాదు

3. భక్తియున్నచో ఏవిధముగా పూజించినను తృప్తి పొందునది

816. **మునిమానస హంసికా**

మునిమానస హంసికా = మునుల మనస్సనెడు మానస సరోవరమందు

ఆడుహంస వంటిది
1. మునుల మనస్సనెడు మానస సరోవరమందుండునట్టి ఆడుహంస
2. మునులకు బహుమానము జరిగినచో అందెలు కట్టుకొని నాట్యము చేయునది

817. **సత్యవ్రతా**
సత్యవ్రతా = సత్యమే వ్రతముగా కలది
1. పరబ్రహ్మమే ఇష్టముగా కలది 2. శ్రీఘ్రముగా ఫలించు వ్రతములు కలది
3. సత్యమును పలుకుటయను వ్రతముచే పొందదగినది
4. భక్తులకు అభయమిచ్చు అమోఘ వ్రతము కలది
5. ఈమె శక్తిచే శరీరధారణ మావశ్యకముగా నగును
6. సత్యవ్రతుడను బ్రాహ్మణ స్వరూపురాలు

818. **సత్యరూపా**
సత్యరూపా = సత్యమైన రూపము కలది
1 త్రికాలాబాధ్యమగు రూపము కలది
2. సత్యమును రూపముకలదిగ చేసి రక్షించునది

819. **సర్వాంతర్యామినీ**
సర్వాంతర్యామినీ = అందరి అంతఃకరణములను నియమించునది
1. అందరి అంతఃకరణములను నియమించుచున్నది
2. అన్ని జీవులలో ప్రవేశించియున్నది

820. **సతీ**
సతీ = సతీదేవి స్వరూపురాలు

821. **బ్రహ్మాణీ**
బ్రహ్మాణీ = పితామహుని భార్య
1. పితామహుని భార్య 2. పుచ్ఛబ్రహ్మ స్వరూపురాలు
3. బ్రహ్మను పుట్టించినది 4. బ్రహ్మను బ్రతికించినది

822. **బ్రహ్మ**
బ్రహ్మ = జ్ఞాన స్వరూపురాలు

823. **జననీ**
జననీ = అన్ని లోకములకు తల్లి
1. ప్రపంచము లన్నిటికి మాత

824. **బహురూపా**
బహురూపా = అనేక రూపములు కలది

825. **బుధార్చితా**
బుధార్చితా = జ్ఞానులచే పూజింపబడునది
826. **ప్రసవిత్రీ**
ప్రసవిత్రీ = సమస్తమును కనినది
827. **ప్రచండా**
ప్రచండా = మిక్కిలి కోపము కలది
1. మిక్కిలి కోపముగల దూతలు కలది 2. మిక్కిలి కోపము కలది
3. శంఖపుష్టియందు మిక్కిలి ఇష్టము కలది 4. మిక్కిలి ప్రతాపము కలది
828. **ఆజ్ఞా**
ఆజ్ఞా = భగవదాజ్ఞా (ఇచ్ఛా) స్వరూపురాలు
829. **ప్రతిష్ఠా**
ప్రతిష్ఠా = సర్వ జగత్తులకు అధిష్ఠానభూతురాలు
1. ఈమెయందు విశ్వమంతయు నున్నది
2. జలతత్త్వమందలి ప్రతిష్ఠా కళా స్వరూపురాలు
3. 16 అక్షరములుగల ప్రతిష్ఠా ఛందః స్వరూపురాలు
830. **ప్రకటాకృతిః**
ప్రకటాకృతిః = అందరిచే తెలియబడుచున్న ఆకారము కలది
1. అందరకు తెలియుచున్న ఆకారము కలది
2. నీటియందు ప్రకటితమైన ఆకారము కలది
3. శ్రీచక్ర ప్రథమావరణలోని యోగి పుంగవురాలు 4. రహస్య స్వరూపురాలు
831. **ప్రాణేశ్వరీ**
ప్రాణేశ్వరీ = ప్రాణములకు ప్రభువురాలు
1. ప్రాణములకు ప్రభువురాలు 2. ఇంద్రియములకు ప్రభువురాలు
3. 5 వ్యాపారములచేయు ముఖ్య ప్రాణమునకు అధిపతి
4. వేదములచే బోధింపబడునది
832. **ప్రాణదాత్రీ**
ప్రాణదాత్రీ = ప్రాణముల నిచ్చునది
1. ప్రాణముల నిచ్చునది 2. ఏకాదశ ఇంద్రియముల నిచ్చునది
833. **పంచాశత్పీఠరూపిణీ**
పంచాశత్పీఠరూపిణీ = 51 పీఠముల స్వరూపము కలది
834. **విశృంఖలా**

విశృంఖలా = ప్రతిబంధకములు లేనిది

1. కర్మబంధము లేనిది 2. విధి నిషేధములు లేనిది

3. దిగంబర స్వరూపురాలు

835. **వివిక్తస్థా**

వివిక్తస్థా = విజన ప్రదేశమందుండునది

1. విజన ప్రదేశమందుండునది 2. పవిత్ర ప్రదేశమందుండునది

3. విజనమైన పవిత్ర ప్రదేశమందుండునది

4. ఆత్మానాత్మ వివేకముగల వారియందు ఉండునది

836. **వీరమాతా**

వీరమాతా = ఉపాసకులకు తల్లియైనది

1. గొప్ప ఉపాసకులకు తల్లి 2. మద్యపాన పాత్రను ధరించినది

3. యుద్ధములో ఎదురుగ చనిపోయిన వీరులకు తల్లి

4. వీరుడను పేరుగల గణపతికి తల్లి

837. **వియత్ప్రసూః**

వియత్ప్రసూః = ఆకాశమును పుట్టించునది

838. **ముకుందా**

ముకుందా = మోక్షమును కలిగించునది

1. మోక్షమిచ్చునది 2. విష్ణువు స్వరూపముగా కలది 3. రత్న స్వరూపురాలు

839. **ముక్తినిలయా**

ముక్తినిలయా = అయిదు ముక్తులకు నివాసమయినది

(సామీప్య, సాలోక్య, సారూప్య, సాయుజ్య, కైవల్యములు)

840. **మూలవిగ్రహ రూపిణీ**

మూలవిగ్రహ రూపిణీ = రాజరాజేశ్వరీ స్వరూపురాలు

841. **భావజ్ఞా**

భావజ్ఞా = భావములను తెలిసినది

1. భావములను తెలిసినది (అమరములోని అర్థములు, భావములు)

2. ధర్మమును తెలిసినది 3. కేవల ధాత్వర్థమును తెలిసినది

4. షడ్భావ వికారములను తెలిసినది

5. తార్కికుల షట్పదార్థములను తెలిసినది

6. జననాది సంసారమును తెలిసినది

7. శివునకు సంబంధించినవన్నియు తెలిసినది

8. మంత్రార్థములలోని భావార్థమును తెలిసినది. 9. భక్తి భావమును తెలిసినది
10. తనవలన కాంతిని పొందుచున్న సూర్యాదులను తెలిసినది
11. సంసారమునకు సంబంధించినవన్నియు తెలిసినది

842. **భవరోగఘ్నీ**
భవరోగఘ్నీ = సంసారమనెడు రోగమును పోగొట్టునది

843. **భవచక్రప్రవర్తినీ**
భవచక్రప్రవర్తినీ = సంసార సముదాయమును నడిపించునది
1. సంసార సముదాయమును నడిపించునది
2. అనాహత చక్రమును నడిపించునది 3. శివుని మనస్సును నడిపించునది
4. జీవుల సంసారములను చక్రమువలె త్రిప్పుచున్నది

844. **ఛందస్సారా**
ఛందస్సారా = వేదములలో సారభూతమయినది
1. వేదములలో సారభూతమయినది 2. పంచదశీ స్వరూపము కలది
3. గాయత్ర్యాది ఛందస్సులలో సారమయినది
4. పింగళ ఛందస్సులలో చెప్పబడిన మాహాత్మ్యము కలది
5. ధర్మమయిన స్వేచ్ఛావిహారము కలది 6. ఇచ్ఛాశక్తి స్వరూపురాలు

845. **శాస్త్రసారా**
శాస్త్రసారా = శాస్త్రమే బలముగా కలది
1. వేదమే బలముగా కలది (వేదముచే ప్రతిపాదింపబడినది)
2. మీమాంసాది శాస్త్రములే బలముగా కలది

846. **మంత్రసారా**
మంత్రసారా = మంత్రములలో నిష్కర్ష చేయబడిన రూపము కలది
1. వేదములందు నిష్కర్ష చేయబడిన రూపము కలది
2. తంత్రములలో నిష్కర్ష చేయబడినది
3. తాంత్రిక మంత్రములలో నిష్కర్ష చేయబడిన రూపము కలది

847. **తలోదరీ**
తలోదరీ = కృశించిన ఉదరము కలది
1. కృశించిన ఉదరము కలది 2. అతల లోకమే ఉదరముగా కలది

848. **ఉదారకీర్తిః**
ఉదారకీర్తిః = గొప్ప కీర్తి కలది
1. గొప్ప కీర్తి కలది 2. దేవతల కీర్తికంటె అధికమగు కీర్తి నిచ్చునది

3. ఈ దేవ్యుపాసముచే అంతట వ్యాపించిన కీర్తి కలుగును
4. స్తుతించుటచే కుజగ్రహాది దోషములను పోగొట్టునది
5. హిరణ్మయ పురుషునకు దుఃఖమును కలిగించు కీర్తి కలది
6. అంతట వ్యాపించిన అమృత సరస్సువంటి కీర్తి కలది

849. **ఉద్దామ వైభవా**

ఉద్దామ వైభవా = హద్దులేని వైభవము కలది

850. **వర్ణరూపిణీ**

వర్ణరూపిణీ = అక్షర స్వరూపురాలు

1. అక్షరములే స్వరూపముగా కలది

851. **జన్మమృత్యుజరాతప్త జనవిశ్రాంతి దాయినీ**

జన్మ = పుట్టుక, మృత్యు = చావు, జరా = ముసలితనము అనువానిచే, తప్త = తపింపబడిన, జన = జనులకు, విశ్రాంతి దాయినీ = పరమాత్మ సుఖము నిచ్చునది

852. **సర్వోపనిషదుద్ఘుష్టా**

సర్వోపనిసదుద్ఘుష్టా = సకల రహస్య ఉపనిషత్తులయందును అధికముగా బోధింపబడినది

853. **శాంత్యతీత కలాత్మికా**

శాంత్యతీత కలాత్మికా = శాంత్యతీత కళా (పరమాత్మ కళ) స్వరూపురాలు

854. **గంభీరా**

గంభీరా = అంతము లేనిది

1. అంతము లేనిది 2. మహాహ్రద స్వరూపురాలు
3. గణపతియొక్క భయమును పోగొట్టునది

855. **గగనాంతస్థా**

గగనాంతస్థా = ఆకాశ మధ్యయందు ఉన్నది

1. దహరాకాశ మధ్యమందున్నది 2. భూతాకాశ మధ్యమందున్నది
3. పరాకాశ మధ్యమందున్నది 4. పంచ మహాభూత బీజ స్వరూపురాలు
5. ఆకాశభూతము నశించినను నిలిచియుండునది

856. **గర్వితా**

గర్వితా = జగన్నిర్మాణమును చేయగలననెడు గర్వము కలది

857. **గానలోలుపా**

గానలోలుపా = గానమందు ఆసక్తి కలది

1. వీణాది వాద్య చతుష్టయమందు ఆసక్తి కలది
(వీణ, మృదంగం, పిల్లనగ్రోవి, కంచుతాళములు)
2. సామవేద గానమందు ఆసక్తి కలది
3. గొంతెత్తి పాడిన పాటయందాసక్తి కలది
4. వీణాది వాద్య సముదాయమందు ఆసక్తి కలది

858. **కల్పనా రహితా**
కల్పనా రహితా = కల్పనలు లేనిది
1. విషయవాసనాత్మక కల్పనలు లేనిది
2. ప్రళయమందు కూడా నర సముదాయమునకు హితము చేసినది

859. **కాష్ఠా**
కాష్ఠా = కాలభాగాది స్వరూపురాలు
1. 18 రెప్పపాట్ల కాలమునకు కాష్ఠ అనిపేరు. ఆ స్వరూపురాలు
2. మ్రాని పసుపు స్వరూపురాలు 3. ఉపనిషద్వాక్యార్థ నిష్కర్ష స్వరూపురాలు
4. అష్టమూర్తులలో ఆకాశమూర్తియగు భీముని భార్యయగు దిక్ స్వరూపురాలు
5. జగత్తు నంతను అతిక్రమించి యున్నది

860. **అకాంతా**
అకాంతా = పాపమును, దుఃఖమును నశింపచేయునది

861. **కాంతార్ధ విగ్రహా**
కాంతార్ధ విగ్రహా = పరమ శివుడే సగము శరీరముగా కలది
1. పరమ శివుడే సగము శరీరముగా కలది
2. పరమశివుని సగభాగము శరీరముగా కలది
3. శరీరములో కొంత అంశము ఆకాశముగా కలది

862. **కార్యకారణ నిర్ముక్తా**
కార్యకారణ నిర్ముక్తా = కార్యకారణములు రెండును కానట్టి స్వరూపురాలు

863. **కామకేళి తరంగితా**
కామకేళి తరంగితా = కామేశ్వరునికి క్రీడా పరంపరలు కలిగించునది

864. **కనత్కనక తాటంకా**
కనత్కనక తాటంకా = ప్రకాశించుచున్న బంగారు కర్ణాభరణములు కలది

865. **లీలావిగ్రహ ధారిణీ**
లీలావిగ్రహ ధారిణీ = విలాసముగా అనేక అవతారములను ధరించినది
1. విలాసముగా అనేక అవతారముల నెత్తినది

2. లీలాదేవి శరీరమును ధరించినది

866. **అజా**

అజా = జననము లేనిది

867. **క్షయవినిర్ముక్తా**

క్షయవినిర్ముక్తా = మరణము లేనిది

1. గృహమందే ముక్తిని పొందు భక్తులు కలది 2. మరణము లేనిది

868. **ముగ్ధా**

ముగ్ధా = సౌందర్యము కలది

1. సౌందర్యము కలది 2. మూఢులు లేనిది (అముగ్ధా)

869. **క్షిప్ర ప్రసాదినీ**

క్షిప్ర ప్రసాదినీ = శీఘ్రకాలముననే అనుగ్రహించునది

870. **అంతర్ముఖ సమారాధ్యా**

అంతర్ముఖ సమారాధ్యా = అంతర్ముఖులచే చక్కగా ఆరాధింప దగినది

871. **బహిర్ముఖ సుదుర్లభా**

బహిర్ముఖ సుదుర్లభా = విషయాసక్తి కలవారికి లభ్యము కానిది

872. **త్రయీ**

త్రయీ = వేదత్రయ స్వరూపురాలు

1. వేదత్రయ స్వరూపురాలు 2. వాగ్భవ బీజ స్వరూపురాలు

873. **త్రివర్గ నిలయా**

త్రివర్గ నిలయా = ధర్మార్థ కామములకు స్థానమయినది

874. **త్రిస్థా**

త్రిస్థా = మూడింటియందు ఉన్నది

1. త్రికాలములందుండునది

2. అకార,ఉకార,మకారములు మూడింటియందున్నది

3. త్రిత్వ సంఖ్యతోనున్న అన్నిటియందు నుండునది

875. **త్రిపురమాలినీ**

త్రిపురమాలినీ = త్రిపురమాలినీ దేవతా స్వరూపురాలు

876. **నిరామయా**

నిరామయా = వ్యాధులు కలుగనీయనిది

877. **నిరాలంబా**

నిరాలంబా = తనకు వేరొక ఆధారము లేనిది

878. **స్వాత్మారామా**
స్వాత్మారామా = తనయందే క్రీడించునది
1. తనయందే క్రీడించునది 2. తానే కృత్రిమ జగద్రూపముగా నయినది
3. జగత్తునందును, పరమాత్మయందును వ్యాపించియున్నది

879. **సుధాస్రుతిః**
సుధాస్రుతిః = అమృతస్రావ రూపమయినది
1. అమృతస్రావమును కలిగించు కుండలినీ స్వరూపురాలు
2. కుండలినీ శక్తి చేసిన అమృతస్రావ క్రియా స్వరూపురాలు
3. ప్రసిద్ధ చంద్రమండలములనుండి కలుగు అమృతస్రావ రూపురాలు
4. అమృత వర్షమును కురిపించు శక్తి బీజ స్వరూపురాలు

880. **సంసార పంక నిర్మగ్న సముద్ధరణ పండితా**
సంసార = సంసారమనెడు, పంక = బురదయందు, నిర్మగ్న = మునిగినవారిని, సముద్ధరణ = చక్కగా పైకి లేవదీయుటయందు, పండితా = నేర్పు కలది
1 సంసారమనెడె బురదయందు మునిగినవారిని పైకి లేవదీయుటయందు నేర్పుకలది

881. **యజ్ఞప్రియా**
యజ్ఞప్రియా = యజ్ఞములు ఇష్టముగా కలది
1. యజ్ఞములు ఇష్టముగా కలది 2. విష్ణువు ఇష్టముగా కలది

882. **యజ్ఞకర్త్రీ**
యజ్ఞకర్త్రీ = యజ్ఞదీక్షితుడగు పరమశివుని భార్య

883. **యజమాన స్వరూపిణీ**
యజమాన స్వరూపిణీ = యజ్ఞ దీక్షితుడు, ఆత్మ రెండును స్వరూపములుగా కలది

884. **ధర్మాధారా**
ధర్మాధారా = ధర్మమునకు ఆధారమయినది
1. ధర్మము నిలబడుటకు ఆధారమయినది
2. ధర్మమే తనకు ఆధారముగా కలది
3. జగమంతయు ధర్మమందాధారపడునట్లు చేసినది

885. **ధనాధ్యక్షా**
ధనాధ్యక్షా = ధనమునకు స్వామిని
1. ధనమునకు స్వామిని 2. కుబేర స్వరూపురాలు

886. **ధన ధాన్య వివర్థినీ**
ధన ధాన్య వివర్థినీ = ధనములను, ధాన్యములను అధికముగా వృద్ధిచేయునది

887. **విప్రప్రియా**
విప్రప్రియా = విప్రులు ఇష్టులుగా కలది (జన్మచే బ్రాహ్మణుడు, సంస్కారములచే ద్విజుడు, వేదాది విద్యలచే విప్రుడు– ఈ మూడు కలవాడు విప్రుడు)

888. **విప్రరూపా**
విప్రరూపా = విప్రుడే స్వరూపముగా కలది
1. విప్రుల స్వరూపము కలది
2. అహంకారాదులచే నశించిన విప్రులకు వారి పూర్వరూపమును కల్గించునది

889. **విశ్వభ్రమణకారిణీ**
విశ్వభ్రమణకారిణీ = అన్నిటియొక్క సృష్టి, స్థితి, లయములను చేయించునది
1. అనేక బ్రహ్మాండముల భ్రమణమును కలిగించుచున్నది
2. విష్ణువునకు కామదేవిద్వారా భ్రమణమును కలిగించునది

890. **విశ్వగ్రాసా**
విశ్వగ్రాసా = సకల ప్రపంచమును సంహరించునది

891. **విద్రుమాభా**
విద్రుమాభా = పగడమువలె ఎఱ్ఱని కాంతి కలది
1. పగడమువలె ఎఱ్ఱని కాంతి కలది
2. జ్ఞానమనెడు వృక్షముతో సమానమైనది

892. **వైష్ణవీ**
వైష్ణవీ = విష్ణువు సంబంధించినది

893. **విష్ణురూపిణీ**
విష్ణురూపిణీ = విష్ణు స్వరూపము కలది

894. **అయోనిః**
అయోనిః = తనకు వేరొక కారణము లేనిది
1. తనకు కారణము లేనిది 2. అపరిచ్ఛిన్న స్వరూపురాలు
3. విష్ణువునకు కారణభూతురాలు 4. విష్ణువునకు మాత

895. **యోని నిలయా**
యోని నిలయా = ప్రకృతికి లయస్థానమైనది
1. ప్రకృతికి లయస్థానమైనది 2. మాయ పరిచ్ఛేదముగా కలది
3. బ్రహ్మాదులు లయించు స్థానము

4. త్రికోణచక్రము నివాసముగా నున్నది (బిందు రూపమున నున్నది)

896. **కూటస్థా**

కూటస్థా = అజ్ఞానమునకు అధ్యక్షురాలై యుండునది

1. అజ్ఞానమునకు అధ్యక్షురాలై యుండునది
2. ఈమె యందు అజ్ఞానము నివసించియున్నది
3. పర్వత శిఖరమువలె కదలక యున్నది
4. ప్రపంచ సముదాయములన్నీ తనయందు కలది
5. కమ్మరివాండ్రు వస్తువులను చేయుటకై భూమియందు పాతిన ఇనుపకమ్మివలె కదలక నిర్వికారముగా నున్నది
6. వాగ్భవాది కూటములు మూడింటియందు నుండునది
7. శ్రీచక్రమందలి లోపలి త్రికోణచక్ర మందున్నది

897. **కులరూపిణీ**

కులరూపిణీ = బాహ్య పూజా స్వరూపురాలు

1. బాహ్యపూజా స్వరూపురాలు 2. వంశాచార స్వరూపురాలు

898. **వీరగోష్ఠీప్రియా**

వీరగోష్ఠీప్రియా = వీరుల సభ ఇష్టముగా కలది

1. వీరుల సభ ఇష్టముగా కలది 2. వీరుల సల్లాపములు ఇష్టముగా కలది

899. **వీరా**

వీరా = వీరురాలు

1. వీర్యవతి 2. భర్త పుత్రులు కలది

900. **నైష్కర్మ్యా**

నైష్కర్మ్యా = కర్మలు లేని స్థితి కలది

901. **నాదరూపిణీ**

నాదరూపిణీ = కేవల నాద స్వరూపురాలు

902 **విజ్ఞానకలనా**

విజ్ఞానకలనా = బ్రహ్మ సాక్షాత్కారము కలది

1 బ్రహ్మ సాక్షాత్కార స్వరూపురాలు 2. సకల విద్యా ధారణ స్వరూపురాలు

903. **కల్యా**

కల్యా = కళలందు నేర్పు కలది

1. కళలందు నేర్పు కలది 2. ప్రాతఃకాల స్వరూపురాలు
3. కాదంబరీ స్వరూపురాలు

904. **విదగ్ధా**

విదగ్ధా = నేర్పు కలది

905. **బైందవాసనా**

బైందవాసనా = భ్రూమధ్య భాగమునకు పైనగల వర్తులాకారమైన బిందువే ఆసనముగా కలది

1. భ్రూమధ్యకు పైన వర్తులాకార బిందువే ఆసనముగా కలది
2. సర్వానందమయ చక్రమే ఆసనముగా కలది
3. బిందు సముదాయమునకుగల అర్థముల నన్నిటిని బోధించునది
4. నీటియందలి చంద్రబింబమువలె జీవులందరియందును తానొక్కతియే అనేక ప్రతిబింబ రూపములతో నున్నది

906. **తత్త్వాధికా**

తత్త్వాధికా = తత్త్వములకంటె అధికురాలు

907. **తత్త్వమయీ**

తత్త్వమయీ = తత్త్వములతో నిండిన స్వరూపురాలు

1. తత్త్వ ప్రచురమైనది 2. చిన్మయ స్వరూపురాలు
3. తత్త్వార్థ స్వరూపురాలు 4. ఆత్మ తత్త్వాదిత్రయ స్వరూపురాలు
5. ఆత్మాది తత్త్వ త్రయ సమిష్టి స్వరూపురాలు

908. **తత్త్వమర్థస్వరూపిణీ**

తత్త్వమర్థస్వరూపిణీ = తత్, త్వం పదముల అర్థమే స్వరూపముగా కలది

1. జీవేశ్వర స్వరూపురాలు

909. **సామగానప్రియా**

సామగానప్రియా = సామగానమందు ఇష్టము కలది

1. సామవేద గానమందు ఇష్టము కలది
2. సామగులు ప్రాణమువలె ఇష్టమైనది

910. **సోమ్యా**

సోమ్యా = సోమయాగముచే ఆరాధింపదగినది

1. సోమయాగముచే ఆరాధింపదగినది
2. శివుడు శరీరావయవముగా కలది 3. సోమలతా స్వరూపురాలు
4. కర్పూరము, చంద్రుడువలె ఆహ్లాదమును కలిగించునది

911. **సదాశివ కుటుంబినీ**

సదాశివ కుటుంబినీ = సదాశివుని భార్య

912. **సవ్యాపసవ్య మార్గస్థా**
సవ్యాపసవ్య మార్గస్థా = సవ్యము, అపసవ్యము, మార్గము అనువానియందున్నది
1. సూర్యునకు కుడి ఎడమ మధ్యలందలి మార్గములందున్నది
2. అర్చిరాది, ధూమ్రాది, ధ్రువస్థితి మార్గములందున్నది
3. ఉపాసనలోని వామ దక్షిణ మార్గములందున్నది
4. ఇడా పింగళ సుషుమ్న మార్గములందున్నది

913. **సర్వాపద్వినివారిణీ**
సర్వాపద్వినివారిణీ = అన్ని ఆపదలను పోగొట్టునది

914. **స్వస్థా**
స్వస్థా = సుఖముగా నున్నది
1. సుఖముగా నున్నది 2. స్వర్గమందధ్యక్షురాలై ఉన్నది
3. తనయందే తానున్నది 4. మంగళమైన ఉత్తరగతులను కలిగించునది
5. మంగళప్రదమగు నడవడికను కలిగించునది

915. **స్వభావ మధురా**
స్వభావ మధురా = స్వతస్సిద్ధముగనే మధురమైనది
1. స్వతస్సిద్ధముగనే మధురమయినది
2. తనభక్తులయందుండుటచే మధురమైనది
3. మీనాక్షీ దేవి రూపముననున్న మధురా (హాలాస్య) క్షేత్ర రూపురాలు
4. ఆత్మజ్ఞానముచే నుత్తములగు వారి భారమును వహించునది
5. రాగద్వేషాది భావములకు విరుద్ధమయిన అభావములచే మధుర మయినది
6. ఆత్మజ్ఞానమును సాధించువారియందు శ్రేష్ఠురాలు
7. తన భక్తుల భక్తిచే సత్ఫలము నిచ్చునది
8. తన అవతారముచే సత్ఫలము నిచ్చునది
9. తనయందలి అభిప్రాయముచే మధురమయినది

916. **ధీరా**
ధీరా = ధీరురాలు
1. పండితురాలు 2. ధైర్యము కలది 3. అద్వైత జ్ఞానము నిచ్చునది
4. బుద్ధిప్రదమయిన పదవ తిథి కలది

917. **ధీరసమర్చితా**
ధీరసమర్చితా = పండితులచే పూజింపబడునది
1. పండితులచే పూజింపబడునది 2. ధైర్యముకలవారిచే పూజింపబడునది

3. జ్ఞానమనెడు ఆనందముకొరకు పూజింపబడునది

918. **చైతన్యార్ఘ్య సమారాధ్యా**

చైతన్యార్ఘ్య సమారాధ్యా = చైతన్యమనెడు పూజాద్రవ్యముచే ఆరాధింప దగినది

1. చైతన్యాత్మతో అభేదమును పొందియున్నది
2. జ్ఞానామృత రసముచే పూజింపదగినది
3. భువనేశ్వరీ మంత్రముతో పూజింపదగినది 4. ఆత్మజ్ఞానముచే పూజింపదగినది

919. **చైతన్యకుసుమప్రియా**

చైతన్యకుసుమప్రియా = చిత్తమనెడు పుష్పము ఇష్టముగా కలది

1. చైతన్యమనెడు పుష్పము ఇష్టమయినది
2. ఆసవ (మద్య) పుష్పము లిష్టమయినది
3. సంవిద్రస పుష్పము లిష్టమయినది (సంవిత్తు = జ్ఞానము)

(పుష్పాష్టకం-అహింస, ఇంద్రియనిగ్రహం, క్షాంతి(ఓర్పు), దయ, జ్ఞానం, తపస్సు, సత్యము, భావము(ఆత్మ)

920. **సదోదితా**

సదోదితా = ఎల్లప్పుడు ప్రకాశము కలది

1. ఎల్లప్పుడు ప్రకాశము కలది
2. సత్పురుషులందంతట ఉదయము కలది

921. **సదాతుష్టా**

సదాతుష్టా = ఎల్లప్పుడు సంతోషముగానుండునది

1. ఎల్లప్పుడు ఆనందము కలది
2. సత్పురుషులందరిని చూచి సంతోషించునది

922. **తరుణాదిత్య పాటలా**

తరుణాదిత్య పాటలా = మధ్యాహ్నకాలమందలి సూర్యుడువలె శ్వేత రక్త వర్ణము కలది

923. **దక్షిణాదక్షిణారాధ్యా**

దక్షిణాదక్షిణారాధ్యా = పండితులచేతను, అపండితులచేతను ఆరాధింపబడినది

1. నేర్పరులు దక్షిణలచే పూజింపదగినది
2. వామ దక్షిణమార్గ ఉపాసకులచే పూజింపదగినది
3. పండిత, అపండితులచే పూజింపదగినది
4. కర్మఠులచేతను, జ్ఞానులచేతను ఆరాధింపదగినది

924. **దరస్మేర ముఖాంబుజా**

దరస్మేర ముఖాంబుజా = చిరునవ్వుగల ముఖము కలది
1. చిరునవ్వుతో కూడిన ముఖము కలది
2. శంఖమువలె ప్రకాశించు ముఖము కలది
3. భక్తులను చిరునవ్వుతో ఆదరించు ముఖము కలది
4. ప్రళయమందైనను చిరునవ్వుతో కూడిన ముఖపద్మము కలది

925. **కౌలినీ కేవలా**
కౌలినీ కేవలా = కౌల, కేవల ధర్మములు కలది

926. **అనర్ఘ్య కైవల్య పదదాయినీ**
అనర్ఘ్య కైవల్య పదదాయినీ = అమూల్యమైన కైవల్యమను పదము నిచ్చునది
1. అమూల్యమగు కైవల్య మోక్ష పదము నిచ్చునది
2. అంతట వ్యాపించిన కేవలత్వ పదమిచ్చునది
3. దేనికంటె కైవల్యము లేదో ఆ పదము నిచ్చునది

927. **స్తోత్రప్రియా**
స్తోత్రప్రియా = స్తుతులు ఇష్టముగా కలది
1. స్తోత్రము లిష్టముగా కలది (ఈ స్తోత్రము ఆరు విధములు - 1. నమస్కారము, 2. ఆశీస్సు, 3. సిద్ధాంతములను చెప్పుట, 4. పరాక్రమము, 5. విభూతి (ఐశ్వర్యం), 6. ప్రార్థనము)
2. వేదములలోని స్తుతి మంత్రార్ధము లిష్టముగా కలది
3. స్తుతించు ఉదకస్వరూపులు నలుగురు
(దేవులు, మనుష్యులు, పితరులు, అసురులు) ఇష్టముగా కలది

928. **స్తుతిమతీ**
స్తుతిమతీ = స్తోత్రములు కలది
1. ఈమెను స్తుతించుటచే జ్ఞానైశ్వరములు కలుగును 2. స్తుతులకు అర్హురాలు

929. **శ్రుతి సంస్తుత వైభవా**
శ్రుతి సంస్తుత వైభవా = వేదములచే స్తుతింపబడిన వైభవము కలది
1. వేదములచే స్తుతింపబడిన వైభవము కలది
2. వేదములతో చక్కని పరిచయముకల వైభవము కలది
3. నాలుగు విధములుగా పరిచితమైన వైభవము కలది లేదా నాలుగు వ్యూహము (మూర్తి)లైన (శరీరపురుషుడు, ఛందోపురుషుడు, వేదపురుషుడు, మహాపురుషుడు) వైభవము కలది

930. **మనస్వినీ**

మనస్వినీ = స్వతంత్రమైన మనస్సు కలది

931. **మానవతీ**

మానవతీ = అభిమానము కలది

1. ఉదారభావము కలది 2. ప్రమాణము కలది
3. ఆదరణము కలది 4. ప్రమితి (యథార్థజ్ఞానము) కలది
5. భర్త తప్పుచేసినపుడు పొందు అభిమానము కలది

932. **మహేశీ**

మహేశీ = మహేశుని భార్య

933. **మంగళాకృతిః**

మంగళాకృతిః = శుభరూపమగు ఆకారము కలది

934. **విశ్వమాతా**

విశ్వమాతా = జగత్తునకు తల్లి

1. జగత్తులకు తల్లి 2. విష్ణువునకు తల్లి

935. **జగద్ధాత్రీ**

జగద్ధాత్రీ = లోకములను ధరించినది

1. జగత్తులను ధరించినది 2. జగత్తును పాలించునది

936. **విశాలాక్షీ**

విశాలాక్షీ = విశాలమైన కన్నులు కలది

1. విశాలమైన నేత్రములు కలది 2. వారాణసీ పీఠాధిష్ఠాన దేవత
3. నేపాల పీఠము అక్షి స్థానముగా కలది

937. **విరాగిణీ**

విరాగిణీ = వైరాగ్యము కలది

938. **ప్రగల్భా**

ప్రగల్భా = సృష్ట్యాది కర్మలయందు నేర్పు కలది

939. **పరమోదారా**

పరమోదారా = మిక్కిలి గొప్పది

1. మిక్కిలి గొప్పది (దేశ కాలములచే గొప్పది) 2. పరమానందము నిచ్చునది
3. సంసార సముద్రమును నశింప చేయునది
4. దరిద్రులకు ఐశ్వర్యము నిచ్చునది

940. **పరామోదా**

పరామోదా = ఉత్కృష్టమైన సంతోషము కలది

1. గొప్పది, అంతట నిండిన ఆనందము కలది 2. ఉత్కృష్టమైన కీర్తి కలది

941. **మనోమయీ**

మనోమయీ = మనః స్వరూపురాలు

1. శుద్ధబ్రహ్మకు మనస్సుగానుండి సంకల్పాదులను కలిగించునది

2. (ఆత్మజ్ఞానము కలిగించుటలో) మనస్సే ప్రధానముగా కలది

942. **వ్యోమకేశీ**

వ్యోమకేశీ = ఆకాశమే కేశములుగా కలది

1. ఆకాశమే కేశములుగా కలది 2. వ్యోమకేశుడనెడు శివుని భార్య

3. అల్పమైన ఆకాశమునకు ప్రభువురాలు

4. ఆకాశస్వరూపుడగు శివుని భార్య

5. ఆకాశముకంటె అధికముగా వ్యాపించునది

943. **విమానస్థా**

విమానస్థా = విమానమునందుండు దేవతా స్వరూపురాలు

1. విమానములందుండెడు దేవతల స్వరూపురాలు

2. మిక్కిలి అభిమానము కలది 3. అపరిమితమగు పరబ్రహ్మమందున్నది

4. మిక్కిలి కాంతిగల కిరిచక్రరథ మందుండునది 5. హద్దులు లేనిది

6. వేదములలో విశేషముగా వర్ణింపబడి ఉన్నది

7. వేదవిరుద్ధములు కానట్టి ప్రమాణములందు ధర్మ బ్రహ్మ రూపమున నున్నది

8. చతుర్దశ విద్యలందున్నది (చతుర్వేదములు, షడంగములు, మీమాంస, న్యాయము, పురాణము, ధర్మశాస్త్రము - 14 విద్యలు)

944. **వజ్రిణీ**

వజ్రిణీ = వజ్రాయుధము కలది

1. ఇంద్రునికి సంబంధించిన స్త్రీ స్వరూపురాలు 2. వజ్రమును ధరించునది

3. వజ్రములనెడు రత్నములచే నలంకరింపబడినది

4. పరబ్రహ్మమందు కొంత ప్రదేశమున జగద్రూపమున నున్నది

945. **వామకేశ్వరీ**

వామకేశ్వరీ = వామకేశ్వర తంత్ర స్వరూపురాలు

1. వామకేశ్వర తంత్ర స్వరూపురాలు 3. దక్షాదులకు ప్రభువురాలు

2. వామకమను తంత్రమందు ప్రతిపాదింపబడినది

4. వామాచారులగు కుత్సితులకు ప్రభువురాలు

946. **పంచయజ్ఞప్రియా**

పంచయజ్ఞప్రియా = పంచయజ్ఞములు ప్రియముగా కలది

1. వైదిక పంచయజ్ఞములు ప్రియముగా కలది (అగ్నిహోత్రము, దర్శపూర్ణ మాసలు, చాతుర్మాస్యలు, పశువు, సోమము - 5 పంచ యజ్ఞములు)

2. స్మార్త పంచయజ్ఞములు ప్రియముగా కలది (దేవీ, బ్రహ్మ, భూత, పితృ, మనుష్య యజ్ఞములు)

3. పంచరాత్రాగమమందలి పంచవిధ పూజలు ఇష్టముగా కలది (అభిగమనము, ఉపాదానము, ఇజ్య, స్వాధ్యాయము, యోగము - పంచరాత్రాగమ పంచపూజలు)

4. కులాగమమందలి పంచవిధ పూజలు ఇష్టముగా కలది (కేవలము, యామలము, మిశ్రము, చక్రయుక్కు, వీరసంకరము - కులాగమ పంచపూజలు)

5. నిత్యా తంత్రమందలి పంచవిధ అర్చనలు ఇష్టముగా కలది

6. బృహత్తంత్ర కౌముదిలోని పంచవిధ పూజలు ఇష్టముగా కలది (ఆతురి, సౌతకి, దౌర్భోధి, త్రాసి, సాధనాభావని - బృహత్తంత్ర కౌముదిలోని పంచ పూజలు)

7. పంచాగ్ని విద్యయందలి పంచకుండ హోమరూప పంచయజ్ఞములు ఇష్టముగా కలది (సోముడు, రవి, పృథివి, పురుషుడు, యోషిత్తు - పంచ కుండ హోమ పంచ యజ్ఞములు)

947. **పంచప్రేత మంచాధిశాయినీ**

పంచప్రేత మంచాధిశాయినీ = పంచప్రేతలుగల మంచమునందు శయనించునది

948. **పంచమీ**

పంచమీ = సదాశివుని స్త్రీరూపురాలు

1. సదాశివుని స్త్రీరూపురాలు 2. పంచమ మకార స్వరూపురాలు

3. పంచ మకారముల సముదాయ స్వరూపురాలు 4. వారాహి స్వరూపురాలు

5. పంచమాహుతి స్వరూపురాలు 6. కైవల్య ముక్తి స్వరూపురాలు

949. **పంచభూతేశీ**

పంచభూతేశీ = పంచ భూతములకు ప్రభువురాలు

1. పంచభూతములకు ప్రభువురాలు

2. అయిదు విధములుగానైన ప్రభువురాలు

3. వైజయంతిమాల (పంచభూత స్వరూపము లేదా పంచ రత్నాత్మికము) కు ప్రభువురాలు (ఇంద్రనీలం పృథివినుండి పుట్టెను. ముత్యం ఉదకమునుండి పుట్టెను. కౌస్తుభం అగ్నినుండి పుట్టెను. వైడూర్యం వాయువునుండి పుట్టెను. పుష్యరాగం ఆకాశమునుండి పుట్టెను)

950. **పంచసంఖ్యోపచారిణీ**
పంచసంఖ్యోపచారిణీ = అయిదు ఉపచారములు కలది (గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము - అయిదు ఉపచారములు)

951. **శాశ్వతీ**
శాశ్వతీ = నత్యమయినది
1. మాటిమాటికి సేవింపబడుచున్నది 2. నిత్యురాలు

952. **శాశ్వతైశ్వర్యా**
శాశ్వతైశ్వర్యా = నిత్యమగు ఐశ్వర్యము కలది
1. బ్రహ్మాది పంచప్రేతల వాహనత్వముగల ఐశ్వర్యము కలది
2. నిత్యమైన ఐశ్వర్యము కలది

953. **శర్మదా**
శర్మదా = సుఖము నిచ్చునది

954. **శంభుమోహినీ**
శంభుమోహినీ = శంకరుని మోహ పెట్టునది

955. **ధరా**
ధరా = లోకముల నన్నింటిని ధరించినది
1. పృథివీ స్వరూపురాలు 2. లోకమునన్నిటిని ధరించినది
3. లకార స్వరూపురాలు

956. **ధరసుతా**
ధరసుతా = హిమవంతుని కూతురు

957. **ధన్యా**
ధన్యా = కృతార్థురాలు
1. కృతార్థురాలు 2. ధనమును కలిగించునది 3. ధనమును పొందినది
4. జ్యోతిశ్శాస్త్ర ప్రసిద్ధ ధన్య అను యోగినీ స్వరూపురాలు
5. చరమ కాలమందలి ధన్య చింతా స్వరూపురాలు

958. **ధర్మిణీ**
ధర్మిణీ = ధర్మ స్వరూపురాలు
1. ధర్మ స్వరూపురాలు 2. సచ్చిదానంద ధర్మములు కలది

959. **ధర్మవర్ధినీ**
ధర్మవర్ధినీ = ధర్మమును వృద్ధి పొందించునది
1. ధర్మమును వృద్ధి చేయునది

2. అధిష్ఠాన బ్రహ్మమందు గోచరించు సకల సృష్టిని ఛేదించునది

960. **లోకాతీతా**

లోకాతీతా = సకల లోకముల నతిక్రమించి పరమశివ పురమందున్నది

1. సకల లోకముల నతిక్రమించి పరమశివ పురమందున్నది
2. సకలజీవుల నతిక్రమించినది

961. **గుణాతీతా**

గుణాతీతా = సకల గుణముల నతిక్రమించినది

962. **సర్వాతీతా**

సర్వాతీతా = సర్వము నతిక్రమించి యున్నది

1. నామ రూపాత్మక జగత్తునంతను అతిక్రమించినది

963. **శమాత్మికా**

శమాత్మికా = సకల ప్రపంచ లయ స్వరూపురాలు

1. సకల ప్రపంచ లయ స్వరూపురాలు 2. సుఖ స్వరూపురాలు

964. **బంధూకకుసుమ ప్రఖ్యా**

బంధూకకుసుమ ప్రఖ్యా = మంకెనపువ్వుతో సమానమయిన కాంతి కలది

1. మంకెన పువ్వుయొక్క కాంతివంటి కాంతి కలది
2. అత్యంతము రక్తవర్ణమైన కాంతి కలది

965. **బాలా**

బాలా = చిన్న వయస్సును, దానికి తగిన లీలలు కలది

1. కుమారీ స్వరూపురాలు

966. **లీలా వినోదినీ**

లీలా వినోదినీ = ఆటలు వినోదముగా కలది

1. బాలలీలలు వినోదముగా కలది
2. ప్రపంచ సృష్టియనెడు క్రీడ ఆనందముగా కలది
3. పద్మరాజు భార్య లీలను సత్కర్మలు చేయుటకై మిక్కిలి ప్రేరేపించినది

967. **సుమంగలీ**

సుమంగలీ = సువాసినీ స్వరూపురాలు

1. సువాసినీ రూపురాలు 2. పరబ్రహ్మ స్వరూపురాలు

968. **సుఖకరీ**

సుఖకరీ = సుఖమును కలిగించునది

969. **సువేషాఢ్యా**

సువేషాఢ్యా = చక్కని వేషముతో నొప్పుచున్నది

970. **సువాసినీ**

సువాసినీ = ఎల్లప్పుడు భర్త కలది

1. ఎల్లప్పుడు భర్త కలది 2. లోకములోని సువాసినీ స్త్రీ స్వరూపురాలు

971. **సువాసిన్యర్చన ప్రీతా**

సువాసిన్యర్చన ప్రీతా = సువాసినుల అర్చనలచే సంతోషించునది

972. **ఆశోభనా**

ఆశోభనా = అంతట సౌందర్యము కలది

973. **శుద్ధమానసా**

శుద్ధమానసా = నిర్మలమైన మనస్సు కలది

974. **బిందుతర్పణ సంతుష్టా**

బిందుతర్పణ సంతుష్టా = బిందువునందు తర్పణము చేయుటచే సంతోషించునది

1. సర్వానందమయ చక్రమందలి తర్పణచే సంతోషించునది

2. జ్ఞాత (బాగుగా తెలిసిన జ్ఞాని)ల సంతృప్తిచే సంతోషించునది

975. **పూర్వజా**

పూర్వజా = అన్నిటికంటె పూర్వమందు పుట్టినది

1. అన్నిటికంటె ముందు పుట్టినది

2. అబుద్ధిపూర్వక ప్రథమ సృష్టి స్వరూపురాలు

976. **త్రిపురాంబికా**

త్రిపురాంబికా = త్రిపురాంబికా స్వరూపురాలు

1. అష్టమచక్రాభిమాని దేవతా స్వరూపురాలు 2. జీవులకు జనని

3. శ్రీచక్రమందలి నామాది పురములకు జనని

4. జాగ్రదాద్యవస్థా త్రయమునకు జనని

977. **దశముద్రా సమారాధ్యా**

దశముద్రా సమారాధ్యా = పదిముద్రలచే నారాధింపదగినది

978. **త్రిపురా శ్రీవశంకరీ**

త్రిపురా శ్రీవశంకరీ = త్రిపురాశ్రీదేవిని స్వాధీనము చేయునది

1 త్రిపురాదేవిని స్వాధీనము చేయునది

2. త్రిపురాశ్రీదేవియే ఈమెను స్వాధీనము చేయునదిగా కలది

979. **జ్ఞానముద్రా**

జ్ఞానముద్రా = జ్ఞానముద్రా స్వరూపురాలు

1. జ్ఞానముద్రా స్వరూపురాలు 2. జ్ఞానముచే ఆనందమును కల్గించునది
3. చైతన్యానందముల నాదరించునది

980. **జ్ఞానగమ్యా**
జ్ఞానగమ్యా = జ్ఞానముచే పొందదగినది
1. జ్ఞానములో విషయమైనది 2. జ్ఞానముచే పొందదగినది

981. **జ్ఞానజ్ఞేయ స్వరూపిణీ**
జ్ఞానజ్ఞేయ స్వరూపిణీ = జ్ఞానము జ్ఞేయము స్వరూపముగా కలది
1. దృక్కు దృశ్యము రెండును స్వరూపముగా కలది

982. **యోనిముద్రా**
యోనిముద్రా = యోనిముద్రా స్వరూపురాలు
1. యోనియందు ఆనందము నొసంగునది
2. తొమ్మిదవదగు యోనిముద్రా స్వరూపురాలు
3. బిందువు నాచ్ఛాదించిన త్రికోణచక్ర స్వరూపురాలు
4. గురువులకు యోనిముద్రా స్వరూపురాలు

983. **త్రిఖండేశీ**
త్రిఖండేశీ = త్రిఖండములకు ప్రభువురాలు
1. త్రిఖండయను దశమముద్రకు ప్రభువురాలు
2. పంచదశీ మంత్రఖండములకు ప్రభువురాలు
(సోమఖండము, సూర్యఖండము, వహ్నిఖండము)

984. **త్రిగుణా**
త్రిగుణా = సత్త్వాది గుణత్రయము కలది
1. సత్త్వరజస్తమస్సులనే గుణత్రయము కలది
2. త్రివిక్రమ, త్రిపథగ, త్రిగుణాత్మకమైన సృష్టి, స్థితి, లయములను చేయు ప్రకృతి స్వరూపురాలు

985. **అంబా**
అంబా = సకలమునకు జనని
1. గుణత్రయమునకు జనని 2. సకల జగత్తునకు జనని

986. **త్రికోణగా**
త్రికోణగా = త్రికోణచక్రమును పొందియున్నది

987. **అనఘా**
అనఘా = అఘములు (పాపము, దుఃఖము, చింత) లేనిది

988. **అద్భుత చారిత్రా**
అద్భుత చారిత్రా = ఆశ్చర్యకరమగు చరిత్ర కలది
1, ఆశ్చర్యకరమగు చరిత్ర కలది 2. భూకంపాదులనుండి రక్షించునది
989. **వాంఛితార్థ ప్రదాయిని**
వాంఛితార్థ ప్రదాయిని = కోరిన కోరికలనిచ్చు స్వభావము కలది
990. **అభ్యాసాతిశయజ్ఞాతా**
అభ్యాసాతిశయజ్ఞాతా = అధికముగా అభ్యాసము చేయుటచే తెలియబడునది
1. చిరకాల అభ్యాసాతిశయముచే తెలియబడునది
991. **షడధ్వాతీత రూపిణీ**
షడధ్వాతీత రూపిణీ = షడధ్వము (మార్గము)ల నతిక్రమించిన స్వరూపము కలది
1. మంత్రశాస్త్రమందలి షడధ్వముల నతిక్రమించిన రూపము కలది (పదాధ్వ, భువనాధ్వ, వర్ణాధ్వ, తత్వాధ్వ, కలాధ్వ, మంత్రాధ్వములు – షడధ్వములు)
2. శైవాది షడ్విధోపాసనముల కతీతమగు స్వరూపము కలది
(శైవమంత్ర, విష్ణుమంత్ర, దుర్గామంత్ర, సౌరమంత్ర, గణపతిమంత్ర, జైనదర్శన ప్రోక్త మంత్రములు)
992. **అవ్యాజ కరుణామూర్తిః**
అవ్యాజ కరుణామూర్తిః = నిర్హేతుక దయా స్వరూపురాలు
993. **అజ్ఞాన ధ్వాంతదీపికా**
అజ్ఞాన ధ్వాంతదీపికా = అజ్ఞానమనెడు చీకటికి దీపము వంటిది
994. **ఆబాలగోపవిదితా**
ఆబాలగోపవిదితా = బాలుడు మొదలు భగవంతుని వరకునుండు అందరిచేతను తెలియబడినది
995. **సర్వానుల్లంఘ్య శాసనా**
సర్వానుల్లంఘ్య శాసనా = బ్రహ్మేంద్రాదులకు కూడా తిరస్కరింప శక్యముకాని ఆజ్ఞ కలది
996. **శ్రీచక్రరాజ నిలయా**
శ్రీచక్రరాజ నిలయా = శ్రీచక్రము నివాసముగా కలది
997. **శ్రీమత్త్రిపురసుందరీ**
శ్రీమత్త్రిపురసుందరీ = పరమశివుని భార్య
998. **శ్రీ శివా**

శ్రీ శివా = శ్రీతోకూడిన పార్వతి (శ్రీ శబ్దమునకు శుభాదులు అనేక అర్థములు)

999. **శివశక్త్యైక్య స్వరూపిణీ**

శివశక్త్యైక్య స్వరూపిణీ = శివశక్తుల సామరస్యమే రూపముగా కలది

1. శివ శక్తుల సామరస్యమే స్వరూపముగా కలది
2. శివచక్రములు, శక్తిచక్రములు ఏకత్వమును పొందిన స్వరూపము కలది
3. శివ శక్తులను ప్రతిపాదించు హంస మంత్ర స్వరూపురాలు
4. శివుని పంచశక్తుల సమిష్టియే స్వరూపముగా కలది (ధూమావతి, స్పంద, విభ్వీ, హ్లాద, భాస్వతి)

1000. **లలితాంబికా ఓం**

లలితాంబికా = అత్యధికముగా ప్రకాశించు అంబిక (జనని)

1. అత్యధికముగా ప్రకాశించు అంబిక
2. లాలిత్యముగల అంబిక
3. రతిచేష్టితముగల అంబిక
4. సౌకుమార్యముగల అంబిక
5. సుందరమయిన అంబిక
6. ప్రయాగ పీఠాధిపతియగు అంబిక
7. కిరణరూపులగు ఆవరణ దేవతల నతిక్రమించి ఉపరిభాగము అధికముగా ప్రకాశించునది

(చివరి నామమునకు అంతమందు ప్రణవము మంత్రముల కాదియందు ఓంకారము నుచ్చరింపకున్నచో దాని మంత్రత్వము (శక్తి) జారిపోవును. అట్లే అంత్యమందు ఓంకారము నుచ్చరింపకున్నచో మంత్రము విశీర్ణమగును)